# కౌటిల్యుని

# అర్థశాస్త్రము



నెల్లూరి సత్యనారాయణ

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# కౌటిల్యుని అర్థశాస్త్రము

రచన :

డా॥ నెల్లూరి సత్యనారాయణ, యం.ఏ., పి.హెచ్.డి.

ప్రిన్సిపాల్ (రిటైర్డ్)

పి.బి. సిద్ధార్థ కళాశాల

---

జయంతి పబ్లికేషన్స్

కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ - 520 002.

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# KAUTILYUNI ARDHASASTRAM

By :
**Dr. NELLURI SATYANARAYANA, M.A., Ph.D.,**

**JAYANTHI PUBLICATIONS**
KARL MARX ROAD,
VIJAYAWADA - 520 002.
Ph : **0866 - 2577828**
Mobile **: 8978261496**

© **PUBLISHER**

Edition :
**January - 2012**

Title Design :
**Giridhar**

PRICE : F **: 50-00**

D T P :
**SRI SRINIVASA GRAPHICS**
VIJAYAWADA - 521 108.
Ph : **9440397989**

Printers :
**ARUNODAYA**
**Vijayawada - 2**

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

శ్రీ నెల్లూరి భూషయ్య
భాష్పాంజలితో నాన్న దివ్యస్మృతికి

- సత్యనారాయణ

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# ఒక మాట

**ప**దహారు సంవత్సరాల క్రిందటి మాట. అప్పుడు నేను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో యం.ఏ. పట్టా కోసం చదువుతున్న రోజులు. యం.ఏ. అయిపోయిన తర్వాత కౌటిల్యుని అర్థశాస్త్రం మీద రీసెర్చి చేద్దామని అనుకుంటూ ఒకరోజు స్వర్గీయ పురిపండా అప్పలస్వామి గారితో ఇదే విషయాన్ని కదిలించాను. అర్థశాస్త్రం మీకెందుకండీ! రాజనీతిశాస్త్రం వాళ్లకు సంబంధించినది కదా! ఎకనమిక్స్‌లోనే ఏదైనా మంచి టాపిక్ తీసుకుని ప్రయత్నం చేయండన్నారు. యం.ఏ. అయిపోవటం, ఉద్యోగంలో చేరటంతో ఆ ప్రసక్తి అంతటితో ఆగిపోయింది. కాని అర్థశాస్త్రాన్ని వివరంగా అధ్యయనం చేయాలనే అభిలాష మాత్రం చావలేదు. దరిమిలా అడపా దడపా సేకరించిన పుస్తకాలను పరిశీలించసాగాను. అర్థశాస్త్రం మీద ఎంతో సాహిత్యం వుంది. ఎన్నో పరిశోధనలు జరిగాయి, జరుగు తున్నాయి. ఎన్నో భాషల్లోకి తర్జుమా చేయబడింది. బెంగాలీ, ఇంగ్లీష్, జర్మన్, గుజరాతీ, హిందీ, ఇటాలియన్, కన్నడ, మళయాళం, మరాఠీ, ఒరియా, రష్యన్, తమిళ, తెలుగు భాషలలోకి అనువదించబడింది. పత్రికలకు వ్యాసాలు సరే సరి! అయితే తెలుగులో మాత్రం స్వర్గీయ మామిడిపూడి వెంకట రంగయ్యగారి అనువాదం ఒక్కటే వుంది. సాహిత్యాభిలాషి, ప్రచురణకర్త అయిన శ్రీ యం. పెరుమాళ్ళు గారు దీనిని సంక్షిప్తం చేసి స్థూలంగా వివరించే రీతిలో వ్రాయమని కోరారు. దాని ఫలితమే ఈ చిన్న పుస్తకం. ఇది నా తొలి ప్రయత్నము, సంస్కృతం రాదు. అందుకే ఆంగ్లంలో దొరికిన పుస్తకాలమీద, వెంకట రంగయ్యగారి పుస్తకం మీద ఆధారపడి దీన్ని రూపొందించాను.

విజయవాడ **- నెల్లూరి సత్యనారాయణ**
ది.

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# అర్థశాస్త్రమంటే ఏమిటి ?

**సా**ధారణంగా నేడు అర్థశాస్త్రం అనగానే ఎకనమిక్స్ అనే అర్థంలో అనుకోవడం పరిపాటి. కాని నేడు అర్థశాస్త్రంగా పేర్కొనేదానికీ, కౌటిల్యుని అర్థశాస్త్రానికి ఎటువంటి సంబంధం లేదనేది గమనించాలి.

కౌటిల్యుడు తన గ్రంథాన్ని అర్థశాస్త్రమని పేర్కొన్నాడు. దండనీతిని అర్థశాస్త్రమనే పేరుతో పిలిచేవారని మహా భారతాన్ని బట్టి మనకు తెలుస్తుంది. భారతంలో ప్రముఖుడైన అర్జునుడు అర్థశాస్త్రంలోనిష్ణాతుడని శాంతి పర్వములో పేర్కొనబడింది. ఇంకో చోట శ్రేష్టులయిన రాజులు అర్థశాస్త్రాన్ని అనుసరిస్తారని కూడా చెప్పబడింది. అయితే దండనీతికి గల ఈ పేరు అంత ప్రచారంలో లేదనే చెప్పవచ్చు. ఆఖరుకు కౌటిల్యుడు కూడా విద్యల సంఖ్యను చెప్పేటప్పుడు అన్వీక్షకి, త్రయి, వార్త, దండనీతి అనే పేర్లు చెప్పాడు. కాని ఎక్కడ ప్రత్యేకించి అర్థశాస్త్రమనే మాట వాడలేదు. దానికి బదులుగా దండనీతి అనే ఉపయోగించాడు. అందువల్ల ఈ దండనీతి అనే పేరు బహుళ ప్రచారంలో వున్నది. కాబట్టి కౌటిల్యుని అర్థశాస్త్రంలోని ప్రధాన విషయ వస్తువు రాజనీతికి సంబంధించినదని, మనకు లభ్యమవుతున్న అతి ప్రాచీన గ్రంథము అర్థశాస్త్రమని చెప్పవచ్చు. అయితే దీనికి అర్థశాస్త్రం అనే పేరు ఎందుకు పెట్టబడింది అనే విషయానికి కౌటిల్యుని వివరణ గమనించండి. మనుష్యుల జీవితాలకు మూలం అర్థం, లేదా "మనుష్యులతో కూడిన భూమియే అర్థము. అట్టి భూమిని సంపాదించు ఉపాయములు, పాలించు ఉపాయములు. వీనిని గురించిన శాస్త్రము అర్థశాస్త్రము'' దండనీతి ప్రధాన ఉద్దేశం కూడా యింతకు ముందు లభించు నటువంటి భూమిని సమకూర్చుకోవటం, అలా సమకూర్చుకున్న దానిని రక్షించుకోవటం, వృద్ధి చేసుకోవటం, అలా వృద్ధి చేసిన దానిని మంచివారి చేతులలో వుంచడం. కాబట్టి రెండింటి ప్రధాన ఉద్దేశము భూమి సంపాదన, పరిపాలనములే కనుక దండనీతికి అర్థశాస్త్రము పర్యాయ పదంగా వాడబడిందని కౌటిల్యుని అభిప్రాయం. క్రీ.పూ 600 నాటికే మన దేశంలో కొన్ని అర్థశాస్త్ర గ్రంథాలున్నట్టు తెలుస్తుంది. అందువల్ల తన పూర్వీకుల ఒరవడిలోనే కౌటిల్యుడు తన గ్రంథానికి అర్థశాస్త్రమని నామకరణం చేసి వుంటాడు. తన పూర్వాచార్యులెందరో వ్రాసిన అర్థశాస్త్ర గ్రంథాలన్నింటినీ సేకరించి, తాను అర్థశాస్త్ర గ్రంథాన్ని వ్రాసినట్లు కౌటిల్యుడు గ్రంథ ఆరంభంలోనే పేర్కొన్నాడు.

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అయితే నేడు అర్థశాస్త్రంగా పిలువబడేది సాంఘికశాస్త్రంలో అతి ముఖ్యమైనది. అయినప్పటికీ క్రీ.శ. 1790కి పూర్వం దీనిని "రాజకీయార్థం శాస్త్రం'' అని పిలిచేవారు. కాని 1776లో ఆడమ్‌స్మిత్ వ్రాసిన "వెల్తు ఆఫ్ నేషన్స్'' గ్రంథంతో ఈ శాస్త్రానికి విశేష ప్రచారం లభించింది. 1790 తర్వాత ప్రత్యేక శాస్త్రంగా గుర్తింపు లభించింది. గత రెండు వందల సంవత్సరాలుగా ఈ శాస్త్రమెంతో అభివృద్ధి చెందింది. దీని పరిధి కూడా బహు విస్తృతమైనది. మానవుని ప్రవర్తనను యిది అధ్యయనం చేస్తుంది. మానవ కార్యకలాపాలు, సంపాదన, వ్యయం, వినియోగం, సంపద మొదలైన వాటి గురించి ఆలోచిస్తుంది. వస్తువులను ఉత్పత్తి చేయటం, వాటి కొనుగోలు, అమ్మకాలు, పంపిణీ, శ్రామికుల సమస్యలు, ఉద్యోగాలు, సంపద, శ్రేయస్సు, ఆర్థిక వ్యవస్థల విశ్లేషణ స్వరూప స్వభావాలు, ఆర్థిక సూత్రాలు, జనాభా పెరుగుదల, జీవన ప్రమాణం, పన్ను విధింపు, ఎగుమతి, దిగుమతులు మొదలైన ఎన్నో సమస్యలను నేడు అర్థశాస్త్రం పరిశీలిస్తుంది. కౌటిల్యుని అర్థశాస్త్రంలో వీటిలో కొన్ని విషయాలను చర్చించినప్పటికీ అది నేటి అర్థశాస్త్రానికి సంబంధించిన విషయ వస్తువు కాదని, పూర్తిగా రాజనీతికి సంబంధించిన శాస్త్రమని పేర్కొనవచ్చు.

## అర్థశాస్త్రానికి సంబంధించిన సాక్ష్యాధారాలు

**కౌ**టిల్యుని పేరెత్తగానే భారతదేశ చరిత్రలో ఎన్నో కథలు, గాథలు గుర్తుకు వస్తాయి. కౌటిల్యుని గురించి మన దేశంలో అనేకమైన సంఘటనలు ప్రచారంలో వున్నాయి. కౌటిల్యుని తత్త్వనీతిని వివిధ కోణాల్లోంచి విశ్లేషించి చెప్పటం జరిగింది. కొంతమంది పండితులు కౌటిల్యుని ఉనికినే శంకించగా మరి కొందరు అర్థశాస్త్రం ఆయన రచన కాదని కొట్టి పారవేశారు. అయితే మన దేశంలోను, బయట దేశాల్లోను దొరికిన సాక్ష్యాలు, ఆధారాలను బట్టి కౌటిల్యుని గురించి, ఆయన అర్థశాస్త్రం గురించి ఖచ్చితమైన నిర్ణయాలు చేయవచ్చు. ముందుగా కౌటిల్యుని గురించి తెలుసుకోవడానికి మనకు లభ్యమయ్యే సమాచారం విశ్లేషిద్దాం.

### సాహిత్యపరమైన సాక్ష్యాలు :

ప్రాచీన కాలపు గ్రంథకర్తలు తమ రచనలలో కౌటిల్యుని అర్థశాస్త్రానికి సంబంధించిన విషయాలను పేర్కొనటం జరిగింది.

కౌటిల్యుని తర్వాత కొన్ని శతాబ్దాల కాలం వాడైన కామందకుడు తన నీతిసారంలో యిలా పేర్కొన్నాడు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

**"నీతి శాస్త్రామృతం శ్రీమానర్థ శాస్త్రమహూదధేః**
**య ఉద్ధద్రేనమస్త్మ విష్ణుగుప్తాయ వేధసే"**

అర్థశాస్త్రం అనే మహా సముద్రంనుండి నీతి శాస్త్రమనే అమృతాన్ని విష్ణుగుప్తుడు మధించినట్లు చెప్పాడు. దండిమహాకవి తన దశకుమార చరిత్రలో మౌర్యరాజు కోసం విష్ణుగుప్తుడు ఆరువేల శ్లోకాలతో అర్థశాస్త్రాన్ని రచించినట్లు (ఆదిష్వయా వద్దఽడనీతం, ఇయమిదావీ మాచార్య విష్ణుగుప్తేన మౌర్యార్థ్యే షడ్బిః శ్లోకసహస్రైః సంక్షిప్తాః) పేర్కొనటమే కాకుండా తన గ్రంథములో అర్థశాస్త్రంలోని సూత్రాలనేకం ఉదాహరించాడు.

పంచతంత్ర గ్రంథకర్త అయిన విష్ణువర్మ తన గ్రంథములో "తతోధర్మ శాస్త్రాణి మన్వాదీన్యర్థ శాస్త్రాణి చాణాక్యదీని, కామశాస్త్రాణి వాత్స్యాయాదీని'' అని చెప్పాడు.

విశాఖదత్తుడు తన ముద్రారాక్షస నాటకంలో అర్థశాస్త్రములోని నీతి ననుసరించి కథను నడిపించటమే కాకుండా అర్థశాస్త్రములోని సూత్రాలను తన నాటకంలో పొందుపరచుకున్నాడు.

బాణుడు అర్థశాస్త్రమనేది రాజనీతికి సంబంధించిన శాస్త్రమని తన కాదంబరిలో పేర్కొన్నాడు. బాణుడు తన కాదంబరిలో "కింవాతేషాం సాంప్రతం యేషాం అతిస్పృశంస ప్రాయోపదేశం నిర్ఘృణం కౌటిల్యశాస్త్రం ప్రమాణం'' అని వ్రాశాడు.

**చారిత్రకాధారాలు :**

మనదేశంలో అర్థశాస్త్ర రచన గురించి అనేకమైన గాథలు ప్రచారంలో వున్నాయి. కౌటిల్యునికి ఆ పేరు తన గోత్రం ద్వారా లభ్యమైనట్లు భావించబడుతుంది. కౌటిల్యుడు "కుటిల'' గోత్రానికి చెందినవాడని, పంజాబ్‌లోని 'చాణక్' అనే ప్రదేశంలో జన్మించాడు కాబట్టి చాణక్యుడని పిలవబడుతున్నాడని, ఆతని తల్లిదండ్రులు పెట్టిన పేరు విష్ణుగుప్తుడని, తెలుస్తుంది. అలెగ్జాండర్‌కు, అరిస్టాటిల్ ఎలాగ గురువో అదే విధంగా చంద్రగుప్తునికి కౌటిల్యుడు కూడా. అంతేగాకుండా చంద్రగుప్త మౌర్యుణ్ణి పట్టాభిషిక్తుణ్ణి చేయటంలో ప్రముఖ పాత్ర వహించాడు. చంద్రగుప్తమౌర్యుని దండయాత్రల వర్ణన అలెగ్జాండర్ దండయాత్రను పోలినట్లు కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో వర్ణించాడు.

కె.పి. జయస్వాల్ తన హిందూ రాజనీతి గ్రంథంలో కౌటిల్యుని అర్థశాస్త్రంలోని వర్ణనలు క్రీ.పూ. 4వ శతాబ్దానికి సరిగా సరిపోయేలా ఉన్నాయని భావించాడు. యుక్త



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అనేది మౌర్యుల కాలంలో వాడబడేదని, అదే విధంగా 'యుగ' (అంటే ఐదు సంవత్సరాలు) అనేది జ్యోతిష్క వేదంగంలో కనిపిస్తుంది గాని అంతకుముందు శతాబ్దాలలో వున్న సాహిత్యంలో కన్పించదని పేర్కొన్నాడు. ఆషాఢమాసంలో కాకుండా శ్రావణమాసంలో వర్షరుతువు ఆరంభమవుతుందని పేర్కొనటం, అర్థశాస్త్రంలో వేదాల గురించి ఉటంకించటం, ఆఫ్ఘనిస్తాన్ నుండి మత్తుపానీయాల ఎగుమతి దిగుమతుల వివరణ, శిబి చక్రవర్తికి సంబంధించిన తూనికలు, కొలతలు మొదలైన విషయాలన్నీ అర్థశాస్త్ర రచన క్రీ.పూ. నాల్గవ శతాబ్దికి సంబంధించినట్లుగా తోచేలా చేస్తున్నాయి. దీనికితోడు గ్రంథ ప్రాచీనతను, ప్రాశస్త్యాన్ని పురస్కరించుకొని కౌటిల్యుణ్ణి ప్రాచీన కాలపు ఋషిపుంగవులతో పోల్చటం జరిగింది. ఇ.హెచ్. జాన్స్టన్ తన కౌటిల్యుని గురించిన పరిశోధనలతో లంకావతార సూత్రాల (క్రీ.శ. 4వ శతాబ్దం) గురించి తెలియచేస్తూ భవిష్యత్తు ఋషిపుంగవుల క్రమాన్ని ఈ వరుసలో వివరించాడు. పాణిని, కాత్యాయణ, యాజ్ఞవల్క్య, వాల్మీకి, మనూరాక్ష, కౌటిల్య మరియు అశ్వలాయన.

కౌటిల్యుడు వివరించిన వ్యవసాయపు వివరాలు దక్షిణ బీహారులో వున్న పరిస్థితులను పోలి వున్నాయి. గ్రామాల పరిమాణం, వాటి జనాభా, మధ్య భారతదేశంలోని ఆటవిక జాతులు, దక్షిణ భారతదేశానికి వ్యాపార మార్గాలు మొదలైనవన్నీ పరిశీలిస్తే కౌటిల్యుడు మగధలో నివసించినట్లు స్పష్టమవుతుంది.

## మతపరమైన ఆధారాలు :

అర్థశాస్త్రంలోని మతపరమైన అంశాలు పరిశీలిస్తే బౌద్ధ, జైన మతావిర్భావం జరిగిన రెండు వందల సంవత్సరాల తర్వాత కాలంలో కౌటిల్యుడు జీవించినట్లు తెలుస్తుంది. వేదపరమైన కర్మకాండలకు కౌటిల్యుడు బాగా ప్రాధాన్యతనిచ్చాడు. రాజ్యానికి సంబంధించిన పీడలను లేదా చెడు ప్రభావాలను తొలగించటానికి వేదాల్లో పేర్కొనబడిన క్రతువులు కౌటిల్యుని కాలంలో వాడుకలో వున్నట్లు తెలుస్తుంది. అగ్నిస్తోమ, మధ్య మోపాపాధ్, బృహస&పతి స్తవన మరియు మత్య కర్మకాండలు, మరియు యజ్ఞాలుగా వాటికున్న ప్రాధాన్యతను గురించి అర్థశాస్త్రంలో పేర్కొనబడింది. ప్రకృతి భీభత్సాలను నివారించేందుకు వేదాలలో పేర్కొనబడిన అగ్ని, వరుణ, ఇంద్ర మరియు మహాకచ్ఛ దేవతల గురించి పేర్కొనబడింది. అయితే, బౌద్ధ, జైన మతాల గురించి ఏ మాత్రం ప్రస్తావన మనకు ఎక్కడ కన్పించదు. దీనికి గల ముఖ్యకారణం బహుశా అప్పటికి ఆ రెండు మతాలు అంత ప్రాధాన్యతను సంతరించుకొని వుండవు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# అర్థశాస్త్ర రచయిత ఎవరు ? ఏ కాలం వాడు?

**1909**వ సంవత్సరంలో ఆర్. శామాశాస్త్రిచే ప్రచురించబడిన కౌటిల్యుని అర్థశాస్త్రముతో దీనిమీద అనేక వాదోపవాదాలు బయలుదేరాయి. కౌటిల్యుడే ఈ గ్రంథాన్ని రచించాడా ? అయితే కౌటిల్యుడు ఏ కాలానికి సంబంధించినవాడు ? అనే అంశంపై తీవ్రమైన విమర్శలు వినవస్తున్నాయి. అయితే అనుశృతిగా వినిపిస్తున్న కథను బట్టి కౌటిల్యుడు ఈ గ్రంథాన్ని రచించాడని, ఈయన నంద వంశాన్ని నిర్మూలించి వారి స్థానంలో చంద్రగుప్తుని మగధ సింహాసనాన్ని అధిష్టింప చేసినట్లుగా చెప్పబడుతుంది. కౌటిల్యుణ్ణే చాణక్యుడని, విష్ణుగుప్తుడని పిలిచేవారని తెలుస్తున్నది. చంద్రగుప్తుడు క్రీ.పూ. 321 ప్రాంతంలో సింహాసనాన్ని అధిష్టించినట్లు చెప్పబడు తున్నందున అర్థశాస్త్ర రచన నాల్గవ శతాబ్దాంతంలో జరిగ వుండవచ్చని ఊహించ బడుతుంది. ఇదే విషయాన్ని శామాశాస్త్రి అనేక అంశాలతో తన ఇంగ్లీషు అనువాదంలో ముందు మాటలో పేర్కొన్నారు. ఇంకా ఈ విషయాన్ని జె.యఫ్. ప్లీట్, హెచ్. జాకోబీ, జె.జె. మేయర్, బి. బ్రిలోయర్, మొదలైన పండితులు సమర్థించారు. కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియాలో యఫ్. డబ్ల్యు, థామస్ సైతం ఖచ్చితమైన కాల నిర్ధారణ కుదరనప్పటికీ యించుమించుగా కౌటిల్యుని అర్థశాస్త్ర రచన మౌర్యుల కాలంలో కాని, మౌర్యుల కాలానికి దగ్గరగా సంబంధం వున్నట్లు పేర్కొని దాని ఆధారంగా ఆ కాలాన్ని అవగతం చేసుకోవటానికి ప్రయత్నించాడు. పైన పేర్కొన్న ప్రాచీన వాదాన్ని అనేకులు ఖండించక పోలేదు. కె. జాలీ, యం. వింటర్ నిట్జ్, ఎ.బి. కీత్, ఓస్టీన్, కె. నాగ్, ప్రాణ్‌నాథ్ మొదలయినవారు వీరిలో ముఖ్యులు.

# కౌటిల్యుడే ఈ గ్రంథాన్ని రచించాడనటానికి ఆధారాలు

1. గ్రంథకర్త గురించి గ్రంథంలో మొదటి అధ్యాయం చివరలో కౌటిల్యుడే ఈ గ్రంథాన్ని రచించినట్లు పేర్కొనబడింది.

   **"సుఖగ్రహణ విజ్ఞేయం తత్వార్థ పదనిశ్చితమ్।**
   **కౌటిల్యేన కృతం శాస్త్రం విముక్త గ్రంథ విస్తరమ్॥**

   సుఖావబోధముగను, తత్వార్థ పదనిశ్చితముగను, గ్రంథవిస్తరణ కాకుండగను కౌటిల్యునిచే ఈ శాస్త్రము వ్రాయబడినదని అర్థశాస్త్రములో వినయాధికారము అనే మొదటి అధికరణలలో ప్రకరణాల సూచికను తెలియజేస్తూ చెప్పబడింది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

2. **సర్వశాస్త్రాణ్యనుక్రమ్య ప్రయోగము ఫలభ్యచ**
**కౌటిల్యేన నరేంద్రార్థే శాసనస్య విధిః కృతః॥**

సమస్త శాస్త్రములను సమగ్రముగ పరిశోధించి, ప్రయోగమును కూడా పరిశీలించి, కౌటిల్యుడు రాజుల కొరకు ఈ శాసన విధిని రచించాడు. అని అధ్యక్ష ప్రచారమనేటటువంటి రెండో అధికరణలలో శాసనాధికారం అనే పదో అధ్యాయం చివర చెప్పబడింది.

3. **యేన శాస్త్రంచ శాస్త్రంచ నందరాజగతాచ భూః**
**అమర్షేణోద్ధృతా న్యాశు తేన శాస్త్రమిదం కృతమ్॥**

నందరాజుల వంశమందున్న శాస్త్రమును శస్త్రముల భూమిని ఎవడు కోపావిష్టుడై త్వరితకాలమున ఉద్ధరించినాడో అతనీ శాస్త్రాన్ని రచించాడు అని తంత్రయుక్తి అనే పదిహేనో అధికరణంలో మొదటి అధ్యాయంలో వ్రాయబడింది.

4. **దృష్ట్వా విప్రతిపత్తిం బహుధా శాస్త్రేషు భాష్యకారాణామ్**
**స్వయమేవ విష్ణుగుప్తశ్చకార సూత్రం చ భాష్యం చ॥**

శాస్త్రములకు భాష్యములు వ్రాసిన వారిలో విప్రతిపత్తులనేకము వుండటాన్ని గమనించి విష్ణుగుప్తుడే స్వయముగ సూత్రమును, భాష్యమును రచించాడు అని గ్రంథాంతంలో పేర్కొనబడింది.

ఇది కాకుండా "కౌటిలీయషాయర్థ శాస్త్రస్య" అని ప్రతి అధికరణం చివర గద్యంలో వున్నటువంటి మాటలు, దీనికితోడు గ్రంథములో తనకు ముందు చెప్పబడిన శాస్త్రకారుల అభిప్రాయాలను ఉటంకిస్తూ, విమర్శిస్తూ తన అభిప్రాయాన్ని వారి అభిప్రాయాల తర్వాత చివరలో "ఇతి కౌటిల్యః" "నేతి కౌటిల్యః" అని వెల్లడించటాన్ని బట్టి ఈ గ్రంథాన్ని కౌటిల్యుడే రచించినట్లు చెప్పవచ్చు.

పైన పేర్కొనినవన్నీ గ్రంథంలో గ్రంథకర్త ద్వారా లభ్యమవుతుండగా, ప్రాచీనకాలపు గ్రంథకర్తల రచనల ద్వారా అర్థశాస్త్రాన్ని కౌటిల్యుడే రచించినట్లుగా కూడా వెల్లడవుతుంది

కామందకుడు తన నీతిసారంలో-



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

**"నీతి శాస్త్రామృతం శ్రీమానర్థశాస్త్ర మహోదధేః**
**య ఉద్ధ్రేనమస్తస్మై విష్ణుగుప్తాయ వేధసేః॥**

అనే శ్లోకంలో అర్థశాస్త్రమనే మహా సముద్రంనుండి నీతిశాస్త్రమనే అమృతాన్ని విష్ణుగుప్తుడు మధించినట్లు పేర్కొన్నాడు.

దండి మహాకవి తన దశకుమార చరిత్రలో అధిష్యయా వద్దండనీతం, ఇయమిదానీ మాచార్య విష్ణుగుప్తేన.

మౌర్యార్థేషడ్భిః శ్లోకసహస్రైః సంక్షిప్తా అని చెప్పాడు. దీనిని బట్టి యిది అర్థశాస్త్రానికి సంబంధించిన రిఫరెన్స్ అని, మౌర్య రాజుల కోసం ఆచార్య విష్ణుగుప్తుడు దండనీతిని ఆరువేల శ్లోకాలలో రచించాడని చెప్పాడని తెలుస్తుంది. అంతేకాకుండా అర్థశాస్త్రములోని అనేక విషయాలను దండి తన గ్రంథంలో పేర్కొన్నాడు. అయితే ఈ గ్రంథకర్త పేరు "విష్ణుగుప్తుడు" లేదా "చాణక్యుడు" అని దండి పేర్కొన్నాడు కాని "కౌటిల్యుడు" అనే పేరు ఎక్కడా ప్రస్తావించలేదు.

విశాఖదత్తుని ముద్రారాక్షస నాటకంలో చాణక్యునికి, "కౌటిల్యుడనే" మరో పేరు వున్నట్లు స్పష్టంగా పేర్కొనబడింది. నాటకంలో ఎక్కడా చాణుక్యుడు లేదా కౌటిల్యుడు అర్థశాస్త్రాన్ని రచించినట్లు పేర్కొనకపోయినప్పటికి, అర్థశాస్త్రాన్ని గురించి విశాఖదత్తుడికి క్షుణ్ణంగా తెలుసు అనే అభిప్రాయాన్ని కలిగిస్తుంది. అంతేకాదు, కౌటిల్యుడు అర్థశాస్త్రంలో పేర్కొన్న వ్యూహాలు, రాజనీతి సూత్రాల ననుసరించి విశాఖదత్తుడు తన నాటకాన్ని నడిపించాడు.

జైనుల పవిత్ర గ్రంథమైన "నంది సూత్రం" కౌటిల్యుని అర్థశాస్త్రాన్ని పేర్కొని, మిధ్యాశాస్త్రాలలో అది ఒకటి అని పేర్కొన్నది.

బాణుడు తన కాదంబరిలో "కిం మాతేషాం సాంప్రతం యేషాం అతి నృశంస ప్రాయోపదేశం నిర్ఘృణం కౌటిల్య శాస్త్రం ప్రమాణం" అని వ్రాశాడు. కాబట్టి క్రీ॥ శ॥ ఐదు లేక ఆరవ శతాబ్దంలో కౌటిల్యుడు అర్థశాస్త్రాన్ని రచించాడనే విషయాన్ని నమ్ముతున్నట్లుగా అర్థమౌతుంది. కౌటిల్యుడు నందవంశ నిర్మూలనానికి కారకుడని, చంద్రగుప్తుణ్ణి సింహాసనానికి తీసుకొని రావటంలో ప్రధాన సూత్రధారి అనికౌటిల్యుణ్ణే చాణుక్యుడు, విష్ణుగుప్తుడు అనే వివిధ నామాలతో పిలిచే వారనేది స్పష్టమవుతుంది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# అర్థశాస్త్రం కౌటిల్యుని రచన కాదనేవారి వాదాలు

అర్థశాస్త్రం కౌటిల్యుని రచన కాదని చెప్పేవారు కూడా కొన్ని కారణాలను చూసి పైన పేర్కొన్న సిద్ధాంతాలను ఖండిస్తున్నారు. వీరు తొలుత గ్రంథరచన గురించి గ్రంథంలో గ్రంథకర్త రాసినట్లు చెప్పబడిన అంశాలనే ప్రశ్నిస్తున్నారు. మొదటి ప్రకరణాధికారాలను తెలిపే సందర్భంలో పేర్కొన్న శ్లోకం (1.1.19) కౌటిల్యుడిది అయి వుండదని, తర్వాతి వారెవరో చేర్చి వుండవచ్చని పేర్కొంటున్నారు. అదే విధంగా మిగిలిన శ్లోకాలూను, వీటికి తోడుగా అధికరణాల చివరి పద్యములలో "కౌటిలీయ సార్థశాస్త్రస్య" అనే మాటలకు కౌటిల్యుడే రచించాడనే అర్థం కాదని, కౌటిల్యుని సంప్రదాయమునకు సంబంధించినదని వారి భావన. "ఇతి కౌటిల్యః" "నేతికౌటిల్యః " అనే మాటలు సయితం కౌటిల్యుడే చెప్పినట్లుగా తోచవని "కౌటిల్యుడే వ్రాసి వున్నట్లయితే" "ఇది నా అభిప్రాయం" "ఇది నా అభిప్రాయము కాదు" అనే మాటలను వాడి వుండేవాడని, కౌటిల్యుడు కాకుండా యితరులెవరో వ్రాసి కౌటిల్యునికి ఆపాదించి వుండవచ్చునని వీరి అభిప్రాయం. కాని ఇది సరయిన అభిప్రాయం కాదని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రాచీన గ్రంథకర్తలు తమ అభిప్రాయాలను సమర్థించుకునే సందర్భంలో "నా" అనే పదం ఉపయోగించక తమ పేరును ఉపయోగించుకొనుట సాంప్రదాయం. కాబట్టి "ఇతి కౌటిల్యః" "నేతి కౌటిల్యః" అనే మాటలన్నంత మాత్రాన అర్థశాస్త్రం కౌటిల్యునిచే రచింపబడలేదని చెప్పటం సబబు కాదు. ఇవే కాకుండా కౌటిల్యుడు ఈ గ్రంథాన్ని రచించలేదని చెప్పటానికి ఇంకా అనేక వాదాలు చేయటం జరిగింది. దీనిలో మొదటిది అసలు చంద్రగుప్తమౌర్యుని కాలంలో కౌటిల్యుడనేవాడు లేడనేది. ఈ సందర్భంలో ఆర్.జి. భండార్కర్ యిలా అంటున్నారు. "పతంజలి తన మహాభాష్యంలో మౌర్యచంద్రగుప్తుని సభ గురించి పేర్కొన్నాడు. కాని కౌటిల్యుడి గురించి పేర్కొనలేదు. కాబట్టి కౌటిల్యుడు మహాభాష్యం తర్వాత కాలం వాడయి వుంటాడని" పేర్కొన్నాడు. అదే విధంగా సెల్యూకస్ రాయబారి అయిన మెగస్తనీస్ చంద్రగుప్తమౌర్యుని కాలం గురించిన వివరణలో ఎక్కడా కౌటిల్యుని ప్రస్తావన తీసుకొని రాలేదని వింటర్ నిడ్జ్ పేర్కొన్నాడు. అయితే ఈ రెండు వాదాలలోను బలం లేదని చెప్పవచ్చు. ఎందుకంటే పతంజలి తన గ్రంథములో చంద్రగుప్తుని సభను గురించి, మౌర్యుల గురించి ప్రస్తావించాడు కాని ఎక్కడా సభలో వున్న వ్యక్తుల గురించి కాని, పరిపాలన గురించి కాని పేర్కొనలేదు. కాబట్టి కౌటిల్యుని ప్రస్తావన ప్రత్యేకంగా లేదని, కౌటిల్యుడా కాలం వాడు కాదని చెప్పటం సమంజసం కాదు. సందర్భోచితంగా తన



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అవసరాన్నిబట్టి సంఘటనలను, వ్యక్తులను పేర్కొన్నాడు కాని ప్రత్యేకించి ఎవరి గురించీ వివరించలేదు. అదే విధంగా మెగస్తనీస్ కూడా చంద్రగుప్తుని మంత్రులెవరి గురించీ పేర్కొనలేదు. చంద్రగుప్తుడు మంత్రుల సాయం లేకుండా పరిపాలన చేసి వుండడనేది మనమూహించగలము. అంతేకాకుండా మెగస్తనీస్ గ్రంథము అయిన "ఇండిక"లో కొన్ని భాగాలు మాత్రమే లభ్యమయ్యాయి. మరి శిథిలమైన భాగాలలో ఏమున్నదో ఎవరికెరుక ?

ఒకవేళ చంద్రగుప్తుని మంత్రులలో కౌటిల్యుడనేవాడు ఒకరు వున్నప్పటికి అతనీ గ్రంథకర్త కాదని మరికొందరి విమర్శకుల వాదం. వీరేమంటారంటే గ్రంథంలో ఎక్కడా చంద్రగుప్తుని గురించికాని, అతని సామ్రాజ్యం గురించికాని, కనీసం పాటలీపుత్రాన్ని కాని వివరించలేదు. కీత్ ఇలా అంటాడు. "అర్థశాస్త్ర రచయితకు నందుల నిర్మూలన, చంద్రగుప్తుడు రాజ్యాన్ని చేజిక్కించుకునేందుకు చేసిన యుద్ధాలు, తన చక్రవర్తి పేరు, అతని కుటుంబం, అతని దేశం, అతని రాజధాని మొదలైన విషయాల గురించి అవగాహన వున్నట్లు మనకు ఎక్కడా బోధపడదు."

పై విమర్శలకు సమాధానంగా గమనించాల్సిన విషయాలు కొన్ని వున్నాయి. పాటలీపుత్రమే కాదు, అర్థశాస్త్రంలో ఏ నగరాన్నిగాని, వ్యక్తిని గాని, సంఘటనలను గాని పేర్కొనలేదు. అతను పేర్కొన్న ప్రదేశాలయినా ఆయా ప్రాంతాలలో లభ్యమయ్యే ఉత్పత్తుల గురించి వివరించే సందర్భంలో ఉటంకించడం జరిగింది. కౌటిల్యుడు పేర్కొన్న నేపాళము, పౌండ్రకము, అపరాంతము, మగధ. మేకల మొదలయిన ప్రదేశాలన్నీ పణ్య పదార్థాలకు చెందినట్టివి. పాటలీపుత్రానికి కూడా అటువంటి ప్రాశస్త్యమేమైనా వున్నట్లయితే పేర్కొనేవాడేమో! రాజప్రసాద నిర్మాణపు నియమాలను పేర్కొన్న వ్యక్తికి పాటలీపుత్రం గురించి తెలియదా అని జాలీ సందేహం. కాని అర్థశాస్త్రంలో రాజప్రసాదం అనేది ఏ రాజ్యంలోనైనా, ఏ నగరంలోనైనా ఎలా నిర్మింపబడాలనే సాధారణమైన నియమాలను వెల్లడించింది కానీ, ప్రత్యేకించి పాటపుత్ర రాజప్రసాదాల గురించి పేర్కొనలేదు.

వాత్స్యాయనుడు రచించిన కామసూత్ర గ్రంథానికి సంబంధించినది మరో వివాదము. వాత్స్యాయనుడు క్రీ॥శ॥ మూడవ శతాబ్దానికో, నాలుగో శతాబ్దానికో చెందినవాడు. అతనికి పూర్వం వున్నవాడు కౌటిల్యుని అర్థశాస్త్రముతో పరిచయమున్న వారు కారు. పరిచయమున్న వారిలో ఇతడే మొదటివాడని చెప్పబడుతుంది. వాత్స్యాయనుని శైలి కూడా కౌటిల్యుని శైలివలె ఉన్నది. పైగా అతను అనేక విషయాలలో



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కౌటిల్యుణ్ని అనుసరించాడు. అందువల్ల కౌటిల్యుని కాలము, వాత్సాయనుని కాలమునకు సమీపమున వుండి వుండవచ్చుని, కాబట్టి వాత్సాయనుడు కూడా మూడో శతాబ్దం వాడో, నాలుగో శతాబ్దంవాడో కనుక కౌటిల్యుడు రెండో శతాబ్దం వాడని వీరి వాదన. కాని యిది సరయిన వాదనగా కనిపించదు. కేవలం శైలిలోని పోలికలనుబట్టి కాలనిర్ణయము చేయటం సహేతుకమైనది కాదు. వాత్స్యాయనుని కాలం నాటికి కౌటిల్యుని గ్రంథము మిక్కిలి ప్రాచీనమైనదవడం చేతనే అతనికి కౌటిల్యునిపై అత్యంత గౌరవము ఏర్పడి వుంటుందనేది సమంజసంగా కన్పిస్తుంది.

అర్థశాస్త్రములో పేర్కొనబడిన కొన్ని ప్రాంతాలనుబట్టి అది తర్వాత కాలం నాటిదని కొందరు చెప్పటం జరిగింది. గ్రంథములో పేర్కొన్న చీనా, హారహూర, కపిల, కాంభోజ, ఆరల్లు, బాహ్లిక, సువర్ణ కుడ్య, సువర్ణభూమి, పాండ్యకవాట, తామ్రపర్ణి మొదలయిన ప్రదేశములతో క్రీ॥పూ॥ నాల్గవ శతాబ్దము వరకు ఉత్తర భారతదేశములో వారికి పరిచయం లేదని, తర్వాత కాలంలోనే వారికి ఆ ప్రాంతాలతో పరిచయం కలిగిందని, అందువల్ల కౌటిల్యుడు నాల్గవ శతాబ్దం తర్వాత వాడని మరి కొందరి అభిప్రాయం. చిన్ అనేది క్రీ॥పూ॥ 722 ప్రాంతానికే వుండేదని చీనా దేశం నుండి మరి యితర ప్రాంతాలనుండి వస్తువులు మన దేశంలోకి వస్తున్నట్లు ఆధారాలున్నాయి. అదే విధంగా క్రీ॥పూ॥ 4వ శతాబ్ది ప్రాంతానికే దక్షిణ భారతదేశము నుండి ముత్యాలు, నేపాల్ నుండి దుప్పట్లు (కంబళ్ళు) మొదలయినవి ఉత్తర భారతదేశానికి చేరుతూ వుండేవి. క్రీ.పూ. నాల్గవ శతాబ్దానికి పూర్వమే బాబిలోన్, ఇరాన్, మొదలైన ప్రాంతాలలో వాణిజ్య సంబంధాలుండేవని సింధునాగరికత శిధిలాలనుబట్టి తెలుస్తున్నది. కాబట్టి పైన పేర్కొన్న ప్రాంతాలలో ముందునుండే సంబంధాలున్నాయి కనుక ఈ వాదంలోనూ పస లేదు.

కాలనిర్థారణకు అర్థశాస్త్రము, మహాభారతము, ధర్మశాస్త్రాలమధ్య పోలికలు పసికట్టడం అసందర్భంగా వుంది. ఎందుకంటే ఈ మూడింటి ప్రధాన ఉద్దేశ్యాలే వేరు కనుక, వీటి మధ్య పోలికల ఆధారంగా కాల నిర్థారణ చేయటం తగని పని.

శిల్పశాస్త్రాలను ఆధారం చేసుకుని స్టీన్ పండితుడు అర్థశాస్త్రం తర్వాత కాలం నాటిదని, ప్రాచీన భారతీయులకు శిల్పశాస్త్ర పరిజ్ఞానంలేదని పేర్కొన్నాడు. అయితే ప్రాచీన కాలపు శిల్పశాస్త్రాలు మనకు లభ్యం కానంత మాత్రాన ప్రాచీనకాలంలో శిల్పశాస్త్రం లేదనుట పొరపాటు. అలెగ్జాండర్‌కి సంబంధించిన చరిత్ర వ్రాసినవాడు సయితం దుర్గ నిర్మాణాల గురించి వివరంగా పేర్కొన్నారనే విషయం మనం యిక్కడ మరవకూడదు. దీనికితోడు అర్థశాస్త్ర ప్రధానోద్దేశ్యం శిల్పశాస్త్రానికి భిన్నమైనది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అర్థశాస్త్రమనేది కౌటిల్యుని తర్వాత ఎవరో వ్రాసినటువంటిదని లేదా కౌటిల్యుని రాజనీతి పాఠశాలకు సంబంధించినవాడు వ్రాశారనేది మరో వాదం. అయితే ఇది కూడా నమ్మదగిన విషయం అనిపించదు. ఎందుకంటే, ఇది కౌటిల్యుని శిష్యులే వ్రాశారని అనుకొన్నా, వారు కౌటిల్యుడు చెప్పిన విషయాలు యథాతథంగా కంఠస్థం చేసి గ్రంథస్థం చేశారని చెప్పవచ్చు. ప్రాచీన కాలంలో చదువు అంటే వల్లె వేయటం, సాధన చేయటమే కదా! పుస్తకం అంతా ఒకే భాషలో, ఒకే శైలిలో ఎక్కడా తేడా లేకుండా వుండటాన్ని గమనించవచ్చు. ఏ భాగం కూడా తర్వాత కాలంలో వ్రాసిన దానిలా కనిపించదు. అందువల్ల ఈ వాదన కూడా అర్థరహితమనే చెప్పవచ్చు.

కాబట్టి పైన పేర్కొన్న వాదోపవాదా లన్నింటిని పరిశీలించిన తర్వాత అర్థశాస్త్రాన్ని వ్రాసినవాడు కౌటిల్యుడే అని, ఆయనకే విష్ణుగుప్తుడు, చాణక్యుడు మొదలైన పేర్లు వున్నాయని, నందవంశాన్ని నిర్మూలించి, మౌర్యసామ్రాజ్యాన్ని స్థాపించిన చంద్రగుప్తునికి కుడి భుజమని చెప్పవచ్చు. ఈ అంశాలనుబట్టి కౌటిల్యుడు క్రీ.పూ. నాల్గవ శతాబ్దానికి చెందిన వాడని నమ్మవచ్చు. క్రీ.శ. ఐదు, ఆరు శతాబ్దాల నుండి యీ విషయమే దేశమంతా ప్రచారంలో వుంది. పైగా దీనిని కాదనేందుకు బలమైన ఆధారాలేవీ కనిపించవు.

## కౌటిల్యుడే ప్రాంతం వాడు ?

కౌటిల్యుడు భారతదేశంలో ఏ ప్రాంతానికి చెందినవాడనే విషయం నేటికీ యిదమిద్ధంగా తేల్చి చెప్పబడలేదు. పరిశోధకులు మాత్రం ఇతడు దక్షిణాదివాడని, ఉత్తరాదివాడని విపరీతమైన ఊహాగానాలు చేసినప్పటికీ ఇవేవీ నిర్ధారించబడలేదు.

## దక్షిణాదివాడని పేర్కొనడానికి గల కారణాలు :

1. మార్గాల గురించి వివరించే సందర్భంలో ఉత్తర మార్గముతో పోల్చి శంఖాలు, వజ్రాలు, మణులు, ముత్యాలు లభించే దక్షిణాపథానికి వెళ్ళే దక్షిణ మార్గము ఉత్తమమైనదని కౌటిల్యుడు పేర్కొనటం.
2. అర్థశాస్త్రపు వ్రాత ప్రతులు అనేకం దక్షిణ దేశంలో లభించటం.
3. బౌధాయనుని సూత్రాల వివరణ చాలావరకు కౌటిల్యుని వివరణకు దగ్గరగా వుండటం, బౌధాయనుడు దక్షిణాదివాడు కనుక కౌటిల్యుడు కూడా దక్షిణాదివాడయి వుంటాడని అనుకోవటం.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

4. దండి మహాకవికి మిగిలిన సంస్కృత గ్రంథములతో పోల్చి చూసినపుడు అర్థశాస్త్రముతో అత్యంత సన్నిహిత పరిచయమున్నది. కౌటిల్యుడు దక్షిణాది వాడు కనుకనే దండికి అర్థశాస్త్రముతో ఇంత సన్నిహిత సంబంధం వుండి వుంటుంది. ఎందుకంటే దండి కూడా దక్షిణాదివాడు కాబట్టి.

దక్షిణదేశములోని రత్నాలు విలువైనవి కావటాన కౌటిల్యుడు వాటిని ప్రశంసించి వుంటాడు. అందువల్ల స్వంత ప్రాంతం మీద మమకారంతో దక్షిణాదిని ప్రశంసించి వుంటాడని ఆపాదించటం అసమంజసం.

బౌధాయనుడు, కౌటిల్యుడు ఇద్దరూ తమకి కావలసిన వివరాలను ఒకే మూల గ్రంథము నుండి తీసుకొని వుండవచ్చు. దండి మహాకవి అర్థశాస్త్రములోని అనేక విషయాల ద్వారా తన కథ నడిపించుకున్నాడు. అందువల్ల ఆయనకు సన్నిహిత పరిచయముండి వుండవచ్చు. అలా అనుకుంటే దక్షిణాదివాడు కాకపోయినా విశాఖదత్తుడు తన ముద్రారాక్షసంలో అర్థశాస్త్రంతో ఎక్కువ పరిచయం కలిగి ఉండలేదా ? అంతమాత్రాన విశాఖదత్తుని దక్షిణాదివాడని పేర్కొనగలమా ? లేక కౌటిల్యుడు ఉత్తరాదివాడని ఏకంగా నిర్ణయానికి రాగలమా ? ఇటీవల కాలంలో ఉత్తర భారతదేశంలో సయితం అర్థశాస్త్ర వ్రాత ప్రతులు లభించాయి. అందువల్ల పైన పేర్కొన్న కారణాలను బట్టి కౌటిల్యుడు దక్షిణాదివాడని ఖచ్చితంగా నిరూపించలేము.

## ఉత్తరమున ఆర్యావర్తము వాడనుటకు గల కారణాలు :

1. అర్థశాస్త్రములో 18 ముహూర్తములు గల పగలు అతి దీర్ఘమైనదని కౌటిల్యుడు పేర్కొన్నాడు. అటువంటి సుదీర్ఘమైన పగలు ఉత్తరదేశంలోనే కన్పిస్తుంది.
2. ఆషాఢమాసంలో మధ్యాహ్నన నీడ వున్నట్లు పేర్కొనబడింది. ఇది కూడా వుత్తర ప్రాంతంలోనే కనిపిస్తుంది.
3. వర్షపాతం అధికంగా వుండే ప్రాంతాలను పేర్కొన్నప్పుడు కూడా ఉత్తర ప్రాంతాలయిన అశ్మక, అవంతి, అపరాంత, హైమస్య మొదలైన ప్రాంతాలను పేర్కొన్నాడు కాని, దక్షిణ ప్రాంతాలను వేటినీ పేర్కొనలేదు.
4. వాక్పారుష్యమును వివరించే సందర్భంలోను ఉత్తరదేశంలోని ప్రాజ్ఞన గాంధార దేశాన్ని పేర్కొన్నాడు కాని దక్షిణ ప్రాంతాలను వేటినీ పేర్కొనలేదు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అయితే ఈ విషయాలనుబట్టి కౌటిల్యుడు ఉత్తర ప్రాంతము వాడని నిర్ధారించలేము. వర్షపాతం, నీడ, పగలు మొదలైన విషయాలు ఎక్కడ అధికంగా వుంటే అక్కడివే వివరించటం జరుగుతుంది. కాని ప్రాంతీయాభిమానంతో ఉత్తర, దక్షిణ ప్రాంతాలవారు తమకు ఇష్టమైన రీతిలో వ్రాయరు కదా!

కాబట్టి కౌటిల్యుడు ఉత్తర ప్రాంతం వాడా ? దక్షిణ ప్రాంతం వాడా ? అనేది నేటికీ వివాదాస్పదమే, బౌద్ధ గ్రంథాలు మాత్రం అతను తక్షశిల ప్రాంతం వాడని పేర్కొంటున్నాయి. లభ్యమవుతున్న సమాచారాన్ని బట్టి ఉత్తర ప్రాంతం వాడనే ఎక్కువ భాగం నమ్మాల్సి వస్తుంది.

## గ్రంథ విభజన - విషయ వస్తువు

సాధారణంగా ప్రతి గ్రంథాన్ని కొన్ని అధ్యాయాలుగా విభజించటం పరిపాటి. ఉదాహరణకు రామాయణాన్ని కాండలుగాను, మహాభారతాన్ని పర్వములుగ, భాగవతాన్ని స్కంధాలుగాను విభజించారు. అదే విధంగా కౌటిల్యుడు తన గ్రంథాన్ని అధికరణాలుగా విభజించాడు. మొత్తం గ్రంథాన్ని పదిహేను అధికరణాలుగా విభజించడం జరిగింది. ఒక్కో అధికరణములో ఒక్కో ప్రధాన విషయం వివరించబడింది. మొదటి ఐదు అధికరణాలలో రాజ్యపాలనకు సంబంధించిన (తంత్ర) విషయాలు వివరించబడ్డాయి. రాజ్యము దృష్ట్యా ఇవి ఆంతరంగిక వ్యవహారములుగా పేర్కొనబడ్డాయి. తర్వాత ఆరు నుండి పధ్నాలుగు వరకు అంటే ఎనిమిది అధికరణాలలో బాహ్య వ్యవహారాలు చర్చించబడ్డాయి. అంటే రాజ్యాన్ని పాలించే రాజు ఇతర రాజులపట్ల ప్రవర్తించాల్సిన విధానము (అవప) గురించి వివరించాడు. చివర రెండు అధికరణాలలో ఇతర విషయాలను తెలియజేయటం జరిగింది. మొదటి అధ్యాయంలో ప్రకరణాల విభజన లేదు. తర్వాత 149 అధ్యాయాలలో 180 ప్రకరణాలు వున్నాయి. దాదాపు గ్రంథమంతా గద్యరూపంలో వున్నది కాని అధ్యాయాల చివరి భాగంలో మాత్రం శ్లోకాలున్నాయి.

మొదటి అధికరణము : వినయాధికారికము (1-57)

దీనిలో పరిపాలకుడిగా రాజు చేయవలసిన విధులు వున్నాయి. రాజపుత్రుని విద్య, అమాత్యుల ఇతర అధికారుల నియామకం, రాజు యొక్క రోజువారీ కార్యక్రమాల వివరాలు మొదలైనవి వున్నాయి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రెండో అధికరణము : అధ్యక్ష ప్రచారము (58-179)

రాజ్యానికి సంబంధించిన వివిధ అధికారుల గురించి వివరించ బడింది. వివిధ రంగాలలో రాజ్యపాలనకు సంబంధించిన విషయాలు చర్చించబడ్డాయి. దుర్గ నిర్మాణాలు, ఖాళీగా పడివున్న భూముల వివరాలు, రాజధాని నిర్మాణము మొదలైన విషయాలు దీనిలో చేర్చబడ్డాయి.

మూడో అధికరణము : ధర్మస్థీయము (180-245)

ఇందులో పూర్తిగా న్యాయపరిపాలనకు సంబంధించిన న్యాయ సూత్రాలు వివరించబడ్డాయి.

నాలుగో అధికరణము : కంటకశోదనము (246-288)

నేరాల అణచివేత గురించి తెలియజేస్తుంది. దొంగలను, హంతకులను, దోపిడీగాండ్రను ఎలా పసిగట్టాలి ? ఎలా శిక్షించాలి ? అనే అంశాలను చర్చిస్తుంది.

అయిదో అధికరణము : యోగవృత్తము (289-314)

అత్యయిక పరిస్థితులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తులను ఎలా అరికట్టాలి ? రాజ్యంలో పనిచేసే వివిధ సేవకుల జీతపు స్కేళ్ళ వివరాలు. రాజ్యంలో ఉన్నతోద్యోగానికి ఎలా ఎదగాలి ? దాన్ని ఎలా నిలబెట్టుకోవాలి ? రాజు మరణించిన యెడల పరిపాలన నిరాటంకంగా కొనసాగించటానికి ప్రధానామాత్యుడు ఎలా వ్యవహరించాలి ? అనే విషయాలు తెలియజేస్తుంది.

ఆరో అధికరణము : మండలయోని (315-322)

రాజ్యానికి వుండాల్సి ఏడు అంగాలు, వాటిలో ఒక్కొక్క దానికి వుండాల్సిన సుగుణాలు వివరించబడ్డాయి.

ఏడో అధికరణము : షాడ్గుణ్యము (323-393)

వైదేశిక నీతిని అనుసరించడానికి గల ఆరు గుణాల గురించి వివరించబడింది. ఏయే సందర్భాలలో, ఏయే గుణాలను ఆశ్రయించాలో, యిందులో పొందుపరచ బడింది. ప్రపంచాన్ని జయించడమే రాజు యొక్క పరమావధి అని ఈ సందర్భంలో శత్రువుల నెదుర్కొనే వ్యూహాలు మొదలైనవి వివరించబడ్డాయి.

ఎనిమిదో అధికరణము : (వ్యసనాధికారము (394-415)

ప్రకృతులకు సంభవించు ఆపదలు, ఏ ప్రకృతికి సంభవించు ఆపదలు రాజ్యానికి ఎక్కువ ప్రమాదకరాలు అనే విషయాలు చర్చించబడ్డాయి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

తొమ్మిదో అధికరణము : అభియానము చేయువాని కార్యము (416-444)

దీనిలో యుద్ధానికి సన్నాహాలు, దండయాత్రకు సేనల తరలింపు, దండయాత్ర ఆరంభించడానికి అనువైన ఋతువులు, దండయాత్రకు సంబంధించి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు, రాగల ప్రమాదాలు మొదలైన వాటిని వివరిస్తుంది.

పదో అధికరణము : సాంగ్రామికము (445-464)

యుద్ధానికి బయలుదేరిన రాజు శిబిరాలను ఎలా ఏర్పాటు చేసుకోవాలి ? సైన్యాన్ని ఎలా ముందుకు నడపాలి ? యుద్ధరీతులు, వివిధరకాల వ్యూహాలు మొదలైనవి వివరించబడ్డాయి.

పదకొండో అధికరణము : సంఘవృత్తము (465-469)

సామ్రాజ్యాన్ని కాంక్షించు రాజులు (విజిగీషు) సంఘాలను ఎలా వశపరచుకోవాలో, సంఘాలలో విభేదాలు ఏయే రకంగా కల్పించాలో దీనిలో వివరించబడింది.

పన్నెండో అధికరణము : ఆబలీయసము (470-485)

దీనిలో బలహీనుడైన రాజు, బలవంతుడైన రాజు తన మీద దండెత్త దలచినపుడు ఏ విధంగా ప్రవర్తించాలనేది చర్చించబడింది.

పదమూడో అధికరణము : దుర్గ లంభోపాయము (486-507)

శత్రువుల దుర్గాలను వశపరచుకునే సాధనాలు, గెలుపొందిన ప్రాంతాలను విజిగీషు ఎలా పరిపాలించాలో అనేది వివరించబడింది.

పధ్నాలుగో అధికరణము : ఔపనిషధికము (508-525)

అద్భుత క్రియలు, మంత్రతంత్రముల మూలంగా శత్రువులను, ద్రోహులను మట్టుపెట్టడం వివరించబడింది.

పదిహేనో అధికరణము : తంత్రయుక్తి (526-530)

శాస్త్రములో సమర్థింపబడిన సిద్ధాంతాలను సమర్థించడానికి గ్రంథకర్త ఉపయోగించిన సాధనాలు తంత్రయుక్తులు. ఈ యుక్తులు ముప్పయ్ రెండు. వీటిని ఉదాహరణ సయితంగా దీనిలో వివరంచటము జరిగింది.

స్థూలంగా చెప్పబడిన ఈ విషయాల నుండి మనకు అర్థమయ్యేదేమంటే రాజ్యపాలన, వైదేశిక నీతికి సంబంధించిన అన్ని విషయాలు దీనిలో కూలంకషంగా చర్చించబడ్డాయి. రాజు యొక్క ప్రధాన లక్ష్యం ప్రపంచాన్ని జయించటమని, ఆ లక్ష్యసాధనకు మార్గాలను కౌటిల్యుడు ఈ శాస్త్రంలో వివరించాడు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# రాజ్యం - రాజు

అర్థశాస్త్రం రాజ్యం యొక్క పుట్టుకను, స్వభావాన్ని, విధులను పరిశీలించేందు కని ప్రధానంగా వ్రాయబడిన గ్రంథము కాదు. కొద్దిమంది ఎందరినో పరిపాలించటం ఎందుకని గాని, ఈ కొద్దిమంది పరిపాలనలో అత్యధిక జనాభా సంతృప్తులుగా వుండటం ఎందుకనే విషయాన్ని కూడా, యిది పరిశీలించదు. ఎన్నిరకాల రాజరికపు వ్యవస్థలు ఉన్నాయి ? వాటిల్లో మంచి-చెడు అనే అంశాలను కూడా యిది వివరించదు. ఇటువంటి వాటికి సంబంధించినంతవరకు సందర్భానుసార వివరణలు తప్పిస్తే వివరంగా వర్ణనలు లభ్యం కావు. దీనియొక్క ప్రధాన ఉద్దేశం ఆదర్శపాలన ఎలా వుండాలనేది. కనుక పై విషయాలకు సంబంధించిన విషయాలకు అంత ప్రాధాన్యత యివ్వటం జరగలేదు.

ఆ రోజుల్లో ఏకస్వామ్యమే ఎక్కువగా అమలులో వున్నట్లు అర్థమవుతుంది. అర్థశాస్త్రం కూడా పూర్తిగా ఒక రాజుకి, ఒక రాజ్యానికి మాత్రమే సంబంధించి వివరించబడింది. కనుక సాధారణంగా రాజ్యాలు ఏకస్వామికములుగా వుండేవని చెప్పుకోవచ్చు. ఏకస్వామికము వివరణ గురించి మొదటి అధికరణములో స్వవిషయములోని కృత్యాకృత్య పక్షముల వారి పరిశీలనములో ఇలా వివరించారు. మత్స్యన్యాయముచే (చిన్న చేపను పెద్ద చేప మింగటం) భయపడినటువంటి మానవులు వివస్వతుని కుమారుడైన మనువుని రాజుగా ఎన్నుకొన్నారు. తాము పండించే పంటలో ఆరోవంతు, వ్యాపార వస్తువులలోను, ధనలాభములోను పదోవంతు ఇచ్చేటట్లు ఒప్పందం చేసుకొన్నారు. దీనికి బదులుగా రాజు ప్రజల యోగక్షేమాలను పరిరక్షించేవాడు. కాబట్టి దీనినిబట్టి తొలి ప్రభువు మనువు అని, యీయన దైవాంశ సంభూతుడని తెలుస్తున్నది. రాజ పదవి ఇంద్రపదవి లాంటిదని, రాజుని అవమానించిన వారు దేవతల శిక్షకు పాత్రులవుతారని పేర్కొనబడింది. రాజుయొక్క ప్రధాన విధి ప్రజలను రక్షించటం. ప్రజలను రక్షించే రాజు స్వర్గానికి వెడతాడని, రక్షించని రాజు, ధర్మ విరుద్ధంగా ప్రజలను శిక్షించే రాజు విపరీత ఫలాన్ని అనుభవిస్తాడని చెప్పబడింది. కంటక శోధనమనే నాలుగో అధ్యాయములో రాజు ప్రజలను ఎలా రక్షించాలనేది వివరించబడింది. సంఘ విద్రోహ శక్తులనుండి, మోసకారులయిన చేతివృత్తుల వారినుండి, వ్యాపారస్తుల నుండి, దొంగల నుండి, దోపిడి గాంగ్ర నుండి, హత్యలుచేసే వారినుండి ప్రజలను రాజు రక్షించాలి. అంతే కాకుండా, అగ్ని, వరదలు మొదలైన ప్రకృతి భీభత్సాలవంటి సమయంలో కూడా రాజు ప్రజలను రక్షించాలి. ప్రజల సుఖమే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రాజుల సుఖము, ప్రజల హితమే రాజునకు హితము. తన ప్రియమే రాజునకు హితము కాకూడదు. ప్రజలకు ఏది హితమో, అదే రాజునకు హితము, అశోకుడు యిటువంటి విధానాన్నే అనుసరించినట్లు మనకు అతని శాసనాల ద్వారా తెలుస్తున్నది. ప్రజలకు హితము చేయటానికి రాజు అనేక కార్యకలాపాలను చేపట్టాల్సి వుంటుంది. క్రొత్త ప్రదేశాలలో జనపదాల నిర్మాణం చెఱువులు త్రవ్వించటం, ఆనకట్టలు కట్టించటం, సేద్యపునీటి సౌకర్యాలు యేర్పాటు చేయించటం, పచ్చిక బయలులు యేర్పాటు చేయించటం, వ్యాపార మార్గాలను యేర్పాటు చేయించటం, వాటన్నింటిని సురక్షితంగా వుండేలా కాపలా యేర్పాట్లు చేయించటం, గనులు మొదలైనవి ఏర్పాటుచేసి ప్రజలకు మేలు కలిగేలా చూడాలి. విదేశీ నీతికి సంబంధించిన విషయాలలోనూ, రాజ్యానికి సంబంధించిన ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, అవసరమైతే విజిగీషువు శత్రువులతో సయితం మైత్రిని పాటించాలని పేర్కొనబడింది. వస్తువు కొనుగోలు, అమ్మకాల విషయంలోనూ ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత యివ్వాలన్నాడు. రాజ్యానికి లాభం కలిగించేదయినా ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే విషయాలను విడనాడాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రాజు ప్రజలను కన్నబిడ్డలలా ఆదుకోవాలి. వర్ణాశ్రమ ధర్మాలను పరిరక్షించటంలో ప్రధాన బాధ్యత వహించాలి. వేదాలలో చెప్పబడిన ధర్మాలను తప్పనిసరిగా పాటించాలని, స్వధర్మాలను ఆచరించటం వలన స్వర్గము, శాశ్వత సుఖం లభిస్తుందని, అతిక్రమించినట్లయితే సంకరము జరిగి లోకం నశిస్తుందని పేర్కొన్నారు. కాబట్టి ధర్మాలను రక్షించటానికి రాజు దండాన్ని ధరించాలి. రాజదండము అధికార చిహ్నము. న్యాయ విరుద్ధముగ ప్రవర్తించే వారిని దండముతో కొట్టి శిక్షించటం ద్వారానే రాజుల పరిపాలన ఆరంభమైంది. రాజు అన్యాయముగా దండిస్తే ప్రజల కోపానికి కారణభూతుడవుతాడు. కాబట్టి ప్రజలకు యిబ్బంది కలిగించకుండా ప్రజానురంజకంగా, ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాజు రాజ్యం చేయాలి.

## రాజ్యానికి ఉండవలసిన అంగములు

**రా**జు, అమాత్యుడు, జనపదము, దుర్గము, కోశము, సేన, మిత్రుడు. యివి రాజ్యానికి వుండవలసిన ఏడు అంగములు. కామందకుడుగాని, కౌటిల్యుడుగాని రాజ్యమంటే ఏమిటో నిర్వచించలేదు. కొన్ని సందర్భాలలో రాజ్యమంటే రాజు, అతని మంత్రులనే పేర్కొనటం జరిగింది. అయితే రాజు ఒక్కడే వుంటే అది మంచిదని పించుకోదంటాడు శుక్రుడు. ప్రాచీన హిందూ ధర్మకర్తలు రాజ్యానికి ఏడు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అంగాలుండాలని పేర్కొన్నారు. అయితే ఈ అంగాలలో 'ప్రకృతులలో ఏది ముఖ్యమైనది అనే విషయంలో ప్రాచీనకాలపు ఆచార్యులకు, కౌటిల్యునికి భేదాభిప్రాయాలున్నాయి. ప్రకృతుల నేడింటిని సంక్షిప్తపరచి కౌటిల్యుడు రాజు, రాజ్యమని రెండుగా పేర్కొన్నాడు. ఎందుకంటే మంత్రి, పురోహితులను, సేవకులను నియమించేవాడు. అధ్యక్షుల పనులను శాసించేవాడు. సైన్యాన్ని సమకూర్చేవాడు. మిత్రులను ఎంపిక చేసుకొనేవాడు, దేశంలో దుర్గ నిర్మాణాన్ని చేయించేవాడు. దేశంలో వనరుల ద్వారా కోశాన్ని నింపేవాడు రాజు. అందువల్ల అన్నిటికి మకుట స్థానంలో రాజు వుంటాడు. అయితే ఆధునిక కాలంలో జనాభా, భూభాగము, ప్రభుత్వం, సార్వభౌమత్వం అనేవే రాజ్యాంగానికి గల అంగాలుగా పేర్కొంటున్నారు. కౌటిల్యుడు కూడా సార్వభౌమత్వం గురించి పేర్కొన్నప్పటికీ ప్రభుత్వం నుండి దాన్ని వేరు చేయలేదు. రాజ్యానికి వుండాల్సిన ఈ ఏడు అంగాలు ఒకదాని మీద ఒకటి పరస్పర ఆధారభూతాలు. మానవుని శరీరంలో ముఖ్యమైన అంగాలు ఎటువంటివో రాజ్యానికి యివి కూడా అటువంటివే. వీటిల్లో ఏ అంగమూ సరిగా లేకపోతే వాటి ప్రభావం మిగిలిన వాటిమీద వుంటుంది. పరిస్థితులను బట్టి, కాలాన్ని బట్టి ఒక్కో అంగము ఒక్కొక్కసారి ప్రాధాన్యత వహించవచ్చు.

### ప్రభుత్వం యొక్క వర్గీకరణ :

ప్రాచీన కాలంలో ఎక్కువభాగం ఏకస్వామిక రాజ్యం అమలులో వుండేదని ముందే పేర్కొనటం జరిగింది. కౌటిల్యుడు సయితం ఏకస్వామిక రాజ్యమే మిగిలిన వాటికంటె మిన్న అని చెప్పినప్పటికి, అల్ప సంఖ్యాక స్వామిక రాజ్యాలు కూడా వున్నట్లు తెలుస్తుంది. అయితే వేదకాలంలో వున్న ఏకస్వామిక రాజ్యాలకు కౌటిల్యుని కాలం నాటికి చాలా మార్పులు వచ్చాయి. ఏకస్వామికం అంటే ఒకే వ్యక్తి పాలన అనేది సాధారణంగా అమలులో వున్నప్పటికి వేదకాలానికి, కౌటిల్యుని కాలానికి రాజు యొక్క స్థాయి విషయంలో తేడా కనపడుతుంది. వైదిక కాలంలో వున్న సభలు, సమితులు అమలులో లేకపోవటంతో తర్వాత కాలంలో రాజు నిరంకుశుడైపోయాడు. అటువంటి నిరంకుశులైన ఏకస్వామిక ప్రభువుల గురించే కౌటిల్యుడు ఇక్కడ వివరించాడు. ఇక ఏకస్వామిక వ్యవస్థకు ప్రత్యామ్నాయాలలో అధికరణములో రాజు రాజ్య వ్యసన చింత గురించి వివరిస్తూ ద్వైవరాజ్య, వైరాజ్యాలను ప్రత్యామ్నాయాలుగా పేర్కొన్నాడు.

ద్వైరాజ్యమనగా యిద్దరు కలసి ఒకే కాలంలో రాజ్యాన్ని పరిపాలించటం, తండ్రీకొడుకులు కాని, సోదరులిద్దరు కాని కలిసి ఏకకాలంలో పరిపాలన చేయడమే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఉత్తమమైనదని కౌటిల్యుడు పేర్కొన్నాడు. వై రాజ్యమనగా న్యాయబద్ధమైన వారసుణ్ణి తొలగించి వాడి స్థానంలో పరాయి రాజ్యం నుండి వచ్చినవారు పాలించుట. ఇది ఒక రకంగా పరాయి పాలన అనే పేర్కొనవచ్చు. కాబట్టి దీని మూలమున ఎక్కువ నష్టము అంటాడు కౌటిల్యుడు. ఆఖరుకు అమాత్యులు, ఉన్నతాధికారులుగా పరాయివాళ్ళు ఉండకూడదనేది కౌటిల్యుని అభిప్రాయం. పరాయి పాలనలో ధనరాసులు అపహరింప బడవచ్చు. రాజ్యం వ్యాపార దృష్ట్యా పరిపాలింపబడవచ్చు. ఆఖరికి ప్రజలను గాలికి వదిలేసి రాజ్యాన్ని వదలి వెళ్ళిపోవచ్చు. అందువల్ల ద్వైరాజ్యమే మేలంటాడు కౌటిల్యుడు.

ఇక కుల లేక కుల సంఘాల పాలన కూడా యించుమించుగా ద్వైరాజ్య పాలన వంటిదే. రాజ్యానికి వారసుని విషయంలో ఇబ్బంది ఏర్పడినప్పుడు రాజవంశానికి చెందిన వారందరు కలసి సమిష్టిగా ఒక పాలన సంఘంగా ఏర్పడి పరిపాలించాలి. ఇది కేవలం అత్యవసర పరిస్థితులలోనే చేయాలని చెప్పబడింది. ఇటువంటి పరిపాలన దీర్ఘకాలం కొనసాగితే అనేక యిబ్బందులేర్పడతాయని చెప్పబడింది. ఇకపోతే సంఘ వృత్తము అనే పదకొండో అధికరణములో సంఘపాలన గురించి వివరించబడింది. నిజానికీ అధ్యాయంలో సంఘాలలో చిచ్చుపెట్టి విజిగీషువు వాటిని తనవేపు ఎలా త్రిప్పుకోవాలో వివరించేందుకు యిది చెప్పబడింది. ఈ సంఘంలోని వారందరు కుల క్రమానుగతంగా రాజు బిరుదాన్ని అలంకరించుకొని శస్త్రములతో జీవించే టటువంటి క్షత్రియులు. వీరందరూ ఐక్యంగా ఉన్నంతవరకు వారిని ఎవరూ ఏమీ చేయలేరు. కాని సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలనే చక్రవర్తులు వారి మధ్య వైషమ్యాలను కల్పించి నేర్పుగా తనవైపు త్రిప్పుకోవాలి. వారి మధ్య వైషమ్యాలు ఏ విధంగా కల్పించాలనేది ఈ అధ్యాయంలో వివరించబడింది. ఈ సంఘాలు కూడా రెండు రకాలుగా వుండేవని తెలుస్తుంది. రాజశబ్దోప జీవులు, వార్తశాస్త్రోప జీవులని రెండు రకాలుగా వుండవేని తెలుస్తుంది. వార్త శాస్త్రోపజీవులు అటే వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం వృత్తిగా గలవారు. శాంతి సమయాలలో వీరు పైన పేర్కొన్న వృత్తుల ననుసరించినప్పటికీ అవసరమైనప్పుడు వెంటనే ఆయుధాలను కూడా చేపడతారన్న మాట. రాజ శబ్దోపజీవులు అంటే 'రాజు' అని బిదురుని కలిగి వుండేవారు, లిచ్ఛనికులు, వృజకులు, మల్లకులు, మద్రకులు, కుకురులు, కురులు, పాంచాలురు మొదలైనవారు రాజశబ్దోప జీవులు కాగా, కాంభోజులు, సురాష్ట్రులు, క్షత్రియులు, శ్రేణులు మొదలైనవారు వార్తశాస్త్రోపజీవులు. కౌటిల్యుడు ఈ సంఘాల పరిపాలనకు వ్యతిరేకి కాడు. సంఘాలతో సఖ్యంగా వుండటమే మంచిదని, మిత్రుణ్ని, సైన్యాన్ని



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

సంపాదించుకొనే దానికంటే సంఘంతో మిత్రుత్వం వహించటమే మంచిదని కౌటిల్యుని అభిప్రాయం. అయినప్పటికి అవసరమైనపుడువారి మధ్య విభేదాలు కల్పించి వారిని విజిగీషువు తనవేపు త్రిప్పుకోవాలని చెబుతాడు.

**రాజ్యం యొక్క పరిమాణం :**

గ్రంథాన్ని విస్తృతంగా పరిశీలిస్తే రాజ్యం యొక్క పరిమాణం చాలా చిన్నదిగా వుండేదని తెలుస్తున్నది. అంటే నేటి రాష్ట్రాలతో పోల్చినపుడు ఒక రాష్ట్రమంత ఆనాటి రాజ్యం వుండవచ్చని అనుకోవచ్చు. రాజ్యానాకి వుండవలసిన ఏడు అంగాలలో జనపదం ఒకటి అని చెప్పబడింది. అంటే ఒక్కో జనపదంలో ఒక ప్రత్యేకమైన తెగకు చెందినవారు జీవించేవారని తెలుస్తుంది. ఉదాహరణకు పాంచాల జనపదం, కోసల జనపదం మొదలైనవి. బౌద్ధుల సాహిత్యంలో కూడా 16 జనపదాల వివరణ ఉన్నది. అయితే రాజ్యంలోని ప్రజల వ్యవహారాలను రాజు స్వయంగా పరిష్కారం చేయాలనేదాన్ని బట్టి రాజ్యం యొక్క పరిమాణం చిన్నదని తెలుస్తుంది. అయితే రాజోద్యోగులకు పేర్కొన్న స్కేలుని బట్టి చాలా పెద్ద రాజ్యమైతేనే అవి సాధ్యం అని అనిపిస్తుంది. ఎంతో పెద్ద రాజ్యం అయివుండి బాగా ఆదాయం వస్తేకాని ఆ పరిమాణంలో ఉద్యోగులను నియమించి పోషించలేరు. దీనినిబట్టి మొదట అర్థశాస్త్ర రచనకు పూనుకున్నపుడు చిన్న సైజు రాజ్యం గురించి ఆలోచించి వుంటాడు. కాని సామ్రాజ్య విస్తీర్ణం కోసం విజిగీషువు దండయాత్రల ద్వారా రాజ్య పరిమాణాన్ని పెంచుతాడు. కనుక తర్వాత కాలంలో పరిపాలన కోసమని పెద్ద రాజ్యం గురించి వివరించి వుంటాడు. దీనికి తగినట్లుగానే విజిగీషువు తన సామ్రాజ్యాన్ని ఎలా విస్తరించుకోవాలనే దానికి వివిధ మార్గాలను పేర్కొనటం జరిగింది.

## రాజనే వాడికి ఉండాల్సిన అర్హతలు - శిక్షణ

అలెగ్జాండర్ దండయాత్రా ఫలితాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నవాడు కాబట్టి కౌటిల్యుడు రాజ్యం గట్టి పునాదులమీద నిర్మించాలని, రాజు చాలా శక్తివంతంగా వుండాలని భావించాడు.

రాజనేవాడికి వుండాల్సిన లక్షణాలు, ఆదర్శాల గురించి కౌటిల్యుడు సవివరంగా తెలియజేశాడు. గొప్ప వంశములో జననము, దైవ సంపద, బుద్ధిసంపద, బలసంపద, వృద్ధులను దర్శనం చేసుకొనటం, ధర్మమందాసక్తి, సత్యవాక్కు, అవిసంవాదకత్వము, కృతజ్ఞత, విశాలదృష్టి, మహోత్సాహం, ఆలస్యం లేకుండా



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పనులను నిర్వర్తించుట, దృఢబుద్ధి, విషయమందు ఇష్టము, నేర్చుకొనుట యందాసక్తి, ఇతరులు చెప్పినదానిని వినుట, గ్రహించగల శక్తి, ధారణాశక్తి, విజ్ఞానము, ఊహించగలశక్తి అపోహలను విడనాడగల శక్తి, శౌర్యము, అమర్షము, శీఘ్రత, దక్షతన, వ్యసనాలకు బానిస కాకుండుట, అనేక విద్యలయందు ఆరితేరి వుండుట, దీర్ఘదర్శిగను, దూరదర్శినిగను ఉండుట మొదలయిన గుణాలెన్నింటినో పేర్కొన్నాడు.

రాజనేవాడు బలాన్ని ఫణంగా పెట్టి ప్రజలను పరిపాలించకూడదు. రాజు ప్రజల మన్ననలను, ప్రేమాభిమానాలను పొంది పరిపాలన కొనసాగించాలి. కనుక అతనికి ప్రత్యేకమైన శిక్షణ యివ్వాల్సి వుంటుంది. దాని ద్వారానే రాజు క్రమశిక్షణతో కూడిన సమర్థవంతమైన పరిపాలన చేయగలుగుతాడు.

రాజు ఉత్సాహవంతుడిగా ఉంటేనే తన క్రిందివాడు కూడా ఉత్సాహంతో పనిచేస్తాడు. అందుకని రాజు నిత్యం అనుసరించవలసిన విధులను కౌటిల్యుడు ప్రత్యేకంగా వివరించాడు. నాళిక సాధనమునగాని, (నాళిక అంటే 1న్నర గంటలు) నీడనుబట్టి పగటిని, రాత్రి ఎనిమిదేసి భాగాలుగా విభజించాలి.

పగటిపూట యందు మొదటి ఎనిమిదవ భాగంలో దేశరక్షణ విధానాన్ని, ఆదాయ వ్యయాల్ని పరిశీలించాలి. రెండవ భాగములో పౌరుల, జానపదుల వ్యవహారాల్ని పరిశీలించాలి. మూడవ భాగంలో స్నానం, భోజనము, విద్యావ్యాసంగం, నాలుగో భాగంలో ధనరూప రాబడిని గ్రహించి, అధ్యక్షుల పనులు నిర్ణయించడం, అయిదో భాగంలో లేఖల ద్వారా మంత్రి పరిషత్తుతో ఆలోచనలు చేయటం, చారులనుండి సమాచారాన్ని తెలుసుకోవటం, ఆరవ భాగంలో స్వైర విహారమునకుగాని, మంత్రాలోచనకుగాని వినియోగించాలి. ఏడో భాగంలో గజతురగ రథాలను, పదాతిదళాలను పర్యవేక్షించాలి. ఎనిమిదో భాగంలో సేనాపతితో కూడి యుద్ధ వ్యూహాలను ఆలోచించాలి. సాయంత్రాన సంధ్యాదేవత నుపాసించిన తర్వాత రాత్రి కార్యక్రమాలు ఆరంభమవుతాయి.

రాత్రి ప్రథమ భాగంలో గూఢ పురుషులతో సంప్రదింపులు, రెండో భాగంలో స్నానం, భోజనం, విద్యా వ్యాసంగాలు, మూడో భాగంలో మంగళ వాద్యాలను వింటూ నిద్రకుపక్రమించి నాలుగు, అయిదో భాగాలలో నిద్రపోవాలి. ఆరో భాగంలో మంగళవాద్య ఘోషలతో మేల్కొని శాస్త్రోపదేశముల గురించి, రాబోవు దినచర్యను గురించి ఆలోచించాలి. ఏడో భాగంలో గూఢ పురుషులను వారి వారి ప్రదేశాలకు పంపాలి. యెనిమిదో భాగంలో ఋత్వికుల, ఆచార్యుల, పురోహితుల ఆశీర్వాదాలను



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పొంది ఆస్థాన వైద్యుని, వంట వానిని, జ్యోతిష్కుని చూసిన తర్వాత దూడతో కూడిన ఆవుకు, ఎద్దునకు ప్రదక్షిణము చేసి సభామంటపానికి వెళ్ళాలి. ఇలా కాని పక్షంలో తన వీలుననుసరించి, రాత్రి పగళ్ళను విభజించుకొని కార్యకలాపాలను నిర్వహించు కొనవచ్చు. మనువు చెప్పిన కార్యక్రమం కూడా యించుమించుగా యిలాగే ఉన్నది.

రాజు అత్యవసర కార్యములపై తనను చూడవచ్చిన ప్రజల విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వినాలి. అదే విధంగా ప్రజలకెప్పుడూ అన్ని వేళలా అందుబాటులో వుండాలి. (దేవాలయంలో ప్రతిష్ఠించబడిన) దేవతలయు, బ్రాహ్మణుల, పశువుల, బాలుర, వృద్ధుల, అనాధల, స్త్రీల వ్యవహారాలను స్వయముగా పరిశీలించాలి. వ్యాధులు, కరువు కాటకాలు, వరదలు, అగ్ని, అడవి జంతువులు, శత్రువుల బారినుండి ప్రజలను రాజు రక్షించాలి. అవసరమైతే రాజు తన నిర్ణయాలను రహస్యంగా ఉంచాలి. ఇంద్రియాలను జయించాలి. పర స్త్రీ, పర ద్రవ్యాలను, అప్రయోజకులతో సాంగత్యము, హింసా కార్యములను విసర్జించాలి.

## రాజకుమారుని విద్య

**సా**లెగూడులాంటి రాజకీయ వ్యవస్థలో అతి ముఖ్యమైన విషయాలను అత్యవసరమైనపుడే చేపట్టాలి. అదే విధంగా అటువంటి విషయాలను ఆలస్యంగా చేపడితే ప్రయోజనం వుండదు. అందుకని రాజకుమానికి బాల్యం నుండే ప్రత్యేకమైన శిక్షణావసరాలను గుర్తించాడు కౌటిల్యుడు.

రాజు క్షత్రియ వంశానికి చెందినవాడు కాబట్టి, సమర్థులైన గురువులను అతని శిక్షణకు వినియోగించాలి. చౌల కర్మానంతరం (పుట్టు వెంట్రుకలు తీసిన తర్వాత) రాజపుత్రునికి అక్షరాలు, లెక్కలు నేర్పాలి. ఉపనయనం అయిన తర్వాత శిష్టుల వద్ద త్రయీవిద్య (సామవేదము, ఋగ్వేదము, యజుర్వేదము), అన్వీక్షకి విద్యను (తత్త్వశాస్త్రము-సర్వవిద్యలకు దీపమువలె కాంతినిచ్చునది) అధ్యక్షులవద్ద వార్తను (వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యము), సిద్ధాంతము ప్రయోగము తెలిసిన వారి వద్ద దండ నీతిని నేర్చుకొనవలెను. పదహారు సంవత్సరాలు వచ్చేంతవరకు బ్రహ్మచర్యాన్ని పాటించాలి. ఆ తర్వాత కేశ ఖండనము అయిన తర్వాత వివాహం చేసుకోవాలి. వినయాన్ని వృద్ధి చేసుకునేందుకు అతను ఎల్లప్పుడు విద్యా వృద్ధులతో సాంగత్యము చేయాలి. గజతురగరథశాస్త్ర విషయకమైన యుద్ధకర్మలలో శిక్షణ పొందాలి. ఇతిహాసాలను (పురాణము, ఇతివృత్తము, అధ్యాయికము, ఉదాహరణము,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ధర్మశాస్త్రము, అర్థశాస్త్రము) నేర్చుకోవాలి. పగలు రాత్రులలో మిగిలిన సమయాలలో కొత్త విషయాలను నేర్చుకొనటానికి, నేర్చుకున్న విషయాలను మననం చేసుకోవటానికి, నేర్చుకొనని వాటిని పదే పదే విని పరిచయం సంపాదించటంలో గడపాలి. విద్యా వినయ హేతువైన ఇంద్రియ జయమును కామక్రోధలోభమాన మద హర్షాత్యాగము వలన సంపాదించవలెను. నైతికముగా బలహీనుడైన లేక తిరుగుబాటు ధోరణిని అనుసరించే రాజపుత్రుని సన్మార్గంలో త్రిప్పేందుకు అవసరమైన చర్యలను కూడా సూచించటం జరిగింది.

## సంఘము - సాంఘిక జీవనం

**అ**ర్థశాస్త్రం ప్రధానంగా రాజకీయ శాస్త్రం కనుక సంఘము, దాని వ్యవస్థ గురించి ప్రధానంగా పేర్కొనలేదు. అయితే అంతమాత్రాన ఆ రోజుల్లో వున్న సంఘపు తీరు, సాంఘిక జీవనం గురించి పేర్కొనకుండా వుండలేరు కదా! వర్ణాశ్రమ ధర్మాలమీద ఆధారపడిన సాంఘిక వ్యవస్థను పరిక్షించే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. వేదాలచే నిర్దేశించబడిన ఈ వ్యవస్థను పరిరక్షించటం ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యంగా భావించబడింది. ధర్మ శాస్త్రాలలో పేర్కొన్నట్లుగా ధర్మాన్ని పరిరక్షించటమే రాజ్యం యొక్క పని. అంతేకాదు. దానిలో మార్పులు, చేర్పులు చేయటం కాదనే అంశాన్ని కూడా అర్థశాస్త్రం ప్రబోధించింది.

స్మృతులలో పేర్కొన్నట్లుగా అర్థశాస్త్రంలో కూడా నాలుగు వర్ణాల బాధ్యతల గురించి ప్రత్యేకించి పేర్కొనబడింది. అయితే దీనిలో శూద్రులకు, బ్రాహ్మణులకు శుశ్రూతతోపాటు వార్త, కారుకర్మ, నాటకములో పాత్రధారణ స్వధర్మాలుగా పేర్కొన బడింది. అంటే దీనినిబట్టి శూద్రులు స్వతంత్రవృత్తులు అనేకం అనుసరిస్తూ వుండేవారని అర్థం అవుతున్నది. అంతేగాదు... అర్థశాస్త్రాన్ని బట్టి అన్ని వర్ణాలనుండి సైన్యంలో రిక్రూట్‌మెంట్ చేసేవారని తెలుస్తుంది. కౌటిల్యుని పూర్వపు వారు బ్రాహ్మణ సైన్యమే అన్నింటిలోకి ఉత్తమమైనది అని పేర్కొనగా కౌటిల్యుడు ఈ అభిప్రాయాన్ని ఖండిస్తూ సుశిక్షితులైన క్షత్రియ, వైశ్య లేదా శూద్ర సైన్యమైనా మంచిదేనన్న అభిప్రాయాన్ని వెల్లడించాడు. మ్లేచ్ఛులు, ఆర్యేతర జాతులనుండి విడదీసి శూద్రులను ఆర్యజాతికి చెందినవారుగా పరిగణిస్తున్నది అర్థశాస్త్రము. దీనిని బట్టి స్థిరపడిపోయిన ప్రజా సమూహాల్ని ఆర్యజాతిలోకి అనుగ్రహించినట్లుగా అర్థశాస్త్రం తెలియచేస్తుంది. వర్ణధర్మాలలో బ్రాహ్మణులకు అత్యంత ప్రధానమైన స్థానం యివ్వటం జరిగింది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఋత్విజులకు, ఆచార్యులకు, పురోహితులకు, శ్రోత్రియ బ్రాహ్మణులకు జరిమానాలు, పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదని, వారసులు లేకుండా మరణించే పక్షంలో శ్రోత్రియ బ్రాహ్మణుల ఆస్తి రాజు వశపరచుకోవటానికి వీలులేదని, బ్రాహ్మణుల నుండి శుల్కమును బల్లకట్టు రుసుమును వసూలు చేయటానికి వీలులేదని పేర్కొన్నారు. తప్పు చేసినవారికి శిక్షలు వారి వర్ణాన్నిబట్టి విధించటం జరిగేది. పరుష పదజాలంతో దూషించటం, పరువు నష్టం కలిగించటం, కొట్టటం, కొడతానని బెదిరించటం మొదలయిన వాటి విషయంలో వర్ణాన్నిబట్టి శిక్షలను నిర్ణయించారు. అయితే మైనర్లను విక్రయించటం, తాకట్టు పెట్టటం మొదలైన సందర్భాలలో బ్రాహ్మణులకివ్వబడిన శిక్ష మిగిలిన వర్ణాల వారికంటె హెచ్చుగా వున్నది. శూద్రునికయితే పన్నెండు పణములు, వైశ్యునికి మూడింతలు, బ్రాహ్మణునికి నాలుగింతలు దండములు చెల్లించాల్సి వుంటుంది. సాక్ష్యాలు యిచ్చే సందర్భాలలోను వర్ణాలను బట్టి వారు చెప్పవలసిన ప్రమాణాలను నిర్ణయించారు. ఉదాహరణకు సాక్షి బ్రాహ్మణుడైతే "సత్యము పలుకుము'' అని చెపితే, శూద్రుడయినట్లయితే "నీవు అబద్ధం చెప్పినట్లయితే జన్మ మరణముల మధ్య నీ పుణ్యఫలమంతయు రాజుకు చెందుగాక!'' రాజు కిల్బిషము నిన్ను చెందుగాక! దండమును నీవు అనుభవించెదవు. చంచల మనస్సు లేనివాడవై సత్యము చెప్పుము అని చెప్పాల్సి వుంటుంది. నాలుగు వర్ణాలకు చెందిన స్త్రీలు (బ్రాహ్మణునికి) భార్యలైనప్పుడు, బ్రాహ్మణ భార్యకు పుట్టిన వానికి నాలుగు అంశములు, క్షత్రియ భార్యకు పుట్టిన వానికి మూడు అంశములు, వైశ్య భార్యకు పుట్టిన వానికి రెండు అంశములు, శూద్ర భార్యకు పుట్టినవానికి ఒక అంశము లభించవలెనన్నాడు. వర్ణాలను ట్టి వివిధ వర్ణాలవారు నగరంలో ఏ ప్రాంతంలో నివసించాలో నిర్ణయించటం జరిగింది. ఉత్తరాన బ్రాహ్మణులు, క్షత్రియులు తూర్పున వుండాలని నిర్దేశించారు. సాంఘికపరమైన అంశాలలో పెద్దరికం బ్రాహ్మణుల నుండి మొదలవుతుంది. ఉత్సవాలు మొదలైన వాటికి తన వంతు విరాళాలను యివ్వకపోయే స్వేచ్ఛను కల్పించారు. అయినప్పటికీ ఆ ఉత్సవాలలో వారు స్వేచ్ఛగా పాల్గొనవచ్చు. కాబట్టి బ్రాహ్మణుల కివ్వబడిన రాయితీలు, హక్కులను బట్టి సంఘంలో వారికి ఉన్నతస్థానం కల్పించబడినట్లు రుజువవుతుంది. సంఘంలో వీరికి ఇంత స్థానం వున్నది కనుకనే, ఆ రోజుల్లో రాజుకి సలహాలిచ్చే ప్రముఖులంతా ఈ వర్గం నుండే వుండేవారు. పురోహితుడితోపాటు, మంత్రులు, దూతలు కూడా ఎక్కువమంది ఈ వర్ణం నుండే వుండేవారు. కాబట్టి పరిపాలనలో వీరి ప్రభావం ప్రత్యేకమైనది. విద్యను గరపటంలో వీరికి గుత్తాధిపత్యం వున్నది. చదువు, విజ్ఞానం వీరి చేతుల్లోనే కేంద్రీకృతమై వుండేది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పురోహిత వర్గమంతా వీరే. మతపరమైన జీవనమంతా వీరి ఆధీనములోనే వుండేది. కర్మ, పునర్జన్మని నమ్మే ప్రజలు వీరి ఆధిక్యతను ఏనాడు ప్రశ్నించిన దాఖలాలు లేకపోగా తరతరాలనుండి వస్తున్న సంప్రదాయాన్ని గౌరవించినట్లు తెలుస్తుంది. నాలుగు వర్ణాలతోపాటు ఆనాటి సమాజంలో అనేక జాతులన్నట్లు, వాటన్నింటిని వర్ణాలలోకి తీసుకొని రావటానికి ప్రయత్నం జరిగినట్లు తెలుస్తుంది. బ్రాహ్మణ క్షత్రియులకు అనంతర భార్యల వలన కలిగిన పుత్రులు సవర్ణులు. ఏకాంతర భార్యల వలన కలిగిన వారు అసవర్ణులు. బ్రాహ్మణునికి వైశ్య భార్య వలన కలిగిన పుత్రుడు అంబష్టుడు, శూద్ర భార్య వలన కలిగినవాడు నిషాదుడు లేక పారశవుడు అని పేర్కొన్నాడు. క్షత్రియునికి శూద్ర భార్య వలన కలిగిన పుత్రుడు వుగ్రుడు, వైశ్యునికి శూద్ర భార్య వలన కలిగిన పుత్రుడు శూద్రుడే. ఈ మూడు వర్ణములలో వర్ణధర్మముల ననుసరించని వారికి సవర్ణ భార్యల వలన కలిగిన పుత్రులు వ్రాత్యులు. వీరందరూ సక్రమంగా పుట్టిన వారు (అనులోములు)... శూద్రునికి వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ భార్యల వలన కలిగిన పుత్రులు క్రమంగా అయోగవులు, క్షత్తలు, ఛండాలురు, వైశ్యునికి (క్షత్రియ భార్యల వలన) పుట్టినవారు మాగధులు, బ్రాహ్మణ భార్యలవలన వైదేహకులు. క్షత్రియునికి బ్రాహ్మణ భార్యలవలన పుట్టినవారు సూతులు. వీరందరు క్రమవిరుద్ధముగ పుట్టినవారు (ప్రతిలోములు). ఉగ్రునికి నిషాద భార్య వలన పుట్టినవాడు కుక్కుటుడు. నిషాదునికి ఉగ్ర భార్యయందు పుట్టినవాడు పుల్కనుడు. అంబష్టునికి వైదేహక భార్యయందు పుట్టినవాడు వైణుడు. వైదేహకునికి అంబష్ట భార్యయందు పుట్టినవాడు కుశీలవుడు. ఉగ్రునికి క్షత్త భార్యయందు పుట్టినవాడు శ్వపాకుడు. వీరు తక్కినవారు మధ్యమజాతులు. అయితే పైన పేర్కొన్న సంకరజాతుల ఉత్పత్తి సహేతుకము కాదని చెప్పవచ్చు! వర్ణసంకరము వలన పై జాతులన్నీ ఉద్భవించినట్లు చెప్పటం హేతుబద్ధంగా కనిపించదు. మాగధులు, వైదేహకులు అనే పేర్లు దేశాన్ని బట్టి వచ్చినవి. క్షత్తలు, ఛండాలురు, ఆదిమ నివాసులు, వైణులు, సూతులు, కుశీలవులు వృత్తులనుబట్టి వచ్చినవి. అలా కాకుండా వర్ణసంకరణమువల్లనే ఈ జాతులన్నీ పుట్టినట్లు నమ్మాల్సివస్తే ఆ రోజుల్లో ప్రతిలోమ వివాహాలు సర్వసాధారణాలని ఒప్పుకోవాల్సి వస్తుంది. కాని అటువంటి పరిస్థితి మనకెక్కడా కనిపించదు. అందువల్లే ఇవి కేవలం ఆ జాతులను వర్ణాశ్రమంలోనికి తీసుకొని రావటానికే సృష్టించబడినవి అని అనుకొనటం సమంజసంగా వుంటుంది. సమాజంలో ఛండాలురకు అతితక్కువ స్థానం కల్పించబడింది. అయితే ఛండాలుర ప్రత్యేక ధర్మాలనెక్కడా పేర్కొనలేదు. ఛండాలుర బావి, ఛండాలురకే తప్ప ఇతరులు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

వాడరాదని నిషేధించారు. దీనినిబట్టి వీరిని అస్పృశ్యులుగా, ఊరికి వెలుపల వుంచేవారని తెలుస్తుంది. ఆర్య స్త్రీలను స్పృశించే ఛండాలురకు పెద్దమొత్తాల్లో జరిమానా విధించేవారు. సంఘజీవనంలో అత్యున్నత గౌరవంతో బ్రాహ్మణులు ఒకవైపు, అత్యల్ప గౌరవంతో ఛండాలురు, స్వపాకులు మొదలైనవారు యింకోవైపు జీవిస్తూ వుండేవారు. ఇంకా ఆ కాలంలో కులాలు వున్నట్లుగా మనకు అర్థమవుతుంది. మెగస్తనీసు కూడా తన యిండిక గ్రంథంలో ఆనాటి సమాజంలో కులాలున్నట్లు పేర్కొనటాన్ని బట్టి ఈ విషయాన్ని అంత తేలికగా తీసివేయటానికి వీలులేదు. అర్థశాస్త్రములో అనేకచోట్ల ప్రత్యేకమైన పనులకోసం ప్రత్యేకమైన వారున్నట్లు పేర్కొనటం జరిగింది. దీనినిబట్టి ఒక ప్రత్యేకమైన వృత్తిని అనుసరించే వారిని ప్రత్యేకమైన కులంగా పేర్కొనటం జరిగి వుండవచ్చని తెలుస్తున్నది. తంతువాయి అంటే "నేతగాడు'' "రజక'' అంటే "చాకలి'', "తున్నవాయ'' అంటే "టైలర్'' సువర్ణకార అంటే "స్వర్ణకారుడు'', "చర్మకార'' అంటే "చర్మకారులు'' కుట్టక అంటే వడ్రంగి అనే మొదలైన అంశాలనుబట్టి, వృత్తులను బట్టి కులాలవారి విభజన జరిగినట్లుగా తెలుస్తుంది. గ్రామాల్లోను, పల్లెల్లోను నివసించేవారే కాకుండా అడవుల్లో జీవించే ఆటవికుల గురించి కూడా ప్రస్తావించటం జరిగింది. రాజ్యానికి వీరు చాలా ప్రమాదకరమయిన వారని, దోపిడీలు, హత్యలు చేయటంలో సిద్ధహస్తులని, ఒక్కొక్కసారి ఆటవిక నాయకులు రాజులను ఓడించి సింహాసనాన్ని వశం చేసుకోగలరని పేర్కొనబడింది. వీరి మూలమున సర్పభయము వంటి భయము కలదని చెప్పబడింది. మ్లేచ్ఛులలో కొంతభాగం, యింకా గ్రంథములో పేర్కొనబడ్డ శబరులు, పుళిందులు ఈ ఆటవిక తెగకి చెందినవారని చెప్పవచ్చు. నేటికీ మన దేశంలో ఆటవిక తెగలు కొన్ని, వారి ప్రత్యేకతను నిలుపుకుంటూ అడవుల్లోనే నివసిస్తున్నారు. ఇతర తెగలలో బాహురికుల గురించి చెప్పబడింది. సంచార జీవనం కలవారిని సాధారణంగా బాహురికులని పిలిచేవారని తెలుస్తుంది. వీరే దేశానికి ప్రమాదకరమైన వ్యక్తులని, వీరిని నగరంలోకి అనుమతించకూడదని పేర్కొనబడింది. దేశానికి నష్టం కలిగించే "బాహురికుల''ను నగరంలో ప్రవేశించినట్లయితే వారు సత్ప్రవర్తన కలిగి వుండి, పన్ను చెల్లించాల్సి వుంటుంది. ఈ విధంగా చెప్పబడిన ఆనాటి సమాజానికి, ఆధునిక సమాజానికి పెద్ద తేడా వున్నట్లు కన్పించదు. ఎందుకంటే ఆనాడు నాలుగు వర్ణాలున్నాయి. అనేక కులాలున్నాయి. వృత్తులున్నాయి. వెలివేయబడ్డవారు, అస్పృశ్యులూ, ఆటవికులు, సంచార జీవనం కలిగినవారు, నేర ప్రవృత్తి కలిగిన వారున్నారు. కాకపోతే తేడా ఏమిటంటే నేటి సమాజంలో ఈ కులాలింకా పెరిగిపోవటం, పాతజాతులలో కొన్ని మారిపోవటం, కొన్ని నూతనజాతులు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఉద్భవించటం మాత్రమే. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచారం, ప్రవర్తన, భాషలు వుండేవని తెలుస్తున్నది. విజిగీషు క్రొత్త ప్రాంతాన్ని జయించిన తర్వాత జయించిన ప్రజల ఆచార వ్యవహారములలో కాని, వేషభాషలలోకాని ఎటువంటి మార్పు చేయకూడదనియు, వారిని సంతృప్తిపరచటానికి తానే స్వయంగా వారి ఆచార వ్యవహారములను, వేషభాషలను అనుసరించాలని కౌటిల్యుడు చెప్పాడు. అదే విధంగా అమాత్యులకుండవలసిన లక్షణాలను పేర్కొంటూ, అమాత్యుడు అనేవాడు స్వీయరాష్ట్రంలో పుట్టినవాడయి వుండాలని పేర్కొన్నాడు. భృత్యుల నియామకంలో సయితం అన్యదేశీయులను ఆసన్నభృత్యులుగ నియమించ రాదంటారు. స్వదేశీయులు అయినట్లయితే దేశాభిమానంతో వుంటారని వుద్దేశము కాబోలు!

వర్ణ ధర్మాలతోపాటు నాలుగు ఆశ్రమ ధర్మాలను కూడా పేర్కొనటం జరిగింది. గృహస్థ ధర్మం వీటిల్లో మొదటిగా పేర్కొన్నాడు. ఎందుకంటే సంఘజీవనంలో అత్యంత ప్రాధాన్యత కలిగింది యిదే! గృహస్థు ముఖ్యమైన విధి వివాహము. ఎందుకంటే అందరూ సన్యాసులే అయిన పక్షంలో సమాజ జీవనగతే మారిపోతుంది కదా! అందుకని వ్యవహారాలన్నీ వివాహముతో ప్రారంభమవుతాయని, వివాహానికి సంబంధించిన సూత్రాలను, "భార్య భర్తల మధ్య వుండాల్సిన సంబంధాలను పూర్తిగా మూడు అధ్యాయాలలో పేర్కొన్నాడు. వివాహ సంబంధముగ కౌటిల్యుడు చేసిన వివరణము ధర్మశాస్త్రాలలోని వివరణము కంటే సమగ్రముగా వున్నది. అసుర వివాహములలో శుల్కమును పుచ్చుకొంటారు అని చెప్పినప్పటికీ అన్ని రకాల వివాహాలలో కట్నములిచ్చి వధువును సంతోషపెట్టుట నిషిద్ధము కాదని చెప్పబడింది. ధర్మ వివాహాలలో (బ్రహ్మ వివాహము, ప్రాజాపత్యము, ఆర్షము, దైవము ఈ నాలుగింటిని ధర్మ వివాహము అంటారు) సైతం కన్యాశుల్కం వున్నట్లు వివరించబడింది. భార్య భర్తపట్ల, భర్త భార్యపట్ల అనుసరించాల్సిన విధులు, అలా నిర్వర్తించనపుడు విధించాల్సిన శిక్షలను వివరంగా విపులీకరించటం జరిగింది. భార్యను హింసించేటట్లయితే ఆమె యిల్లు వదిలిపోయే ప్రమాదముంది. కొన్ని కొన్ని పరిస్థితులలో భార్యాభర్తలు విడిపోవటానికి, భార్య పోషణార్థము యివ్వాల్సిన భరణం గురించి వివరించటం జరిగింది. భర్త యిల్లు వదలి వెళ్ళినప్పుడు తిరిగిరాని పక్షంలో భార్య యే సందర్భాలలో ఎంతకాలం భర్తకోసం నిరీక్షించాలో వివరించాడు.

కొద్దికాలములో తిరిగి వస్తానని చెప్పి దేశాంతరమునకు వెళ్ళిన పురుషుని కొరకు శూద్ర, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణుల భార్యలు సంతానము లేనప్పుడు క్రమంగా



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఒకటి, రెండు, మూడు, నాలుగు సంవత్సరాలును, సంతానమున్నప్పుడు ఇంకొక సంవత్సరం ఎక్కువ నిరీక్షించవలెను. జీవనాధారము కల్పించబడిన వారయితే రెండింతల కాలం నిరీక్షింపవలెను. జీవనాధారము కల్పించబడని వారిని ధర్మకర్తలు పోషించాలి. ఆ తర్వాత నాలుగు సంవత్సరాలు గాని, ఎనిమిది సంవత్సరాలు గాని బంధువులు పోషించాలి. ఆ తర్వాత తాము యిచ్చిన దానిని తీసుకొని యితరులను వివాహమాడు స్వేచ్ఛతో వారిని వదలివేయవలెను. అధ్యయమునకై ప్రవాసము వెళ్ళిన బ్రాహ్మణుని భార్య సంతానము లేనప్పుడు పది సంవత్సరాలు, సంతానము వున్నట్లయితే పన్నెండు సంవత్సరాలు, రాజోద్యోగి అయితే యావజ్జీవము నిరీక్షించాలి. ఆమె సవర్ణుని వలన సంతానవతి అయితే దోషం లేదు. లేదా కుటుంబము కష్టదశలో ఉన్నప్పుడు ధర్మకర్తల ఆజ్ఞ పొంది యిష్టానుసారము తిరిగి వివాహమాడవచ్చు. లేదా తానే కష్టదశలో వున్నప్పుడు జీవనార్థము తిరిగి వివాహమాడవచ్చును. ధర్మ వివాహమాడిన కుమారి (పతితో సంగమం జరగనట్టిది) తనతో చెప్పక వెళ్ళిపోయిన భర్తకై అతని గురించి వార్త తెలియనపుడు ఏడు తీర్థముల కాలము, వార్త తెలిసినప్పుడు ఒక సంవత్సరము నిరీక్షింపవలెను. తనతో చెప్పి వెళ్ళిపోయినప్పుడు, విషయం తెలియనపుడు ఐదు తీర్థముల (ఋతుకాలము) కాలము తెలిసినపుడు పది తీర్థముల కాలము నిరీక్షించాలి. శుల్కములో కొంత భాగము మాత్రమే యిచ్చి వెళ్ళిపోయినపుడు వార్త తెలియనపుడు మూడు తీర్థముల కాలము, వార్త తెలిసిన యెడల ఏడు తీర్థముల కాలము నిరీక్షించాలి. శుల్కము పూర్తిగా యిచ్చి వెళ్ళిపోయినపుడు వార్త తెలియని యెడల అయిదు తీర్థముల కాలము, తెలిసినపుడు పది తీర్థముల కాలము నిరీక్షించాలి. ఆ తర్వాత ధర్మస్థుల అనుమతి పొంది ఇష్టానుసారం వివాహం చేసుకోవచ్చు. ఋతుకాలములో సమాగము లేకపోవటం ధర్మశాసనమని కౌటిల్యుని అభిప్రాయం. దీర్ఘకాల ప్రవాసియైన భర్తకై, ప్రవాజితుడయిన భర్తకై, చచ్చిపోయినట్లు వినవచ్చిన భర్తకై ఏడు తీర్థముల కాలము, సంతానవతి అయిన యెడల ఒక సంవత్సరము నిరీక్షించాలి. ధర్మవివాహాలలో విడాకులు లేవు. కాని మిగిలిన వివాహాలలో పునర్వివాహము అనుమతించబడింది. ఈ క్రింది పరిస్థితులలో భార్య భర్తను వదలివేయవచ్చని పేర్కొనబడింది. నీచుడైన భర్త, పరదేశమునకు వెళ్ళిపోయిన వానిని, రాజద్రోహము చేసిన వానిని, తన ప్రాణమునకు ప్రమాదము కలిగించిన వానిని, పతితుడైన వానిని, నపుంసకుని భార్య వదలివేయటం అనుమతించబడింది. భర్తను ద్వేషించు భార్య భర్త యొక్క అంగీకారము లేకుండా విడాకులు పొందరాదు. భార్యను ద్వేషించే భర్త విషయములోను యిదే వర్తిస్తుంది. పరస్పర ద్వేషమున్నపుడు విడాకులు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

తీసుకోవచ్చు. విధవలు చాలా స్వేచ్ఛా జీవితాన్ని అనుభవించేవారని తెలుస్తున్నది. అంటే మధ్యకాలంలో వచ్చి అగచాట్లకు దూరంగా స్వతంత్ర జీవనం గడిపేవారు. వీరిలో కొందరు బాగా ధనవంతులని కూడా తెలుస్తుంది. బ్రాహ్మణ విధవలు పరివ్రాజికలుగా లేదా సన్యాసం స్వీకరించినట్లుగా పేర్కొనబడింది. వీరికి సంఘంలో మంచి గౌరవం వుండేది. కనుక వీరిని గూఢ కార్యకలాపాలకు రాజు వుపయోగించు కోవచ్చని సిఫార్సు చేయబడింది.

వారసత్వం విషయంలో ధర్మశాస్త్రాలలో చెప్పడిన దానికి కౌటిల్యుడు చెప్పిన దానికి పెద్ద తేడా లేదు. అర్థశాస్త్రంలో వారసత్వపు భాగాలు నాటి సూత్రాలను దాయ విభాగంలో పేర్కొనటం జరిగింది. మొత్తం 12 రకాల కుమారుల గురించి, వారిస్థానం గురించి, హక్కుల గురించి వివరంగా పేర్కొనటం జరిగింది.

సన్యాసాన్ని స్వీకరించటమనేది మన దేశంలో అతి ప్రాచీనకాలం నుంచి ఆచరణలో ఉన్నదే! ఆ కాలంలో కొందరు గృహస్థులు నేరుగా సన్యాసాన్ని స్వీకరించినప్పటికీ వారిలో కొందరు తొందరపడి తీసుకున్న తమ నిర్ణయానికి పశ్చాత్తాపపడి యింటికి తిరిగి వచ్చిన దాఖలాలున్నాయి. అయితే యిల్లు వదలి సన్యాసాన్ని స్వీకరించేవారు తప్పనిసరిగా తమ మీద ఆధారపడినవారికి జీవనం గడపటానికి తగిన ఏర్పాట్లు చేయాలి. ఆఖరుకు సంసార సుఖాలనుభవించి చివరి కాలంలో సన్యాసం స్వీకరించాలన్నా ధర్మమూర్తుల అనుమతి పొందాలి. ఏదో ఒక కుంటిసాకుతో తనమీద ఆధారపడినవారిని గాలికి వదిలేసి సన్యాసుల్లో కలసిపోయే వారిని అరికట్టటానికిది మంచి మార్గం. స్త్రీని సన్యసించటానికి ప్రోత్సహిస్తే శిక్ష విధించినప్పటికీ ఆ కాలంలో బ్రాహ్మణ పరివ్రాజికలు అత్యంత గౌరవంతో చూడబడే వారని చెప్పబడింది. వైదికేతరులయిన సన్యాసులను, వృషలులు, పాషండులు అని పిలిచేవారు. దేవ పితృకార్యములలో శాక్యులకు, ఆజీవకులకు, వృషలులకు, ప్రవాజితులకు భోజనం పెట్టువారికి నూరుఫలముల దండము విధించబడింది. (శాక్యులు అంటే బౌద్ధ సన్యాసులు, ఆజీవకులు వైదికేతర సన్యాసులు) పాషండుల విషయంలో ఒకచోట (2, 4, 23) చండాలురతో పాటు వారు శ్మశానానికి దగ్గరలో నివసించాలని పేర్కొనబడింది. కాని వేరొకచోట ఆశ్రమవాసులు, పాషండులు ఒకరినొకరు బాధించుకొనక పెద్దదయిన ఒకే ప్రదేశములో నివాసం చేయవచ్చని అల్పమయిన బాధలేమైనా వున్నా, వారు సహించాలని పేర్కొన్నారు. (3. 16. 33, 34) ధర్మసత్రాలలో అధికారులు స్థానికులకు తెలియపరచిన తర్వాత బస యివ్వాలని పేర్కొన్నారు. అదే విధంగా న్యాయస్థానానికి తీసుకొని రాబడిన అభియోగాలను



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

విచారించే సందర్భంలోను దేవాలయంలో ప్రతిష్టించబడిన దేవత ఆశ్రమముల తర్వాత పాషండుల వ్యవహారాలను విచారించాలని పేర్కొనటాన్ని బట్టి పాషండులు అస్పృశ్యులు కారని, నగరం వెలుపల వుండేవారుకారని, వారిపట్ల ఆదచణ చూపేవారని, తెలుస్తుంది.

మతపరమైన జీవితాన్ని పరిశీలిస్తే వేదాల్లో చెప్పిన దానికంటే భిన్నంగా కన్పిస్తుంది. ఆ కాలంలో దేవాలయాలు అనేకం వుండేవని అనేకమంది దేవుళ్ళను ప్రజలు ఆరాధించేవారని చెప్పబడింది. ఈ దేవాలయాలకు పెద్ద మొత్తాల్లో ఆస్తులుండేవి. ఈ ఆస్తులలో ప్రధానమైనవి పశుసంపద, ప్రతిమలు, బానిసలు, భూములు, భవనాలు, ద్రవ్యం, బంగారం, రత్నాలు, ధాన్యం - దేవాలయ ఆస్తులను దొంగిలించిన వారికి ఉత్తమ సాహసదండం లేదా శుద్ధపద శిక్షగా విధించేవారు. గ్రామ పెద్దలు దేవాలయాల ఆదాయాన్ని కాపాడుతూ వృద్ధి చేయాలి. ఈ కాలంలో దేవాలయాల్లో దేవదాసీలుండేవారని వారి అవసాన దశ కాలంలో అంటే సేవచేయలేని కాలంలో వారు నూలు వడకాలని పేర్కొనటాన్నిబట్టి దేవదాసీ పద్ధతి కూడా అతి ప్రాచీనమైనదని తెలుస్తున్నది. దేవాలయాలకు సంబంధించిన వ్యవహారాలను రాజు మిగిలిన వారికంటే ముందుగా పరిష్కరించాలి. దేవాలయానికి సంబంధించిన వివాదాలతో ధర్మమూర్తుల అభియోగముతో పనిలేకుండా (Suomotto) తానే జోక్యం చేసుకొని విచారణ చేయవచ్చు. ఇటువంటి విషయాలలో కాలాతీతం అని కాని, తమ పరిధిలో లేదనికాని, అనుభవము లేదనికాని ధర్మస్థులు కొట్టివేయటానికి వీలులేదు. దేవాలయాలకు సంబంధించిన ఆస్తులు, వ్యవహారాలు దేవాలయాధ్యక్షుని పర్యవేక్షణలో వుండేవి. రాజ్యానికి అవసరమైనప్పుడు దేవాలయ ఆస్తులను రాజ్యం తరపున స్వాధీనం చేసుకొనే హక్కు ఇతనికి వున్నది.

అవసరమైనపుడు మోసంతో, కుంటిసాకులతో దేవాలయాధ్యక్షుడు దేవాలయ ద్రవ్యాలను ప్రభుత్వ కోశాగారానికి తరలించేవాడు. కోశాధి సంగ్రహణము అనే అధ్యాయంలో మంత్ర, తంత్రాలతో, కుయుక్తులతో, ఉత్సవాలు, జాతర సందర్భంలో ప్రజల మూఢనమ్మకాలను ఆధారం చేసుకొని అధికారులు ధనాన్ని వసూలుచేసే విధానాలనేకం వివరించాడు.

ఔపనిషదికము అనే పధ్నాలుగో అధికరణంలో మోసముతో కూడిన విద్యలనేకం చెప్పబడినవి. అయితే నాలుగు వర్ణాలని రక్షించటానికి, అధర్మప్రవర్తన కలిగినవారిపట్ల ఈ మోసాలుపయోగించటానికి, ఉద్దేశించాడు. కాబట్టి వీటిలో దోషమేమీలేదు. గ్రుడ్డివాణ్ణిగా చేయటానికి, సాముహికంగా ప్రజలను చంపటానికి,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అంతుబట్టని అనేక వ్యాధులను వ్యాపింపజేయటానికి, రోజుల తరబడి ఆహారం లేకుండా ఉండటానికి, ఎంత దూరమైనా అలసట ఎరుగకుండా నడటానికి ఎన్నో ప్రక్రియలను పేర్కొనటం జరిగింది. అంతేకాదు. యితరులను నిద్రపుచ్చటానికి, తలుపులు తెరవటానికి సంబంధించిన కర్మకాండలన్నీ విపులీకరించబడ్డాయి. అయితే యివి ఎంతవరకు నిజాలు ? వీటి సామర్థ్యాన్ని కౌటిల్యుడు పరీక్షించాడా అనేది సందేహమే! బహుశా యింతకుముందు కాలము నుండి ప్రచారంలో వున్న అంశాలను ప్రాచీన గ్రంథాల నుండి ఉటంకించి ఉండవచ్చు. కాని ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని రాజ్యం తన కార్యకలాపాలను నిర్వహించుకోవాలనే స్థిర నిశ్చయం కలవాడు కౌటిల్యుడని దీనినిబట్టి తెలుస్తుంది.

"సర్వదా నక్షత్రమును లెక్కించు మూఢుని నుండి అర్థము తొలగిపోవును. అర్థమునకు అర్థమే నక్షత్రము. నక్షత్రులు చేయగలిగినది ఏమి కలదు ?'' అని దండయాత్రకు వెళ్ళేముందు ముహూర్తాలు చూచుకోవటం సరి కాదంటాడు. కాని అంతమాత్రాన ఆ కాలంలో కార్తాంతికుడు, నైమిత్తకుడు, మౌహూర్తికుడు, పౌరాణికుడు, పురోహితుడు లేరని కాదు. వీరు రాజోద్యోగంలో ఉన్నట్లు, వీరికి వేయి ఫణాలు జీతి ఇవ్వబడుతున్నట్లు "భృత్యభరణీయం'' అనే అధ్యాయం ద్వారా అర్థమవుతుంది. వీరికితోడు అంగవిద్య, నిమిత్త విద్య, లక్షణ విద్య మొదలైనవి తెలిసినవారు కూడా రాజోద్యోగులుగ వున్నట్లు చెప్పబడింది. శరీరంలోని పుట్టుమచ్చలు మొదలైన లక్షణాలను బట్టి అదృష్టాన్ని నిర్ణయించడానికి ఉపయోగపడేది లక్షణవిద్య. శరీర స్పర్శ చేత అదృష్టాన్ని సూచించేది అంగవిద్య. శకునాల గురించి తెలిపేది నిమిత్త విద్య.

నగరంలోని జీవితం చాలా క్రమబద్ధం చేయబడింది. వివిధ జాతుల వారికి, వాణిజ్య వర్గాలవారికి నివాసస్థలాలు ఏయే భాగంలో వుండాలో నిర్దేశించడం జరిగింది. ప్రతి గృహానికి సంబంధించిన పూర్తి వివరాలకు నగరానికి సంబంధించిన అధికారులు నమోదు చేసేవారు. అదే విధంగా నగరంలోకి వచ్చేవారు, వెళ్ళేవారి వివరాలనన్నింటిని గృహస్తులు, అధికారులకు తెలియపరచాలి. అలా చేయని పక్షంలో శిక్షింపబడతారు. రాత్రులందు అనుమతి పొందిగాని, అత్యవసరమైన పరిస్థితులలో మాత్రమే బయట సంచరించాలి. లేనట్లయితే శిక్షింపబడతారు. శత్రుగూఢచారులు, రహస్య పురుషులు మారువేషంలో సంచరిస్తున్నారేమోనని కడు జాగ్రత్తతో కావలా కాయాలి. అనుమానితులను పట్టుకొని అధికారులకు అప్పగించాలి . నగరంలో వున్న గృహాల గురించి వాస్తు కళతో వివరించే సందర్భంలో కొన్ని నియమాలు వివరించబడ్డాయి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఇంటి చుట్టు మూలంలోని స్తంభములకు కట్టబడిన ఇనుపతీగలతోకూడిన హద్దు వుండాలి. హద్దులకు తగినట్లుగా ఇల్లు కట్టుకోవాలి. అంటే ప్రక్క యింటి వారికి ఏ రకమైన అసౌకర్యం కలిగించకూడదు. ఇంటికి తగిన ప్రదేశంలో కాకుండా వేరొకచోటు పేడ దిబ్బను, మురుగు కాలువను, బావిని ఏర్పాటు చేయరాదు. పొరుగింటి గోడకు ఒక పదముగాని, ఒక అరత్నగాని దూరమున బండ్లకు, పశువులకు, పొయ్యికి, నీటిబానకు, తిరుగలికి, రోటికి ప్రత్యేక స్థానాన్ని కల్పించాలి. ఇంటి వెలుపల గోతులు, మెట్లు, నీటి కాలువ, నిచ్చెన, చెత్త దిబ్బలు మొదలైన వాటితో ఆటంకం కలిగించే వారికి శిక్ష విధించబడుతుంది. అయితే ఇంటి యజమానులు ఇష్టపడినప్పుడు కొన్ని కొన్ని విషయాలను ఉభయుల ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకోవచ్చు. కాని ఇష్టం కానప్పుడు అలా చేయటానికి వీలులేదు. ఇంకా వాస్తవంలో ఇంటి యజానికి, అద్దెకి వుండే వారి మధ్య వుండాల్సిన సంబంధాలు వివరించబడ్డాయి. సాధారణంగా అద్దెలు సంవత్సరానికి సంబంధించి నిర్ణయించుకునేవారు, తప్పు లేకుండా అద్దెకున్నవారిని వెళ్ళగొట్టటానికి వీలులేదు. (అంటే పారుష్యము, దొంగతనము, సాహసము, వ్యభిచారం, వాడుకొనుట యందు అజాగ్రత్త మొదలైనవి లేనప్పుడు) అయితే అద్దె కుండేవారు, తమంత తాముగా స్వయంగా వెళ్ళిపోయేటట్లయితే సంవత్సరము అద్దెలో మిగిలిన దానిని చెల్లించాలి. అదే పెద్ద యింటిలో నలుగురు కలిసి నివసించేటట్లయితే ఇంటిముందు సహాయం చేయని వారికి, కలిసి ఉపయోగించుకునేవాటిని అడ్డుకునే వాడికి, క్రమమైన వినియోగానికి అడ్డు తగిలే వాడికి పన్నెండు ఫణాల దండము, నాశనము చేయువానికి రెండింతల దండము విధింపబడుతుంది. ఇటువంటి ఇండ్లలో పాయిఖానాలు, పొయ్యిలు, దంపుడు శాలలు, బయలు ప్రదేశము మొదలయినవన్నీ ఉమ్మడిగా ఉపయోగించుకోవాలి. ఈ అధ్యాయంలో వివరించబడిన అంశాలెన్నింటినో నేటికీ మనం నిత్యజీవితంలో అనుసరించటం గమనార్హం.

అనేక చోట్ల పూటకూళ్ళ గృహాలు వుండేవని, వీనిలోనే అనేక రకాలుండేవని గ్రంథాన్నిబట్టి తెలుస్తుంది. శాకాహారానికి, మాంసాహారానికి వేరు వేరు గృహాలుండేవి. బియ్యం ఆ రోజుల్లో ప్రధానమైన ఆహారంగా పరిగణించబడేది. ఆహారం గురించి వివరించేటప్పుడు బియ్యం గురించే ప్రస్తావించటం జరిగింది. కాని ప్రత్యామ్నాయాలుగా గోధుమలు, బార్లీ మొదలయినవలసలే పేర్కొనలేదు. అయితే ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే శాకవర్గాలలో కూరగాయలే కాకుండా ఎండిన చేపలు, ఎండిన మాంసం ఉండటం, కందమూలాలు, పండ్లు, కాయగూరలతోపాటు ఎండు చేపలు, ఎండిన మాంసం శాకవర్గములోనిది అని పేర్కొనబడింది. మాంసం అమ్మకానికి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

సంబంధించిన విషయాలను సురాధ్యక్షుడు పర్యవేక్షించేవాడు. అభయవనములో వుండే జింకలను, పశువులను, పక్షులను, చేపలను బంధించినా, వధించినా, హింసించినా శిక్షకు గురవుతారు. ఏనుగు, గుర్రము, మనుష్యుడు, ఎద్దు, గాడిద ఆకారాలను పోలిన సముద్రపు చేపలను, సరస్సులు, నదులు, చెరువులు, కాలువలలోని చేపలను క్రౌంచము, ఉత్రోశకము, దాత్యూహము, హంస, చక్రవాకం, జీవం, జీవకము, భృంగరాజము, చకోరము, మత్తకోకిలము, మయూరము, శుకము, మదన శారిక మొదలైన విహారపక్షులు, మంగళకరములైన యితర పక్షులు, జింకలు మొదలైన వాటిని హింస నుండి రక్షించాలి. అతిక్రమించినవారు శిక్షార్హులు. దూడలను, ఎద్దులను, పాలను ఇచ్చే ఆవులను చంపకూడదు. అప్పటికప్పుడు చంపబడిన జింకలు, పశువుల మాంసమును ఎముకలు లేకుండా విక్రయించాలి. ఎముకలతో కూడిన మాంసం అమ్మినట్లయితే తగ్గిన తూకానికి ఎనిమిదిరెట్లు దండము చెల్లించాలి. ఉబ్బినట్టి, శిరస్సు, పాదములు, ఎముకలు లేనట్టి, దుర్గంధ పూరితమైన మాంసమును, స్వయంగా మృతి చెందిన జంతువుల మాంసం విక్రయించరాదు. అయితే అభయవనాల్లో ఉన్నప్పటికీ పశువులు, జింకలు, అడవి మృగాలు దుష్టములయినట్లయితే చంపటానికి అనుమతి వున్నది.

త్రాగటానికి, తినటానికి పనికిరాని పదార్థాలను బ్రాహ్మణులచే తినిపిస్తే ఉత్తమ సాహసదండము, క్షత్రియునిచే తినిపిస్తే మధ్యమ దండము, వైశ్యునిచే తినిపించే వానికి పూర్వ సాహసదండము, శూద్రునిచే తినిపిస్తే ఏభైనాలుగు పణాలదండము, స్వయంగా తింటే దేశ బహిష్కారం. మద్యాన్ని తయారుచేయటమనేది సురాధ్యక్షుని ఆదేశాలకు లోబడి వుంటుంది. ఆయితే ఆ రోజుల్లో మద్యపాన నిషేధం అంటూ ఏమీలేదు. సాధారణంగా మద్యాన్ని పానశాలలో త్రాగాలి. అయితే శుచులని పేరు పొందినవారు, ముద్రలతోకూడిన మద్యాన్ని స్వల్పముగా బయటకు తీసుకొనిపోవచ్చు. అంటే ఆధునిక కాలంలో పర్మిట్ లాంటివన్నమాట. ఉత్సవ సమాజ యాత్రా కాలాల్లో నాలుగురోజులు మద్యాన్ని తయారు చేయడానికి, అమ్మటానికి అనుమతించడుతుంది. అనుమతి లేని వారి వద్ద నుండి దండము వసూలు చేయబడుతుంది. అనేక రకాలయిన మద్యము తయారుచేసే పద్ధతులు, అమ్మటానికి అనుసరించాల్సిన పద్ధతులను సురాధ్యక్షుడు అనే అధ్యాయంలో వివరించటం జరిగింది. చనిపోయినవారికి కర్మకాండల నిర్వహణ సందర్భంలో అతిధులకు మద్యాన్ని ఇచ్చే ఆచారం వున్నది. ఇప్పటికీ నిమ్నవర్గాలలో ఈ ఆచారము వుండటము గమనించదగినది.

ఆనాటి ప్రజల దుస్తుల గురించి అంత వివరణ లేదు. అయితే ఆ రోజుల్లో నూలు, నార, పట్టు, ఉన్ని వస్త్రాలు సాధారణంగా వాడుతూ వుండేవారని, ఇవి కూడా



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

శ్రేష్టమైనవి ఎక్కడెక్కడ ఉత్పత్తి అయ్యేదీ వివరించబడింది. దర్జీల గురించి వివరణ వున్నది. కాని వారు ఎటువంటి బట్టలు కుట్టేవారనే వివరాలు మాత్రం లేవు. చాకళ్ళ నియమాల నుండి దర్జీపని వారి నియమాలను తెలుసుకోవాలని చెప్పాడు. అయితే చాకళ్ళ నియాలను చాలా విపులంగా చర్చించాడు. చాకళ్ళు క్రపలక మీదగాని, నున్నని రాతిపలక మీదగాని బట్టలు ఉతకాలి. ఇంకో విధంగా ఉతికినట్లయితే దుస్తులకయిన నష్టాన్ని భరించి ఆరు ఫణాల దండము చెల్లించాలి. ఉతకటానికి వేసిన బట్టలు ముఖ్యంగా కొత్తవి, కొద్దిపాటి వుతుకులు పడ్డ బట్టలను చాకళ్ళు కట్టుకొనడం మనం గమనిస్తూనే వుంటాము. కానీ ఆ రోజుల్లో ముద్గరము గుర్తుపెట్టిన బట్టలు తప్ప ఇంకే విధమైన బట్టలను చాకళ్ళు ధరిస్తే నేరం క్రింద పరిగణించేవారు. అదే విధంగా ఏయే రకపు బట్టలను ఎంతకాలంలో వుతకాలో, ఎంత కూలి ఇవ్వాలో నిర్దేశించబడింది.

బంగారు, వెండి ఆభరణాలను ధరించేవారని ముత్యాలు, వజ్రాలు మొదలైనవాటి వర్గాలనుబట్టి అర్థమవుతుంది. వీటిలోను ప్రశస్తమయిన వాటికి వుండాల్సిన లక్షణాలు, అవి ఏ ప్రాంతంలో లభించేది వివరించాడు. చందనం, అగరు లభ్యమయ్యే ప్రాంతాలు, దానికుండే వివిధ లక్షణాలు వివరించాడు. ఆ రోజుల్లో ప్రజలకు వినోదాన్ని కలిగించేందుకు స్త్రీ, పురుషులు రంగస్థలంమీద ప్రదర్శనలు నిర్వహించేవారు. నటులే కాకుండా నర్తకులు, గాయకులు, వాదకులు మొదలైనవారు కూడా ఈ ప్రదర్శనలలో పాల్గొనేవారని తెలుస్తుంది. ఏ ప్రదేశంలోనైనా ప్రదర్శనలు ఇచ్చేటప్పుడు ఆ ప్రాంతంలో వున్న అన్ని ఇండ్ల వారు చందాలు యివ్వాలని, అలా యివ్వకుండా ప్రదర్శన చూడటం శిక్షార్హమైన నేరంగా పేర్కొనబడింది. గణికలకు, దాసీ జనానికి నాటకరంగము మీద ఆధారపడి జీవించేవారికి సంగీతము, వాద్యము, పద్యపఠనము, నాట్యము, అక్షరముల వ్రాత, చిత్రలేఖనము, వీణవాయించటం, వేణుగానం చేయటం, మద్దెలు కొట్టుట, పరుల చిత్తమును గ్రహించుట, గంధ మాల్యములను తయారుచేయుట, సంభాషణము, ఒళ్ళు పట్టుట, వేశ్యాకళ మొదలైన విద్యలను నేర్చేవారిని రాజకోశము నుండి పోషించాలి. రాజును ఛత్రచామరాలతో సేవించటానికి అంతఃపురములో ఎందరో గణికలుంటారు. వీరి పర్యవేక్షణకు గణికాధ్యక్షుడుంటాడు.

రాజు ఆజ్ఞాపించిన ప్రకారం అతిధులను ఆనందపరచాల్సిన బాధ్యత గణికల మీద వున్నది. గణికలకు వారి వారి సౌందర్యాలంకారాలను బట్టి బాధ్యతలు, జీతం వుంటాయి. రాజు ఆజ్ఞాపించినప్పుడు పర పురుషుని తిరస్కరించిన గణికకు వేయి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కొరడా దెబ్బలు, లేదా అయిదువేల ఫణాలు శిక్ష విధించబడుతుంది. ఇష్టపడని గణికను నిర్బంధించినా, పారిపోవటానికి సహకరించినా, గాయపరచి ఆమె సౌందర్యానికి లోపం కలిగించే వారికి వేయి ఫణాల దండము. ఉద్యోగంలో నియమించబడిన గణికను హత్య చేసిన వానికి నిష్క్రయ ధనానికి మూడురెట్లు దండము. (నిష్క్రయ ధనం అంటే దాస్యం నుండి విడుదల పొందటానికి గణిక చెల్లించాల్సిన ధనం) గణికకు అయితే ఇది ఇరవై నాలుగువేల ఫణాలు, గణిక పుత్రునికి పన్నెండువేల ఫణాలు. వేశ్యాగృహ పోషకుల వద్ద రూప యౌవనవంతులైన కన్యలుండేవారు. అవసరమైనపుడు ఈ గృహాల ద్వారా వేశ్యాగృహ పోషకులు రాజకోశాన్ని నింపాలని పేర్కొన్నారు. సంఘాల ముఖ్యుల మధ్య గొడవలు సృష్టించటానికి, వారిని చంపించి రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవటానికి కూడా వీరిని వుపయోగించుకునేవారు. మద్యం తయారీ, వాడకం ఎలాగయితే ప్రభుత్వ అదుపులో వున్నదో, అదే విధంగా జూదాన్ని కూడా ప్రభుత్వ అదుపులో వుంచారు. ద్యూతాధ్యక్షుడు ద్యూతమంతా ఒకే ప్రదేశంలో జరిగేలా చూడాలి. ద్యూతశాలల యజమానులు జూదగాండ్రకు శుద్ధమైన గవ్వలను, పాచికలను సరఫరా చేయాలి.

## ఆర్థిక వ్యవస్థ

రాజ్యం ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలయ్యే రెవిన్యూ మీద ఆధారపడేది. వివిధ వృత్తులలో వున్న ప్రజలు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తుండేవారు. ఆ రోజుల్లో ప్రధానమైన వృత్తులు మూడు. అవి కృషి (వ్యవసాయం), పశుపాలన, వాణిజ్యం (వ్యాపారం), ఈ మూడింటిని కలిపి వార్త అని పిలిచేవారు. అయితే చేతివృత్తులు, కళానైపుణ్యం మొదలయిన వాటిని వృత్తులుగా చేసుకొని జీవించే వారెవరినీ "వార్త"లో చేర్చలేదు. బహుశా అప్పటికి వృత్తులకు ఆర్థికపరంగా అంత ప్రాధాన్యత వుండేది కాదేమో! అయినప్పటికీ శూద్రులనుసరించే వృత్తుల మూలంగా కూడా రాజ్యానికి ఆదాయం లభించేదనటంలో సందేహమేమీలేదు. జనులు లేని జనపదముగాని, జనపదములేని రాజ్యంకాని వుండదని కౌటిల్యుని అభిప్రాయం. ఆదర్శవంతమైన దేశం (జనపదం) గురించి యిలా వర్ణించాడు. మిగిలిన విషయాలతో పాటు మధ్య భాగమందు, పొలిమేరలందు బలిష్టములైన స్థానాలు, ఆపత్ సమయాలలో తన వారిని, ఇతరులను పోషించగల శక్తి, రక్షించటానికి వీలయినది, జీవనాధారాల విషయంలో స్వయం సమృద్ధి, వ్యవసాయమునకు కావలసిన భూమి, గనులు, ద్రవవనాలు, హస్తివనాలు సమృద్ధిగా వుండటం, గోవులకు, మనుష్యులకు కావలసిన



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

వసతులు, స్థలజల మార్గాలు, దండమును, పన్నులను భరింపగల శక్తి, కష్టించి పనిచేసే కర్షకులు, తక్కువ వర్ణాలవారు అనేకమంది వున్నది ఆదర్శమైన జనపద మంటారు. అయితే రాజు తనకు లభించిన భాగంతో సంతృప్తిపడాలి. కొత్త ప్రాంతాలను జయించేటప్పుడు కొత్త ప్రాంతాల నిర్మాణం జరిపేటప్పుడు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేసుకోవచ్చు. అటువంటి సమయాలలో నీరు సమృద్ధిగా లభ్యమయ్యేది. ఎక్కువ వర్షపాతం లేకపోయినా, పంటలు పండే ప్రాంతం ముఖ్యంగా మంచి వ్యవసాయ భూమిని ఎంపిక చేసుకోవాలి. దీనినిబట్టి వ్యవసాయానికి బాగా ప్రాధాన్యత యిచ్చినట్లు వెల్లడవుతుంది. ఒకప్పుడు జనవాసమై పాడుపడిన ప్రదేశాలలోకాని, లేదా కొత్త ప్రదేశంలో కాని, పరదేశంలోని ప్రజలను ఆహ్వానించికాని, స్వదేశంలో అధిక జనసమ్మర్దముగల ప్రాంతాలనుండి ప్రజలను తరలించి జనపదాన్ని (గ్రామసీమలను) ఏర్పాటుచేయాలి. ఇలా ఏర్పాటు చేయబడిన గ్రామాలలో ఒక్కొక్కటి అత్యధిక భాగం వ్యవసాయదారులయిన శూద్రులతో వందకు తక్కువ కాకుండా, అయిదువందలకు మించనటువంటి కుటుంబాలను కలిగి ఒకటి రెండు క్రోసుల దూరము వ్యాపించి వుండాలి. నది, కొండ, వనము, రాళ్ళగుట్ట, ఇసుకదిబ్బ, గుహ, కట్ట, బూరుగు, జమ్మి, క్షీరవృక్షము. వీటిలో ఏదయినా గ్రామాలమధ్య సరిహద్దుగా ఏర్పాటు చేయాలి. దానితో సరిహద్దుల మూలంగా వివాదాలు జరగకుండా చూడవచ్చు. నేటికీ మన గ్రామాలను పరిశీలిస్తే కౌటిల్యుడు సూచించినవి సరిహద్దులుగా కొనసాగటం గమనార్హం. గ్రామాల నిర్మాణం తర్వాత స్థానీయం అంటే ఎనిమిది వందల గ్రామాల మధ్య ద్రోణ ముఖము, నాలుగు వందల గ్రామాల మధ్య కార్యటికము, రెండువందల గ్రామాలమధ్య సంగ్రహణాన్ని పది గ్రామాల మధ్య స్థాపించాలి. సరిహద్దులలో జనపద ద్వారాలుగా అంతపాలుర ఆధిపత్యాన అంతపాల దుర్గాలను నిర్మించాలి. రాజ్యం లోని శూన్యప్రదేశముపై ఆస్తిహక్కు రాజుది. వ్యవసాయ యోగ్యమైన భూములను పన్నులు చెల్లించువారికి ఒక తరం వరకు మాత్రమే అనుభవించేలా యివ్వాలి. అయితే బీడు పొలాలను వ్యవసాయ యోగ్యంగా చేసి సాగుచేసే వారి నుండి భూములను తీసుకోరాదు. వ్యవసాయం చేయకుండా వున్నవారి భూములను తీసుకొని యితరుల కివ్వాలి. లేదంటే గ్రామ నౌకర్లు, వర్తకులు వానిని సాగుచేయాలి. భూమిని సాగుచేయనివారు రాజునకు నష్టపరిహారం చెల్లించాలి. క్రొత్త ప్రాంతాలలో స్థావర మేర్పరచుకొన్నపుడు రైతులకు విత్తనాలు, పశువులను, ద్రవ్యాన్ని రాజు ఏర్పాటు చేయాలి. అయితే రైతులు తమ వీలునుబట్టి తిరిగి చెల్లించాలి. గ్రామాల నేర్పాటు చేసినపుడు, ప్రజలను అందులో చేర్చునప్పుడు, కాలానుసారంగా రాజు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పరిహారాన్ని అంటే పన్నులను రద్దుచేయాలి. క్రొత్త ప్రాంతాలలో గ్రామాలను ఏర్పాటు చేసినప్పుడు కొన్ని రాయితీలు, హక్కులు కల్పించినప్పటికీ కాలక్రమేణా ఇవి కూడా పాత గ్రామాలతో పాటే హక్కులను పొందుతాయి. శత్రు సైన్యాలచేత, ఆటవికులచేత దోపిడీ చేయబడునట్టి, వ్యాధులు, దుర్భిక్షములచేత పీడింపబడే ప్రదేశాలకు పన్నుల పరిహారం మంజూరు చేయాలి.

భూ యాజాన్య విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. భూమికంతా యజమాని రాజు అని చెప్పారు. కనుక ప్రైవేటు యాజమాన్య లేదని కొందరి వాదన. కాని ఇది సబబు కాదు. ఎందుకంటే రాజుగారికి సంబంధించిన సొంత భూములను నిర్వహించే బాధ్యతలన్నీ సీతాధ్యక్షుడు చూసుకునేవాడు. అయితే అతని పర్యవేక్షణ క్రిందలేని భూములు ప్రైవేటు ఆస్తిక్రింద పరిగణించాల్సిందే కదా! సీతాధ్యక్షుడే రాజ్యంలోని భూములన్నింటిని పర్యవేక్షించేవాడు కాడని యింకో కారణంగా కూడా చెప్పవచ్చు. గ్రామాల్లోకి వ్యవసాయ భూములు యితర ఆస్తులకు సంబంధించిన వివరాలన్నీ “గోపుడి” వద్దకాని “స్థానికుడి” వద్దకాని వుంటాయి. వీరిమీద ఆధిపత్యం సమాహర్తది. సీతాధ్యక్షున కెట్టి సంబంధం లేదు. అందువల్ల సీతాధ్యక్షుడే మొత్తం వ్యవసాయ భూములమీద పెత్తనం చెలాయిస్తాడనటం పొరపాటు. భూస్వామి కౌలుదారి సంబంధాలనుబట్టి కూడా ప్రైవేటు భూయాజమాన్య హక్కు వున్నదని వెల్లడవుతున్నది. భూస్వామి కౌలుదారునుండి భూమి తీసివేసికొన్నందున, సాగు చేయవలసిన తరుణంలో కౌలుదారుడు దానిని వదలి వేసినా దండము పన్నెండు పణాలు. అయితే భూమిలో దోషమున్నా, ఆపద కాలంలో యితర పరిస్థితులలో శిక్షలేదు. పొలముల గురించిన తగాదాలలో ఇరుగుపొరుగు గ్రామవృద్ధులు పరిష్కారం చేయాలి. ఇరుపక్షాలకు హక్కులేని ఆస్తి లేదా సొంతదారు కనిపించని ఆస్తి రాజు వశపరచుకోవాలి. అదే విధంగా సొంత ఇంటిని, పొలాన్ని అమ్మదలచినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులు వివరించటాన్ని బట్టి ప్రైవేటు ఆస్తి వున్నదనే విషయంలో అణుమాత్రం సందేహంలేదని చెప్పవచ్చు. ఇటువంటి అమ్మకాల సమయంలో పోటీ మూలంగా ధర పెరిగితే శుల్కముతో సహా పెరుగుదల రాజకోశాన్ని చేర్చాలి. భూమి శిస్తును చెల్లించనివారి విషయమేమిటన్నది గ్రంథంలో ఎక్కడా పేర్కొనలేదు. ఒకవేళ భూమి అంతా ప్రభుత్వానిదే అయినట్లయితే శిస్తు చెల్లింపని వారి వద్ద నుండి భూమిని స్వాధీనం చేసుకొని వేరేవారికి ఇచ్చి వుండేవారే కదా! పౌరులు తగినటువంటి సాక్ష్యాధారాలను చూపి తమ పూర్వులు దాచిన నిధి నిక్షేపాలను తామే తీసుకోవచ్చు. బ్రాహ్మణులు మొదలైనవారికి భూములను దానంగా ఇచ్చేవారు. ఋత్విజులకు, ఆచార్యులకు,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పురోహితులకు, శ్రోత్రియ బ్రాహ్మణులకు జరిమానాలు, పన్నులు చెల్లించకుండా దాయ విభాగపు హక్కులను అనుభవించే రీతిలో భూములను దానం చేయాలి. అధ్యక్షులకు, లెక్కలు వ్రాసేవారికి, గోపులకు, స్థానికులకు, అనీకస్థులకు, వైర్యులకు, అశ్వశిక్షకులకు, సందేశహరులకు అమ్మటానికిగాని, తాకట్టు పెట్టటానికిగాని హక్కు లేనటువంటి భూముల నివ్వాలి. దైవమాతృక కానిది అంటే వర్షము కొరకు ఆధార పడకుండా మానవనిర్మితాలైన జలాధారాలతో సేద్యం చేయబడేది మంచి భూమి అని పేర్కొనబడింది. అయితే నదులు, సరస్సులు మొదలైనవి లేనిచోట ఆనకట్టల ద్వారా నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి. ఆనకట్టలు నిర్మించేవారికి భూమిని, చెట్లను, పనిముట్ల నిచ్చి, రహదారులను నిర్మించి సహాయం చేయాలి. సాముదాయక నీటి వసతుల నిర్మాణ కార్యకలాపాలలో అందరూ పాల్గొనాలి. అలా సహాయపడనివాడు అతని కూలివాండ్రచేత, ఎద్దులచేత పని చేయించాలి. అటువంటి వానికి ఖర్చులో భాగం వుంటుంది. కాని లాభంలో భాగం వుండదు. (ముఖ్యంగా కొత్త ప్రాంతాలలో చెరువులు, ఆనకట్టలు నిర్మించేటప్పుడు దీనిని అమలు చేసేవారు) సీతాధ్యక్షుడు సేద్యం చేయించే భూమిలో నేరుగా సేద్యముచేయని భూమి ఏమైనా మిగిలితే దానిని పంటలో అర్ధభాగము ఇచ్చే రైతులకుగాని, నాలుగోవంతో, అయిదోవంతో ఇచ్చే స్వయం కృషితో జీవించే కూలి జనం చేత సాగుచేయించాలి. ప్రైవేటు భూములలో సయితం స్వంత సేద్యము చేయించలేనివారు ఇదే విధానాన్ని అనుసరించేవారు.

వ్యవసాయ కూలీలను వారి కుటుంబ భారాన్నిబట్టి ఆహారసామాగ్రి నెలకు ఒకటింబావు పణము జీతం యివ్వాలి. ఇంకా కాయకూరలు, పండ్లు, పూలతోటల కావలివాళ్ళకు, పసుల కాపరులకు, దాసులకు యిదే వేతనం చెల్లించబడుతుంది. (నేటి పనికి ఆహార పథకాన్ని పోలి వుంది యిది) అయితే వేతనాల గురించి ముందుగా ఎటువంటి ఒప్పందము జరగని సందర్భాలలో రైతు పంటలోను, గోపాలకుడు నెయ్యిలోను, వర్తకుడు పణ్యములలోను పదోవంతు తీసుకోవాలి. ఇక్కడ వీరికి ఆహారపదార్థాలు వేరే ఇవ్వటం లేదనేది గమనించాలి. సాధారణంగా ఏ భూమిలో ఏయే పంట ఎంతమేర పండించాలనేది రైతే నిర్ణయించుకుంటాడు. కాని అత్యవసర సందర్భాలలో అవసరమైన పంటలను పండించమని ప్రభుత్వం నిర్దేశించవచ్చు. అవసరమయితే రైతులకు విత్తనాలు కూడా సరఫరా చేస్తుంది. వేసవికాలంలో కూడా రైతుతో పొలాలు సేద్యం చేయిస్తుంది. ఉద్యోగులకు తెలియపరచకుండా తన పంటనైనా తీసుకొని వెళ్ళేవాడికి ఎనిమిదిరెట్ల నష్టపరిహారం శిక్షగా వేయబడుతుంది. వ్యవసాయరంగం నుండే ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వ



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

భూముల మూలంగా, ఇతర భూముల పంటలలో ఆరోభాగం "భాగ" ద్వారా లభిస్తుంది. పంట కళ్ళములోనే ప్రభుత్వ భాగం నిర్ణయించబడుతుంది. 'భాగ'తో పాటు 'కర', 'బలి' పన్నుల ద్వారా కూడా ఆదాయం సమకూరుతుంది. ఇవన్నీ ఎక్కువ భాగం వ్యవసాయదారులు చెల్లించేవే. భూమిశిస్తుతోపాటు నీటిపన్ను కూడా చెల్లించాల్సి వుంటుంది. సొంత జలధారాలలో చేతి సహాయంతో నీటిపారుదల చేసుకునే రైతులు అయిదోవంతు, భుజముల సహాయంతో (నీళ్ళను మోసికొని పోవటం) పారుదల చేసుకొనేవారు నాలుగోవంతు, కాలువల ద్వారా యంత్ర సహాయమున పారుదల చేసుకొనేవారు మూడోవంతును, నదులు, సరస్సులు, చెరువులు, బావుల నుండి ఏతాల సాయంతో సాగు చేసుకొనేవారు నాలుగోవంతు నీటి పన్నుని చెల్లించాలి. ఆరోవంతు భూమి శిస్తుతోపాటు కలిపితే రైతులు చెల్లించాల్సింది యెక్కువ మొత్తంలోనే ఉన్నదని చెప్పాలి. నీటి పన్నులో మాత్రం కొన్ని రాయితీలు కల్పించటం జరిగింది. చెరువులు, జలధారాలను క్రొత్తగా నిర్మించిన అయిదు సంవత్సరాల వరకు, పాడుపడిన వాటిని బాగు చేసినపుడు మూడు సంవత్సరాలవరకు మెట్ట సాగును, పల్లపు సాగుగ మార్చినపుడు రెండు సంవత్సరాల వరకు పన్ను మినహాయింపు ఇవ్వాలి. క్రొత్త ప్రాంతాలలో నిర్మించిన జలాశయాలలోని చేపలు, బాతులు, ఆకుకూరల మీద హక్కులన్నీ రాజువే. అదే ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యంలోనివి అయితే ప్రైవాటిమీద హక్కులు ఆ వ్యక్తులవే. వ్యవసాయానికి పనికిరాని భూములలో పశువుల కోసం బయళ్ళను ఏర్పాటుచేయాలి. లేదంటే అడవుల నేర్పాటు చేయాలి. మళ్ళీ ~~ఈ~~ అడవుల్లోను రెండురకాలు చెప్పబడ్డాయి. 1) ద్రవ్యవనం, 2) హస్తివనం.

ద్రవ్యవనంలో వెదురు ఇతర రకాలైన కలపతోబాటు ఇనుము, రాగి, సీసము మొదలైన లోహాలు లభ్యమవుతాయి. కాబట్టి ఇవి ఎంతో ఉపయోగకరమైనవి. హస్తివనాలు మాత్రం ఏనుగుల పెంపకానికి ఉపయోగపడేవి. అయితే రెండు వనాలమీద హక్కులు రాజువే. ఒక్కో రకమైన ఉత్పత్తికి ఒక్కో ప్రత్యేకమైన వనాన్ని పెంచాలని పేర్కొన్నాడు. క్రొత్త ప్రదేశాన్ని నివాసయోగ్యంగా తయారుచేసినపుడు క్రొత్తవనాలను పెంచాలని అభిలషించినట్లుగా కన్పిస్తుంది. అన్నివేల సంవత్సరాలనాడే అటవీ సంపద పరిరక్షణకు అంత ప్రాధాన్యత ఇవ్వబడితే, నేడు మనమున్న పరిస్థితి భయంకరంగా వుంది. నానాటికీ అడవులు తగ్గిపోతున్నాయి. వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. వర్షాభావ మేర్పడుచున్నది. దీనిని బట్టి ఆలోచిస్తే ఆ రోజుల్లో అరణ్యాలను ఎంతో శాస్త్రీయ దృక్పథంతో పెంచేవారని వెల్లడవుతున్నది. అరణ్యాల ఉత్పత్తులలో అనేక సామగ్రులతోపాటు రక్షణ ఉత్పత్తులు కూడా ఉండేవి. ఆయుధాగారాలను పర్యవేక్షించే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అధికారికి అడవులనుండి లభించే ముడిసరుకులు, వాటి లక్షణాలు మొదలైనవన్నీ క్షుణ్ణంగా తెలిసి వుండాలి. అరణ్యాల నుండి లభించిన ముడిసరుకులతో తయారయ్యే రక్షణ సామాగ్రి పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే జరుగుతుంది. పచ్చిక బయళ్ళన్నీ ప్రభుత్వానికే చెందుతాయి. గ్రామ గ్రామాల మధ్య పచ్చిక బయళ్ళు స్థాపించటం, నీళ్ళు లేని ప్రాంతాలలో బావులను, జలాధారాలను, ఊటలను, పూలతోటను, పండ్ల తోటలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత నివీతాధ్యక్షుడి మీద వుంది. పల్లపు ప్రదేశాలలో, అరణ్యాల యందు చోరభయం. క్రూరమృగాలనుండి భయం లేకుండా చూడాల్సిన పని కూడా అతనిదే. పశువుల కాపరులు పచ్చిక బయళ్ళను కౌలుకి తీసుకొనేవారని, గడ్డికోసి అమ్ముకునేవారని తెలుస్తుంది. మేసి వెళ్ళిపోయే జంతువులకు వివిధరకాలయిన ధరలు చెల్లించాల్సి వుంటుంది.

రాజు యొక్క ఆధీనంలో అపారమయిన పశువులు, యితర జంతువులు వుండేవి. గోధ్యక్షుడు వీటిని పర్యవేక్షించేవాడు. ప్రభువులకు సంబంధించిన అన్ని జంతువుల వివరాలను ఇతను కలిగి వుంటాడు. ప్రజలకు కూడా పశుసంపద ఉండేదని, శత్రువుల దాడి భయంవల్లనో, ఆటవికుల యొక్క భయంచేతకాని రాజు యొక్క మందలో ఈ పశువులు ప్రవేశిస్తే పశువుల యజమానులు పాలన ధర్మానుసారము పదోవంతు యిచ్చుకోవాలి. సమాహర్త క్రింద పనిచేసే గ్రామీణ అధికార్లు, జనపదములలోని వ్యక్తులవద్ద పశుసంపద వివరాలను నమోదు చేసుకోవాలి. రాజు యొక్క పశుసంపద తప్పించి వాటి మూలంగా ప్రభుత్వ కోశానికి ప్రత్యక్షంగా లభించే సంపద వేరే లేదని చెప్పవచ్చు. వ్యవసాయం, వాణిజ్యంతో పోల్చినపుడు పశు సంపద మూలంగా లభించే ఆదాయం చాలా తక్కువేనని చెప్పవచ్చు.

వర్తక వాణిజ్యాలన్నీ ప్రభుత్వ ఆధీనంలో వుండేవి. దీనికి సంబంధించిన వ్యవహారాలన్నీ పణ్యాధ్యక్షుడు పర్యవేక్షణలో వుంటాయి. పెట్టుబడి, ఉత్పత్తి, పన్ను, వడ్డీ, అద్దె, ఇతర ఖర్చులు మొదలయిన వాటిని లెక్కవేసి నిపుణుల సాయంతో వస్తువుల ధరను నిర్ణయిస్తాడు. స్వదేశములో ఉత్పత్తి అయిన వస్తువులమీద నూటికి అయిదు చొప్పున, పరదేశ వస్తువుల విషయములో నూటికి పది చొప్పున లాభముతో అమ్ముకొనటానికి అనుమతి యివ్వబడుతుంది. ఈ పరిమితులను దాటి అమ్మటం జరిగితే హెచ్చు మొత్తాల్లో జరిమానాలు చెల్లించాలి. వర్తకులందరూ కూడబలుక్కుని మార్కెట్‌లోకి రావాల్సిన వస్తువులను రాకుండా చేసి వాటిని అధిక ధరలకు అమ్మేటట్లయితే వేయి పణముల దండము చెల్లించాలి. ఒకవేళ ఏ వస్తువుకయినా



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అవసరాన్ని మించిన సప్లయ్ వుండి ధర పడిపోయే ప్రమాదం సంభవిస్తే, ఆ విపత్కర పరిస్థితి నుండి రక్షించటానికి పణ్యాధ్యక్షుడు వస్తువులన్నింటిని ఒకేచోట జేర్చి, వేరెవరూ ఆ వస్తువులు అమ్మకుండా ప్రభుత్వ ఏజెంట్ల ద్వారా నిర్ణీత ధరలకు అమ్మిస్తాడు.

గ్రంథాన్ని నిశితంగా పరిశీలిస్తే మొత్తం మీద రాజ్యం యొక్క ప్రయోజనాలతో పాటు వ్యాపారస్తుల, వినియోగదార్ల ప్రయోజనాలను పరిరక్షించటానికి పాటుపడుతుం దనేది స్పష్టమవుతుంది. కొన్ని కొన్ని సందర్భాలో వినియోగదార్ల ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది. కాని ఆధునిక సమాజంలో అనేక చట్టాలున్నా అడుగడుగునా వినియోగదారుడు దోపిడీకి గురికావడం అత్యంత శోచనీయం.

మార్కెట్లను పర్యవేక్షించేందుకు సంస్థాధ్యక్షుంటాడు. వినియోగదార్లు తప్పుడు తూకాల ద్వారా, కొలతలద్వారా, నాసిరకమయిన వస్తువుల ద్వారా వ్యాపారస్తులు, వివిధ వృత్తుల వారి నుండి మోసపోకుండా వుండేలా ఈయన ఏర్పాట్లు చేస్తారు. ఆ కాలంలో విస్తృత ప్రాతిపదికమీద ప్రభుత్వం వ్యాపార కార్యకలాపాలను నిర్వహించేది. పణ్యాధ్యక్షుడు అన్ని వస్తువుల డిమాండ్, సప్లయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరాన్నిబట్టి ధరలను పెంచటం, తగ్గించటం చేస్తారు. అయితే ఎల్లవేళలా వినియోగదార్ల ప్రయోజనాలను మాత్రం విస్మరించటం జరగదు. అవసరమైన వస్తువుల దిగుమతులను ప్రభుత్వం ప్రోత్సహించేది. దీనికోసం ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించేవారు. విదేశీ వస్తువులను తీసుకొనివచ్చే వ్యాపారస్తులకు, నావికులకు, లాభం కలిగేలా పన్నుల రాయితీ కల్పించేవారు. స్వంత రాజ్యములో ఉత్పత్తి అయిన రాజపణ్యాలను ఒకచోట చేర్చి అమ్మాలి. అదే విదేశాల నుండి తేబడిన వస్తువు అయితే వివిధ ప్రాంతాలలో అమ్మటానికి ఏర్పాట్లు చేయాలి. ఈ రెండు రకాలయిన సరుకులను ప్రజల లాభాన్ని గుర్తించి విక్రయించాలి. రాజునకు లాభం వచ్చేవైనా ప్రజలకు హానికరంగా వుండే ధరలను ఎప్పుడూ విసర్జించాలి. పరాయి రాజ్యాలకు ఎగుమతులను పణ్యాధ్యక్షుడు ప్లాన్ చేసుకోవాలి. అలా ఎగుమతి చేసే సందర్భంలో ప్రయాణపు ఖర్చు, శుల్కము, రహదారి రుసుము, భోజన ఖర్చు, బల్లకట్టు ఖర్చు, పశుగ్రాసపు ఖర్చు మొదలైనవన్నీ కలిపి లాభాన్ని లెక్కించాలి. లాభం కాని పక్షంలో తమ రాజ్యపు సరుకులను పరాయి దేశపు సరుకులతో మార్పిడి చేసుకోవటం ప్రయోజనకరమా ? అనే విషయాన్ని ఆలోచించాలి.

అన్ని రకాల దిగుమతుల పైన పన్ను చెల్లించాలి. శుల్కాలన్నీ శుల్కాధ్యక్షుని పర్యవేక్షణలో వసూలు చేయబడతాయి. నగర మహాద్వారం వద్ద శుల్కాధ్యక్షుని



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పర్యవేక్షణలో నలుగురయిదుగురు అధికార్లు పన్నులను వసూలు చేస్తారు. వస్తువుల మీద ఎక్సైజు డ్యూటీ వసూలు చేసేవారు. ఇది వస్తువులు నగరం నుండి వెలుపలకు వెళ్ళేటప్పుడు, బయటనుండి నగరంలో అమ్మకానికి తెచ్చినప్పుడు చెల్లించాలి. ఏ వస్తువైనా సరే ఉత్పత్తి అయినచోట అమ్మటానికి వీలులేదు. గనుల నుండి లోహాలను, పండ్లతోటల నుండి పండ్లను, పూలతోటల నుండి పూలను, తోటలనుండి కూరలను, పొలాల నుండి పంటను నేరుగా కొనేవారు వివిధ రకాలైన దండము చెల్లించాలి. బహుశా ఏ వస్తువూ పన్ను పరిధినుండి తప్పించుకోవటానికి వీలులేకుండా ఈ పద్ధతిని అనుసరించి వుంటారు. పరాయి దేశాలనుండి వచ్చే వస్తువులపై విధించే సుంకాలు, పరాయి దేశాల వర్తకులు అనుసరించాల్సిన నియమాలను పరిశీలిస్తే ఆ రోజుల్లో ఈ తరహా వర్తకానికి మంచి ప్రోత్సాహము లభించేదని వెల్లడవుతుంది. సామూహికంగా వచ్చే వర్తకులు సరిహద్దు వద్దనే అనుమతి పత్రం తీసుకొని రావాలి. వర్తకులు ఎవరైనది, ఏ ప్రాంతం నుండి వచ్చినది, ఎంత వర్తక సామాగ్రితో వచ్చినది, అనుమతి పత్రం ఎక్కడ వారికివ్వబడినది, వారు సరుకులకు ఎక్కడ ముద్ర వేయించుకొన్నది మొదలైన వివరాలన్నీ పైన పేర్కొన్న శుల్కాన్ని వసూలుచేసే అధికారులు నమోదు చేసుకోవాలి. ముద్రలేని వస్తువులను అమ్మితే ఆ వస్తువుల ధరకు రెండు రెట్లు మూల్యాన్ని పరిహారంగా చెల్లించాలి. దొంగముద్రలు వేస్తే శుల్కానికి ఎనిమిది రెట్లు చెల్లించాలి. చెదిరిపోయిన ముద్రలున్నట్లయితే ఒకరోజంతా గిడ్డంగిలో దాయాలి, రాజముద్రను గాని, తన పేరునుగాని మార్చి వర్తకునికి 1 ¼ ఫణము దండము విధించాలి. వర్తకులు తాము తెచ్చిన సరుకు లన్నిటిని ధ్వజస్తంభమువద్ద చేర్చి, వాటి ప్రమాణాన్ని, ధరను ప్రకటించి ఎవరు కొంటారని అడగాలి. మూడుసార్లు ప్రకటించిన తర్వాత కొనటానికి ముందుకు వచ్చిన వారికి యిచ్చివేయాలి. పోటీదారుల మూలంగా ధర పెరిగే పక్షంలో పెరిగిన ధరను పన్నుతోపాటు ప్రభుత్వానికి అప్పగించాలి. అంటే ముందు తాను ప్రకటించిన ధరను వర్తకుడు తాను పొందటమే కాకుండా ఏ మాత్రం ఇబ్బందిలేకుండా తన సరుకులను స్వదేశపు వర్తకులకు అమ్ముకుంటున్నాడు. అయితే ఈ రకంగా దిగుమతి అయిన వస్తువులు స్వదేశపు వర్తకులకే అమ్మాలనేది గమనించాల్సిన విషయం. కొన్ని కొన్ని వస్తువుల మీద ప్రభుత్వం పన్ను రాయితీలను కల్పిస్తుంది. లేదా పూర్తిగా మినహాయిస్తుంది. వివాహ సామాగ్రి, పెళ్ళికుమార్తె పుట్టింటినుండి తీసుకొనివెళ్ళే కానుకలు, ఇతర బహుమతులు, యజ్ఞాది కృత్యములయందు, ప్రసవములందు, దేవతా పూజలలో, ఉపనయం, గోదానం, వ్రతదీక్షలలో వుపయోగించే వస్తు సామాగ్రిమీద పన్నులేదు. రక్షణ సామాగ్రి, రత్నాలు, ధాన్యం, పశువులు,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

మొదలైనవి దిగుమతి చేసుకొన్నప్పుడు శుల్కము లేదు. కానీ వీటిని ఎగుమతి చేసేటట్లయితే ప్రకటించబడిన పన్ను చెల్లించటమే కాకుండా ఆ వస్తువులను వదులుకోవాల్సి వుంటుంది. కాబట్టి నిషేధించిన వస్తువుల ఎగుమతి చాలా పెద్ద నేరం. దేశానికి హాని కలిగించేవి. ఫలహీనములైన వస్తువులను లోనికి రానీయకూడదు. దేశానికి బాగా ఉపయోగపడే వస్తువులు, అరుదుగా లభించే విత్తనాలు మొదలైనవి పన్నులు లేకుండా ప్రవేశించటానికి అనుమతించాలి. వాణిజ్య మార్గాలను గురించి వివరించేటప్పుడు జల మార్గాలకంటే మెట్ట మార్గాలు (అంటే నేటి రోడ్లు) శ్రేష్టమైనవని కౌటిల్యుని అభిప్రాయం. నీటి మార్గాలు ఆటంకాలతో కూడినవి. అన్ని కాలాలలో ఉపయోగించటానికి వీలులేనివని ఆయన అభిప్రాయం. కౌటిల్యునికి పూర్వం వున్న ఆచార్యులు హిమాలయాలకు వెళ్ళే ఉత్తరాది మార్గం శ్రేష్టమని పేర్కొంటే, కౌటిల్యుడు అందుకు భిన్నంగా దక్షిణాపథమార్గం శ్రేష్టమైనదని, లాభసాటి అయిందంటాడు. ఎందుకంటే ఈ మార్గములో అనేకమైన గనులు, విలువైన వజ్రాలు, మణులు, ముత్యాలు, బంగారము, శంఖములు మొదలైనవి లభిస్తాయని, రాకపోకలు ప్రసిద్ధములైనవని, ఖర్చులు తక్కువగా వుంటాయని, ఎక్కువగా వస్తువులను అమ్ముకోవటానికి వీలుంటుందంటాడు. ఈ విషయాన్ని ఆసరా చేసుకొనే కొందరు కౌటిల్యుడు దక్షిణాపథం వాడని పేర్కొన్నారు. కాని ఈ విషయం పేర్కొన్న సమయం, సందర్భము గమనిస్తే దక్షిణాపథం వాడనే విషయం చాలా పేలవమైన వాదనగా కన్పిస్తుంది. జలమార్గాలలో వస్తువులను తరలించిప్పుడు, సుంకాలతోపాటు రేవు పట్టణాలలో ఛార్జీలు చెల్లించాలి. ప్రభుత్వం వ్యాపారస్తులకు, మత్స్యకారులకు నౌకలను అద్దెకిస్తుంది. అయితే వీరు ఖచ్చితంగా ప్రభుత్వ నౌకలు వాడాలనే నియమమేమీ లేదు. స్వంత నౌకలయినా ఉపయోగించుకోవచ్చు. ప్రభుత్వ నౌకలన్నీ “నావాధ్యక్షుని” ఆధీనంలో వుంటాయి. రేవులను దాటే మనుష్యుల, పశువుల, సరుకుల బరువునుబట్టి ఇతను ఛార్జీలు నిర్ణయిస్తాడు. సరిహద్దులలో పడవలలో దాటించేవారు శుల్కాన్ని, దారి చూపించినందుకు పన్నుని, రహదారి పన్నుని, కస్టమ్స్ డ్యూటీని, విదేశీ వర్తకుల నుండి వసూలు చేయాలి. దేశాల మధ్య వాణిజ్యాన్ని పరిశీలించినప్పుడు వర్తకులు దారిదోపిడిగాండ్ర నుంచి, బందిపోట్ల నుండి రక్షింపబడేందుకు గుంపులు గుంపులుగా ప్రయాణము చేసేవారు. ఒక ప్రదేశంలో ప్రవేశించిన వస్తువులకు అంటే దేశ సరిహద్దుల్లోని వచ్చిన వస్తువులను రక్షించాల్సిన బాధ్యత అంతఃపాలునిది. మార్గమధ్యంలో నష్టపోయినా, అపహరించబడినా అతను పరిహారం చెల్లించాలి. బయట దేశాల నుండి రాజధాని నగరానికి వచ్చే వస్తువులను సరిహద్దు నుండే సాయుధుల



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రక్షణ కల్పిస్తారు. బహుశా ఇవన్నీ దేశాలమధ్య వర్తకాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో తీసుకున్న చర్యలయి వుంటాయి. దీంట్లో భాగంగానే విదేశీ వర్తకులకు సివిల్ వ్యాజ్యాలనుండి రాయితీలు, మినహాయింపులు కల్పించి వుంటారు. వర్తకులు ప్రయాణంలో తమవారిలో ఎవరినైనా గ్రామాల్లో కాని, అరణ్యంలో కాని వదిలి వేస్తే శిక్షలు విధించబడతాయి.

తూనికల కొలతలకు పౌతవాధ్యక్షుని ఆధ్వర్యంలో తయారు చేయబడేవి. వాటి ప్రమాణీకరణకు అతనే బాధ్యత వహించాలి. ఏ పరిస్థితులలోను వీటిని ప్రైవేటు వ్యక్తులు తయారు చేయటం అనుమతించబడదు. వివిధ రకాలైన కొలతలు తూనికల గురించి విపులంగా వివరించబడింది. అయితే ఈ తూనికలు, కొలతలనేవి అవసరాన్ని బట్టి, ఉపయోగాన్ని బట్టి వివిధ రకాలుగా తయారు చేయటం గమనార్హం. రాజుగారికి యివ్వాల్సినవి తూయటానికి, కొలవటానికి ఒక కొలమానం, వ్యాపారస్తులు వాడేందుకు ఒకటి, రాజుగారి చెల్లింపులకు మరొకటి వుండేది. అంటే రాజుగారు తీసుకొనేటప్పుడు పెద్దది, చెల్లించేటప్పుడు తక్కువది వాడటంవల్ల రాజ్యానికే లాభం అని వారి ఉద్దేశం. తూకపు గుళ్ళను ఇనుముతోగాని, మగధలోను, మేఖల పర్వతములోను దొరుకు రాళ్ళతో తయారు చేయాలి. లేదంటే పూత పూయటంవల్ల బరువు ఎక్కువ కాబట్టి, వేడిమి వలన బరువు తక్కువ కానట్టి మరి దేనినైనా వాడవచ్చని పేర్కొంటాడు. అదే విధంగా వివిధ రకాల త్రాసులు, కొలమానాల తయారీ కూడా వివరించబడింది. నాలుగు నెలలకోసారి తులామానాలకు ముద్రలు వేయించాలి. ముద్రలులేని వాటికి విపరీతంగా దండము చెల్లించాలి. ముద్రలు ఆలస్యముగా వేయించుకొన్నా, ఆలస్యానికి కూడా దినానికింత అని రుసుము చెల్లించాలి. సౌవర్ణికుడు అంటే పౌరుల, జానపదుల వెండి బంగారపు పనులను పనివాండ్ర చేత చేయించేవాడు. సౌవర్ణికుని కార్యకలాపాల వివరణలో వంగిన కాడ, ఎత్తయిన చూపుడుముల్లు, విరిగినముల్లు, గుల్లబారిన మెడ, తప్పుడు త్రాళ్ళు, తప్పుడు పళ్ళెములు ముందు వెనుకకు కదలిక, అయస్కాంత స్వభావం మొదలైనవి దుష్టత్రాసు లక్షణాలుగా పేర్కొన్నాడు.

లక్షణాధ్యక్షుడు నాణేల తయారీని పర్యవేక్షిస్తాడు. వెండి నాణేలు నాలుగు రకాలుగా ముద్రించబడేవి. వెండిలో నాలుగో వంతు రాగి, ఒక మాసము ఎత్తు ఇనుమో, తగరమో, సీసమో, అంజనమో కలిపి పణము, అర్ధపణము, పావు పణము, పరక పణము అనే పేర్లతో ముద్రించాలి. నాలుగోవంతు గట్టిచేయు లోహాన్ని కలిపి మాషకము, అర్ధమాషకము, కాకణి, అర్ధకాకణి అనే రాగి నాణేలను ముద్రించాలి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

బంగారు నాణేలు చెలామణిలో వున్న దాఖాల లెక్కడా కనిపించవు. నాణేల చెలామణికి సంబంధించిన వ్యవహారాలన్నీ రూపదర్శకుడు చూస్తాడు. అయితే రాజే కాకుండా అన్యులు ముద్రించిన నాణేలు కూడా చెలామణిలో వుండేవి. కాని యిటువంటి నాణేలకు ఇరవై అయిదు పణాల దండము. యెనిమిది శాతం రూపికము, ఐదు శాతం వ్యాజి, ఎనిమిది శాతం పరీక్షికమును చెల్లించాల్సి వుంటుంది. (రూపికము : వస్తువు తయారుచేసుకోవటానికి అనుమతి పొందడానికి చెల్లించాల్సిన రుసుము. వ్యాజి : పన్ను, పరీక్షికము, నాణేలను పరీక్షించినందుకు చెల్లించాల్సిన రుసుము) వ్యాజి చెల్లించని నాణెము ఏదీ చెలామణిలో వుండటానికి వీలులేదు. ప్రభుత్వంపై, ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే వ్యాపారం ద్వారా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం లభించేది. ఇక మిగిలిన వాటిమీద చెప్పుకోదగిన ఆదాయం గనులనుండి, వస్తువుల తయారీ నుండి లభించేది. గనులమీద ప్రభుత్వానికి బాగా ఆదాయం వచ్చేది. గనులకి సంబంధించిన విషయాలను అకరాధ్యక్షుడు పర్యవేక్షించేవాడు. లోహాలకు సంబంధించిన పరిజ్ఞానం, రాగిని వెండిగా మార్చే విధానం రంగులు వేసి కృత్రిమ బంగారపు మణులు చేయటము మొదలైన విషయాల్లో యితను నిష్ణాతుడై వుండాలి. కొత్త ప్రాంతాలలో ఎక్కడ గనులు లభ్యమవుతాయో వెదికించాలి. నూతన గనులను ఏర్పాటు చేయటం, పాత వాటిని పునరుద్ధరించటం యితని విధి. ముఖ్యంగా వెండి, బంగారు లోహాల గురించి బాగా వెతికించాలి. వెండి, బంగారం ఏ ప్రాంతాలలో ఏ విధంగా లభించేది. వాటిని ఎలా కనుగొనాలనేది విపులంగా వివరించారు. ఈ లోహాలను శుద్ధి చేయడము, వాటికుండే లక్షణాలను చాలా వివరంగా తెలియచేశారు. ఇంకా రాగి, సీసము, తగరము, ఇనుము మొదలైన వాటి లక్షణాలను, తయారు చేయటాన్ని కూడా వివరించటం కూడ జరిగింది. ఉప్పుకి సంబంధించిన విషయాలను లవణాధ్యక్షుడు చూసేవాడు. ఉప్పుమీద పన్నులు మొదలయినవి వసూలు చేయటం, కల్తీ ఉప్పుని అమ్మేవారిని శిక్షించటం, అనుమతి లేకుండా ఉప్పుని తయారుచేసేవాణ్ని శిక్షించటం యితని విధులలో ప్రధానమైనవి. కౌటిల్యుని అభిప్రాయం ప్రకారం తక్కువ విలువకల వస్తువుల గనులే ప్రధానమైనవి. ఎందుకంటే, ఎక్కువ విలువైన వాటిని కొనేవాళ్ళు చాలా అరుదుగా వుంటారు కదా! గనులన్నీ ప్రభుత్వానికే చెందుతాయి. కాని సులభంగా త్రవ్వగల గనులను మాత్రమే ప్రభుత్వము స్వయముగా చేపట్టి అధిక ఖర్చులతోను, కష్టంతో కూడిన గనులను భాగాలుగా పంచుకునే పద్ధతిమీద కాని, శిస్తు చెల్లించే విధానము మీద కాని కౌలుకి ఇవ్వాలి. నేరాలు చేసి శిక్షలు చెల్లింపలేని వారిని, రాజు అంటే ఇష్టంలేని వారు ఎక్కువమంది అధికారులే అని తెలుస్తుంది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఎందుకంటే రాజుమీద అయిష్టతతో వీరు శత్రురాజులతో చేతులు కలపకుండా వుండేందుకు వారి భార్యాపుత్రులను ప్రభుత్వ ఆధీనంలో వుంచుకొని వారిచేత గనుల్లో పనులు చేయించుకోవాలి. రాగి, సీసము, తగరము, వెక్రుంతకము, ఇత్తడి, ఉక్కు, కంచుతాలము, ఇనుము, మొదలైన వస్తువుల తయారీ కర్మాగారాలన్నీ లోహాధ్యక్షుని ఆధీనంలో వుంటాయి. వీటి వ్యాపారాన్ని కూడా యితనే పర్యవేక్షిస్తాడు. శంఖాలు, వజ్రాలు, మణులు, ముత్యాలు, పగడాలు, క్షారముల పరిశ్రమలను, వ్యాపారాన్ని ఖన్యధ్యక్షుడు పర్యవేక్షిస్తాడు. బంగారం, వెండి వస్తువుల తయారీని సువర్ణాధ్యక్షుడు పర్యవేక్షిస్తాడు. లోహాలను కరిగించి శుద్ధిచేయటము, నాణ్యత ప్రమాణాలు, వివిధ రకాల వస్తువుల తయారీలో తీసుకొనవలసిన జాగ్రత్తలు మొదలైన అంశాలన్నీ వివరించ బడ్డాయి. రాజుగారి నగలే కాకుండా సౌవర్ణికుడు పౌరులయొక్క నగలను కూడా చేయించేవాడు. నగల తయారీలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పనివాండ్రపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళుకువలన్నీ సౌవర్ణికుని కార్యకలాపాలలో వివరించ బడ్డాయి. గనులనుండి ఆదాయం పన్నెండు రకాలుగా లభిస్తుందని పేర్కొన్నాడు. అవి : 1) మూల్యము, 2) భాగము, 3) వ్యాజి, 4) పరిఘ, 5) అత్యయము, 6) శుల్కము, 7) వైధరణము, 8) దండము, 9) రూపము, 10) రూపికము, 11) ధాతువులు, 12) పణ్యములు. కాబట్టి గనుల నుండి, వాటి ద్వారా తయారయ్యే వస్తువుల ద్వారా ప్రభుత్వానికి బాగా ఆదాయం లభించేది. పరిశ్రమల గురించిన వివరణలో ఎక్కడా ఈనాటి భారీ పరిశ్రమలుగా పేర్కొనబడుచున్న ఇనుము-ఉక్కు పరిశ్రమ, బొగ్గు మొదలైన పరిశ్రమలకు సంబంధించిన వివరాలెక్కడా లభ్యం కాకపోవడాన్ని బట్టి పరిశ్రమలప్పటికి అంత ప్రాధాన్యత సంతరించుకొని వుండవనిస్తుంది. అయితే భారతదేశంలో అత్యంత ప్రాచీనమయిన, అతి పెద్దది అనుకొనబడే వస్త్ర పరిశ్రమ గురించి చాలా వివరాలు ఇవ్వబడ్డాయి. సూత్రాధ్యక్షుడు పనులు తెలిసిన వారితో నూలు, వర్మములు, వస్త్రములు, తాళ్ళు మొదలైన వాటితో వ్యాపారాన్ని నిర్వహించాలి. నూలు వడికే పనిని ఎక్కువగా స్త్రీలే చేసేవారు. అంగవికలురు అయిన స్త్రీలు, కన్యలు, ప్రవ్రాజితలు, శిక్షలు విధించబడినప్పుడు శిక్ష చెల్లింపలేని వారిచేత నూలు తీయించాలి. ఉన్నత వంశాలకు చెంది యిల్లు వదిలి బయటకు వెళ్ళనటువంటి స్త్రీలను వారి యిళ్ళల్లోనే నూలు వడకటానికి అనుమతించే వారు. రకరకాలయిన వస్త్రాలను తయారు చేయటానికి వివిధ కర్మాగారాలను స్థాపించాలి. నారలు మొదలైన వాటితో రక్షణ కవచాలను తయారుచేయటానికి ప్రత్యేక కర్మాగారాలను స్థాపించాలి. మొత్తంమీద పరిశ్రమలన్నీ ప్రభుత్వపరంగానో, ప్రభుత్వ యాజమాన్యం క్రిందనో నిర్వహించబడేవి. ఏవో చేతిపనులు, వృత్తిపనులలాంటివి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కొన్ని మాత్రమే స్వతంత్రముగా ప్రైవేటు వ్యక్తులతో నిర్వహించబడేవి. చేతి పనులను అంటే సాలెవాండ్రు, కుట్టుపనివారు, కంసాలులు, చాకళ్ళు మొదలైన వారిని కారువులని పిలిచేవారు. కారువుల యజమానులు తమ క్రింద కొందరు పనివాళ్ళను పెట్టుకొని పనులు చేయించేవారు. పనివాళ్ళకు వేతనం లభించేది. లాభాలు యజమానులకు చెందేవి. అయితే స్వంత మూలధనంతో స్వంత వర్కుషాపులలో పనిచేసేవారు లేకపోలేదు. వీరందరూ "శ్రేణి" యొక్క పూచీతో తమ తమ కార్యకలాపాలను నిర్వహించేవారు. శ్రేణులను ఎలా ఏర్పరచేవారు ? వాటి నిధులు, బాధ్యతలేమిటి అనేది ఎక్కడా వివరించకపోయినా, వివిధ వృత్తులవారికి ప్రత్యేకంగా శ్రేణులుండేవని పనివాళ్ళు తీసుకున్న వస్తువులకు ఈ శ్రేణులు బాధ్యత వహించేవని తెలుస్తుంది. పనివాళ్ళ అజాగ్రత్తకు, ఆలస్యానికి, మోసానికి చెప్పిన దానికి భిన్నంగా చేసినపుడు శిక్షలు చెల్లించాల్సి వుంటుంది.

వ్యాపారాన్ని, పరిశ్రమలకు సంబంధించిన వాదోపవాదాలు పరిష్కారానికి అనేక సూత్రాలు వివరించబడ్డాయి. ఋణాలకు సంబంధించిన వివరాలు, వడ్డీ చెల్లింపులు, తనఖాలు, హామీలు, ఋణాలను తిరిగి రాబట్టటం మొదలైన విషయాలన్నీ విపులంగా చర్చించబడ్డాయి. తాకట్టు, తాకట్టు పెట్టినవి తిరిగి యిచ్చి వేయటం మొదలైన విషయాలు, వైయాపృత్య (ఏజెంట్ల మూలముగ) నిర్వహించబడే కార్యకలాపాలను ఔపనిదకములో వివరించబడ్డాయి. అమ్మకాల, కొనుగోలుల రద్దుకి సంబంధించిన విషయాలు విక్రీత క్రీతానుశయములో వివరించబడ్డాయి. భాగస్వామ్య ఒప్పందాలు, వివిధ పరిస్థితులలో వారనుసరించాల్సిన పద్ధతులు, భాగస్వామ్యాల వాటాలు, ఒకరి నౌకరు మోసం చేసుకునేటప్పుడు అనుసరించాల్సిన విధులు మొదలయినవన్నీ "భృతకాధికారము"లో వివరించబడ్డాయి. ఆ కాలములో కార్మిక సంఘాల లాంటివి కూడా వుండేవని సంభూయ సముద్దానము అనే ప్రకరణము ద్వారా తెలుస్తుంది. సంఘము (పనివాండ్ర సంఘము) యజమానికి కావలసిన పనివాళ్ళను సప్లయి చేస్తుంది. దీనిని బట్టి ఆ రోజుల్లో కూడా కార్మికుల సంఘటిత వుండేదని, వీరికి యజమానుల అన్యాయాలు, అక్రమాల నుండి రక్షణ లభించేదని చెప్పవచ్చు. వేతనాలు, ఇతర హక్కులకు సంబంధించి రాజ్యపరంగా వీరికి రక్షణ లభించేది. స్వేచ్ఛ లేనటువంటి కార్మికులు వున్నట్లు దాసకర్మ కరకల్పాన్ని బట్టి తెలుస్తున్నది. కానీ ప్రాచీన గ్రీసు దేశాల్లో వున్నట్లు బానిసపద్ధతి మాత్రం వుండేదికాదు. వీరు స్వేచ్ఛ పొందటానికి అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు.

ఆర్థిక పరమైన కార్యకలాపాన్ని యింత పకడ్బందీగ ప్రభుత్వ ఆధిపత్యంలో నిర్వహించటానికి గల ముఖ్య కారణం ప్రభుత్వాదాయాన్ని పరిరక్షించుకోవడమే.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

బడ్జెట్‌లో ప్రభుత్వాదాయాన్ని ఏడు పద్దుల క్రింద విభజించారు. అవి దుర్గము, రాష్ట్రము, గనులు, సేతువులు, వనాలు, పశువుల మందలు, రహదార్లు. వీటన్నిటి నుంచి లభించే ఆదాయాన్నంతటినీ కలిపి "ఆయశరీరము'' అంటారు. ఇవి తిరిగి "ఆయముఖం'' పేరుతో ఏడు భాగాలుగా విభజించారు. (ఆయముఖము అంటే ఆదాయ ఆధారాలు) అవి 1) మూల్యము (ప్రభుత్వ వస్తువులను అమ్మగా వచ్చేది), 2) భాగ (ప్రజలచేత ఉత్పత్తి చేయబడిన వస్తువులలో ప్రభుత్వం వాటా), 3) వ్యాజి (అన్నిరకాల అమ్మకాల మీద పన్ను, నేటి సేల్స్‌టాక్స్ అనుకోవచ్చు.), 4) పరిఘ (గుత్త వ్యాపారాన్నిగాని, ఉత్పత్తిగాని చేయువారు చెల్లించవలసిన పన్ను), 5) క్లుప్తము (నదీతీరాల్లో రేవు పట్టణాల వద్ద చెల్లించవలసిన నిర్ణీత రుసుము), 6) రూపికము (వస్తువుల మీద సర్‌చార్జి), 7) అత్యయము (పెనాల్టీలు).

ఇక ఖర్చు విషయానికొస్తే బడ్జెట్‌లో దీనిని పదిహేను పద్దుల క్రింద విభజించారు. వీటిని వ్యయశరీరము అంటారు. దీనిలో దేవత పితృపూజల ఖర్చులు, దానాలు, స్వస్తివాచనము, అంతఃపురము, వంటశాల, దూతల వినియోగము, కోష్టాగారము, ఆయుధాగారము, పణ్యగృహము, కర్మాగారాలు, రథగజతురగ పదాతుల సంరక్షణము మొదలయినవి వున్నాయి.

రాజుకి వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం వస్తు రూపంలో వుండేది. కాబట్టి అన్ని రకాల వస్తువులను నిల్వ చేయడానికి విడివిడిగా కోశాగారాన్ని ఏర్పాటు చేయాలి. వీటిల్లో ప్రభుత్వ ఉత్పత్తులు, ప్రజల నుండి స్వీకరించిన ఉత్పత్తులను పదిలంగా దాచే ఏర్పాట్లుండాలి. వీటి నిర్మాణాలకు తగిన నియమాలు పేర్కొనబడ్డాయి. ధరల్లో పెద్ద తేడాలు రాకుండా యిబ్బందులు వచ్చినపుడు ఆదుకునేందుకు వీలుగా బఫర్‌స్టాక్‌లా ఇవి ఉపయోగపడేవి. కాబట్టి వీటిల్లో వుండే నిల్వలబట్టి వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయటానికి వీలయ్యేది. సైన్యాన్ని కంటేను కోశమే ప్రధానమయిన దని అది ఎల్లప్పుడు నిండుగా ఉండేలా చూసుకోవాలనేది కౌటిల్యుని వాదం. దీని కోసం వ్యవసాయదారుల దగ్గర నుండి వారి పంటలో మూడో భాగాన్ని కాని లేదా నాలుగో భాగాన్ని కాని తీసుకోవాలి. ఇది చాలదనుకుంటే సమాహర్త క్రింద ఉద్యోగులు రైతులచేత వేసవికాలంలో కూడా పొలాలను సాగుచేయించాలి. విత్తనాలు నాటే సమయాల్లో అజాగ్రత్తగా పని చేసే వారిని శిక్షించాలి. బంగారము, వెండి, వజ్రాలు, రత్నాలు, ముత్యాలు, పగడాలు, గుర్రాలు, ఏనుగులు మొదలయిన వాటి వ్యాపారం చేసేవారు యాభై పణాలు, నూలు, వస్త్రాలు, రాగి, ఉక్కు, కంచు, పరిమళద్రవ్యాలు, ఔషధాలు, మద్యం వ్యాపారం చేసేవారు నలభై పనాలు, ధాన్యాలు, రసాలు, లోహ వ్యాపారులు, బండ్లతో వ్యాపారం చేసేవారు ముప్పయి పణాలు, గాజు వర్తకులు,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

మహాకారువులు. ఇరవై పణాలు, క్షుద్రకారులు, వేశ్యా గృహాధికారులు పదిపణాలు, కట్టెలు, వెదుళ్ళు, రాళ్ళు, కుండలు, అన్నము, ఆకుకూర అమ్మేవారు అయిదు పణాలు చెల్లించాలి. వేశ్యల వేతనంలో సగం చెల్లించాలి. కోళ్ళు, పందులయితే అర్థభాగము, క్షుద్ర పశువులయితే ఆరోవంతు, గోవులు, మహిషములు, గాడిదలు, ఒంటెలు మొదలైనవయితే పదోవంతు చెల్లించాలి. వేశ్యాగృహ పోషకులు, పరమరూప యౌవనులగు రాజు దాసీజనం ద్వారా కోశాన్ని నింపాలి. ఇంకా ఇవి కూడా చాలవను కున్నప్పుడు సమాహర్త ఏదో ఒక పనిని ప్రారంభిస్తున్నట్లు చెప్పి పౌరుల నుండి, జానపదుల నుండి చందాలు వసూలు చేయాలి. ధనవంతులు తమ స్తోమతుకు తగినట్లుగా చెల్లించాలి. బదులుగా ప్రభుత్వం వారికి స్థానము, ఛత్రము, తలపాగ, భూషణములు మొదలైన వాటి రూపంలో సన్మానిస్తుంది. ఇవన్నీ బహిరంగంగా ప్రజలనుంచి వసూలుచేసే పద్ధతులు. కాని యిదే అధ్యాయంలో యింకా కొన్ని మోసపు పద్ధతుల ద్వారా కోశాన్ని నింపటాన్ని పేర్కొన్నారు. అవేమిటంటే!

1) సన్యాసుల సంఘాలు లేదా దేవాలయాల ద్రవ్యాన్ని, చనిపోయిన వాడివద్ద నిక్షేపంగా ఉందనో లేదా ఆ నిక్షేపము ఉన్నవాడి యిల్లు కాలిపోయిందనో సాకు చెప్పి వశపరచుకోవటం.

2) రాత్రికి రాత్రే దేవాలయాన్ని గాని, సిద్ధాశ్రమాన్ని కాని నిర్మించి అది ఒక అద్భుతమైన సంఘటన అని జాతరలను, ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రజల నుండి డబ్బు వసూలు చేయటం.

3) గూఢచారులను వర్తకుల రూపంలో పంపి ప్రజల దగ్గర నుండి పెద్ద మొత్తాల్లో అప్పులు, డిపాజిట్లు స్వీకరించి రాత్రికి రాత్రే అవన్నీ దొంగలు ఎత్తుకుపోయారని చెప్పటం.

4) ఇక మిగిలినవన్నీ పౌరులపట్ల కాక దూష్యుల నుండి ధనాన్ని రాబట్టుకోవటానికి ఉద్దేశించినవి.

పైన పేర్కొన్నవన్నీ ప్రజల అమాయకత్వాన్ని, మూఢ నమ్మకాలను ఆసరా చేసుకొని మోసగించి సంపాదించటానికి అవకాశమున్నది. కౌటిల్యుడా కాలంలో యిది ఆపత్ సమయాలలో కోశాన్ని నింపటానికి పేర్కొన్నాడు. కాని ఆధునిక సమాజంలో ఎవడికి వాడు తెల్లవారేసరికల్లా ధనవంతుడై పోవాలనే తపనతో పైన చెప్పిన ట్రిక్కులన్నీ ప్రయోగించి ప్రజలను మోసగిస్తూనే వున్నారు. విచిత్రమేమిటంటే విద్యావంతులు, వివేకవంతులు కూడా వీరి బుట్టలో పడటం. కౌటిల్యుడు అత్యవసర పరిస్థితికంటూ సూచించిన పై మార్గాలు ఎంతవరకు అనుసరించారనేది అనుమానా స్పదమే. సాధారణ కాలంలో ఇటువంటి పద్ధతులకు పాల్పడటము లేదనే దాన్నిబట్ట



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కొంతవరకు ఊరట పొందవచ్చు. నేటి ఆర్థిక వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి ఎలా సాధించాలి అనే విషయాలకు ఆర్థిక ప్రణాళికలు వేసుకుంటున్నట్లే కౌటిల్యుడా రోజుల్లో ఆర్థిక కార్యకలాపాల అదుపుకి పకడ్బందీగా ప్రణాళికలు వేశాడని చెప్పవచ్చు.

అర్థశాస్త్రంలో పేర్కొన్న ఆర్థికాంశాలు ఆచరణలో యెంతవరకుండేవి అనేది సందేహాస్పదమైన విషయమే. అనాదిగా భారతదేశం వ్యవసాయ ప్రధానమైన దేశం. నిన్న, మొన్నటి వరకు జాతీయాదాయములో సగం వాటా వ్యవసాయ రంగం నుండే లభించేది. పశుసంపద, వాణిజ్యం కొద్దిగొప్పా కర్మాగారాలనేవి సంస్కృతి ఆవిర్భావం నుండి వున్నట్లు తెలుస్తూనే వుంది. ఆర్థిక కార్యకలాపాలను ప్రభుత్వం నియంత్రించి వుంటుందనే విషయంలో ఏ మాత్రం సందేహం లేనప్పటికి యిన్నిరకాల పన్నులు, లెవీలు వున్నాయా అనే విషయం అనుమానించాల్సి వస్తుంది. కొన్ని కొన్ని పన్నులు చాలా హెచ్చు మొత్తంలో కనిపిస్తుంటే మరికొన్ని మరీ అన్యాయంగా కనిపిస్తున్నాయి. అయితే ఈ పన్నులు కౌటిల్యుడు స్వయంగా ప్రతిపాదించి వుండడు. తనకు ముందు అమలులో వున్నవాటినే ఆధారంగా చేసుకొని చెప్పి వుంటాడు.

దీనిలో చెప్పబడిన పన్ను అనేది తప్పనిసరిగా చెల్లించాల్సింది అయితే ఇవి పద్ధతి. క్రమం లేకుండా విధింపబడింది కాదు. పైగా నేడు మనం అనుసరిస్తున్న నియమాలను దృష్టిలో పెట్టుకునే పన్నులు విధించబడ్డాయని అనుకోవచ్చు. పన్ను ఎంత పరిమాణంలో చెల్లించాలి ? ఎప్పుడు చెల్లించాలి ? ఏ విధంగా చెల్లించాలి ? అనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసే సౌలభ్యం వుంది. అయితే అత్యవసర పరిస్థితులలో కోశాన్ని నింపటానికి మాత్రం నియమాలన్నింటిని వదిలేసి పన్నులు విధించటం కొంత వరకు శోచీయం.

ప్రభుత్వం నిర్వర్తించే నిధులకు ప్రతిఫలంగా కొంత మొత్తంలో పన్ను వసూలు చేయటమనేది ఆధునిక ప్రభుత్వాలు కూడా అనుసరిస్తున్న పద్ధతే. సామర్థ్యాన్ని బట్టి అంటే చెల్లించేవారి శక్తినిబట్టి పన్నులు విధించాలని కౌటిల్యుడు పేర్కొన్నాడు. ధనవంతులమీద పన్నుల భారం ఎక్కువగా వుండేది. స్త్రీలు, మైనర్లు, విద్యార్థులు, అంగవికలురు, అశక్తులయినవారు, కొందరు బ్రాహ్మణులు పన్నులు చెల్లించనవసరం లేదని పేర్కొన్నాడు. అంటే యిక్కడ న్యాయంతోపాటు, సమతా నియమం కూడా పాటించబడిందన్నమాట. పన్నులెన్ని విధించినా, రాజు చేతిలో ఎంత అధికారం వున్నప్పటికి ప్రభువు ఎప్పుడూ ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని, దాన్ని విస్మరిస్తే, ప్రజలలో అసంతృప్తి ప్రబలి రాజ్యక్షేమానికే భంగం వాటిల్లుతుందని పదేపదే హెచ్చరించటం గమనించదగిన విషయం.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# పాలనా వ్యవస్థ

కౌటిల్యుడు పేర్కొన్న ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే మనకు అర్థమయ్యేదేమిటంటే ఎంతో సమర్ధవంతమైన పరిపాలన వుంటేకాని అటువంటి వ్యవస్థను సక్రమంగా నడపటం సాధ్యం కాదు. కాబట్టి యిప్పుడు ఆనాటి పాలనా వ్యవస్థ గురించి తెలుసుకుందాం. చక్రం ఒక్కటే వుంటే బండి నడవదనేది కౌటిల్యుని అభిమతం. అందువల్ల పరిపాలనలో సహాయం చేయటానికి అనేకులు అవసరం అని ఆయన అభిప్రాయం. పరిపాలనలో రాజుకి సహాయం చేసేవారిని అమాత్యులని పిలిచేవారు. ఈ అమాత్యులలో కూడా మంత్రులనేవారు అతి ముఖ్యమైనవారు. మంత్రుల తర్వాత పురోహితుడు, సేనాపతి మరియు యువరాజు అనే వారు వరుస క్రమంలో పరిపాలనలో రాజునకు సహాయపడే ముఖ్యులు. అందరికీ ఒకటే వేతనం అని చెప్పినప్పటికి వరస క్రమాన్నిబట్టి వారి స్థాయి వెల్లడవుతుంది. మంత్రులతో ఆలోచించకుండా రాజు ఏ పనీ చేసేవాడు కాడు. ఏ విషయం మీదయినా ఆలోచించాల్సి వచ్చినప్పుడు ముగ్గురో, నలుగురో మంత్రులతో సమావేశమై చర్చించేవారు. అందరితో కలిసి చర్చించనవసరం లేదనుకున్నప్పుడు ఒక్కొక్కరిని ప్రత్యేకంగా పిలిపించుకొని మాట్లాడేవాడు. ఇకపోతే సేనాపతి అంటే సాయుధ దళాల కమాండర్-ఇన్ చీఫ్‌లాంటి వాడన్న మాట. యువరాజంటే సహజంగా రాజుగారి పెద్ద కొడుకు. కాబోయే వారసుడు అని చెప్పవచ్చు. అయితే యువరాజు నిర్వర్తించాల్సిన ప్రత్యేక విధులంటూ ఏవీ పేర్కొనపోయినప్పటికీ, దండయాత్రల సమయంలో సేనాపతికి బదులుగా యితనిని పంపించటం, అదే విధంగా తిరుగుబాటు చేస్తున్న ఉద్యోగులను అదుపు చేయటానికి ఇతనిని వినియోగించేవారు. పురోహితుడు వీరందరిలో అత్యున్నత గౌరవాన్ని పొందేవాడు. గురువుని శిష్యుడు, తండ్రిని కుమారుడు, యజమానిని సేవకుడు అనుసరించే పద్ధతిలో పురోహితుని రాజు అనుసరించాలి. పురోహితుడు రాజుకి యుద్ధంలో విజయం లభిస్తుందనే నమ్మకాన్ని కుదిరేలా చేయాలి. దండనీతి శాస్త్రంలో నిష్ణాతుడయి వుండాలి. ఇకపోతే మంత్రులందరిలో అమాత్యుడు ప్రధాన స్థానాన్ని కలిగి వుంటాడు. రాజు తర్వాత స్థానంలో ఉంటూ రాజుకి అన్ని విషయాలలో కుడిభుజంగా వ్యవహరిస్తాడు. రాజుకి ఉపకారం చేయటంలోను, అపకారం చేయటంలోను యితను కీలకమైన పాత్రను నిర్వహించగల స్థితిలో వుంటాడు. పురోహితుడు గాని, ఇతను గాని ఘోరమైన తప్పిదం లేదా మహాపరాధం చేసినా, మరణ దండన లేదు. రాజ్యంలోని గూఢపురుషులందరిపై యితనికి పూర్తి అధికారం వుంటుంది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పరిపాలనలో రాజుకి సహకరించటానికి పద్దెనిమిదిమంది తీర్థము లుండేవారు. అంటే పద్దెనిమిది మంది అధికార్లు వుండేవారు. 1) మంత్రి, 2) పురోహితుడు, 3) సేనాపతి, 4) యువరాజు, 5) దౌవారికుడు, 6) అంతర్వంశికుడు, 7) ప్రశాస్త, 8) సమాహర్త, 9) సన్నిధాత, 10) ప్రదేష్ట, 11) నాయకుడు, 12) పౌరవ్యవహారికుడు, 13) కార్మాంతకుడు, 14) మంత్రి పరిషత్ అధ్యక్షుడు, 15) దండపాలుడు, 16) దుర్గపాలుడు, 17) అంతః పాలుడు, 18) ఆటవికుడు.

వీరిలో దౌవారికుడు, అంతర్వంశికుడు యువరాజు తర్వాత స్థానంలో వున్నారు. వీరిద్దరు అంతఃపురానికి సంబంధించిన అధికారులు కనుక వీరి విధుల గురించి వివరంగా ఎక్కడా పేర్కొనలేదు. రాజు తీవ్రంగా జబ్బుపడినప్పుడు ఆయన రోజువారీ కార్యక్రమాలు వీరిద్దరూ నిర్వహించేవారని ఒకచోట పేర్కొనబడింది. వీరిద్దరిని ఆంతరంగిక అమాత్యులంటారు. వీరిలో ఎవరు కుట్ర పన్నినా, ద్రోహం తలపెట్టినా అది మంత్రి, పురోహితుని నుండి వచ్చే ప్రమాదంకంటే కూడా తీవ్రమైనదని పేర్కొనబడింది. దీనికిగల ముఖ్య కారణం వీరు రోజూ రాజుకి అతి సన్నిహితులుగా రాజు ప్రక్కన మెలగటమే.

పరిపాలనకు సంబంధించిన అధికారులలో అతి ముఖ్యుడు సమాహర్త. ఈయన యించుమించుగా నేటి ఆర్థికమంత్రి వంటివాడు. కోశాన్ని నింపటం, రెవిన్యూని వసూలు చేయటం, లెక్కల తయారీ, బడ్జెట్ అంచనాలు తయారు చేయడం, ఖర్చుని అదుపు చేయటం ఇతని ప్రధానమైన విధులు. పాలనా సౌలభ్యం కోసం జనపథాన్ని నాలుగు భాగాలుగా విభజిస్తాడు. ఒక్కో భాగాన్ని స్థానికుడనే అధికారికి అప్పగిస్తాడు. మళ్ళీ ఈయన క్రింద అయిదేసి లేదా పది గ్రామాలకు గోపుడని యింకో అధికారి వుంటాడు. ఈ అధికారులద్వారా సమాహర్త గ్రామాల, పట్టణాల జాబితాలు, విభజన, వాటికి సంబంధించిన ధాన్యం, పశుసంపద, మొదలైన వివరాలన్నీ సేకరించి పెట్టుకుంటారు. గోపులమీద స్థానికుడనే అధికారి ఉన్నట్లే, స్థానికుల మీద ప్రదేష్ట అనే అధికారి ఉంటాడు. ప్రదేష్టలు ఒకే ప్రాంతంలో వుండకుండా రాష్ట్రమంతా పర్యటిస్తూ స్థానికుల, గోపుల పనులను పర్యవేక్షిస్తుంటారు. వీళ్ళే కాకుండ ఇంకా గూఢపురుషులు అనేకులు జనపదమంతా తిరుగుతూ గోపుడు సమాచారం పంపే అంశాల మీద రహస్య నివేదికలను సమాహర్తకు పంపుతారు. అంటే గోపులు పంపే సమాచారాన్ని క్రాస్ చెకింగ్ చేసుకోవచ్చున్నమాట. దేశంతోపాటు ఇంకా పట్టణాల్లోకి, పల్లెల్లోకి ప్రవేశించే, వదలివెళ్ళే నూతన వ్యక్తుల రాకపోకలు, వ్యవహారాలు, సంఘవిద్రోహ



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

శక్తుల కార్యకలాపాలు, వర్తకుల రాకపోకలు, పౌరులకు రాజుపట్ల గల విధేయత, అవిధేయత, అధికార్ల కార్యకలాపాలు, శత్రు గూఢచారుల కార్యకలాపాలు, దొంగల కార్యకలాపాలు మొదలైన విషయాలన్నింటిమీద వీరు కన్నేసి వుంచి సమాహర్తకు సమాచారాన్ని అందచేస్తారు. దీనినిబట్టి శాంతి భద్రతలను పర్యవేక్షించటంలోను సమాహర్త ప్రముఖ పాత్ర నిర్వహిస్తాడని తెలుస్తున్నది. కాబట్టి నేటి కాలపు హోమ్‌మంత్రి కార్యకలాపాలను కూడా యితను నిర్వహిస్తాడన్నమాట. గ్రామీణ ప్రాంతాలమీద అధికారం అంతా ఈయన చేతుల్లోనే కేంద్రీకృతమై వుంటుంది. గూఢ పురుషుల ద్వారా వివిధ అధ్యక్షులు ఏం పని చేస్తున్నది, వారి విధేయత గురించి తెలుసుకుంటాడు. ఆదాయ, వ్యయాలను పర్యవేక్షించటం, ఆపద కాలంలో కోశాన్ని నింపటం, పరిపాలనకు సంబంధించిన ముఖ్య విషయాలన్నీ ఇతని పర్యవేక్షణలో ఉన్నందున రాజు చేసే పనులన్నీ విజయవంతం అవ్వాలంటే ఈతని కృషి ఎక్కువగా ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు.

దాదాపు సమాహర్త స్థాయి ఉద్యోగి సన్నిధాత. ఇతను గడచిన వంద సంవత్సరాల ఆదాయ, వ్యయ విషయాలు అడిగినపుడు తడబడకుండా చెప్పాల్సి వుంటుంది. కోశాగృహము, పణ్యాగృహము. కోష్టాగారము, కుప్యగృహము, కారాగారాన్ని కట్టించాలి. అయితే గిడ్డంగులతోపాటు కారాగారపు బాధ్యతను కూడా సన్నిధాతకు అప్పగించటం కొంచెం విడ్డూరంగానే ఉన్నప్పటికీ, జాగ్రత్తగా కాపలా వుండవలసిన వస్తువులతో పాటు, కారాగారపు రక్షణ బాధ్యత కూడా ఈయనకు అప్పగించి వుంటారు. ఈయన క్రింద అనేకమంది అధ్యక్షులుంటారు. గిడ్డంగులకు సంబంధించి (అంటే పైన పేర్కొన్నవి) ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఏయే రూపంలో ఎంత లభించింది ? ఎంత ఖర్చయింది ? మిగిలినదెంత ? అనే విషయం ఎప్పుడు అడిగినా చెప్పగలిగి వుండాలి. అత్యవసర పరిస్థితుల కోసమని సరిహద్దు ప్రాంతంలో ఒక రహస్య కోశాగారాన్ని సన్నిధాత నిర్మింప చేయాలి. దీనికోసం మరణశిక్ష విధించబడిన నేరస్థులను ఉపయోగించుకోవాలి. నిర్మాణం పూర్తవ్వగానే ఈ నేరస్తులను ఉరి తీయటంతో వేరొకరికి ఈ రహస్యం తెలియదనే ఉద్దేశం అయి వుంటుంది. ఇంత రహస్యంగా వుండే కోశాగారాన్ని నిర్మింపచేసే బాధ్యత కూడా అప్పగించబడింది. కనుక యితను కూడా రాజుకి అత్యంత సన్నిహితుడు, విశ్వాసపాత్రుడయి వుంటాడు. సన్నిధాతకంటే సమాహర్త మూలంగానే రాజుకి ఎక్కువ ప్రమాదం వుండవచ్చుని కౌటిల్యుని అభిప్రాయం. ఎందుకంటే సమాహర్త రెవిన్యూని నిర్ణయించేటప్పుడు తనకంటూ కొంత ముందుగానే తీసుకొని, రాజుకి చెల్లించాల్సిన వాటాలను తక్కువగా



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

నిర్ణయించే ప్రమాదముంది. అదే సన్నిధాత అయితే చెడిపోయిన వస్తువులు మొదలైనవి స్వీకరించి రాజ్యానికి నష్టం కలిగించవచ్చు. లేదా అనవసరమైన పెనాల్టీలను విధించి ప్రజలలో రాజు పట్ల ఏవగింపు కలుగచేయవచ్చు. కాని ఈ సందర్భంలో కౌటిల్యుడు ఏమన్నాడంటే సన్నిధాత, ఇతర అధ్యక్షులు ప్రమాణీకరంచేసి వసూలు చేసిన వస్తువులనే గిడ్డంగులకు తరలిస్తాడు. కనుక సమాహర్త కంటే తక్కువ ప్రమాదకరమైనవాడని పేర్కొన్నాడు.

రాజ్యానికి, సమాహర్త ఎలాంటివాడో నగరానికి నాగరికుడటువంటివాడు. నగర పర్యవేక్షణ ఇతని క్రింద వుంటుంది. స్థానికులు నలుగురు ఇతని క్రింద పని చేస్తారు. స్థానికులు క్రింద గోపులుంటారు. ఇరవై మొదలుకొని నలభై గృహాలకు కలిపి ఒక గోపుడుంటాడు. వారికి అప్పగించిన కుటుంబాల వివరాలు అంటే కుటుంబ సభ్యులు, వారి వృత్తులు, ఆదాయాలు, ఖర్చులు మొదలైన వివరాలన్నీ రికార్డు చేయాలి. శత్రువుల గూఢచారులు అనుమానితులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు నాగరికునికి తగినంతమంది గూఢచారులుంటారు. అయితే నగరానికి సంబంధించిన బడ్జెట్ మాత్రం నాగరికుని బాధ్యతలోనిది కాదు. ఆ విషయాన్ని సమాహర్త చూస్తాడు. అందుకని గోపులు, స్థానికులు సేకరించిన సమాచారాన్ని సమాహర్తకు అందచేస్తారు. నగర పరిపాలనను సక్రమంగా నిర్వహించుకోవటం, నగర పరిశుభ్రత, అగ్ని మొదలైన ప్రమాదాల నుంచి రక్షణ, ముందు జాగ్రత్త చర్యలు మొదలగునవి నాగరికుని ప్రత్యేక విధులు తీర్థముల సంఖ్యలో "నాగరికుడి" గురించి వివరించలేదు. కనుక యితనిని పరిపాలనలో తర్వాత కాలంలో చేర్చి వుంటారని కొందరి అభిప్రాయం.

ఇక రాజధానిలో వుండే కార్యాలయాల్లో మరో ముఖ్యమైన ఆఫీసు అక్షపటలం. అంటే రికార్డు-కమ్-ఆడిట్ ఆఫీసులాంటిది. అక్షపటాలాధ్యక్షుడు దీనిని పర్యవేక్షిస్తాడు. ప్రత్యేకమైన భవనంలో విశాలమైన హాలులను కలిగి వుంటుంది ఈ కార్యాలయం. ప్రతి ప్రభుత్వ శాఖకు సంబంధించిన కార్యాకలాపాలు, ప్రభుత్వ కర్మాగారాల వ్యవహారాలు, వివిధ రకాల వస్తువులను కొలిచేందుకు కొలతలు, ధరలు, అన్ని గ్రామాల, ప్రాంతాల ప్రజలు ఆచార వ్యవహార వివరాలు, రాజోద్యోగుల జీతభత్యాల వివరాలు, రాజు, రాజుకుటుంబీకులకు వెచ్చించే వివరాలు, శత్రు, మిత్ర రాజుల నుండి వచ్చే చెల్లింపులు, చెల్లించాల్సిన వాటినీ, వాటి వివరాలన్నీ ఈ ఆఫీసులో వుంటాయి. ప్రభుత్వంలోని అన్ని శాఖల జమా, ఖర్చులు, నిల్వ, లెక్కల తణిఖి, తణిఖీకి హాజరు కావలసిన కాలము మొదలైనవన్నీ ఈ ఆఫీసు నుండే తెలుసుకోవచ్చు. సంవత్సరం



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పూర్తయిన తర్వాత కాని లేదా అప్పగించిన పని పూర్తయిన పిమ్మటగాని దానికి సంబంధించిన వివరాలన్నీ ఈ ఆఫీసుకి అప్పగించి ఆడిట్ చేయించుకోవాలి. ఆలస్యం అయితే దానిని బట్టి దండన విధించబడుతుంది. అయితే ఈ ఆఫీసులోని రికార్డులన్నీ సమాహర్త ఆఫీసుతో సంబంధం లేనట్టివి. సమాహర్తకు కూడా ఈ ఆఫీసుతో ప్రత్యేక సంబంధమేమీ వుండదు. అక్షపటలాధ్యక్షుడు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన అధికారి అయినప్పటికీ, గొప్ప ఉన్నతాధికారి మాత్రం కాడు. అందువల్లనే ప్రత్యేక హోదా కల్పించకుండా అధ్యక్షుడిగానే వుంచి వుంటారు.

సరిహద్దులలో జనపద ద్వారాలను అంతపాలురు పర్యవేక్షిస్తారు. ఇక్కడ అంతపాల దుర్గాలను నిర్మించాలి. ఈ జనపద ద్వారాల గుండానే బయటవారు లోపలికి రావాల్సి వుంటుంది. దీనితో లోపలికి ప్రవేశించే వ్యక్తులను, వస్తువులను పరీక్షించిన తర్వాతే అనుమతించటం జరుగుతుంది. బయట దేశాల నుండి వచ్చే వర్తకులకు అనుమతి పత్రాలు, సరుకుల మీద ముద్రలు వేయటం, వారి వద్దనుండి పన్నులు వసూలు చేసిన తరువాత వర్తకులను రాజధాని వరకూ సురక్షితంగా చేర్చించే ఏర్పాట్లు వీరు పర్యవేక్షిస్తారు. అంతపాలుర మూలంగా దేశానికీ రకంగా భద్రత కూడా వుంటుంది. ఎందుకంటే, దేశంలోకి ప్రవేశించే వ్యక్తులను, వస్తువులను సరిహద్దు వద్దే పరీక్షించటం జరుగుతుంది.

రెండో అధికరణం అధ్యక్ష ప్రచారములో దాదాపు ముప్పయి మంది అధ్యక్షుల విధులను పేర్కొనటం జరిగింది. యింకో ముగ్గురు అధ్యక్షుల గురించి వేరేచోట మేల్కొనబడింది. ప్రతి అధ్యక్షుడి క్రింద ఒక గుమాస్తా (క్లర్క్), రూపదర్శకుడు (నాణేలను పరీక్షించే అధికారి) సాంఖ్యాయక (అకౌంటెంట్) నివిగ్రాహక (మిగులును జాగ్రత్త చేసేవాడు), ఉత్తరాధ్యక్ష (క్రింది ఉద్యోగుల పనులను పర్యవేక్షించేవాడు) వుండేవారు. ఇక్కడి ప్రతి అధ్యక్షుడి క్రింద పనిచేసే రూపదర్శకుడు యింతకుముందు పేర్కొన్న నాణేలను జారీచేసే రూపదర్శకుడు మాత్రం కాడు.

మంత్రులతో ఆలోచనలు జరిపిన తర్వాత ఆ నిర్ణయాన్ని కార్యాచరణలో పెట్టటానికి దూతలను వినియోగించేవారు. అయితే వీరు యీ రోజుల్లో మన రాయబారులు నిర్వర్తించే కార్యక్రమాల లాంటివి కాక ప్రత్యేకమయిన పనులకోసం నియోగించబడేవారు. వీరిలో కూడా తిరిగి వర్గాలున్నాయి. అమాత్యులకు వుండాల్సిన అర్హతలు కలిగిన దూత సర్వాధికారము కలవాడు అంటే స్వతంత్రించి రాయబారాన్ని నడిపేవాడు. ఇతని అర్హతలలో నాలుగోవంతు లేనివాడు పరిమితాధికారముగల దూత



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అర్థభాగము లేనివాడు. రాజు యొక్క ఆజ్ఞను మాత్రమే అందిస్తాడు. ఇక మొదటి అధికరణంలో పదహారో అధ్యాయంలో దూతలు ననుసరించాల్సిన విధులను ఈ విధంగా పేర్కొన్నాడు. తన ప్రభువునకు వార్తలు పంపటము, సంధి షరతులను పాటించటం, తన ప్రభువు యొక్క ప్రతాపాన్ని ప్రశంసించటం, మిత్రులను సంపాదించటం, కుట్రలు పన్నటం, శత్రువు యొక్క మిత్రులలో మనస్పర్థలు కల్పించటం, గూఢచారులను, సైనికులను శత్రురాజ్యాలలో ప్రవేశపెట్టటం, శత్రువు యొక్క బంధువులను, రత్నాలను అపహరించటం, రహస్య సమాచారాన్ని సేకరించటం, హామీగా వుంచబడిన వారిని తప్పించుకొనిపోయేలా చేయటం, రహస్య చర్యలు ప్రయోగము మొదలయినవి.

రాజ్యంలోని ఉన్నతాధికారులను అమాత్యులని పిలిచేవారు. అమాత్యులలో గుణాలను బట్టి తిరిగి వర్గీకరించారు. అమాత్యులకు వుండాల్సిన లక్షణాలిలా పేర్కొన్నారు.

స్వంత రాష్ట్రంలో పుట్టినవాడు, మంచి వంశములో జన్మించినవాడు, అదుపులో వుంచదగినవాడు, ప్రాజ్ఞుడు, పట్టుదల గలవాడు, దక్షుడు, చక్కగ మాట్లాడగలవాడు, సద్యఃస్ఫూర్తి గలవాడు, కష్టాలను సహించేవాడు, శుచి, మిత్రుడు, శీలము, బలము, ఆరోగ్యము, మొండితనము, చపలత్వము లేనివాడు మున్నగు లక్షణాలున్నవాడు మంత్రి కాదగినవాడని చెప్పబడింది. వీటిలో ముప్పాతిక సంపద కలవాడు, మధ్యముడు, సగము సంపద కలవాడు అధముడని పేర్కొన్నాడు. నేటి కాలపు వ్యవస్థలో ఇటువంటి లక్షణాలు మంత్రులకుండాలంటే యిప్పుడున్న మంత్రులలో ఏ ఒక్కరూ పనికిరారేమో! కనీసం అధములుగానైనా చెప్పుకోవటానికి పనికి రారనేది నిర్వివాదాంశం. అయితే అమాత్యులు అంటే మంత్రులు కాదు. ఉన్నతాధికారుల నియామకం విషయాలలో మాత్రం వారి వారి సామర్థ్యాన్ని బట్టి వారి అంతస్థును, వారు పని చేయాల్సిన ప్రదేశం, కాలాన్నిబట్టి, పనిని నిర్ణయించి నియామకాలు చేయాలన్నాడు. పరిపాలనలో పై అధికారులను ''యుక్త'' అనేవారు. ప్రతి శాఖలలోను యుక్త, ఉపయుక్త, తత్పురుషులుండేవారు. వీరిలో "యుక్త" ఆ శాఖాధిపతి అయితే ఉపయుక్త అతని క్రింద పనిచేసే అధికారి. ఇంకా క్రిందిస్థాయిలో పనిచేసే వారిని తత్పురుషులనేవారు. రాజోద్యోగములు కోరేవారు సత్యము పలికేవారై, ప్రజ్ఞ, వాక్శక్తి కలిగి వుండాలి. అయితే అన్నింటికంటే ముఖ్యమైనది, వారు రాజుపట్ల వినయ విధేయతలు కలిగి వుండి మంచి ప్రవర్తన కలవారై వుండాలి. ఒక అధికారి నీతిమంతుడా ? కాదా ? రాజునకు విధేయుడా ? కాదా ? అనే విషయాన్ని పరీక్షించేందుకు నాలుగు రకాల పరీక్షలు పెట్టాలి. ఈ నాలుగు కూడా రహస్య పరీక్షలుగా పేర్కొన్నారు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

దీనిలో మొదటిది ధర్మపూర్వకమైన రహస్య పరీక్ష. రాజు అధార్మికుడని, అతని స్థానంలో ఇంకొకరిని రాజుగా ఏర్పాటు చేసుకుందాం ? మరి నీ మాటేమిటి ? అని అడగాలి. ఈ సూచనను అతను తిరస్కరించిన యెడల మంచివాడనుకొనవచ్చు.

రెండోది లోభ పూర్వకమైన రహస్య పరీక్ష. దీనిలో అతనికి ధనంతో లోభపెట్టి మిగిలిన వారంతా రాజుమీద తిరుగుబాటుకు లేదా రాజు వినాశనానికి ఒప్పుకొన్నారు. మరి నీ మాటేమిటి ? అని అడగాలి. అతనీ సూచనలు తిరస్కరిస్తే మంచివాడని భావించాలి.

మూడోది కామ పూర్వకమైన రహస్య పరీక్ష. దీనిలో రాణి నిన్ను ప్రేమిస్తుంది. నీతో సమాగమాన్ని కాంక్షిస్తుంది. అని పరివ్రాజికలతో చెప్పించాలి. దీనిని తిరస్కరించిన యెడల మంచివాడని భావించాలి. నాలుగోది భయమూలకమైన రహస్య పరీక్ష. మిగిలిన అమాత్యులవలె నిన్ను కూడా రాజు అవమానించి, బంధిస్తాడు. కాబట్టి దుర్మార్గుడైన రాజుని చంపి ఇంకొకరిని రాజుగ ఏర్పరుచుకొందాం. మరి నీ మాట ఏమిటి ? అని అడగాలి. దీనికి లొంగనట్లయితే అతను మంచివాడని చెప్పాలి.

ఈ పరీక్షలలో అంటే ధర్మపరీక్షకు నిలబడిన వారిని న్యాయస్థానములోని ఉద్యోగాలలో, లోభ పరీక్షకు నిలబడిన వారిని సమాహర్త సన్నిధాత కార్యాలయముల లోను, కామ పరీక్షకు నిలబడిన వారిని రాజప్రాసాదము లోపల, వెలుపల విహార స్థానాల రక్షణలో, భయ పరీక్షకు నిలబడిన వారిని రాజుకు సన్నిహితమైన కార్యాలయమందు నియమించాలి. అయితే యీ పరీక్షల ద్వారా నియామకాలు ఆచరణలో ఎంతవరకు సాధ్యం అనేది అనుమానాస్పదమే! పైగా అధికార్లను నియమించాలనుకున్నపుడల్లా రాణిని, మంత్రిని, సేనాపతులను తొలగించటం లాంటి కార్యకలాపాలకు పాల్పడటం (పరీక్ష కోసం అయినాసరే) అంత సబబుగా కనిపించదు. అయితే అధికార్లు ఎంతవరకు ధర్మంగా వుంటారు ? భయానికి, కామానికి, ధనానికి లోనవుతారా ? అనే విషయాన్ని పరీక్షించుకోవటం అన్నివేళలా ఉత్తమం, అభిలషణీయం. కాకపోతే పైన పేర్కొన్న పరీక్షలు ఆచరణలో ఇబ్బందితో కూడినవి.

ఉద్యోగావకాశాలను పొందటానికి కావలసిన అర్హతల గురించి అయిదో అధికరణంలో నాలుగు, అయిదు అధ్యాయాలలో విపులంగా పేర్కొనబడ్డాయి. ఇవి నేటి పోటీ పరీక్షలలాగే కన్పిస్తున్నాయి. శాస్త్రాలను క్షుణ్ణంగా చదివి వుండటమనేది తప్పనిసరిగా వుండాల్సిన అర్హత. తర్వాత రాజుగారిని సందర్శించటానికి ఆయన కిష్టులయిన వారి ద్వారా వెళ్ళాలి. రాజుగారు తనకు ఇంటర్వ్యూ ఇచ్చినప్పుడు తన శాస్త్ర పరిజ్ఞానాన్నంతా ప్రదర్శించాలి. ఈ సందర్భంలో రాజు పట్ల విధేయత ప్రదర్శిస్తూ



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రాజుకి సంబంధించిన వారిని దండింపకూడదని, రహస్యాలను వెల్లడించకూడదనే మొదలైన నియమాలను ఒప్పుకోవాలి. ఇవన్నీ నేడు మంత్రులు రాజ్యాంగం మీద చేసే ప్రమాణాల వంటివన్నమాట. ఉద్యోగం పొందిన తర్వాత హుందాగా, ఇతరుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. రాజు యొక్క, రాజ్యం యొక్క శ్రేయస్సే తన కత్యంత ప్రధానమని మిగిలినవన్నీ తర్వాతనే అని భావించాలి.

అర్థశాస్త్రంలో పేర్కొనబడిన గూఢచార వ్యవస్థ అసమానమైనది. అతి పకడ్బందీగా వ్యవస్థీకరించబడింది. గూఢచారులను అనేక కార్యకలాపాలకు వినియోగించుకునేవారు. గూఢ పురుషులను నియమించటానికి కులం, మతం, లింగభేదం ఏదీ అడ్డుకారాదు. వారి వారి శీలాన్ని, సామర్థ్యాన్ని గమనించి, సంతృప్తుడైన పిమ్మట రాజు వీరిని నియమిస్తాడు. వీరు చాలా చురుకుగా, తెలివైనవారుగ, సమర్థులుగ వుండి సమయానుకూలంగా వ్యవహరించగల నేర్పు కలిగి వుండాలి. నిజాయితీతో, సమర్థతతో పని చేసే వారికి బహుమతులివ్వడం జరుగుతుంది. సత్ప్రవర్తన లేకుండా అవినీతికి, ద్రోహ కార్యకలాపాలకు పాల్పడే వారిని శిక్షించటం జరుగుతుంది. ఆనాటి గూఢచారి వ్యవస్థ రెండు భాగాలుగా విభజించబడింది. మొదటిది "సంస్థ" అంటే దీనిలోని సభ్యులు ఒకే ప్రాంతంలో నివాసం వుంటూ తమ కార్యకలాపాలు నిర్వర్తించుకుంటారు. రెండోది "సంచారం" వీరు తమ పనిని బట్టి అవసరాన్ని బట్టి, వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ వుంటారు.

సంస్థలోని గూఢచారులు : ఐదు రకాలు.

1. **కాపటికుడు** : ఇతరుల రహస్యాలను తెలుసుకునేవాడు. ప్రగల్భములు పలుకువాడును అయిన శిష్యుడు.
2. **ఉదాస్థితుడు** : పరివ్రాజిక వృత్తిని విసర్జించినవాడు, ప్రజ్ఞా శౌచములతో కూడినవాడు. సన్యాస రూపంలో వున్న గూఢారులకు కేంద్రబిందువు లాంటివాడు.
3. **గృహపతికుడు** : రాజ్యముచేత పునరావాసం కల్పించబడిన వ్యవసాయదారుడు. ఇతని క్రింద చాలామంది గూఢచారి ఏజెంట్లు పని చేస్తారు.
4. **వైదేహకుడు** : రాజ్యంచేత పునారావాసం కల్పింపబడిన వ్యాపారస్తుడు. ఇతను తన క్రింద వారితో ప్రభుత్వం నియమించిన చోట తన కార్యకలాపాలను నిర్వహిస్తాడు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

5. **తాపసవ్యంజనుడు :** కపట సన్యాసి, గొప్ప మహాపురుషునిగ ప్రవర్తిస్తూ గూఢచార కార్యకలాపాలను కొనసాగిస్తాడు. ఇతని వద్ద అనేక మంది శిష్యులుంటారు. వీరి ద్వారా యితను తన విధులను నిర్వర్తిస్తాడు.

సంచారులలో రకాలు :

పైన పేర్కొన్న సంస్థ గూఢచారులతో పాటు యింకా నాలుగు రకాల సంచార గూఢచారులున్నారు. వారు :

1. **సత్రులు :** బంధుమిత్రు లెవరూ లేని అనాధలు. వీరు ప్రభుత్వం చేత పోషించ బడతారు. వీరికి గూఢ కార్యకలాపాలకు సంబంధించి ప్రత్యేక శిక్షణలు ఇస్తారు.
2. **తీక్ష్ణులు :** ప్రాణానికి తెగించి పోరాడేవారు. రహస్యంగా శత్రువులను మట్టుపెట్టటంలో ఆరితేరినవారు.
3. **రసదులు :** బంధువులంటే ప్రీతిలేనివారు, అతి క్రూరులు, సోమరులు. రహస్యంగా శిక్షించటంలో, విషం మొదలైనవి తినిపించటంలో సిద్ధహస్తులు.
4. **బిక్షుకి లేక పరివ్రాజిక :** బ్రాహ్మణ సన్యాసిని. ఉన్నతాధికారుల యిండ్లలో తమకు గల గౌరవం దృష్ట్యా సంచరిస్తూ వారి కార్యకలాపాలను కనిపెడుతూ వుంటారు.

గూఢ పురుషుల ద్వారా రాజు తన రాజ్యంలోని మంత్రుల, పురోహితుల, రాకుమారుల, సేనాపతి, దౌవారికుల, అంతఃపుర అధికారులు, న్యాయమూర్తులు, దుర్గ సంరక్షకులు, సరిహద్దు సంరక్షకులు, వివిధ శాఖాధిపతులు మొదలయిన వారి కదలికలు, ప్రవర్తన గురించి తెలుసుకుంటాడు. దేశంలో వున్న ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తారు. వదంతులను సేకరించి దానికి విరుగుడుగా ప్రజలలో రాజుపట్ల అభిమానం పెరిగేలా చేస్తారు. ప్రజలు సంతృప్తులుగా ఉన్నదీ లేనిది, అసంతృప్తులైన వారి విషయాన్ని వీరు రాజుకి నివేదిస్తారు. సంఘంలో చీడపురుగులుగా వుండి శాంతిభద్రతలకు - ముప్పువాటిల్ల చేసే వారిని అణచి వేస్తారు. పగలు బయట ప్రపంచంలో బహిరంగంగా శిక్షించలేనటువంటి ప్రమాదకరమైన వ్యక్తులను వీరు రాజాజ్ఞ మేరకు రహస్యంగా మట్టుబెడతారు. (ఈనాటి ఎన్‌కౌంటర్ లాంటివేమో!) తగాదాల సందర్భంలో పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేసిన వారిని అనుసరించి, వారి ద్వారా నిజాన్ని రాబట్టడానికి ప్రయత్నిస్తారు. స్థానికంగా వున్న గూఢచారులు పరాయి దేశాల గూఢచారుల సంచారాన్ని కూడా పసిగట్టాలి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

గూఢచారుల ద్వారా ప్రజలలో వున్న విభేదాలను తొలగించడానికి రాజు ప్రయత్నిస్తాడు. రాజోద్యోగుల లంచగొండితనాన్ని వీరు కనుగొంటారు. ఉన్నతాధికారుల యిండ్లలో మారువేషాలలో గూఢచారులు పని చేసేవారు. ఆనాడు న్నటువంటి అతి పెద్ద పాలనా వ్యవస్థకు యింత పెద్ద గూఢచారి వ్యవస్థ వుండటంతో అతిశయోక్తి ఏమీ లేదు. అర్థశాస్త్రాన్ని పరిశీలిస్తే ఈనాడున్నట్లు, ఆనాడు కూడా ప్రతి దేశంలోని శత్రు గూఢచారుల బెడద వుండేదని తెలుస్తున్నది. కౌటిల్యుడు పేర్కొన్న వ్యవస్థ చాలా సమర్థవంతమయినది. అవసరమైనదిగ కన్పిస్తున్నది. కాని రసదులు, తీక్షులు వుపయోగించే నిశ్శబ్ద లేదా రహస్య కార్యకలాపాల ద్వారా ప్రజలను మట్టుపెట్టుటమనేది అంత నీతికరమైన విషయం కాదేమో! ఏ రకమైన గొడవలు, ఆర్భాటం, ఖర్చు లేకుండా నిశ్శబ్దంగా ద్రోహులను మట్టుపెట్టటం వారి వుద్దేశం అయి వుండవచ్చు. కాని అది ఎంతవరకు సమంజసమనేదే ప్రశ్న. అమాయకులైన ప్రజలు కూడా యిటువంటి సందర్భాలలో అన్యాయానికి గురి అయ్యే ప్రమాదముంది కదా! మొత్తం మీద కౌటిల్యుడు సూచించిన గూఢచార వ్యవస్థ ఆధునిక వ్యవస్థకు ఏమాత్రం తీసిపోని రీతిలో వున్నది.

### అధికారుల అవినీతి :

నాలుక మీద వుండే తేనె అయినా, విషాన్ని అయినా రుచి చూడకుండా వుండటం సాధ్యంకాదు. అదే విధంగా రాజ ద్రవ్యముతో సంబంధము వున్నవాడు దాన్ని కొంతయినా రుచి చూడకుండా వుండలేడని కౌటిల్యుని అభిప్రాయం. నీటిలో ఎల్లప్పుడూ సంచరించే చేపలు ఎప్పుడు నీళ్ళు తాగుతాయో చెప్పటం కష్టం. అదే విధంగా రాజద్రవ్యానికి సంబంధించిన వారు ఎప్పుడు ఎలా స్వంతానికి సంగ్రహిస్తారో చెప్పటం కష్టం. ఎన్ని రకాలుగా అధికార్లు కోశానికి నష్టం కలిగిస్తారో వివరంగా తెలియ చేయబడింది. ప్రతిబంధకము, ప్రయోగము, వ్యవహారము, అవస్తారము, పరిహాపణము, ఉపభోగము, పరివర్తము, అపహారము అనేవి కోశక్షయానికి కారణాలు.

మొదలుపెట్టిన పనిని పూర్తిచేయకపోవటం, దాని ఫలితాన్ని రాబట్టకపోవుట, దాన్ని కోశములో చేర్చకుండా వుండటాన్ని ప్రతిబంధము అంటారు. కోశములోని వస్తు సామగ్రిని అప్పుగా యిచ్చి వడ్డీ రాబట్టుట ప్రయోగం. అటువంటి వస్తు సామగ్రిని వ్యాపారానికి వుపయోగించటం వ్యవహారము. డబ్బు వసూలు కావలసిన తేదీని వాయిదా తేదీ కానట్లు, కాని దానిని అయినట్టు వ్రాయటం అవస్తారము. నిర్ణయించ బడిన ఆదాయం తగ్గేలా చేయటం, ఖర్చుని పెరిగేలా చేయటం పరిహాపణము. రాజు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ద్రవ్యాన్ని స్వయంగా తాను అనుభవించటం లేదా యితరులచేత అనుభవింప చేయటం వుపభోగము. రాజద్రవ్య స్థానములో యితరుల ద్రవ్యములను తెచ్చి పెట్టటాన్ని పరివర్తనము అంటారు. లాభించిన ఆదాయాన్ని కోశములో చేర్చకపోవటం, లిఖిత పూర్వకమైన వ్యయాన్ని చెల్లించకపోవటం, వీనిని (మిగిలిపోయిన ధనాన్ని) గ్రహించ లేదనటం అపహారము. వీటన్నింటికి తగిన శిక్షణ సూచించబడ్డాయి.

ఇక రాజద్రవ్యాన్ని అధికారులు అపహరించే మార్గాలు నలభై అని పేర్కొన్నాడు. అవి - ముందుగా రావాల్సిన వాటిని తర్వాత వచ్చేటట్లు చేయటం, తర్వాత ఎప్పుడో రావాల్సిన దానిని ముందుగా వచ్చేలా చేయటము, సాధించాల్సిన కార్యాన్ని సాధించక పోవటం, సాధించకూడని దానిని సాధించటం, సిద్ధించిన దానిని అధికముగ సిద్ధించినట్లు, అధికముగ సిద్ధించిన దానిని అల్పముగా సిద్ధించినట్లు, ఒక పనికి సిద్ధించిన దానిని వేరొకదాని ద్వారా సిద్ధించినట్లు, చెల్లించవలసిన దానిని చెల్లింపక పోవటం, చెల్లించనవసరంలేని దానిని చెల్లించటం, సకాలంలో చెల్లించకపోవటం, అకాలంలో చెల్లించటం, చెల్లించినది తక్కువైనా అధికంగా చెప్పటం, అధికమైన దానిని అల్పంగా, ఒకటి యిచ్చి ఇంకొకటి యిచ్చినట్లు చెప్పటం, ఒకడికిచ్చి వేరొకడికి యిచ్చినట్లు చెప్పటం, కోశములో చేర్చి దానిని చేర్చనట్లును, చేర్చని దానిని చేర్చినట్లు చెప్పటం, ఖరీదు తీసుకున్న తర్వాత కూడా కుప్య ద్రవ్యాలను కొన్నవానికి ఇవ్వకపోవటం, పుచ్చుకొన్న దానిని యిచ్చివేయటము, ఒకచోట వున్న ద్రవ్యాన్ని పలుచోట్ల వున్నట్లు, పలుచోట్ల దానిని ఒకేచోట వున్నట్లు చెప్పటం, ఎక్కువ విలువగల వస్తువులను తక్కువ విలువగల దానికి మార్చటం, తక్కువ విలువగల దానిని ఎక్కువ విలువగలదానిగా మార్చటం, ధరని పెంచటం, తగ్గించటం, సంవత్సరంలోని నెలలో ఒకదానికి బదులు యింకోటి వ్రాయటము, నెలలోని రోజులలో ఒకదానికి ఇంకొకటి వ్రాయటం, ఆదాయ మార్గాల గురించి, అసత్యపు వ్రాతలు, ముఖమును గురించి, కార్యము గురించి, కార్మికుల గురించి, కార్య నిర్వాహకము గురించి, గుణం గురించి, ధరల గురించి, తూకముల గురించి, మాసముల గురించి, ఖాండముల గురించి, దొంగ వ్రాతలు వ్రాయటం, ఇవే కాకుండా గనుల నుండి, కర్మాగారాల నుండి, స్టోర్సునుండి, కోశాగారం నుండి, దొంగిలించేవారి గురించి, న్యాయమూర్తుల అవినీతి గురించి, జైలువార్డర్లు, సూపరింటెండెంట్ల అవినీతి కార్యకలాపాల గురించిన వివరాలు నాలుగో అధికరణలో సర్వాధికరణ రక్షణము అనే అధ్యాయములో వివరించబడింది. ఇటువంటి నేరాలన్నిటిని సమాహర్త కనుగొనాల్సి వుంటుంది. అవినీతికి పాల్పడిన అధికారి మూలంగా నష్టపోయిన వానిని పిలిచి అతనే రకంగా అధికారి అవినీతి మూలంగా నష్టపోయింది



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ప్రకటించమని అడగవచ్చు. లేదా ఇన్‌ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని రాబట్టుకొని వారందించిన సమాచారం ద్వారా లభించిన దానిలో ఆరోవంతు వారికివ్వటం ద్వారా తెలుసుకోవచ్చు.

ఇవి రెండూ కాకుండా గూఢచారులు ఎల్లప్పుడూ కనిపెట్టుకుని వుంటూనే వుంటారు. ఉత్తరాధ్యక్షుడు గూఢచారులద్వారా ఈ విషయాలను తెలుసుకుంటూ వుంటాడు. ఈ రకమైన నేరాలను అణచేందుకు ప్రతి ఆఫీసులోను అనేకమంది ముఖ్యమైన అధికారులుండాలని, వారిని కూడా తరచుగా బదిలీ చేయాలని పేర్కొనబడింది. నిధులను దుర్వినియోగం చేయటము, అవినీతికి పాల్పడటంలాంటి కార్యకలాపాలకు తీవ్రమైన శిక్షలు పేర్కొనబడ్డాయి. అనేక విషయాల్లో దోషి అయిన అధికారిని పేడలో ముంచి, బూడిదపూసి, గుండు గీయించి, అతని తప్పిదం గురించి వివరిస్తూ పల్లెల్లో కాని, పట్టణమంతా గాని ఊరేగించి, ఇటుకలతో కొట్టాలని పేర్కొన్నారు. కొన్ని కొన్ని నేరాలకు మరణదండన శిక్ష కాగా, మరికొన్నింటికి హింసతో కూడిన మరణదండాన్ని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఎప్పుడైనా అసంతృప్తులై, అవిధేయులయ్యే అవకాశం వున్నది. అటువంటి వారిని పరీక్షించటానికి మార్గాలు సూచించబడ్డాయి. అటువంటివారిని గూఢచారులు కనిపెడుతూ వుండాలని, వారిని రాజుగారి వశంలో వుండేలా చేయాలని పేర్కొనబడింది.

అయిదో అధికరణము భృత్యభరణీయము అనే అధ్యాయంలో రాజోద్యోగులకు చెల్లించాల్సిన జీతభత్యాల గురించి వివరించబడింది. సాధారణంగా దేశపు ఆదాయంలో నాలుగోవంతు జీతభత్యాల క్రింద ఖర్చు చేయాలి. వివిద రకాల ఉద్యోగులకు వారివారి స్థాయిలననుసరించి 48,000 పణాల నుండి 60 పనాల వరకు జీతం చెల్లించబడేది. జీతాలంటే యివి నెలసరి చెల్లింపు కావని, సంవత్సరానికని తెలుస్తుంది. అయినప్పటికీ జీతాలు చాలా హెచ్చు మొత్తంలో నిర్ణయించబడినట్లు తెలుస్తుంది. బహుశా ఉన్నతాధికారులలో అసంతృప్తి రగలకుండా వుండేందుకు, వారు సమర్థవంతంగా పనిచేసేందుకు ఎక్కువ జీతాలు నిర్ణయించి వుంటారు. గ్రంథంలో పేర్కొన్నంతమంది అధికార్లు, వారందరికీ జీతభత్యాలు ఎంతో పెద్ద పరిపాలన కలిగిన దేశమైతేనే కాని భరించలేదు. ఋత్విజులకు, ఆచార్యులకు, పురోహితులకు, శ్రోత్రియ బ్రాహ్మణులకు జరిమానాలు, పన్నులు ఇవ్వనవసరం లేకుండా అగ్రహారపు భూములు యివ్వబడేవి. ఇంకా అధ్యక్షులకు, లెక్కలు వ్రాసేవారికి, గోపులకు, స్థానికులకు మొదలైనవారికి కూడా భూములివ్వబడేవి. కాని వీరు వీటిని అమ్మటానికి గాని, తాకట్టు పెట్టటానికి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

గాని వీలులేదు. జీతాలకు బదులు భూములిచ్చే ఆచారం వున్నది. కాని, గ్రామాలను యిచ్చే ఆచారం మాత్రం లేదు. ఉద్యోగంలో వున్నటువంటి వాడు చనిపోయినపుడు అతని భార్యా, పుత్రులకు భర్త వేతనం యివ్వాలి. కుటుంబంలోని బాలురకు, వృద్ధులకు, వ్యాధితులకు ప్రభుత్వం సహాయం చేయాలి. ప్రేత కార్యాలందు, రోగాలు సంభవించినపుడు, ప్రసవ సమయాలందు వీరికి ధనసహాయం చేసి యితర విధాలా గౌరవించాలి. అంటే నేటి సాంఘిక భద్రతా కార్యకలాపాల లాంటివి ఆనాడే వున్నట్లు దీనిని బట్టి తెలుస్తుంది. విద్యా వైద్య సదుపాయాల విషయంలో ప్రభుత్వ పరంగా శ్రద్ధ తీసుకున్న దాఖలాలేమీ లేవు. విద్య గరపటమనేది బ్రాహ్మణుల గుత్తాధిపత్యంలో వున్నందున ప్రభుత్వం ఈ విషయం పట్టించుకొని వుండదు. అదే విధంగా పరిపాలనలో ఎక్కడా వైద్యశాఖ గురించి ప్రస్తావించలేదు. కాని, రహస్యంగా అంటే గోపునికి తెలియకుండా వ్రణ చికిత్స చేయించుకున్నవాడు దోషుడని చెప్పబడింది. అంటే క్రిమినల్ కార్యకలాపాల మూలంగా ఏర్పడిన గాయాలకు రహస్యంగా చికిత్స చేసుకోవటం గురించి అయి వుంటుంది. ఈ రోజుకీ మన దేశంలో దొమ్మీలు, కొట్లాటలు, యాక్సిడెంట్ల లాంటివి జరిగినపుడు ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స చేయించటం గమనార్హం.

కౌటిల్యుడు పేర్కొన్న యింత బహుముఖమైన పాలనా వ్యవస్థ మౌర్యుల కాలంలో కాని, తర్వాత కాలంలో కాని వున్నదా అనే ప్రశ్న తలెత్తకపోలేదు. అశోకుని శాసనాల్లో ఎక్కడా ఈ పరిపాలనలో పేర్కొన్న అంశాల జాడకాని, అధికార్ల పేర్లుకాని కనిపించకపోవటం గమనించదగినది. అందువల్ల ఈ గ్రంథములో పేర్కొన్న పాలనా వ్యవస్థ వాస్తవానికి దూరమైనదని చెప్పటానికి వీలులేదు. ఎందుకంటే గ్రంథ ఆరంభంలోనే యిది ఏ రోజు గురించి, పరిపాలన గురించి ప్రత్యేకించి పేర్కొన్నది. కాదని తెలియచేయుటం జరిగింది. సిద్ధాంతపరంగా చెప్పబడింది. కనుక ఆదర్శవంతమైన రాజ్యానికి ఎటువంటి పాలన వుండాలనేది సూచించబడింది. ప్రతి చిన్న అంశాన్ని సూక్ష్మంగా పరిశీలించిన పరిపాలన ఎలా నిర్వహించాలనేది ఈ గ్రంథంలో పేర్కొన్నాడు. మొత్తం మీద అధికార్ల పేర్లు, హోదాలలో తేడాలున్నప్పటికీ పెద్ద పెద్ద సామ్రాజ్యాల పరిపాలనకు యిటువంటి వ్యవస్థ అవసరం ఎంతయినా వుందని చెప్పవచ్చు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# న్యాయ పరిపాలన

**న్యా**య పరిపాలన, న్యాయసూత్రాలకు సంబంధించిన విషయాలన్నీ "ధర్మస్థీయము" అనే మూడో అధికరణంలో చర్చించబడ్డాయి. జడ్జీలను "ధర్మస్థులు" అని పిలిచేవారు. ధర్మాన్ని రక్షించేవారు, ధర్మపరిపాలనకు సంబందించినవారు కనుక వీరికి ఈ పేరును పెట్టి వుంటారు. కాని స్మృతులలో ఎక్కడా ఈ పేరు కనిపించదు. మనుధర్మశాస్త్రంలో మాత్రం ఒకచోట రేఖామాత్రంగా ఉటంకించబడింది. కాని తర్వాత కాలంలో మాత్రం వీరిని ప్రాడ్వివాకులు అని పిలిచేవారు. గ్రంథం యొక్క ఆరంభంలో తొలి అధికరణంలో రాజు ప్రతిరోజు అనుసరించే దినచర్య గురించి పేర్కొనబడింది. అక్కడ రాజు వ్యక్తిగతంగా న్యాయసంబంధమైన విషయాలను పరిశీలించి పరిష్కరిస్తాడని పేర్కొనబడింది. ప్రతిరోజు నిర్ణీత సమయంలో కాని, లేదా తన వీలునిబట్టి కాని ప్రజలయొక్క ఫిర్యాదులను స్వయంగా విని పరిష్కరిస్తాడు. అయితే రాజే ప్రతి విషయాన్ని స్వయంగా పరిశీలించి పరిష్కరించటమంటే ఆ రాజ్యం చాలా చిన్నదయి వుండాలి. లేదా ధర్మస్థులు పరిశీలించిన అంశాన్ని రాజు దగ్గరకు అంతిమ నిర్ణయానికి తీసుకొని వస్తూ అయినా వుండాలి. దీనినిబట్టి న్యాయపరమైన అంశాలలో అంతిమ తీర్పు రాజుదేనని తెలుస్తున్నది.

అమాత్యుల పదవికి అర్హత కలిగిన వ్యక్తులు ధర్మస్థులుగా వుంటారు. అమాత్యుని అర్హత కలిగిన ముగ్గురు ధర్మస్థులు జనపదసంధులలోను (సరిహద్దు వద్ద), సంగ్రహణములలో (పది గ్రామాలకు కూడలి), ద్రోణముఖములోను (నాలుగు వందల గ్రామాలకు ముఖ్యపట్టణంలోను), స్థానీయములలోను (800 గ్రామాలకు ముఖ్యపట్టణం) వ్యవహారాలకు సంబంధించి విచారణ చేస్తారు.

పది గ్రామాలకు అంటే సంగ్రహణములలో న్యాయస్థానం ముగ్గురు న్యాయమూర్తులతో స్థాపించటమంటే న్యాయాన్ని ప్రజల ముంగిట్లోకి తీసుకొని వెళ్ళాలనే ఉద్దేశ్యం అయి వుంటుంది. అదే నిజమైతే నేటి రోజులతో పోలిస్తే ఆ రోజులు కొన్ని వందల వేల రెట్లు మెరుగు అని చెప్పవచ్చు. అయితే ఇప్పటివలె చిన్న కోర్టు నుండి పెద్ద కోర్టులకు, అక్కడ నుండి హైకోర్టుకు, అక్కడనుండి అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు కన్నట్లు ఆనాడు ఇన్నిరకాల కోర్టులు కాని మొదట పేర్కొన్న కోర్టులలో స్థాయీ భేదాలు వున్నట్లు కాని ఆధారాలేమీ లేవు. కాబట్టి ఎక్కడ పనిచేస్తున్నా ధర్మస్థులందరికీ ఒకే స్థాయిని కల్పించారు కనుక అన్ని కోర్టులు ఒకే స్థాయికి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

చెందినవయి వుంటాయనుకోవాలి. ఈ కోర్టులలో తీర్పు ప్రకటించాక అంతిమ నిర్ణయమంటూ కావాలంటే నేరుగా రాజుగారికే అప్పీలు చేసుకోవాల్సి వుంటుంది. ఇక అక్కడ నిర్ణయించబడిన తీర్పుకి తిరుగులేదన్న మాట. ప్రతి కోర్టులోను ముగ్గురు ధర్మస్థులు వుంటారని పేర్కొన్నప్పటికి వీరు ఒకే బెంచ్‌లాగా వ్యవహరించేవారా లేక, ఎవరికివారే స్వతంత్రంగా తమ కార్యకలాపాలు నిర్వహించేవారా అనే విషయం ఎక్కడా స్పష్టం చేయబడలేదు. ధర్మస్థులకు శిక్ష విధించటానికి సంబంధించిన విషయంలో ధర్మస్థులు అంటూ బహువచనంలో వాడకుండా ధర్మస్థుడు అని వాడటాన్ని బట్టి న్యాయమూర్తులు స్వతంత్రంగా ఎవరికివారే తమ విధిని నిర్వర్తించుకునే వారేమో ననిపిస్తుంది. రెండో అధికరణము అధ్యక్ష ప్రచారం, మొదటి అధ్యాయంలో జనపద నివేశాన్ని గురించి వివరించేటప్పుడు ముగ్గురు న్యాయాధీశుల అనుమతి పొందక సన్యసించేవాడు బంధించబడతాడని పేర్కొన్నాడు. అదే విధంగా ఎంతో కాలంనుండి భర్త దూరమేగి, తిరిగిరాని పక్షంలో స్త్రీ పునర్వివాహం చేసుకోవాలన్నా ముగ్గురు ధర్మస్థుల అనుమతి పొందాలని పేర్కొన్నారు. ఈ రెండు సందర్భాలలోను ధర్మస్థులు అంటూ బహువచనంలో ముగ్గురి అనుమతి కావాలని పేర్కొనటాన్ని బట్టి కొన్ని విషయాలలో ముగ్గురు కలిసి బెంచ్‌లా వ్యవహరించేవారు అని తెలుస్తున్నది. స్మృతులలో పేర్కొన్నట్లుగా న్యాయస్థానాలలో సభ్యులు లేదా సభాసదుల ఏర్పాటు ఈ కాలంలో లేదని తెలుస్తుంది. కాని దానాలకు సంబంధించి (అంటే దానం రద్దు చేసుకోవటం) కొనుగోలు, అమ్మకాల రద్దు గురించి వారికి నష్టపరిహారం నిర్ణయించే సందర్భాలలో మాత్రం సభాసదులుండేవారు. వీరి సహాయముతో యివి పరిష్కరింపబడుతుండేవి. వీరు ఆయా వస్తువుల ధరలను నిర్ణయించటంతో నిపుణులు కనుక ఈ కొనుగోలు అమ్మకం రద్దు మొదలైన విషయాలలో యిరుపక్షాలకు నష్టం జరగకుండా చూస్తారు. అంటే వీరు వస్తు ధర నిర్ణయానికి సంబంధించిన నిపుణులే కాని న్యాయశాస్త్రంలో నిష్ణాతులు మాత్రం కాదని తెలుస్తుంది. న్యాయానికి సంబంధించినంతవరకు ధర్మస్థులే అన్ని విషయాలు నిర్ణయించేవారు. కనుక వారు న్యాయశాస్త్ర కోవిదులని అనుకోవచ్చు. రాజే స్వయంగా కేసులను పరిష్కరించేటప్పుడు ఏది ముందు పరిష్కరించాలి ? ఏది తర్వాత అనే అంశం వివరించబడింది. దేవాలయంలో ప్రతిష్టించబడిన దేవతల, ఆశ్రమముల, పాషండుల, శ్రోత్రియుల, పశువుల, పుణ్యక్షేత్రముల, బాలుర, వృద్ధుల, వ్యాధితుల, కష్టజీవుల, అనాధల, స్త్రీల వ్యవహారములను ఈ క్రమములో కాని పనియొక్క అవసరాన్ని బట్టి గాని విచారించవలెను. అవసరాన్నిబట్టి విషయ తీవ్రతనుబట్టి పైన పేర్కొన్న క్రమాన్ని మార్చి పరిష్కరించే హక్కు రాజునకు వున్నది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

బహుశా ధర్మస్థుల వద్ద విచారణకు వచ్చిన అంశాలు కూడా యిదే[క్రమంలో పరిష్కరింప బడుతుండవచ్చు. ధర్మస్థులు వ్యవహారాలకు సంబంధించిన విషయాలను పరిష్కరించాలి. వ్యవహారాలంటే యిరువురు వ్యక్తుల మధ్య కుదిరిన ఒప్పందా లన్నమాట. ఈ వ్యవహారాలలో పెళ్ళి, రుణాలు, అమ్మకాలు, మొదలైనవే కాకుండా సాహస అంటే బలాత్కరించి వశపరచుకోవటం, నేరం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రవేశింప కూడనిచోట ప్రవేశించటం, కలహం మొదలైనవన్నీ వ్యవహారాల[క్రింద వస్తాయి. ఈ వ్యవహారాలన్నింటిలో నష్టపోయిన వ్యక్తి ఆ విషయాన్ని న్యాయస్థానానికి తీసుకొని వెళ్ళాలి. ఈ నష్టం అనేది డబ్బురూపంలో వుండవచ్చు. శారీరకంగా వుండవచ్చు. వస్తు రూపంలో వుండవచ్చు. ధర్మస్థీయములో మొదటి అధ్యాయములో చెల్లుబాటయ్యే వ్యవహారాలు, చెల్లుబాటుకాని వ్యవహారాల గురించి పేర్కొనబడింది. తిరోహితములైన వ్యవహారాలు (తాకట్టు వస్తువుగాని, తాకట్టు పెట్టినవాడు గాని లేని వ్యవహారాలు) ఇంటి లోపల జరిగినవిగాని, రాత్రికాల మందు జరిగినవి, అరణ్యాలలో జరిగినవి, మోసముతో కూడినవి, రహస్యంగా చేయబడిన ఒప్పందాలు లేదా వ్యవహారాలు చెల్లవు. ఏ వ్యవహారమైనా చెల్లుబాటు కావాలంటే ఆ వ్యవహారంలో తలదూర్చటానికి సంబంధం వున్నవారై వుండాలి. ఆ వ్యవహారం లేదా ఒప్పందం ప్రత్యక్షంగా కుదుర్చుకోవాలి. అది పగటిపూట అయివుండాలి. ఏ రకమైన మోసానికి, రహస్యాలకు ఆస్కారముండ కూడదు. చెల్లనటువంటి వ్యవహారాలకు సంబంధించి అప్పీలు చేసుకుంటే అప్పీలు కొట్టివేయటమే కాకుండా, జరిమానా కూడా విధిస్తారు. అదనంగా చెల్లుబాటుకాని వ్యవహారంలో చిక్కుకున్నందుకుగాను విపరీతంగా అపరాధము విధిస్తారు. ఈ వ్యవహారంలో సంబంధం వున్నవారే కాకుండా ఇటువంటి సందర్భాలో సాక్ష్యులుగా వున్నవారికి కూడా అపరాధము విధించబడుతుంది.

సాధారణంగా ఏ విషయం మీదయినా ఫిర్యాదు అంటూ రాని పక్షంలో న్యాయమూర్తులు కలుగచేసుకోవటం అంటూ వుండదు. అంటే దేవతలు (దేవాలయాలకు సంబంధించినవి), బ్రాహ్మణులు, తాపసులు, స్త్రీలు, బాలురు, వృద్ధులు, వ్యాధితులు, అనాధలు మొదలైనవారు న్యాయస్థానానికి రాకపోయినప్పటికీ ధర్మస్థులు స్వయంగా ఈ విషయాలను పరిశీలనలోకి తీసుకొని, (Suo Motto) పరిష్కరించాలి. దేశ కాలాతీతమైనవి కాని, అనుభవం లేదనికాని వీరి వ్యవహారాలను కొట్టివేయటానికి వీలులేదు. ఏదైనా ఫిర్యాదు ధర్మస్థుని ముందు విచారణకు వచ్చినపుడు కోర్టు క్లర్క్ ద్వారా తగినటువంటి జామీను యిచ్చిన వాది ప్రతివాదులకు సంబంధించిన విషయాలను రికార్డు చేసుకోవాలి. వ్యవహారానికి సంబంధించిన సమయం, సంవత్సరం,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రుతువు, మాసము, పక్షము, దినము, పరిపాలన, శాఖాస్థానం, కచేరివున్న ప్రదేశము, రుణము, దేశము, గ్రామం, జాతి, గోత్రము, నామము, వృత్తి మొదలయినవన్నీ వ్రాసుకొని వ్యవహారానికి సంబంధించి వేయాల్సిన ప్రశ్నలువేసి, సమాధానాలను రాబట్టుకోవాలి. ముందుగా జామీను తీసుకోవటానికి గల కారణం ఓడిపోయినవాడు తర్వాత అపరాధము చెల్లిస్తాడో, లేదోనని అయివుంటుంది.

కోర్టులకు అప్పీలు చేయబడే వాటిలో ఎక్కువభాగం రుణాలకు సంబంధించిన విషయాలై వుండటం గమనించదగినది. ప్రాచీన కాలంనుండి మన వ్యవహారాలలో రుణాలకు సంబంధించిన తగాదాలు చాలా సాధారణమైన విషయాలై వుంటాయనేది దీనినిబట్టి స్పష్టమౌతుంది. రుణదానము అంటే తీసుకొన్న అప్పు చెల్లించకపోవటం అనే అధ్యాయంలో సాక్షుల గురించి, వారి సంఖ్య, వారిని అనుమతించే విషయం, వారు ఎంత విశ్వాసపాత్రులైనదీ తెలుసుకొనే విషయాల గురించి వివరంగా తెలియచేయబడింది. కలహమందు, సాహసమందు, సార్ధవాహ సముదాయాలలో తప్ప మిగిలిన విషయాలలో అభియుక్తుడు ప్రత్యభియోగం తీసుకొని రావటానికి వీలు లేదు. అభియుక్తునిపై మరి ఎవడుగాని అభియోగము తీసుకొని రాకూడదు. ప్రతివాది చెప్పే సమాధానానికి ఆ దినమే వారు తిరుగు సమాధానం చెప్పని పక్షాన దావాను కొట్టివేయాలి. ఎందుకంటే ఏది చేయాలనేది మొదటే నిర్ణయించుకొన్నవాడు వాదిగాని, ప్రతివాది కాడు. అదే ప్రతివాది సమాధానం చెప్పేందుకయితే మూడు రోజులు గాని, ఏడురోజులు గాని వాయిదా ఇవ్వవచ్చు. ఆ తర్వాత ఆలస్యమైనట్లయితే ఎన్ని రోజులు ఆలస్యమౌతుందో ఆ కాలాన్ని బట్టి దండము విధించబడుతుంది. నలభైఐదు రోజులు దాటిన తర్వాత కూడా సమాధానం చెప్పనట్లయితే అతని మీద పరోక్త దండాన్ని విధించి అతని ఆస్తినుంచి వాదికి పరిహారమిప్పించాలి. అయితే అతని వృత్తి, వ్యాపారానికి సంబంధించిన వస్తువులను మాత్రం స్వాధీనం చేసుకొనటానికి వీలులేదు.

కోర్టులో అనేక రకాల సాక్ష్యాలను పరిశీలించేవారని తెలుస్తుంది. ఈ సందర్భంలో కౌటిల్యుడు ఇలా చెప్పాడు. వ్రాయబడిన వాదమును వదలి యింకొకదాన్ని ఆశ్రయించినవాడు, మొదట చెప్పిన దానితో తర్వాత చెప్పిన దానిని సమన్వయం చేయలేనివాడు, ఎదుటి పక్షం వాని ఆక్షేపణీయంకాని మాటను ఆక్షేపించి నోరు మూసుకొని ఉండువాడు, ఒకమాట చెప్పిన సాక్ష్యం తీసుకొని రాలేనివాడు, బలములేని సాక్ష్యము తెచ్చేవాడు, సాక్ష్యం చూపించలేనివాడు, అడిగిన సాక్ష్యానికి బదులు మరొక



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

సాక్ష్యాన్ని తెచ్చేవాడు, ఎదుటివాడు సాక్ష్యము తెచ్చినపుడు అది అలా కాదు అని ఎదురు మాట్లాడేవాడు, సాక్షులు రుజువు చేసిన దానిని కాదని చెప్పువాడు, సాక్షులతో మాట్లాడకూడని చోట మాట్లాడేవాని వాదాలు కొట్టివేయతగినవి. వ్రాతపూర్వకమైన సాక్ష్యాలను కూడా స్వీకరించేవారని చెబుతున్నప్పటికీ ఎక్కువ భాగం ప్రత్యక్ష సాక్షులతోనే వ్యవహారాలు నడిచేవని తెలుస్తున్నది. సాక్షుల సంఖ్య కనీసం మూడు వుండాలని పేర్కొనబడింది. అయితే ఇరుపక్షాలవారు ఒప్పుకునే పక్షంలో ఇద్దరు సాక్షులు సరిపోతారు. కానీ ఎట్టి పరిస్థితిలోను రుణాల విషయం మాత్రం ఒకేసాక్షిని అనుమతించటం జరగదు. సాక్ష్యాలలో కూడా కొందరి సాక్ష్యాలు పనికిరావని పేర్కొన బడింది. భార్య, సోదరుడు, కలిసి పనిచేయువాడు, ఆధీనములో వుండువాడు, రుణదాత, రుణాన్ని తీసుకొన్నవాడు, శత్రువు, వికలాంగుడు, నేరమునకై శిక్షింప బడ్డవాడు, వ్యవహారయోగ్యత లేనట్లు చెప్పబడినవాడు సాక్షులుగా వుండటానికి వీలులేదు. ఇంకా రాజు, శ్రోత్రియ బ్రాహ్మణుడు, గ్రామ సేవకుడు, కుష్టురోగి, గాయంచే బాధపడినవాడు, పతితుడు, ఛండాలుడు, నీచవృత్తిని అనుసరించేవాడు, గుడ్డివాడు మూగ, పిలవకుండానే తనంతట తానే సాక్ష్యమివ్వటానికి వచ్చేవాడు, స్త్రీ, రాజోద్యోగి మొదలైన విషయాలలోనయితే వారి వారి వర్గానికి చెందిన విషయాలు మినహాయించి మిగిలిన విషయాలలో సాక్ష్యము చెప్పటానికి వీలులేదు. అయితే మొదట పేర్కొన్న వాటిలో కొంత మినహాయింపు వుంది. పారుష్యము, దొంగతనం, వ్యభిచారం మొదలయిన విషయాలలో శత్రువు, భార్య సోదరుడు కలిసి పనిచేయువాడు తప్ప తక్కినవారు సాక్ష్యము చెప్పవచ్చన్నాడు.

సాక్ష్యం చెప్పే తీరుని పరిశీలిస్తే కూడా మనకు కొన్ని విషయాలు వింతగానే కన్పిస్తాయి. వర్గాన్ని బట్టి సాక్షులచేత వివిధ రకాల ప్రమాణాలు చేయించేవార. సాక్ష్యం చెప్పటానికి వచ్చిన వారిని ముందుగా బ్రాహ్మణులు, నీటికుండలు, అగ్ని మొదలైన వాటి ఎదుట నిలబెట్టి సాక్ష్యం చెప్పించాలి. సాక్షి బ్రాహ్మణుడైతే "సత్యము పలుకుము'' అని చెప్పిస్తే సరిపోతుంది. క్షత్రియుడో, వైశ్యుడో అయినపుడు "నీవు అబద్ధం చెబితే నీకు యిష్టాపూర్వ ఫలము లభించదు. పుర్రెను చేతిలో బెట్టుకొని భిక్షార్థివై శత్రువుల యింటికి వెళ్ళెదవుగాక'' అని చెప్పాలి. అదే శూద్రుడైనప్పుడు "అసత్యమాడితే నీ పుణ్యమంతా రాజకు చెందుతుంది. ఆయన పాపం నిన్ను అంటుకుంటుంది. పైగా నువ్వు శిక్ష అనుభవిస్తావు'' అని ప్రమాణం చేయాలి.

సాక్ష్యానికి పిలిపించబడిన వ్యక్తి తప్పనిసరిగా సాక్ష్యం చెప్పాల్సి వుంటుంది. సాక్ష్యము చెప్పటానికి ఏడు రోజులవరకు నిరాకరిస్తే 12 పణాల దండము చెల్లించాలి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

నలభై అయిదు రోజులు గడిస్తే దావా మొత్తాన్ని అతనే చెల్లించాల్సి వుంటుంది. సాక్ష్యానికి సాధారణంగా ఎక్కువ దూరంలో నివసించనట్టివారిని, పిలవగానే అందుబాటులో వుండేవారిని పిలవాలి. సాక్షుల మాటలలో తేడాలున్నపుడు బహు సంఖ్యాకులు గాని, నీతివంతులైన వారిని, ఇరుపక్షాలకు యిష్టమైన వారిని పిలిచి పరిష్కరించాలి. లేదంటే మధ్యమ మార్గము అనుసరించాలి. అలా కూడా కాని పక్షంలో వివాద ద్రవ్యాన్ని రాజు తీసుకోవాలి. సాక్షులు దావా మొత్తాన్ని తగ్గించవలసిందిగా సాక్ష్యాన్ని పలికినపుడు వ్యత్యాసములో ఒక భాగాన్ని దండముగ వాది చెల్లించాలి. అలా కాకుండా మొత్తాన్ని హెచ్చించి సాక్షులు చెప్పినపుడు వ్యత్యాసాన్ని రాజు తీసుకోవాలి. వాదిలోని లోపంవల్ల వినినది గాని, వ్రాసినది కాని లోపంతో ఉన్నపుడు, సాక్ష్యము చెప్పిన తర్వాత మరణించిన వాని వాంగ్మూలములో లోపం వున్నపుడు వ్యవహారాన్ని అంతా తిరిగి పరిశీలించి సాక్షుల సహాయం ద్వారానే తిరిగి పరిష్కరించాలి.

సాక్షుల అజాగ్రత్త గురించి, అబద్ధపు సాక్ష్యాల గురించి చెప్పబడిన శిక్షలలో ప్రాచీనుల ఆలోచనకు, కౌటిల్యుని అభిప్రాయానికి తేడాలున్నాయి. ప్రాచీనులు చాలా హెచ్చు మొత్తాల్లో దండాన్ని విధించాలని పేర్కొనగా, కౌటిల్యుడు సామాన్య దండము వుంటే సరిపోతుందని అంటాడు. అందుకే సాక్ష్యం చెప్పటానికి నిరాకరించిన వారికి పన్నెండు పణాలు, తప్పుడు సాక్ష్యం ఇచ్చేవారికి ఇరవై నాలుగు పణాల శిక్ష సరిపోతుందన్నాడు. ఎందుకంటే సాక్షులు సత్యాన్ని పలుకుతారని ఆయన విశ్వాసం. పైగా అధిక మొత్తాల్లో శిక్షలు విధించుకుంటూ పోతే అసలు సాక్ష్యం చెప్పటానికి ఎవరూ ముందుకు రారని ఆయన అభిప్రాయం అయి వుంటుంది. సాధారణంగా దావాను కొట్టివేయటానికి మూడు కారణాలను పేర్కొన్నాడు. అదేమంటే మొదట చెప్పినదానికి, తర్వాత చెప్పిన దానికి మధ్య వైరుధ్యము, సాక్షుల మాటలలోని లోపము, కారాగారాధికారి ఆధీనం నుండి పారిపోవుట మొదలైన సందర్భాలలో దావాను కొట్టివేయాలి.

ధర్మస్థులు నిర్ణయాలు చేసుకొనేందుకు, వివాద పరిష్కార సాధనాలుగా ఐదు పరిస్థితులను పేర్కొన్నాడు. అవి ప్రత్యక్షముగ చూసినటువంటి దోషము, స్వయంగా ఒప్పుకొన్న దోషము, స్వపర పక్షములకు ప్రశ్నలు సమాధానాల విషయంలో పొందిక, హేతువాదము, శపథము. అయితే గ్రంథంలో ఎక్కడా న్యాయవాదులు కన్పించక పోవటాన్ని బట్టి అప్పటిలో ఈ వృత్తి లేదనే చెప్పాలి.

దావా కొట్టివేసినపుడు దావా మొత్తంలో అయిదో వంతు ఫైన్ క్రింద ప్రభుత్వానికి కట్టాలి. అదే స్వయంగా ఒప్పుకునే పక్షంలో పదోవంతు దండము



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

విధింబడుతుంది. యజమానులు, సేవకులు, ఆచార్యులు, శిష్యులు, తల్లిదండ్రులు, పుత్రుల విషయాలలో ఓడిపోయిన ఉత్తమములు పదో వంతును, తక్కువవారు అయిదోవంతు ఫైన్ చెల్లించాలి.

న్యాయస్థానాల్లో నిష్పాక్షికంగా న్యాయం అమలు అయ్యేలా చూడాలి. అలా కాని పక్షంలో ధర్మస్థులు కూడా శిక్షార్హులవుతారు. ధర్మస్థులు చేసే తప్పుల గురించి వివరంగా పేర్కొనబడింది. వివాద పరిష్కారానికి న్యాయస్థానానికి వచ్చినవాణ్ని ధర్మస్థుడు బెదిరించినను, తిట్టినను, తరిమివేసినను, నోరు మూసుకునేలా చేస్తే పూర్వసాహసదండము, వాక్పారుష్యము అయితే రెండింతల దండము, ప్రశ్నించవలసిన వానిని ప్రశ్నించినపుడు, ప్రశ్నించకూడని వానిని ప్రశ్నించినపుడు, ప్రశ్నించిన తర్వాత చెప్పిన సమాధానాన్ని కాదనటం, లేదా వానికి నేర్పినపుడు, జ్ఞాపకం చేసినపుడు, సూచన చేసినపుడు మధ్యమ సాహసదండము సాక్ష్యాలు దాఖలు చేయాల్సినపుడు దాఖలు చేయవలసినదిగా అడగనప్పుడు, అవసరం లేనటువంటి సాక్ష్యాన్ని అవసరమని చెప్పినపుడు, సాక్ష్యము లేకపోయినప్పటికీ విచారణ సాగించినపుడు, ఏదో ఒక సాకు చెప్పి దావాను కొట్టివేసినా, విపరీతంగా వాయిదాలు వేసి కాలం గడుపుతూ విసుగెత్తించి న్యాయస్థానానికి (వాది, ప్రతివాదులను) రాకుండా చేసినపుడు, సక్రమంగా వుండు వాక్యాలలోని క్రమం తప్పించినపుడు, సాక్షుల సాక్ష్యం చెప్పేటప్పుడు వారికి సహాయపడటం, పూర్తయిన విచారణను తిరిగి ప్రారంభించినా ఉత్తమ సాహసదండము చెల్లించాలి. ఇదే అపరాధాలను రెండవసారి చేస్తే రెండింతల దండము చెల్లించాలి. అటువంటి ధర్మస్థుని ఉద్యోగము నుండి తీసివేయాలి. ప్రస్తుతం వున్నటువంటి జడ్జీలకు ఇటువంటి శిక్షలు విధిస్తే అసలు జడ్జిలే దొరకరేమో! ఈ వృత్తిలోకి ఎవరూ ప్రవేశించరేమో! సామాన్య నేరస్థునివలె న్యాయమూర్తులకు కూడా విధులు సక్రమంగా నిర్వర్తించనపుడు శిక్షలు విధించటం విడ్డూరంగానే వున్నా, నిష్పాక్షికమైన న్యాయాన్ని ప్రసాదించటం కోసం యిటువంటి శిక్షలు చెప్పి వుంటారు. కోర్టుకి అప్పీలు చేసుకొన్నపుడు కోర్టు క్లర్క్ నమోదు చేసుకొనే విషయాలలో తప్పుచేస్తే అతనికి శిక్ష విధించబడుతుంది. చెప్పిన విషయాలను వ్రాసుకోకపోయినా, చెప్పని దానిని వ్రాసుకొన్నా, చక్కగా చెప్పని దానిని చక్కగా చెప్పినట్లు, చక్కగ చెప్పిన దానిని చక్కగ చెప్పనట్లు వ్రాసుకొన్నా, అర్థం మారేలా వ్రాసుకొన్నా అతనికి పూర్వ సాహసదండము లేదా అపరాధాన్ని బట్టి దండము విధించబడుతుంది. న్యాయమూర్తులను వారి క్రింద వారిని ఒక కంట కనిపెడుతూ తప్పు చేసిన పక్షంలో వారి తప్పుని పట్టుకొని సమాహర్త శిక్షిస్తారు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ధర్మస్థుడైనా, ప్రదేష్ట అయినా దండనార్హుడు కాని వానికి హిరణ్య దండమును విధిస్తే దానికి రెండింతల దండము చెల్లించాలి. లేదంటే న్యాయంగా విధించాల్సిన దండమునకు వారు విధించిన దండానికి మధ్య గల వ్యత్యాసానికి ఎనిమిది రెట్లు చెల్లించాలి. అన్యాయంగా అమాయకులకు ఫైన్ వేస్తే వారు దానికి రెండింతలు చెల్లించాలి. న్యాయ విరుద్ధముగ శరీర దండము విధిస్తే ధర్మస్థుడు కూడా అదే దండాన్ని అనుభవించాలి. న్యాయమూర్తులు శిక్షలకు గురికావటాన్ని బట్టి న్యాయశాఖమీద ఎగ్జిక్యూటివ్ పెత్తనము కనిపిస్తుంది. నేటికాలంలోలా న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి లేదని అర్థమవుతుంది.

ధర్మస్థీయములోని మొదటి అధ్యాయంలో వివాద విషయాల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి వివరింపబడింది. వివాద విషయమునకు ధర్మము, వ్యవహారము, చరిత్రము, రాజశాసనం అనేవి నాలుగు పాదాలని, వీటిలో ముందు వాటికంటే వెనుకని బలవత్తరమైనవని పేర్కొనబడ్డాయి. ధర్మానికి సత్యము, వ్యవహారానికి సాక్షులు, చరిత్రమునకు పురుషుల అభిప్రాయాలు, శాసనానికి రాజాజ్ఞ ఆధారాలుగా సూచించ బడ్డాయి. పై నాలుగింటిలో రాజశాసనం అన్నిటికంటె బలవత్తరమైనదని పేర్కొన్నాడు కౌటిల్యుడు. ఎవరేమి చెప్పినప్పటికీ న్యాయసూత్రాలు ఎల్లవేళలా ఒకటేనని, వివిధ రకాలయిన ధర్మాలు అంటే దేశ ధర్మము, జాతిధర్మం, కులధర్మం మొదలయి వాటి గురించి ఆలోచించినప్పటికీ ధర్మం అనేది ఒక్కటే. ఈ ధర్మం అనేది రాజ్యానికి అనుసరించేందుకు చెప్పబడింది కాని రాజ్యంచేత చేయబడింది కాదు. అర్థశాస్త్రంలో ఈ ధర్మాన్ని 17 భాగాలుగా విభజించారు.

1. వివాహ సంయుక్తము (వివాహ ధర్మాలు, స్త్రీ ధన సంకల్పము మొదలైన విషయాలకు సంబంధించినది)
2. దాయ విభాగము (వారసత్వం మొదలయిన విషయాలకు సంబంధించినది)
3. వాస్తుకము (గృహానికి, ఆస్తులకు సంబంధించిన వివాదాలు)
4. సమయస్యానపాకర్మ (ఒడంబడికలు, ఒప్పందాలను ఉల్లంఘించుట)
5. ఋణాదానము (తీసుకొన్న అప్పుని చెల్లింపకపోవటం)
6. ఔపనిషదికము (డిపాజిట్లు మొదలయిన వాటికి సంబంధించినది)
7. దాస కర్మకర కల్పము (బానిసలు, శ్రామికులకు సంబంధించినది)
8. సంభూయ సముత్థానము (భాగస్వామ్య ఒప్పందాలు)
9. విక్రీత క్రీతానుశయము (కొనుగోలు, అమ్మకాలను రద్దు చేయటం)



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

10. దత్తస్యానపాకర్మ (ఇచ్చిన దానాలను చెల్లించకపోవటం)
11. అస్వామి విక్రయము (తనది కానటువంటి వస్తువులను అమ్మటం)
12. స్వస్వామి సంబంధము (స్వంతానికి సంబంధించినది)
13. సాహసము (బలాత్కారంగా తీసుకోవటం)
14. వాక్పారుష్యం (పరువు నష్టం కలిగించే మాటలు)
15. దండపారుష్యము (కొట్టటం)
16. ద్యూత సమాహ్వాయము (జూదం, పందెములు)
17. ప్రకీర్ణము (ఇతర విషయాలు)

దీనిని బట్టి కౌటిల్యుడు తన పూర్వీకుల కంటె సమగ్రమైన న్యాయసూత్రాలను వెల్లడించినట్లు స్పష్టమవుతుంది. ముందుగా గృహ సంబంధమైన విషయాలతో మొదలయి తర్వాత విషయాలకు క్రమబద్ధంగా వెళ్ళటాన్ని బట్టి చాలా హేతుబద్ధమైన విభజన చేశాడని అర్థమవుతుంది. అనవసరమైన వివరాల జోలికి పోకుండా అవసరమైన విషయాలను అవసరమైన మేర వివరంగా పేర్కొనటం జరిగింది.

పదిహేడింటిలో మొదటిది వివాహాలకు సంబంధించిన విషయాలు. వ్యవహారాలన్నింటిలో వివాహం ప్రధానమైనదని, వ్యవహారాలన్నీ వివాహంతో ప్రారంభమవుతాయని సాంఘిక జీవనంలో వివాహ ప్రాధాన్యతను కుటుంబ వ్యవస్థకు అతి సూక్ష్మంగా పరిశీలించాడు. ఈ విషయాలు 13 ఉప భాగాల క్రింద విభజించి ప్రతి విషయాన్ని కూలంకషంగా చర్చించాడు. స్మృతులలో పేర్కొన్నటువంటి విషయాలెన్నింటినో విపులీకరించాడు. కుటుంబం, వివాహం గురించి పేర్కొన్న తర్వాత కుమారుల గురించి, వారసత్వపు హక్కుల గురించి సమగ్రంగా పేర్కొన్నాడు. కుమారులలో వుండే వివిధ రకాల (వివిధ వర్ణాల భార్యల ద్వారా) పేర్కొని వారికి గల వారసత్వపు హక్కులను వివరించటం జరిగింది. వారసత్వపు చట్టాలు ఏ మాత్రం గందరగోళము లేకుండా అతి సూక్ష్మంగా పేర్కొనబడ్డాయి. తండ్రి ఆస్తి నుండి వృద్ధి పొందినది తప్ప స్వార్జితము భాగము చేసి పంచనవసరము లేదన్నాడు. ఆస్తిని వృద్ధి చేయటానికి బాగా కష్టించిన వాడు రెండు భాగాల హక్కుని కలిగి వుంటాడు. పుత్రులు అసలు లేని పక్షంలో అటువంటి వాని ఆస్తిని, సోదరులు, సహజీవులు, కుమార్తెలు పంచుకోవాలన్నాడు. ఎవరికీ కారణం చూపకుండా వాడి వంతు ఆస్తి ఇవ్వకుండా వుండటానికి వీల్లేదు. ఆస్తిని, అప్పులను సమానంగా పంచుకోవాలి. పతితుడు, పతితునికి పుట్టినవాడు, నపుంసకుడు, జడుడు, వున్మత్తుడు, అంధుడు, కుష్టురోగి, వీరికి ఆస్తిలో భాగము



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

లేదు. అయితే వీరికి భార్యలు. పైన చెప్పిన లోపములు లేని సంతతి వున్నట్లయితే వారికి భాగములను ఇవ్వాల్సి వుంటుంది.

తర్వాత వాస్తుకము గురించి వివరించబడింది. స్థిరాస్తి అంటే ఏమిటో వివరించటం జరిగింది. ఇల్లు, పొలము, తోట, కట్ట, చెరువు జలాధారము మొదలైనవి స్థిరాస్తిగా పేర్కొనబడ్డాయి.ఈ స్థిరాస్తులకు సంబంధించిన తగాదాలన్నీ ఇరుగుపొరుగు వారి సాక్ష్యములతో పరిష్కరించాలి. ఈ వివరణలో ఇల్లు కట్టుకోవాల్సిన తీరు, సరిహద్దు గోడలు, ఇతరుల స్థలాలను అక్రమంగా ఆక్రమించుకోవటం, ఇతరుల ఆస్తులకు భంగం కలిగించటం, జలాశయాలను ఎలా వాడుకోవటం మొదలైన విషయాలన్నీ పేర్కొనబడ్డాయి. ఈ విషయాలన్నీ ఇంతకు ముందు వారికంటే స్పష్టంగాను, వివరంగాను పేర్కొనబడింది. అంటే వీటికి సంబంధించిన విషయాలలో వివాదాలకు తావులేకుండా న్యాయస్థానాల వరకు వెళ్ళనవసరం లేనంత సూక్ష్మంగా చర్చించబడ్డాయి.

సమయస్యానపాకర్మలో సంఘంలో సభ్యుడిగా యితరుల పట్ల అనుసరించాల్సిన విషయాలు వివరించబడ్డాయి. గ్రామంలో కాని, ప్రాంతంలోకాని, సంఘంలో కాని జీవించేటప్పుడు సాంఘిక ఆచారాలకు కట్టుబాట్లకు విరుద్ధంగా ప్రవర్తించే వారికి శిక్షలు విధించబడతాయి. సమిష్టి కార్యకలాపాలలో పాల్గొననివాడు దండము చెల్లించాల్సి వుంటుంది. గ్రామ సముదాయాల కార్యకలాపాలలో పాల్గొనకపోయినా, పనిచేయుట మానివేసినా దండము చెల్లించాల్సి వుంటుంది. గ్రామాల్లో జరిగే ఉత్సవాలు మొదలయిన వాటి తరుణంలో ఇవ్వాల్సిన భక్ష్యాలు, పానీయాలు యివ్వకపోతే ఇవ్వాల్సిన వంతుకు రెండింతల దండము అదే విధంగా గ్రామంలో జరిగే ప్రదర్శనలకు తన వంతు ఇవ్వనివాడు తానుగాని, తనవారు గాని ప్రదర్శన చూడటానికి వీలులేదు. రహస్యంగా చూసినా, వినినా తాను ఇవ్వాల్సిన వంతుకు రెండింతలు యిచ్చుకోవాలి. అందరికీ మంచి కల్పించే పనులు సూచించేవాడి ఆజ్ఞలను అందరూ పాటించాలి. కాబట్టి దేశము, జాతి, కులము, సంఘము మొదలయిన వాటి విషయంలో ఒడంబడికలను అతిక్రమించిన వారందరూ శిక్షార్హులవుతారు. సంఘజీవనం ప్రశాంతంగా, కలతలు లేకుండా కొనసాగడానికి ఈ సూత్రాలెంతో ఉపయోగపడతాయనటంలో సందేహం లేదు.

ఋణాదానంలో అప్పులకు సంబంధించిన విషయాలు విపులీకరించబడ్డాయి. వివిధ పరిస్థితులలో వసూలు చేయాల్సిన వివిధ వడ్డీరేట్లు వివరించబడ్డాయి. తీసుకొన్న అప్పు తిరిగి చెల్లించినప్పుడు దానిని తీసుకొనని వారికి శిక్ష విధింపబడుతుంది. తగినటువంటి కారణం చూపి దానిని తీసుకొనని పక్షంలో అటువంటి డబ్బుని



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

వడ్డీలేకుండా మరియొకని వద్ద దాయాలి. మైనరు, వృద్ధుడు, వ్యాధితుడు, ఆపదలో వున్నవాడు, ప్రవాసమందు వున్నవాడు, దేశత్యాగం చేసినవాడు, అరాచకం వలన దేశదిమ్మరి అయినవారు మొదలయినవారు తప్పించి మిగిలినవారు చేసినటువంటి అప్పులు పది సంవత్సరాలు దాటినట్లయితే చెల్లవు. భార్య సమ్మతి లేకుండా భర్త అప్పు చేసినట్లయితే దానికామె బాధ్యత వహించనవసరం లేదు. భార్యకు వసతి కల్పించకుండా ప్రవాసం వెళ్ళిన భర్త, భార్య చేసిన అప్పులకు బాధ్యత వహించాలి. అప్పులు చెల్లించని పరిస్థితులలో రుణాలను తిరిగి రాబట్టే విధానాలు, ఈ సందర్భంలో తీసుకోవలసిన సాక్ష్యాలకు సంబంధించిన విషయాలన్నీ వివరంగా తెలియ జేయబడ్డాయి.

ఔపనిధికము అంటే ఒకరి వస్తువును ఇంకొకరి వశంలో వుంచటం. న్యాయదృష్ట్యా యిది అనేక రూపంలో వుండవచ్చు. ఉపనిధి, తాకట్టు, నిక్షేపం అనేవి వీటిలో కొన్ని రూపాలు. డిపాజిట్లు (ఉపనిధి), తాకట్టు, అప్పుగా తీసుకోవటం, ప్రతినిధులకు అమ్మకానికి వస్తువులు యివ్వటం, చేతి వృత్తుల వారికి, వస్తువుల తయారీకి ముడిసరుకులు యివ్వటం మొదలయిన విషయాలన్నీ దీనిలో చర్చించ బడ్డాయి. ప్రత్యేకంగా ఒప్పుదల వున్నప్పుడు తప్ప లాభకారియగు తాకట్టు ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకొనరాదు. దానిమీద వడ్డీని వసూలు చేయరాదు. లాభసాటి కానిది అయితే స్వాధీనం చేసుకోవచ్చు. పైగా దానిమీద వడ్డీని కూడా వసూలు చేయవచ్చు. తాకట్టును వదిలించుకోవటానికి సొంతదారుడు వచ్చినప్పుడు దానిని వదలని వానికి శిక్ష విధించబడుతుంది. అరువుగా తీసుకొన్నది, అద్దెకు తీసుకున్నది, తీసుకొనిన విధముగానే తిరిగి యిచ్చి వేయాలి. ఏజెంట్ల మూలముగా విక్రయించే వస్తువులయితే అర్హ్వములగు ప్రదేశములందు, కాలములందు ఏజెంట్లు విక్రయించి, విక్రయ మూల్యాన్ని, లాభాన్ని సొంతదారునికి యివ్వాలి. దేశాంతరాలందు, కాలాంతరాలందు అమ్మే వస్తువుల విషయములో వారు నష్టము, ఖర్చులను మినహాయించి, వెలను లాభాన్ని యిచ్చివేయాలి. నిక్షేపాల విషయంలో ఒకడు తన పరం చేసిన దానిని ఇంకొడి పరం చేసినట్లయితే అది నష్టమయినట్లు భావించాలి. ఒకడికి అప్పచెప్పిన నిక్షేపాన్ని అపహరించినప్పుడు, అంతకు ముందు అతడు చేసిన నేరాన్నిబట్టి నిక్షేపాన్ని వుంచిన వానినిబట్టి పరిష్కరించాలి. చేతిపనులవారి మోసాలను పసిగట్టేందుకు వివిధ మార్గాలను సూచించాడు.

దాసకర్మ కరకల్పములో బానిసలు, శ్రామికులకు సంబంధించిన విషయాలను పేర్కొనటం జరిగింది. సంతానాన్ని విక్రయించటానికిగాని, తాకట్లు పెట్టటానికిగాని



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

మ్లేచ్ఛులకయితే అడ్డంకులేమీలేవు. కానీ శూద్రులు, వైశ్యులు, బ్రాహ్మణులు, మైనర్లను విక్రయించటం, తాకట్టుపెట్టటం చేస్తే శిక్షార్హులవుతారు. తాకట్టులో వున్నవారు పరారి అయినను, మృతి చెందినను, ఆపదలోపడ్డా దానికయ్యే ఖర్చునంతా తాకట్టు పెట్టుకున్నవాడు భరించాలి. అనేక రకాలయిన బానిసల గురించి దీనిలో వివరించ బడింది. ఎంతెంత మూల్యాన్ని చెల్లించి వీరు స్వేచ్ఛ పొందవచ్చో కూడా వివరించ బడింది. తాకట్టులో వున్నటువంటి వారిని, బానిసలను, సక్రమంగా చూసుకోవాలి. స్త్రీలయినా, పురుషులయినా వారితో చేయించకూడని పనులను వారికి అప్పగిస్తే శిక్షార్హులవుతారు. కర్మకారులు విషయంలో వారికి యివ్వాల్సిన జీతాలు మొదలయిన విషయాలు చెప్పబడ్డాయి. ఈ సందర్భంలో యజమాని, సేవకుడు యిద్దరూ అనుసరించాల్సిన విధులను పేర్కొన్నాడు. వేతనం తీసుకొని పనిచేయని వానికి పన్నెండు పణాల దండము, పనిచేసేంతవరకు నిర్బంధంలో ఉంచబడతాడు. యజమానికి తెలియజేయకుండా సంఘం పనివారిని తొలగించటంకాని, క్రొత్తవానిని పనిలో పెట్టటంకానీ చేయటానికి వీల్లేదు. సంఘంలోని భృత్యులు, వ్యవహారమందు కలిసి పనిచేయు భాగస్వాములు ఒప్పందం ప్రకారంగాని, సమానంగాని వేతనాన్ని పంచుకోవాలి. కర్షకులు, వ్యాపారస్తులు, పంటలకు పణ్య వస్తువులకు సంబంధించిన పనుల ప్రారంభంలోను, చివరలోను వ్యాధిగ్రస్తులయినట్లయితే వారు చేసిన పనినిబట్టి వారికి యివ్వాలి. తన బదులు తన పనిని వేరొకనితో చేయించినట్లయితే భాగాన్ని పూర్తిగా యివ్వాలి. అయితే పనిని ప్రారంభించాక ఆరోగ్యంగా వుండి పనిచేయని భాగస్వామికి పన్నెండు పణాల దండము విధించబడుతుంది. పని మానివేసే స్వేచ్ఛ అతనికి వుండదు. యజ్ఞ యాగాలు మొదలైనవి నిర్వహించేవారికి కూడా వారు నిర్వహించిన కార్యాన్నిబట్టి దక్షిణలు చెల్లించబడతాయి. యజమానుడు యాగకర్మ పూర్తికాకముందే జబ్బుపడినట్లయితే, ఋత్విక్కులు ఆ యాగాన్ని పూర్తిచేసి దక్షిణలు తీసుకోవాలి. యాగము పూర్తి కాకముందు యజమానునిగాని, యజ్ఞికులను గాని వదలి వెళితే పూర్వ సాహసదండము విధించబడుతుంది.

విక్రీత క్రీతాను శయములలో క్రయ విక్రయాలు రద్దు గురించి తెలియపరచ బడింది. పణ్యాలను విక్రయించిన తర్వాత దానిని వశపరచనట్లయితే పన్నెండు పణాల దండము. విక్రయాలను రద్దు చేయటానికి వర్తకులకయితే ఒకరోజు, రైతులకయితే మూడు రోజులు, గోపాలకులకు అయితే అయిదు రోజుల గడువు యివ్వవచ్చు. వృత్తికి సంబంధించిన వస్తువుల అమ్మకము విషయంలో మిశ్రమ వర్ణాలవారికి, ఉత్తమ వర్ణాల వారికి ఏడు రోజుల గడువు యివ్వవచ్చు. చెడిపోయిన వస్తువులయితే వాటిని మరో ప్రదేశంలో అమ్మరాదని నిర్దేశిస్తూ గడువు యివ్వాలి. దానిని అతిక్రమిస్తే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ఇరవైనాలుగు పణాల దండము. వస్తువులను కొన్న తర్వాత వాటిని తీసుకొనని వానికి పన్నెండు పణాల దండము. కొన్న వాటిని రద్దు చేయటానికి, అమ్మిన వాటిని రద్దుచేయటానికి పాటించిన నియమాలనే పాటించాలి. వివాహ విషయములైతే మొదటి మూడు వర్ణాలవారు పాణిగ్రహణ సమయము వరకు, శూద్రులు పునస్సందానము వరకు రద్దు చేయవచ్చును. పెళ్ళి అయిన తర్వాత కూడా నపుంసకత్వం, పరపురుషునితో సంగమము మొదలైన సందర్భాలలో వివాహాన్ని రద్దు చేయవచ్చు. సంతానము కలిగిన తర్వాత మాత్రం ఎట్టి పరిస్థితులలో రద్దుచేయటానికి వీలులేదు. వరుడు తనలో ఉండే లోపాన్ని చెప్పకుండా పెళ్ళిచేసుకొనే పక్షములో దండముతోపాటు కన్యాశుల్కాన్ని కూడా నష్టపోవాల్సి వుంటుంది. ఇక మిగిలిన విషయాలలోనయితే దాతగాని, ప్రతి గ్రహీతగాని నష్టపోకుండా సభాసదులు దానాలను, క్రయ విక్రయాలను రద్దుచేయటానికి సమ్మతించాలి.

దత్తస్యానపాకర్మలో యిచ్చిన దానాలను చెల్లింపక పోవటం గురించి చెప్పబడింది. దానాలను వశపరచకపోయే విషయాలను ఋణాదానం నుండి తెలుసుకోవాలన్నాడు. వ్యవహారయోగ్యం కాని దానము రద్దయినట్లుగానే భావించాలి. దానాల రద్దుకి సంబంధించిన విషయాలలో ధర్మస్థులు స్వతంత్రంగా నిర్ణయాలు చేయకుండా దాత, ప్రతి గ్రహీత నష్టపడకుండా వుండేలా రద్దుపరచాలి. అస్వామి విక్రములో తనదికాని వస్తువును విక్రయించు విషయాలు పేర్కొనబడ్డాయి. పోగొట్టుకొన్న వస్తువులుగాని, దొంగిలించబడిన వస్తువులు దొరికినపుడు స్వంతదారుడు వాటిని ధర్మస్థుడు వశపరచుకోవలసిందిగా కోరాలి. అయితే ఏదయినా ప్రమాదాన్ని శంకించినప్పుడు తానే దానిని స్వాధీన పరచుకొని ధర్మస్థుని వద్దకు తీసుకొని వెళ్ళాలి. పోయిన వస్తువు దొరికినప్పుడు పోగొట్టుకొన్నవాడు అది తనదని ఋజువుచేసి దానిని తీసుకొనవచ్చు. సాక్ష్యం తీసుకొని రానట్లయితే అయిదోవంతు దండము చెల్లించాలి. పైగాఆ వస్తువు రాజుకు చెందుతుంది. శత్రుసేనలు, ఆటవికులు మొదలయినవారు దోచుకొనిన వాటిని రాజు రాబట్టి స్వంతదారులకు యిప్పించాలి. దొంగలు ఎత్తుకొని వెళ్ళిన వస్తువులను తిరిగి రాబట్టలేనప్పుడు రాజు తన ద్రవ్యమునుండి సొంతదారునికి ముదరా యివ్వాలి. ఇక అస్వామి విక్రయంలో ఒకని ఆధీనంలో వుండే వస్తువుల హక్కుల గురించి వివరించబడింది. తన ఆస్తిని యితరులు అనుభవిస్తున్నా, పది సంవత్సరాలపాటు చూస్తూ ఊరుకుంటే దానిపైన ఆస్తిహక్కు రద్దవుతుంది. ఇది బాలురు, వృద్ధులు, వ్యాధితులు, ఆపదలో చిక్కుకొన్నవారు, పోషితులు, దేశ త్యాగం చేసినవారు, అరాచకానికి గురయిన వారి విషయంలో వర్తించదు. స్థిరాస్థి అయినప్పటికీ ఇరవై సంవత్సరాలనుండి స్వాధీనంలో లేనట్లయితే హక్కు వున్నట్లు చెప్పటానికి వీలులేదు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

స్వంతదారుని సమక్షంలోనే బలప్రయోగంచేసి కాని, వస్తువులను వశపరచుకోవటాన్ని సాహసం అంటారు. అదే అతను లేనప్పుడు వశపరచుకోవటం, వశపరచుకొన్నట్లు ఒప్పుకోక పోవటం దొంగతనం అవుతుంది. రత్నాలు మొదలైన విషయాలలో సాహసమునకు వాటి అపరాధానికి అనుగుణంగా దండము విధించాలని కౌటిల్యుడు పేర్కొన్నాడు. పూలు, పండ్లు, కాయకూరలు, కందమూలాలు, చర్మాలు, వెదుళ్ళు, మట్టికుండలు మొదలైన వాటి విషయంలో దండము పన్నెండు పణాలకు తగ్గకుండా, ఇరవై నాలుగు పణాలకు మించకుండా వుంటుంది. ఇనుము, కాష్టముత్రాళ్ళు, క్షుద్ర జంతువులు, వస్త్రాలు మొదలయిన వాటి విషయంలో దండము ఇరవైనాలుగు పణాలకు తగ్గకుండా, నలభై ఎనిమిది పణాలకు మించకుండా వుండాలి. రాగి, ఉక్కు, కంచు, గాజు, దంతాలు మొదలయిన వాటితో చేయబడిన వస్తువుల విషయంలో నలభై ఎనిమిది పణాలకు తగ్గకుండా, తొంభై ఆరు పణాలకు మించకుండా వుండాలి. దీనినే పూర్వ సాహస దండము (48 పణాల నుండి 96 పణాలు) అంటారు. భారీ పశువులు, మనుష్యులు, పొలాలు, ఇండ్లు, హిరణ్యము, సువర్ణము, సన్నని వస్త్రములు మొదలయినవాటి విషయంలో దండము రెండువందల పణాలకు తగ్గకుండా, ఐదు వందల పణాలకు మించకుండా వుంటుంది. దీనినే మధ్యమ సాహసదండము (200 పణాల నుండి 500 పణాలు), స్త్రీనిగాని, పురుషునిగాని బల ప్రయోగం చేసి బంధించువానికి, బంధింపజేయు వానికి, బంధము నుండి విడిపించు వానికి, విడిపింప చేయువానికి దండము అయిదు వందల పణాలకు తగ్గకుండా వేయి పణాలకు మించకుండా వుంటుంది. దీనినే ఉత్తమ సాహస దండమంటారు (500 పణాల నుండి 1000 పణాలు). దండములన్నింటి విషయంలో నూటికి ఎనిమిది చొప్పున రూపమను పన్ను, నూటికి మించిన దండముల విషయంలో రూపముతో పాటు నూటికి అయిదు పణాల వ్యాజి చెల్లించాలి.

పరుషములైన పదాలతో పరువు నష్టాన్ని కలిగించటం వాక్పారుష్యం. ఇది కూడా అనేక రకాలుగా వుండవచ్చు. శరీరానికి సంబంధించి ఒకనిని ఏకాక్షి అని, కుంటి అని పలికిన యెడల ఈ లోపాలు నిజాలయితే దండము మూడు పణాలు. నిజం కానట్లయితే రెట్టింపు దండము. గ్రుడ్డివారిని, కుంటివారిని ఎకసెక్కంగా, సొగసైన కన్నులు కలవాడా అని పిలిస్తే పన్నెండు పణాలు దండము. కుష్టురోగులు, పిచ్చివాళ్ళు, నపుంసకులు అని సమానులను హేళన చేసినట్లయితే వారు నిజంగా అటువంటివారే అయితే వారికి పన్నెండు పణాలు, కానట్లయితే ఇరవై నాలుగు పణాలు, నిందాస్తులు అయితే ముప్పయి ఆరు పణాలు దండము. అదే అధికుల (అగ్రవర్ణాలవారు) విషయంలో అయితే దీనికి రెండింతలు, హీనుల విషయంలో అయితే సగము దండము. పరస్త్రీల విషయమైతే రెండింతలు దండము. యోగ్యతల గురించి బ్రాహ్మణ,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

క్షత్రియ, వైశ్య, శూద్ర చండాలురలో ముందు చెప్పినవారిని తర్వాత చెప్పినవారు నిందించినట్లయితే దండము మూడు పణాలలో ప్రారంభమై మూడేసి పణాల చొప్పున పెంచుతూ పోవాలి. తర్వాత చెప్పినవారు ముందు చెప్పిన వారిని నిందించినట్లయితే రెండేసి పణముల చొప్పున రెండు పణాల వరకూ తగ్గాలి. నిన్ను యిలా చేస్తానని బెదిరించి ఆ విధంగా చేయకపోయినా అలా చేసినపుడు చెల్లించాల్సిన దండములో సగం చెల్లించాలి. అలా చేయటం చేతకానివాడు కోప మద మోహం వలన బెదిరించిన వాడు పన్నెండు పణాల దండము చెల్లించాలి. తన దేశాన్ని, గ్రామాన్ని నిందిస్తే పూర్వ సాహసదండము, తన జాతిని, సంఘాన్ని నిందిస్తే మధ్యమ సాహసదండము, దైవములను, చైతన్యములను నిందిస్తే ఉత్తమ సాహసదండం చెల్లించాలి. దండ పారుష్యంలో కొడ్తానని బెదిరించడానికి విధించే శిక్షలు పేర్కొనబడ్డాయి. కొట్టినపుడు చెల్లించాల్సిన దండము పేర్కొనబడింది. నగరంలోని ఉద్యానవనములందు వుండే పుష్పాలను, ఫలాన్నిచ్చే చెట్ల కొమ్మలను కొట్టివేసే వానికి దండము ఆరు పణాలు. సన్నని కొమ్మలు కొట్టివేస్తే 12 పణాలు, లావుకొమ్మలు కొట్టివేస్తే 24 పణాలు, బోదెలకు నష్టం కలిగిస్తే పూర్వ సాహసదండము, చెట్లను పడగొట్టే వానికి మధ్యమ సాహసదండము. పుష్పాలు, ఫలాలు, నీడలను యిచ్చే పొదలు, లతల విషయంలో సగం దండము, పుణ్య స్థానములందు తపోవనాలందు, శ్మశానంలో వున్న చెట్లు నరికినా సగము దండము. అదే సరిహద్దులలోను, చైతన్యములందు వున్న వృక్షముల విషయంలో, ప్రాధాన్యం గాంచిన వృక్షాల విషయంలో, రాజవనములలోని వృక్షాల విషయంలోను రెండింతలు దండము చెల్లించాలి.

ద్యూత సమాహ్వాయములో జూదానికి సంబంధించిన విషయాలు వివరించ బడ్డాయి. జూదమనేది ప్రభుత్వ ఆధీనంలో ఒకే ప్రదేశంలో నిర్వహించబడాలని యిది నిర్దేశిస్తుంది. మనుస్మృతివలె జూదరులకు శిక్ష విధించమని, జూదాన్ని రద్దుచేయమని మాత్రం పేర్కొనలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసినచోట కాకుండా యితర ప్రాంతాలలో జూదమాడే వారికి పన్నెండు పణాల దండము విధించబడుతుంది. జూదానికి సంబంధించిన తగాదాలలో గెలిచిన వారికి పూర్వ సాహసదండము, ఓడిన వాడికి మధ్యమ సాహసదండము విధించాలని ప్రాచీన ఆచార్యులు పేర్కొంటే, కౌటిల్యుడు అది సరికాదంటాడు. జూదగాండ్రందరికీ మోసబుద్ధి వుంటుందని, శిక్ష విషయంలో విచక్షణ చూపితే న్యాయం కోసం ఎవరూ ముందుకు రారని ఆయన అభిప్రాయం.

మిగిలినటువంటి అనేక విషయాల గురించి ప్రకీర్ణకములో తెలియచేయటం జరిగింది. అరువుగా తీసుకున్న దానిని, అద్దెకు తీసుకున్న దానిని, తాకట్టు పెట్టిన



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

దానిని, స్వాధీనపరచిన దానిని, ఒప్పుకున్న పద్ధతిలో తిరిగి యిచ్చివేయనందుకు, బ్రాహ్మణుని వద్దనుండి శుల్కాన్ని బల్లకట్టురుసుము వసూలు చేసినందుకు, పొరుగింటి వారిలో పెత్తందారులను కాదని వారి తర్వాత వారిని భోజనానికి ఆహ్వానించినందుకు 12 పణాల దండము విధించబడుతుంది.

ఇతరుల వస్తువులను వారికి అందచేయమని తనకిచ్చినపుడు అందచేయక పోయినా, సోదరుని భార్యను ముట్టుకున్నా, ఇతరుల ఆధీనంలో వున్న వేశ్యను పొందినందుకు, ఇతరుల ఒప్పందము చేసుకున్న వస్తువులను కొన్నందుకు, సీలువేసిన ఇంటిని పగలగొట్టి తెరిచినందుకు, ఇంటిప్రక్కన వుండే నలభయ్ కుటుంబాల వారికి బాధ కలిగిస్తే 40 పణాల దండము. కుటుంబ నిక్షేపాన్ని తీసుకొని కూడా, తీసుకోలేదని అబద్ధమాడినప్పుడు, స్వతంత్రంగా జీవించే విధవను చెరిచినందుకు, ఆర్య స్త్రీని ముట్టుకున్న చండాలురకు, తనకు సమీపంలో ఆపదలో వున్నవారిని రక్షించటానికి పరుగెత్తనందుకు, అకారణముగా, పరుగెత్తే వానికి దేవ పితృకార్యములలో శాక్యులకు, ఆ జీవులకు, వృషలుడైన ప్రవ్రాజితులకు భోజనం పెట్టేవానికి నూరు పణాల దండము.

అధికారం లేకుండా అనుమానితుణ్ని ప్రశ్నించినందుకు, ఉద్యోగి కానప్పుడు ఉద్యోగి పనులు చేసేవానికి, దాసీకి మందిచ్చి గర్భస్రావం కావించే వానికి పూర్వసాహస దండము. వీటన్నిటిని బట్టి న్యాయసూత్రాలకు సంబంధించినంత వరకు కౌటిల్యుడు తన పూర్వీకుల కంటే ఎన్నో విషయాలను వివరంగాను, స్పష్టంగాను పేర్కొన్నట్లు అర్థమవుతుంది. ధర్మస్థీయము (పౌరన్యాయము), కంటకశోధనం (శిక్షాన్యాయం) ఈ రెండింటి మధ్యగల భేదాలను స్పష్టంచేసి న్యాయసూత్రాలకు, ఆచరణకు ఎనలేని సేవ చేశాడు. ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలించి దానికి సంబంధించిన విషయాలను వేటినీ వదలకుండా అతి సూక్ష్మంగా వివరించాడు. ఇంతకుముందు చెప్పబడిన ధర్మశాస్త్రాలలో, వీటిలోను కొన్ని అంశాలను మాత్రమే అనీ అస్పష్టంగానే పేర్కొనటం జరిగింది. వివాహం, వారసత్వం, రుణాలు, ఒప్పందాలు మొదలైన విషయాలను మాత్రం కొంతవరకు చర్చించారు. దాసకర్మ కరకల్పము, వాస్తుకం, దండ పారుష్యము మొదలైన విషయాలను మనువు అసలే పేర్కొనలేదు. బహుశా అప్పటికి ఈ విషయాలు అంత ప్రాధాన్యత సంతరించుకొని వుండకపోయినప్పటికీ వీటికి సంబంధించిన వివాదాలు లేకుండా ఉన్నాయా అనేదే సందేహం.

కౌటిల్యుడు పేర్కొన్న అనేక అంశాలు ఆధునిక న్యాయశాస్త్ర సూత్రాలకు మార్గదర్శకాలని చెప్పవచ్చు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

# ఆంతరంగిక భద్రత

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత యివ్వడం అనేది అనాదిగా ప్రతి ప్రభుత్వం యొక్క విధి. ప్రాచీన కాలంలో కూడా ప్రభుత్వ ప్రధాన విధుల్లో ఇది ముఖ్యమైనది. ఎటువంటి ప్రభుత్వంలోనైనా ప్రజలు తమ రక్షణను, ఆస్తుల భద్రతను కోరుకుంటారు. ఈ రకమైన రక్షణ, భద్రతకు దొంగలు, దారిదోపిడీగాండ్ర నుంచి ముప్పు వాటిల్లుతుంది. దీనికితోడు సంఘంలో వుండే చీడపురుగులు కూడా ప్రజా సంక్షేమానికి అడ్డుతగులుతూ వుంటారు. అవినీతికి పాల్పడే అధికారులు, మోసానికి పాల్పడే వర్తకులు మొదలయిన వారంతా సంఘవిద్రోహ శక్తులే. వీరు సంఘములో ముళ్ళపంది వంటివారు. ఇటువంటివారి గురించి నాలుగో అధికరణమైన "కంటక శోధనము"లో వివరించటం జరిగింది.

నేరాలను అణచివేసి, శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత సమాహర్తది. ఈయన తనవద్ద పనిచేసే గూఢచారుల ద్వారా దొంగల గురించి సంఘవిద్రోహ శక్తుల గురించి, అవినీతికి పాల్పడే అధికారుల గురించి తెలుసుకోవాలి. దొంగలను పట్టుకొని ప్రజలలో రాజుపట్ల విశ్వాసాన్ని ప్రకటింప చేయాల్సిన బాధ్యత ఈయనదే. నేరాలు, శిక్షలకు సంబంధించి పనిచేసే అధికారులందరూ ఈయన ఆజ్ఞలకు లోబడే తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ వుంటారు. అమాత్యుల హోదాగల ముగ్గురు ప్రదేష్టలు కంటక శోధనం చేస్తూ వుంటారు. వీరు స్థానిక, గోపముల యొక్క ప్రధాన కేంద్రంలో వుంటారు. ఐదుగాని, పదిగాని గ్రామాలకు కలిపి ముగ్గురు ప్రదేష్టలు, అదే విధంగా స్థానిక కేంద్రములో ముగ్గురు ప్రదేష్టలు వుంటారు. ప్రదేష్టలు రాజధాని నగర విషయాన్ని కనిపెట్టాల్సిన అవసరంలేదు. ఎందుకంటే నగరంలోని నేరాలు, శిక్షలు మొదలైనవన్నీ నాగరికుని ఆధీనంలోని ప్రదేష్టలకు తమ పనుల్లో సహాయ పడేందుకు గోపులు, స్థానికులనే అధికార్లు వుంటారు. వీరు రెవిన్యూ, సర్వే పనులతో పాటు పోలీసు విధులను కూడా నిర్వర్తిస్తుంటారు. తమ ఆధీనంలోని నేరాలను పరిశోధించి నేరస్తులను పట్టుకొని శిక్షించే బాధ్యత, హక్కు ప్రదేష్టల కున్నది అయితే శిక్షించాల్సిన అవసరంలేని వ్యక్తిని హిరణ్య దండానికి గురిచేసినప్పుడు దానికి రెండింతల దండాన్ని ప్రదేష్ట చెల్లించాలి. న్యాయంగా విధించాల్సిన శిక్షకు వారు విధించిన శిక్షకుగల హెచ్చు తగ్గులను ఎనిమిదిరెట్లు చెల్లించాలి. ఒక వ్యక్తి చేసిన నేరం పరిశోధనలో నిర్ధారింపబడినప్పుడు కోర్టుకి తీసుకుని వెళ్ళకుండానే ప్రదేష్టలు శిక్షలు విధించవచ్చు. అందువలన కేసు పరిశోధనకు అత్యంత ప్రాధాన్యత యివ్వబడింది. ఒకవేళ పరిశోధనలో ఏదయినా లోపం ఏర్పడి పొరపాటున నేరం చేయని వారికి శిక్షలు పడినట్లయితే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ప్రదేష్టలు కూడా శిక్షార్హులవుతారు. అందుకని నేరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ధారించటం జరుగుతుంది. ధర్మస్థుల, ప్రదేష్టల మధ్య సివిల్, క్రిమినల్ అప్పీళ్ళ విభజన అంత ఖచ్చితమైనదిగా కనిపించదు. సాహసము, దండపారుష్యం మొదలైనవి క్రిమినల్ నేరాలైన ధర్మస్థులకే నివేదించబడుతున్నాయి. కొట్టటం ద్వారా మరణం సంభవించినప్పుడు ఆ విషయాన్ని కంటకశోధనానికై ప్రదేష్టకు నివేదించాలి. ఎందుకంటే, ఏ నేరాన్నయినా క్షుణ్ణంగా పరిశీలించాల్సింది ప్రదేష్టలే. సాక్ష్యాలు పరిశీలించాలన్నా, నేరస్థులను ప్రశ్నించటం మొదలైన విషయాలన్నీ ప్రదేష్టలే చూచుకుంటారు. అంటే ఇవి కోర్టుదాకా తీసుకొని వెళ్ళబడవు.

కంటక శోధనంలో తొలి అధ్యాయం కారుక రక్షణము. దీనిలో చేతిపనుల వారైన సాలె, కుట్టుపని, కంసాలులు, చాకళ్ళు మొదలైనవారి విషయాలు పేర్కొన బడ్డాయి. ఈ అధ్యాయంలో వీరిపట్ల అనుసరించాల్సిన విషయాలు వివరించబడ్డాయి. చేతి పనుల వారికి అప్పగించబడిన పనిని చెప్పబడిన ప్రదేశమందు, నిర్దేశింపబడిన సమయంలో నిర్దేశించిన విధంగా పూర్తిచేయాలి. పనినిబట్టి దేశకాలాలు నిర్దేశింపబడతాయి. చెప్పినటువంటి కాలంలో పని పూర్తి చేయనప్పుడు జీతంలో నాలుగోవంతు తగ్గించి దానికి రెండింతల దండము విధించాలి. చెప్పినటువంటి దానికి పూర్తిగా భిన్నంగా పనిచేస్తే వేతనం మొత్తం వదులుకోవటమే కాకుండా దానికి రెండింతల దండము చెల్లించాలి. సాలెవాండ్ర గురించి చెబుతూ కొంత తగ్గినప్పుడు తగ్గుదలతో సమానంగా కూలీని తగ్గించి, దానికి రెండింతల దండము, తూకము తగ్గితే దానికి నాలుగింతలు దండము, అసలు నూలునే మారిస్తే దాని వెలకు మూడింతల దండము విధించాలన్నాడు. చాకళ్ళు కర్రపలక మీదగాని, నున్నని రాతి పలకలమీద గాని బట్టలు ఉతకాలి. అలా కాకుండా ఇంకే విధంగా ఉతికినా బట్టలకు కలిగిన నష్టాన్ని భరించడమే కాకుండా, ఆరు పణాల దండాన్ని చెల్లించాలి. మామూలుగా ఉతకడానికి వేసిన బట్టలు చాకళ్ళు కట్టుకొంటూ వుంటారు. కాని కౌటిల్యుడు ఏమంటాడంటే ముద్గరము గుర్తు గల బట్టలను తప్పించి మరే బట్టలను ధరించినా చాకళ్ళు మూడు పణాల దండము చెల్లించాలి. ఇతరుల బట్టలను అమ్మినా, అద్దెకు ఇచ్చినా, తాకట్టు పెట్టినా 12 పణాల దండము. బట్టలను మార్చివేస్తే ఖరీదుకు రెండింతల దండము చెల్లించడమే కాకుండా, అసలు బట్టలను తెచ్చి యివ్వాలి. ఏయే తరహా బట్టలను ఎంతకాలంలో ఉతికి ఇవ్వాలో కూడా వివరించబడింది. ఇచ్చినటువంటి గడువును దాటి ఉతికినట్లయితే అంటే ఆలస్యం అయినట్లయితే కూలీని వదులుకోవాలి. అదే విధంగా ఏ బట్టలకు ఎంత కూలీ చెల్లించాలో కూడా వివరించబడింది.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

బంగారం పనిచేసేవారు అధికారులకు తెలియకుండా దొంగలనుండి వెండి, బంగారం వున్నవి వున్నట్లుగా కొంటే పన్నెండు పణాల దండము. అదే ఉన్న రూపాలు కాకుండా కరిగించటం మొదలయినవి మార్చినవి కొంటే ఇరవైనాలుగు పణాలు దండము. అదే ఉన్న రూపాలు కాకుండా కరిగించటం మొదలయినవి మార్చినవి కొంటే ఇరవైనాలుగు పణాలు దండము. కృత్రిమంగా వన్నెను పెంచినా, తీసివేసినా, కల్తీ చేసినా, దండము అయిదు వందల పణాలు. వెండి, బంగారపు పనులకు యివ్వాల్సిన కూలిరేట్లు పేర్కొనబడ్డాయి. తరుగుదల విషయానికొస్తే రాగికి పదోవంతు, సీసంకాని, తగరం కాని అయితే ఇరవయ్యవ వంతు, ఇనుముకు అయిదోవంతు అని చెప్పబడింది. దొంగ నాణేలను తయారుచేసేవానికి, సంగ్రహించువానికి, ప్రచారంలో తెచ్చేవానికి దండము వేయిపణాలు. అవే కోశంలోకి చేరిస్తే చేర్చిన వాడికి మరణశిక్ష విధించబడుతుంది. సేవకులు, ఊడ్చేవాళ్ళు తమకు దొరికిన బంగారం మొదలైన వస్తువుల విషయంలో మూడోవంతు వుంచుకొని తక్కిన రెండు వంతులు రాజుకివ్వాలి. రత్నాలయితే మొత్తం రాజుకే యివ్వాలి. రత్నాన్ని దొంగిలిస్తే ఉత్తమ సాహస దండము విధించబడుతుంది.

రెండో అధ్యాయంలో వర్తకులు ప్రజలను తూనికలు, కొలతలు కల్తీలతో, అధిక ధరలతో ఎలా మోసగిస్తారో వివరించబడింది. బజారులోని వస్తువుల అమ్మకాలను సంస్థాధ్యక్షుడు పర్యవేక్షిస్తాడు. తులామానం విషయంలో మోసానికి ఆస్కారం వున్నది కనుక సంస్థాధ్యక్షుడు వాటిని పరీక్షించాలి. హెచ్చుతగ్గులకు దండము విధించబడుతుంది. హెచ్చు తులామానములతోగాని, తక్కువ వానితోగాని అమ్మే వర్తకునికి వాటికి రెండింతల దండము. లెక్కపెట్టి అమ్మే వస్తువుల విషయంలో వెలలో ఎనిమిదోవంతు వరకు, మోసం చేసేవానికి తొంభై ఆరు పణాల దండము. తక్కువ రకం వస్తువులు మేలురకాలని చెప్పి అమ్మితే ఎనిమిదిరెట్లు దండము విధించ బడుతుంది. మోసం చేసినపుడు వస్తువు విలువను బట్టి దండము హెచ్చుతూ వుంటుంది. కారువులు (చేతిపనుల వారు), శిల్పులు కలిసి పని యొక్క నాణ్యతకు లోపం కలిగించినను, లాభం అధికం చేసినా, అమ్మకాలు, కొనుగోలులకు అడ్డుపడినా వేయిపణాల దండము చెల్లించాలి. వర్తకులందరూ కలిసి మార్కెట్లోకి రావలసిన వస్తువులను రాకుండా చేసి, వాటిని అధిక ధరలకు అమ్మితే వేయి పణాల దండము.

నాలుగో అధ్యాయంలో గూఢ జీవనం చేయువారినుండి రక్షణము వివరించ బడింది. దీనిలో గూఢ పురుషుల వేషముల గురించి తెలియపరచబడింది. గూఢ పురుషులను సమాహర్త జనపదమంతా అక్కడక్కడ వుండేలా ఏర్పాటు చేసి, వారి ద్వారా గ్రామాధికారులు, అధ్యక్షుల విషయాలను తెలుసుకోవాలి. ధర్మస్థుల ప్రదేష్టలను



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ప్రలోభపెట్టి నిజాయితీని పరీక్షించే ఏర్పాటు సూచించబడింది. అన్యాయంగా డబ్బుని అర్జించేవారు, దొంగసాక్ష్యాలు చెప్పేవారు, రహస్య ప్రయోగాలు జేసేవాడు, దొంగ నాణేలను తయారుచేసేవాణ్ని, విషం తయారుచేసేవాణ్ని గూఢ పురుషులు తెలుసుకునే విధానాలు వివరించాడు. రహస్య మార్గాలననుసరించి జీవనం చేసేవారిని, యితరులు హింసించినట్లు తెలిసినప్పుడు వారిని దేశం నుండి బహిష్కరించాలి. లేదంటే వారి నేరాన్నిబట్టి శిక్షలను విధించాలి. దైవికములయిన మహా భయాలు అంటే అగ్ని, వరదలు, వ్యాధి, దుర్భిక్షము, ఎలుకలు, క్రూరమృగాలు, సర్పాలు, పిశాచాలు మొదలయిన వాటినుండి రాజు ప్రజలకు రక్షణ కల్పించాలి. ఈ సందర్భాలలో ప్రజలను ఆదుకునేందుకు ప్రదేష్టలు, గోపులు, స్థానికులు ప్రముఖపాత్ర నిర్వహించేవారు.

ఇక తర్వాత విషయాలన్నీ అసలయిన నేరాల గురించి పేర్కొనబడ్డాయి. ప్రదేష్టలు కనుగొనాల్సిన ముఖ్యమైన నేరాలేమిటంటే దారి దోపిడీలు, దొంగతనాలు, హత్యలు, దోపిడీగాండ్ర ముఠాలను పసికట్టేందుకు అనేక మార్గాలు సూచించబడ్డాయి. ఇటువంటి చర్యలలో గూఢ పురుషులు ప్రముఖ పాత్రను నిర్వహిస్తారు. సిద్ధుల వేషములో గూఢచారులు అపరాధులకు ప్రియమైన విద్యలద్వారా ప్రలోభ పెట్టాలి. ప్రలోభాల ద్వారా వలపన్ని వారిని గుర్తించటం జరుగుతుంది. అలా గుర్తించిన తర్వాత వారి గత జీవితం గురించి, వారి అనుచరుల గురించి, వారి కార్యకలాపాల గురించి వివరంగా వివరించాలి. దొంగలను, రహదారుల మీద దోపిడీచేసే వారిని, దొంగతనాలకు అలవాటు అవుతున్న వారిని గుర్తించటానికి గూఢచారులు ముందుగా వారి విశ్వాసాన్ని పొందాలి. తర్వాత వారిని పట్టుకొన్న తర్వాత సమాహర్త వారిని పౌరులకు, జానపదులకు చూపించి రాజు దొంగలను పట్టుకునే విద్యను నేర్చినవాడు, ఆయన ఆజ్ఞ మేరకు వీళ్ళను పట్టుకోవటం జరిగింది. మిగిలిన వారిని కూడా పట్టుకుంటాను. మీ బంధువులు, స్నేహితులలో పాపాలు చేసే వారుంటే మీరు మందలించి నివారించండి అని పేర్కొనాలి. దీని ద్వారా రాజుయొక్క సర్వజ్ఞత్వాన్ని చాటటమే కాకుండా రాజు అంటే దొంగల్లో భయం కలిగించటం జరుగుతుంది.

ఏ వ్యక్తినయినా అరెస్టు చేయాలన్న మూడు విధాలుగా పేర్కొనవచ్చు. 1) శంకాభిగ్రహము (అనుమానంతో పట్టుకోవటం), 2) రూపాభిగ్రహము (దొంగ వస్తువులను కలిగినప్పుడు పట్టుకోవటం), 3) కర్మాభిగ్రహము (దొంగతనంతో సంబంధం వున్నవాడిని పట్టుకోవటం), అనుమానంతో పట్టుకోవటానికి అనేక కారణాలు చూపించబడ్డాయి. కుటుంబ ఆదాయం తగ్గిపోయినవాడు, అతి తక్కువ జీతం కలవాడు, తన దేశం, జాతి, గోత్ర, పేరు, వృత్తి గురించి నిజం చెప్పనివాడు, తన వృత్తిని, పనిని దాచువాడు, మాంసము, మద్యం మొదలయిన వాటియందు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అత్యాసక్తి కలవాడు, అపరిమితంగా ఖర్చు పెట్టేవాడు, జారత్వానికి వశుడైనవాడు, ఎప్పుడూ యిల్లు వదలి ప్రయాణం చేసేవాడు, ఎక్కడ వుండేది, ఎక్కడకు వెళ్ళేది తెలియపరచనివాడు, ఎవరూలేని ప్రదేశాలలో, దొంగతనానికి వీలయిన ప్రదేశాలలో, రహస్య ప్రదేశాలలో, అడవులలోగాని, యింట్లో గాని, వేళగాని వేళలో సంచరించేవాడు, కొత్త గాయాలకు రహస్యముగ చికిత్స చేయించుకునేవాడూ, ఎప్పుడూ ఇంట్లోనే వుండేవాడు. దొంగచాటుగా నడిచేవాడు, పర స్త్రీల గురించి, పరుల ద్రవ్యం గురించి పదే పదే ప్రశ్నించేవాడు, చెడ్డ విద్యలు, వృత్తులకు సంబంధించిన పనిముట్లు కలవాడు, రాత్రివేళలో (వేళకాని వేళలో) గోడల నీడల వెంట రహస్యంగా తిరిగేవాడు, హీనమైన పని చేసేవాడు, హీన జాతివాడు, తన రూపాన్ని దాచుకునేవాడు, నాగరికుని, మహా మాత్రుని మొదలయిన వారిని చూచిన వెంటనే దాక్కునేవాడు, పరుగెత్తేవాడు, ఆవేదన పడేవాడు మొదలైనవారు ఘాతకులనియో, దొంగలనియో నిధి నిక్షేపములు అపహరించి శత్రువుల ననుసరించిగాని రహస్యముగా జీవించేవారని అనుమానించాలన్నాడు.

దొంగతనం జరిగి వస్తువులు దొరకనపుడు ఆ విషయాన్ని అటువంటి వస్తువులు అమ్ముతూ, కొనుగోలుచేస్తూ వుండేవారికి తెలియపరచాలి. దీని మూలంగా దొంగలను పట్టుకోవటానికి కొంతవరకు వీలవుతుంది. అలా కాకుండా అటువంటి వస్తువులు లభించినా, కిమ్మనకుండా వాటిని దాచివేస్తే దొంగలకు సహకరించిన నేరం క్రింద శిక్షార్హులవుతారు. దొంగిలించబడిన వస్తువులు ఎవరివద్దనైనా చేరినపుడు అవి విచారణకు వచ్చినపుడు అవి ఎలా అతని వద్దకు చేరిందీ వివరించాలి. అవి సక్రమంగా అతనికి చేరినట్లయితే అంటే కొనటం కాని, కానుకగా గాని వచ్చినట్లు రుజువు పరిస్తే అతన్ని వదిలేసి అతనికా వస్తువులు చేర్చిన వ్యక్తిని పట్టుకోవాలి. ఆ వ్యక్తి ఆ వస్తువులు తనకు లభించిన విషయాన్ని ఆధారాలతో రుజువు పరుచుకోవాలి. లేనట్లయితే అతనిని దొంగ క్రింద లెక్కకట్టి శిక్షించాలి. ఆ వస్తువును వదులుకోవటంతోపాటు దాని వెలతో సమానమైన దండము చెల్లించాలి.

ఇంట్లో దొంగతనం జరిగినపుడు పరిశోధించే అధికారి అసలు ఆ దొంగతనాన్ని ఇంట్లోవారు చేశారా ? అనే విషయాన్ని ముందుగా పరిశోధించాలి. ఇంటిలోపలివారే చేసి వుంటారనేది తెలుసుకోవటానికి అనేక ఆధారాలను సూచించాడు. మామూలు ద్వారం గుండా కాకుండా మరో ద్వారం గుండా ప్రవేశించటం, బయటకు వెళ్ళడం, తలుపులలో రంధ్రాలు చేయటం, తలుపులను ద్వారబంధం నుండి తీసివేయటం, పైగదిలోని కిటికీనిగాని, చూరునుగాని బద్దలు చేయటం, ఎక్కేటప్పుడుగాని, దిగేటప్పుడుగాని గోడ పడిపోవుట, వస్తువులను పూడ్చి పెట్టటానికిగాని, రహస్యంగా తీసుకొనివెళ్ళటానికిగాని నేలను త్రవ్వటం, వీటికి తోడుగా దొంగిలించబడిన వస్తువుల



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

వివరాలనుబట్టి, గోడల్లోని పగుళ్ళు, మట్టి, కన్నము, పనిముట్లు మొదలయినవి లోపల వదిలివేయటాన్ని బట్టి దొంగతనం ఇంటి లోపలివారిచే చేయబడినట్లు ఊహించాలి. ఇవే గుర్తులు బయట వున్నపుడు బయటవారు దొంగతనం చేసినట్లు ఊహించాలి. లోపలా బయటా వున్నప్పుడు యింట్లోనివారు, బయటవారు కలిసి చేసినట్లు ఊహించాలి. ఇంటిలోపల దొంగతనం జరిగినపుడు ఇంట్లోవారే చేశారని అనుమానం ఉన్నప్పుడు వీరిని పరీక్షించాలి. ఎవరంటే దగ్గర బంధుత్వము కలవారు, వ్యసనాలలో చిక్కుకున్నవారు, క్రూరులతో తిరిగేవారు, దొంగతనానికి ఉపయోగపడే పనిముట్లు కలిగి వున్నవారు, ఎక్కువ నిద్రపోయేవారు, శుష్కించిన లేక మారిన స్వరము, ముఖచిహ్నాలు గలవాడు, మట్టిలోను, తడిచిన ప్రదేశాలందు కనిపించిన అడుగుజాడల వంటి అడుగులు కలవాడు, ప్రవేశ నిష్క్రమణ ప్రదేశాలలో కనిపించిన వాటివంటి పువ్వులు, మధ్యము, గంధం బట్టల ముక్కలు, తైలాలు, చెమట వున్న సేవకుడు మొదలైనవారు దొంగ అనిగాని, వ్యభిచారి అనిగాని పట్టుకోదగినవాడు. దీనినిబట్టి దొంగతనం చేసే పద్ధతులు, చేసిన తర్వాత దొంగల ప్రవర్తన మొదలయిన విషయాల పట్ల క్షుణ్ణమైన అవగాహనతో ఈ విషయాలు పేర్కొన్నట్లు తెలుస్తున్నది. దొంగతనానికి అరెస్టు చేసినపుడు ప్రదేష్ట దొంగిలించబడినవాని ఇతరత్రా సాక్షుల సమక్షంలో దొంగగా అనుమానించి వానిని అతని దేశము, జాతి, గోత్రము, పేరు, వృత్తి, ఆస్తి, వాడి సహాయకులు, వుండే ప్రదేశం గురించి ప్రశ్నించాలి. అతను చెప్పిన సమాధానాలు ఇతరులు చెప్పిన సమాధానాలు పోల్చిచూడాలి. అంతకు ముందురోజు అతను ఎక్కడెక్కడ ఉన్నది తెలుసుకోవాలి. అతను తప్పు చేయలేదననేది సాక్ష్యాల ద్వారా నిర్ణయమైతే అతనిని వదలివేయాలి. లేనట్లయితే అతని దగ్గరనుండి నిజాన్ని రాబట్టేందుకు బాధించాలి. దొంగతనానికి సంబంధించిన పనిముట్లు వున్నపుడు తప్ప మిగిలిన సందర్భాలలో ప్రశ్నలు వేయటానికి అవకాశంలేని కారణాన మూడు రాత్రులు గడిచిన తర్వాత అతనిని పట్టుకోరాదు. దొంగకాని వారిని దొంగ అని చెప్పినా, దొంగను దాచిన వారికి దొంగ అని రుజువైన వారికి విధించే దండము విధించాలి. శత్రుత్వంవల్ల, ద్వేషమువల్ల దొంగ అని అభియోగం చేసినపుడు అతనిని వదలివేయాలి. నిర్దోషి అని తేలిన తర్వాత కూడా నిర్బంధములో ఉంచితే, ఉంచిన వానికి పూర్వ సాహసదండము, దొంగతనం చేశాడని అనుమానమున్నా, చేయలేదని బుకాయిస్తున్నపుడు వారిమీద కర్మప్రయోగం చేయాలి. (అంటే ఈ రోజుల్లో నేరస్థులనుండి నిజాన్ని రాబట్టటానికి హింసించడం లాంటిది.) ఈ కర్మలు సాధారణమైనవి నాలుగు. 1) కర్రలతో ఆరు దెబ్బలు, 2) కొరడాతో ఎనిమిది దెబ్బలు, 3) రెండు పర్యాయాలు మీద నుండి క్రిందికి వ్రేలాడకట్టడం, 4) నీటి గొట్టము. ఇవి కాకుండా అతి దుర్మార్గమైన నేరాలలో



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

యింకా పధ్నాలుగు రకాల కర్మలు సూచించబడ్డాయి. అవి బెత్తంతో తొమ్మిది దెబ్బలు, పన్నెండు కొరడా దెబ్బలు, రెండు తొడల చక్రబంధములు, నక్తమాలకర్రతో ఇరవై దెబ్బలు, ముప్పయిరెండు చెంపదెబ్బలు, రెండు వృశ్చిక బంధములు, తలక్రిందుగ వ్రేలాడకట్టటం, చేతులలో సూదులు గ్రుచ్చుట, గంజిని త్రాగించి, వ్రేలికణుపులను కాల్చటం, నూనెను త్రాగించి రోజంతా ఎండలో నిలబెట్టటం, ఎవరినయినా సాక్ష్యం సంపూర్ణంగా లభించినపుడు శిక్షించాలి.

చిన్న చిన్న అపరాధములు చేసినవాడు, బాలుడు, వృద్ధుడు, వ్యాధితుడు, మత్తుడు, ఉన్మత్తుడు, ఆకలిదప్పి ప్రయాణముల వలన అలసినవాడు, అతిగా భోజనం చేసినవాడు, భోజనం జీర్ణించనివాడు, దుర్బలుడు, మొదలైనవారి విషయంలో కర్మ ప్రయోగం చేయరాదు. అపరాధం చేశాడని గట్టి అనుమానము ఉన్నప్పుడే కర్మ ప్రయోగం చేయాలి. ఎటువంటి సందర్భాలలోనూ గర్భిణీస్త్రీని, ప్రసవించి నెలరోజులు కానట్టి స్త్రీని కర్మ ప్రయోగం ద్వారా హింసించరాదు. స్త్రీల విషయంలో అవసరమై నప్పుడు అర్ధ కర్మనే ప్రయోగించాలి. వేదవిదులైన బ్రాహ్మణులు, తాపసుల విషయమైతే గూఢచారుల ద్వారా పరీక్షించాలి. కాని, కర్మప్రయోగం చేయటానికి వీల్లేదు. కర్మ ప్రయోగాన్ని వరుసగా చేయడానికి వీల్లేదు. రోజు విడిచి రోజు అది రోజునకు ఒక్కసారి మాత్రమే చేయాలి. కాని నేటి వ్యవస్థలలో ఈ నియమాలన్నీ ఉల్లంఘించబడటం గమనిస్తూనే వున్నాము. అయితే ఆ కాలంలో ఇన్ని థర్డుడిగ్రీ పద్ధతులను కౌటిల్యుడు సూచించటం ఆశ్చర్యంగాను వున్నది. కాబట్టి ఈ పద్ధతులు కొద్దోగొప్పో తేడాతో అన్ని దేశాలలో, అన్ని కాలాలలో అమలులో వుండేవేమోననిపిస్తుంది.

ఏకాంగవధ నిష్క్రయములో వివిధ నేరాలకు విధించబడే శిక్షలు సూచించ బడ్డాయి. తీర్థప్రదేశాలలో దొంగతనం చేసేవారికి, ముడివిప్పి (ఆ రోజుల్లో బట్టల్లో డబ్బు దాచుకొని ముడి వేసికొనటం ఆనవాయితీ. ఇప్పటికీ పల్లెల్లో ఈ పద్ధతిని గమనిస్తాము.) డబ్బు దొంగిలించటం, చేతులు పైకెత్తి తీసుకొని పోవువారికి, మొదటిసారి నేరం చేసినపుడు నడిమి వ్రేలిని, బొటన వ్రేలిని ఖండించటం లేదా యాభై నాలుగు పణాలు దండము. అదే నేరం రెండోసారి చేస్తే అయిదువేళ్ళు ఖండించడం లేదా నూరు పణాల దండము. మూడోసారిచేస్తే కుడిచేతిని ఖండించడం లేదా నాలుగు వందల పణముల దండము. అదే నాలుగోసారి చేస్తే ప్రదేష్ట తన ఇష్టానుసారంగా శిక్షించవచ్చు. కోళ్ళు, ముంగిసలు, పిల్లులు, కుక్కలు, పందులను దొంగిలించినా, చంపినా యాభై నాలుగు పణాల దండము. (వాటి విలువ ఇరవై అయిదు పణాలలోపు అయితే). మృగవనాల నుండి, ద్రవ్యవనాల నండి, మృగాలను, ద్రవ్యాలను అపహరించే వానికి నూరు పణాల దండము. అనుమతి లేకుండా దుర్గంలో



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ప్రవేశించేవాడికి నిక్షేపాలను తీసుకుని దుర్గప్రాకారంలోని ఏదో ఒక రంధ్రం గుండా బయటపడేవానికి పాదకాండముల వధ లేదా రెండు వందల పణముల దండము. కృత్రిమ గవ్వలు, పాచికలు, హస్తలాఘవము మొదలైనవాటితో మోసం చేసేవానికి ఒక చేయిని నరకటం లేదా నాలుగువందల పణముల దండము, దొంగకు, వ్యభిచారికి సహాయం చేసేవారికి, వ్యభిచారం చేసే సమయంలో పట్టుబడిన స్త్రీకి చెవి, ముక్కును కోసివేయటం లేదా అయిదు వందలు పణముల దండము. అదే పురుషుడయితే రెట్టింపు దండము, ఉత్తమవర్ణముల వారిని, గురువులను, చేతితోను, పాదములతోను కొట్టువానికి, రాజయానమను వాహనాన్ని ఎక్కేవానికి ఒక చేతిని, పాదాన్ని వధించటం లేదా ఏడువందల పణముల దండము. చోరుని, పరదారను పొందిన వానిని తప్పించే వానికి, రాజశాసనాన్ని సక్రమంగా లిఖించనివానికి, కన్యనుగాని, దాసినిగాని హిరణ్యముతో అపహరించేవాడికి, శుద్ధముగాని మాంసాన్ని విక్రయించే వాడికి ఎడమచేతిని, రెండు పాదాలను వధించటం లేదా తొమ్మిది వందల పణముల దండము, మనుష్యుని మాంసాన్ని విక్రయించేవానికి మరణశిక్ష. దేవాలయ ఆస్తులను దొంగిలించే వానికి ఉత్తమ సాహసదండం లేదా శుద్ధ వధ.

హఠాన్మరణం సంభవించినప్పుడు అది హత్య లేక ఆత్మహత్య అని భావించినపుడు పోస్టుమార్టం చేయాల్సి వుంటుంది. అలా చనిపోయిన వాని శరీరం నిండా నూనె పూసి పరీక్షించాలి. అలా చేయటం వలన శరీరం మీద హింస లేక గాయం తాలూకు గుర్తులు బయటపడవచ్చు. మూత్ర పురీషము చిమ్మినట్లు వెలుపలికి వచ్చి ఉన్నా, కడుపు పైన చర్మము వాతంతో నిండి వున్నప్పుడు, చేతులు, కాళ్ళు ఉబ్బి వున్నప్పుడు, కండ్లు తెరవబడి వున్నప్పుడు, కంఠమందు గుర్తులున్నప్పుడు, శ్వాస ఆడకుండా నులిమి చంపినట్లు తెలుసుకోవాలి. ఈ లక్షణాలతోపాటు బాహువులు, తొడలు కుంచించుకుపోయినట్లు వున్నప్పుడు ఉరితీసి చంపినట్లు భావించాలి. కండ్లు మూతపడి నాలుక కొరికినట్లు వుండి, కడుపు పొంగి వుంటే నీటిలో మునిగి చనిపోయినట్లు గుర్తు. నెత్తురు చెల్లాచెదురై, అవయవాలు విరిగి, కదిలి వున్నప్పుడు కర్రలతోగాని, రాళ్ళతోగాని చంపినట్లు తెలుసుకోవాలి. చేతులు, కాళ్ళు, పళ్ళు, గోళ్ళు నల్లబడి, కండలు, వెంట్రుకలు, చర్మము శిథిలమై వున్నప్పుడు, నోరు నురుగుతో కప్పబడి వున్నప్పుడు, విషముతో చంపబడి వున్నట్లు తెలుసుకోవాలి. ఈ లక్షణాలతోపాటు కరచినచోట నెత్తురు గుర్తులు వుంటే పాముగాని, పురుగుగాని కాటువేయటం వల్ల చనిపోయినట్లు భావించాలి. విషముచేత చంపబడినట్లు అనుమానించినప్పుడు చివరలో అతను తిన్న భోజనంలోని మిగిలిన పదార్థాలను పక్షులకు వేసి పరీక్షించాలి. గుండె లోపల నుండి తీసిన పదార్థము నిప్పులో వేస్తే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

చిటపట ధ్వని వచ్చినా, ఇంద్రధనస్సు రంగు కనిపించినా విషం చేత చంపబడినట్లు గుర్తించాలి. శరీరం అంతా కాలిపోయి గుండె కాలనపుడు కూడా విషంచేత చంపబడినట్లు గుర్తించాలి. చనిపోయినవారిచేత తిట్లు, దెబ్బలు తిన్న సేవకుడు, ఇతరుల పట్ల ఆసక్తి కలిగిన భార్య లేదా అతని ఆస్తికి వారసులు కావచ్చుననే అవకాశం వున్న వారెవరైనా అతనికి విష ప్రయోగం చేసి వుండవచ్చు. కాబట్టి ప్రదేష్ట వీరిని పరీక్షించాలి. సాధారణంగా హత్యకు స్త్రీ, ఆస్తి, వృత్తి సంబంధమైన తగాదాలు, న్యాయస్థానములో వున్న కేసులు మొదలయినవి కారణాలుగా పేర్కొనబడ్డాయి. హత్య జరిగినప్పుడు ఎవరయినా స్వయంగా చంపారా ? లేకపోతే డబ్బుకోసం దొంగలు చంపారా ? లేకపోతే ఇంకొకని రీతి పోలిన పోలికలుచూసి పొరపాటున చంపారా ? అనే విషయాలు ఆచూకీ తీయాలి. అతను హత్య జరిగిన ప్రదేశానికి ఎలా వచ్చాడు ? ఎవరతనిని పిలిచారు ? ఎవరితో ప్రయాణం చేశాడు ? ఎవరెవరు అతనితో వున్నారు ? మొదలయిన విషయాలన్నీ తెలుసుకోవాలి. అదే ఆత్మహత్య అయినట్లయితే దానికి గల కారణాలను పరిశీలించాలి. కామక్రోధాలకు లోనైన పురుషుడుగాని, పాపిష్టి అయిన స్త్రీగాని, త్రాడుతోగాని, ఆయుధాలతోగాని, విషంతోకాని ఆత్మహత్య చేసుకొన్న ట్లయితే చండాలునితో రాచమార్గంలో శవానికి త్రాడు కట్టించి ఈడ్పించాలి. అటువంటి వారికి ఉత్తర క్రియలు చేయటానికి వీలులేదు. ఒకవేళ బంధువు లెవరైనా సాహసించి ఉత్తరక్రియలు చేసేపక్షంలో వారికి కూడా యిదే గతి పడుతుంది.

శుద్ధచిత్ర దండకల్పములో మరణశిక్షల గురించి వివరించబడింది. శుద్ధమైన మరణశిక్ష, హింసతో కూడిన మరణశిక్ష అని రెండు రకాలుగా వుంటుంది. సహజంగా ఒకణ్ని చంపినప్పుడు చిత్రవధ దండముగా విధించబడుతుంది. గొడవ అయిన తర్వాత ఏడు రోజుల లోపల చనిపోతే శుద్ధ పధ దండము, పదిహేను రోజులలో చనిపోయినట్ల యితే ఉత్తమ సాహస దండము. నెలలోపల చనిపోయినట్లయితే ఐదు వందల పణాలు దండము. ఈలోగా ఎన్నిరోజులయితే అన్ని రోజులు వైద్య ఖర్చులు భరించాలి. కొట్టి గర్భస్రావం కల్పిస్తే ఉత్తమ సాహస దండము. ఔషధమిచ్చి గర్భస్రావం కల్పిస్తే మధ్యమ సాహస దండము. బలప్రయోగం చేసి పురుషునిగాని, స్త్రీని గాని, కొట్టేవారికి, వారిపై పడే వారికి వారిని పట్టుకొని క్రింద పడేసే వారికి, చంపుతామని బెదిరించే వారిని, వారిని అటకాయించే వారిని, పొడిచే వారిని, రహదారులలో దోపిడీ చేసే వారిని రాజుయొక్క ఏనుగు గాని, గుర్రాన్ని గాని చంపే వారికి లేదా దొంగతనంగా తీసుకొని వెళ్ళువారిని శూలము నెక్కించి చంపాలి. దొంగలకు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి ఆహారం, నివాసం, పనిముట్లు, నిప్పు సలహాలు ఇవ్వటం కాని, మరేవిధమైన సహాయం చేసినా, వానికి ఉత్తమ సాహసదండము. తెలియక సహాయపడితే హెచ్చరికతో



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

వదిలి వేయడం జరుగుతుంది. శత్రువులకు ప్రోత్సాహం కల్పిస్తూ సైన్యంలో తిరుగుబాటుకి ప్రోత్సహించే వాడిచేతులు, శిరస్సు కాల్చి చంపివేయాలి. తల్లిని, తండ్రిని, పుత్రుని, సోదరుని, ఆచార్యుని, తాపసుని చంపినవాడి తలమీద చర్మం వొలిచి తలకు నిప్పు అంటించి చంపివేయాలి. వీరిని తిట్టినట్లయితే నాలుకను కోసివేయాలి. ఏదైనా అంగానికి బాధ కలిగిస్తే వారికి అదే అంగాన్ని నరికివేయాలి. నీటితో నిండిన చెరువు గట్లను తెంపే వాడిని చెరువులో ముంచివేయాలి. విషం పెట్టేవానిని నీటితో ముంచివేయాలి. భర్తనుగాని, గురువునుగాని, సంతానమునుగాని, హత్యచేసిన స్త్రీని, ఇంటికి నిప్పు అంటించిన స్త్రీని, విషమిచ్చినదానిని, తలుపులు బద్దలుచేసి ఇంటిలో ప్రవేశించు నటువంటి దాన్ని ఎద్దులచేత త్రొక్కించాలి. రాజుని తిట్టేవాడు, రాజు రహస్యాలను బయటపెట్టేవాడు, రాజంటే ద్వేషాన్ని ప్రచారం చేసేవాడు, బ్రాహ్మణుని వంట యింటిలోని వస్తువుల రుచి చూచినవాడి నాలుకను మూలమట్టంగా తీసివేయాలి. ఆయుధాలను, కవచాలను దొంగిలించిన సైనికుడు ఉత్తమ సాహసదండము. సైనికుడు కానట్లయితే మరణశిక్ష.

స్వవర్ణానికి చెందిన రజస్వల కాని కన్యను బలాత్కరించిన వానికి హస్తవధగాని, నాలుగు వందల పణాలు గాని దండము. కన్యగాని చనిపోయినట్లయితే మరణశిక్ష విధించబడుతుంది. రజస్వల అయిన కన్యను బలాత్కరిస్తే నడిమివ్రేలు, చూపుడువ్రేలు ఖండించడంగాని, రెండు వందల పణములుగాని దండము. కన్యను వేరొకరికి నిశ్చయించి తానే వివాహమాడినట్లయితే రెండు వందల పణముల దండము. కన్య ఇష్టపడనప్పుడు ఆమెను వివాహమాడరాదు. ఒక కన్యను చూపించి ఇంకో కన్యను ఇచ్చినప్పుడు స్వవర్ణకన్య అయినప్పుడు నూరు పణాలు, వేరే వర్ణానికి చెందినప్పుడు రెండు రెట్లు దండము విధించబడుతుంది, శోభనం నాటికి కన్యాత్వము కోల్పోయినట్లయితే ఆమె యాభయ్‌నాలుగు పణాల దండము చెల్లించి శుల్కమును, వివాహ ఖర్చులను వాపసు చేయాలి. కన్యాత్వాన్ని కోల్పోలేదని చెప్పిన వానిని ఋజువు చేయలేని పక్షములో రెండింతల దండము.

స్వయంగా కన్యాత్వాన్ని కోల్పోయిన స్త్రీ అయితే రాజదాసి కావాలి. గ్రామం బయట కన్యను బలాత్కరించిన వానికి, బలాత్కారము జరిగినట్లు అబద్ధం చెప్పేవాడికి దండము రెండింతలు. భర్త ప్రవాసంలో ఉన్నప్పుడు అపచారం చేసే భార్యను భర్త బంధువులుగాని, భృత్యుడుగాని అదుపులో వుంచాలి. అదుపులో వుండి భర్త రాకకు నిరీక్షించాలి. భర్త క్షమించినట్లయితే ఉభయులు విముక్తులు అవుతారు. అతను క్షమించని పక్షంలో ఆమె చెవి, ముక్కు కోసివేయాలి. జారుని వధించాలి. జారుని,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

చోరుని సమర్థిస్తే దండము అయిదు వందల పణాలు. డబ్బు ఇచ్చి అతనిని విడిపించే వానికి దీనికి ఎనిమిదిరెట్లు దండము. వ్యభిచారము జరిగినట్లు గ్రహించడానికి గల గుర్తులు పేర్కొనటం జరిగింది. శత్రుసైన్యములు గాని, ఆటవికులుగాని, అపహరించి తీసుకుపోయిన స్త్రీనిగాని, అరణ్యంలో వదిలివేయబడిన స్త్రీని, దుర్భిక్షకాలమందు వదిలివేయబడిన స్త్రీని లేదా చనిపోయినట్లు భావించి వదిలి వేయబడిన స్త్రీని రక్షించినవాడు ఒప్పందం ప్రకారం ఆమెను అనుభవించవచ్చు. అదే ఆమె అతనికంటే ఉత్తమవర్ణానికి చెందినదైనప్పుడు, లేదా ఇష్టపడనప్పుడు, లేదా సంతానవతి అయినప్పుడు తగిన పరిహారము పుచ్చుకొని ఆమెను ఇచ్చివేయవచ్చు. ఈ విధంగా "కన్యాపకర్మ"లో కామ సంబంధమైన విషయాలను వివరించటం జరిగింది. కంటక శోధనంలోని చివరి అధ్యాయంలో "అతిచార దండము"ల గురించి వివరించబడింది.

బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు మొదలైన వారిచేత త్రాగకూడనివి త్రాగింపచేసినా, తినకూడనివి తినిపింపచేస్తే వర్ణాన్నిబట్టి శిక్షలు విధించబడతాయి. పగటిపూట ఇంకొకని ఇంట్లోకి ప్రవేశిస్తే పూర్వ సాహస దండము. అదే రాత్రిపూట అయితే మధ్యమ సాహసదండము. చెట్టువిరిగి పడుతున్నప్పుడు అక్కడి వారిని హెచ్చరించని వానిని, మచ్చిక పరచబడు జంతువుకి మోకుకట్టి లాగేటప్పుడు, రాళ్ళు, కర్రలు విసిరినప్పుడు, బండితోగాని, ఏనుగుతోకాని, ఢీకొట్టుకున్నప్పుడు, ముందుగా హెచ్చరించనప్పుడు దండము విధించాలి. అశ్రద్ధ మూలంగా మనుష్యులకు, ఇతర ప్రాణులకు హింస కలిగిస్తే, కలిగించిన వ్యక్తి దండము భరించుకోవాలి. మనుష్యులే కాకుండా యింకా ప్రాణులేవైనా చనిపోతే వాటి వెలను కూడా యిచ్చుకోవాలి. దీనిని బట్టి బండి తోలటంలో జాగ్రత్తగా వుండాలని తెలుస్తుంది. బాలుడు బండి తోలుతున్నా, ఎవరూలేని బండి అయినా రాజు స్వాధీనం చేసుకోవచ్చు. తల్లి సోదరిగాని, తండ్రి సోదరిగాని, మేనమామ భార్యనుగాని, ఆచార్యుని భార్యనుగాని, కోడలినిగాని, కుమార్తెనుగాని, సోదరినిగాని కామించిన వారికి త్రిలింగచ్ఛేదము, దాని కారణంగా వధ దండముగా విధించబడుతుంది. రక్షణలేని బ్రాహ్మణస్త్రీని కూడిన క్షత్రియునికైతే ఉత్తమ సాహసదండము, వైశ్యుడైతే సర్వస్వ దండము. శూద్రుడైతే గడ్డిమంటలో దహనము దండముగా పేర్కొనబడింది. అదే రాజు భార్యను కూడిన వానికి అన్ని సందర్భాలలో పాత్రలో ఉడికించటమే దండము. వేశ్యను బలాత్కరిస్తే పన్నెండు పణాల దండము. అనేకమంది కలిసి బలాత్కరించినట్లయితే ఒక్కొక్కరు ఇరవైనాలుగు పణాల దండము చెల్లించాలి.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

నాలుగో అధికరణంలోని తొమ్మిదో అధ్యాయంలో సర్వాధికరణ రక్షణములలో రాజ్యంలో పనిచేసే వివిధ అధ్యక్షులు వారి క్రింద పనిచేసే అధికార్లు రాజ ద్రవ్యాన్ని ఎలా అపహరిస్తారు ? అప్పుడు వారికి ఎంత శిక్ష విధించాలనేది వివరించబడింది. గనుల నుండి, కర్మాగారాల నుండి సార పదార్థాలను, రత్నాలను అపహరించేటటువంటి ఉద్యోగికి శుద్ధ మరణ దండము విధించబడుతుంది. పణ్యాలను తస్కరించినప్పుడు వాటి విలువలను బట్టి దండము విధింపబడుతుంది. కోశాన్ని పగలకొట్టి వస్తువులను దొంగలిస్తే చిత్రవధ, పగటిపూట పొలం నుండి, కళ్ళము నుండి, ఇంటి నుండీ, దుకాణం నుండీ, ఒక మూషకమునకు పైన పాతిక పణము వరకు విలువగల కుప్యమును గాని, ఖాండమును గాని, పనిముట్లను గాని అపహరించు అధికారికి మూడు పణాల దండము. లేదంటే అతని శరీరం నిండా ఆవుపేడను పూసి అతని తప్పును చాటింపు వేయాలి. ముప్పాతిక పణము మూల్యము వరకు దండము. తొమ్మిది పణాలు, లేదా శరీరానికి బూడిదతో కలిసిన ఆవుపేడను పూసి తప్పుని చాటించుట లేదా కుండ-పెంకుల్ని మొలత్రాడుకి కట్టడం దండము. ఒక పణము వెల వరకు దండము పన్నెండు పణాలు. లేదంటే తల గొరిగి దేశ బహిష్కారం గావించడం అలా విలువను బట్టి శిక్షను పెంచుకుంటూ పోవటం జరుగుతుంది. ఏభయ్ పణాల వెల దానికి మించినప్పుడు మరణశిక్ష, బల ప్రయోగము చేసి పగలుకాని, సంచరించకూడని వేళలలో రాత్రిగాని పైన పేర్కొన్న వెలలో సగం విలువగల వస్తువులనపహరించినా ఇదే దండము. పగలు లేదా రాత్రి ఆయుధాలతో బలప్రయోగం చేసి పైన పేర్కొన్న వెలలో పాతిక మూల్యముగల వస్తువులను దొంగిలించినా వాటికి రెండింతల దండన విధించబడుతుంది. అధికార్లు పది పణాల విలువచేసే వస్తువులను దొంగిలించినా మరణశిక్ష విధించబడుతుంది.

బాధ్యతలు విస్మరిస్తే ధర్మస్థులైనా, ప్రదేష్టలైనా శిక్షింపబడతారు. అయితే ఈ నేరాలలో దండము, మరణశిక్ష మొదలైన శిక్షల గురించి వివరణ వున్నది. కాని నేటివలె జైలుశిక్షలు మాత్రం పేర్కొనలేదు. పెద్ద పెద్దనేరాలకు విధించబడిన శిక్షలలో కూడా దండము చెల్లించే ఏర్పాటు వుంది. ప్రభుత్వ ఖజానాకు బాగా రెవిన్యూ వస్తుందనే వుద్దేశ్యంతో ఫైన్‌లు కట్టించుకొని వుంటారు. అయితే ఈ ఫైన్లమీద తిరిగి సర్ చార్జి విధించటం మాత్రం ఏ మాత్రం సబబుగా కన్పించటం లేదు. 100 పణాల వరకు ఎనిమిది శాతం 'రూప'మనే పన్ను, ఆ పైన ప్రతి వంద పణాలకు ఐదు శాతం చొప్పున అదనపు సర్ ఛార్జి చెల్లించాల్సి వుంటుంది. వివిధ రకాల నేరాలకు సంబంధించిన ఫైన్ విధించేటప్పుడు ప్రదేష్టలు తమ విచక్షణను వుపయోగించే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

అధికారాన్ని కలిగి వున్నారు. తప్పు చేసినవాడి శీలం, నేర స్వభావం, పరిస్థితుల ప్రభావం, నేరం జరిగిన స్థలం, సమయం, నేర శిక్ష మూలంగా తలెత్తే తక్షణ, తర్వాతి అంశాలను దృష్టిలో వుంచుకొని ప్రదేష్ట ఈ నిర్ణయాలను చేస్తాడు. ఫైన్ విధించేటప్పుడు ఎటువంటి పక్షపాతాన్ని చూపకూడదు. అధికంగా ఫైన్లు వేసి కోశాన్ని నింపుకుందామంటే ప్రజల నుండి విముఖతను, ఆదరణాన్ని కోల్పోవాల్సి వుంటుంది. అలాగని తేలికగా వుంటే చులకనైపోవటంతో పాటు కోశానికి నష్టం కూడా వాటిల్లుతుంది. అందువల్ల ఎవరినీ నొప్పించకుండా చాలా జాగ్రత్తగా నిర్ణయాలు చేయాలి. నిర్దోషులను శిక్షించినట్లయితే రాజు దానికి ముప్పైరెట్ల దండాన్ని వరుణదేవుణ్ని ఉద్దేశించి నీటిలో పడవేసి దానిని తర్వాత బ్రాహ్మణులకు పంచిపెట్టాలి. ఈ విధంగా చేయటం వలన రాజుకి నిర్దోషులను శిక్షించిన పాపం అంటకుండా పోతుందని నమ్మకం.

శిక్షలు విధించపడ్డ వారందరూ జైలు శిక్షలు అనుభవించనప్పటికి జైళ్ళ గురించి వివరించటం జరిగింది. వీటిల్లో కూడా రెండు రకాలు ఉన్నట్లు పేర్కొనబడింది. ధర్మస్థీయ బంధనాగారము, మహామాత్రీయ బంధనాగారాలని యివి రెండు రకాలు. ఇవి రెండూ సన్నిధాత పర్యవేక్షణ క్రిందనే వుంటాయి. ధర్మస్థులు కేసుని విచారించి తీర్పు చెప్పేంతవరకు నేరస్థులుగా ఆరోపించిన వారిని బంధనాగారంలో వుంచేవారేమో! దీనికి తోడు ధర్మస్థులు విధించిన జరిమానాలు కట్టలేని వారిని సయితం వీటిలో బంధించేవారని తెలుస్తుంది. అటువంటి వారిని ధర్మస్థీయ బంధనాగారంలో వుంచి ప్రభుత్వపు పనులు చేయించేవారని భావించాలి. ఈ పనుల ద్వారా వారి జరిమానాలకు సంబంధించిన సొమ్ము జమయ్యేంతవరకు వారిని ఈ విధంగా నిర్బంధించి వుంచేవారేమోనని అనిపిస్తుంది. మహామాత్ర బంధనాగారంలో జరిమానాలు చెల్లించని క్రిమినల్స్‌ని వుంచేవారు. రెండు రకాల జైళ్ళలో వుండే వ్యత్యాసమేమీ లేదు. కాని రెండవ దానిలో ప్రదేష్టలు మొదలయిన అధికార్లు శిక్షించిన వ్యక్తులను వుంచేవారు. కాగా మొదటిదానిలో ధర్మస్థులచేత విచారించబడిన వ్యక్తులుండేవారు.

స్త్రీ, పురుష ఖైదీలకు వేరు వేరు వార్డులు వుండేలా జెయిళ్ళను ఏర్పాటుచేయాలి. వీటిల్లో సరయిన గాలి, వెలుతురు, పరిశుభ్రతతోపాటు అగ్ని నుండి రక్షణ ఏర్పాట్లు వుండాలి. విషసర్పాలు మొదలయిన వాటి బారి నుండి రక్షణ కోసమని పిల్లులు, ముంగిసలు కూడా వుండాలి. ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా దేవతలుండాలి. జైళ్ళలో వున్నవాళ్ళకు నిద్రకు, కూర్చోవటానికి, భోజనానికి, మలమూత్రాల విసర్జనకు అవరోధం కల్పిస్తే జైలు అధికారులకు శిక్ష విధించబడుతుంది. చారకము (లాకప్



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

లాంటిది) నుండి ఖైదీలను వదిలివేసినా లేదా పారిపోవటానికి సహకరించినా ఆ అధికారికి మధ్యమ సాహసదండము విధించబడుతుంది. అదే జైలు నుండి అయితే ఆ అధికారి వున్నదంతా కోల్పోయి మరణశిక్షను అనుభవించాల్సి వుంటుంది. లాకప్‌ను విరగగొట్టకుండా ఖైదీని తప్పించుకొనేలా చేసినా మధ్యమ సాహసదండము విధించ బడుతుంది. అదే లాకప్‌ను విరగ్గొట్టి వెళ్ళిపోయే పక్షంలో మరణశిక్ష విధించబడుతుంది. ఈనాడు ముఖ్యసంఘటనలు, ప్రముఖ దినాలు, ఉత్సవాలప్పుడు ఖైదీలకు ఎలాగయితే రాయితీలు, స్వేచ్ఛ లభిస్తుందో అదే విధంగా ఆ రోజుల్లో కూడా కొన్ని రాయితీలు కల్పించడ్డాయి. రాజు క్రొత్త ప్రదేశాలను జయించినపుడు, యువరాజు పట్టాభిషేక సమయములందు, రాజుగారికి పుత్రుడు జన్మించిన సందర్భాలలో బంధితుల నందరినీ వదలివేసేవారు. రాజునకు, రాజత్వానికి ప్రమాదం కలిగించేవారిని మట్టుపెట్టడాన్ని దాండ కార్మికము, అంటే రహస్యంగా శిక్షించటంలో తెలియచేశారు. ప్రధానాధికారులనుండి ఎదురయ్యే ప్రమాదాల నుండి బయటపడేందుకు గూఢపురుషులు సహాయపడతారు. ఎవరయినా ముఖ్యమైన అధికారులను బహిరంగంగా విచారించి శిక్షించటం సాధ్యం కానపుడు రాజు అటువంటి వారిని రహస్యంగా శిక్షించవచ్చునంటాడు కౌటిల్యుడు. వీరిని రహస్యంగా మట్టుపెట్టడంలో గూఢపురుషులు ప్రధాన పాత్రను నిర్వహించేవారు. దీనికోసం వివిధ పథకాలను సూచించటం జరిగింది. అయితే ఇటువంటి పద్ధతుల ననుసరించటంలో గల నీతిని గురించే ప్రశ్నిస్తున్నప్పటికి, రాజు యొక్క ఉనికికి ప్రమాదమేర్పడిపుడు ఇటువంటి ఘాతుకాలకు పాల్పడటంలో అసమంజసం ఏమీలేదు. ఆనాటి వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకునే కౌటిల్యుడు యీ విషయాన్ని సమర్థించి వుంటాడు.

## రక్షణ-విదేశీ వ్యవహారాలు

**ఎం**త గొప్ప సామ్రాజ్యమైనా రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా లేకుంటే పరాయివాళ్ళ పాలపడే ప్రమాదమున్నది. అందులోను అలెగ్జాండర్ దండయాత్ర విషయం ఎరిగినవాడు కనుక కౌటిల్యుడీ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని పేర్కొన్నాడు. అందుకే రాజ్యానికి వుండవలసిన ఏడు అంగాలలో దుర్గము, సైన్యం కూడా వుంటాయని, అందులోను సైన్యం కంటే దుర్గం ప్రధానమైనదని పేర్కొన్నాడు. తాను పేర్కొన్న క్రమంలో కూడా ముందుగా దుర్గాన్ని పేర్కొని తర్వాత సైన్యాన్ని పేర్కొన్నాడు. సైన్యాన్ని దేశరక్షణకు ఉపయోగించుకుంటామనటంలో ఏమాత్రం సందేహం లేదు. కాని ఖర్మచాలక సైన్యం ఓడిపోతే రాజ్యం శత్రువుల పాలవుతుంది. అందువల్ల ముందు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

దుర్గ నిర్మాణము పకడ్బందీగా రూపొందించుకుంటే కొంతమేర విజయం సాధించినట్లు అని కౌటిల్యుని భావన. ప్రకృతి సిద్ధంగా, అనుకూలంగా వున్న ప్రదేశాలను ఎంపిక చేసుకొని జనపథ సరిహద్దులలో నాలుగు దిక్కులా దుర్గాలను నిర్మించుకోవాలి. వీటిలో జలదుర్గం, పర్వత దుర్గం, ఎడారి దుర్గం, వనదుర్గము అని నాలుగు దుర్గాలను ఏర్పాటు చేసుకోవాలి. నీళ్ళ మధ్య వుండే ద్వీపం కాని, నీళ్ళచేత ఆవరించబడియున్న ఉన్నత ప్రదేశాన జలదుర్గం, గుట్టలు, గుహలు, పర్వతాలు ఉన్నచోట పర్వత దుర్గము, నీళ్ళు, పొదలూ లేనటువంటి ప్రదేశాన ఎడారి దుర్గము, నీళ్ళతో వున్న బురద ప్రదేశంలో కాని, దట్టమైన పొదలతో వున్నటువంటి ప్రాంతంలో వనదుర్గం వుండాలి. జల, పర్వత దుర్గాలు జనపద రక్షణకు, ఎడారి, వనదుర్గాలు ఆటవికులకు, ప్రమాద సమయములలో పారిపోయి తలదాచుకొనటానికి ఉపయోగపడతాయి.

దుర్గ నిర్మాణాల గురించి వివరంగా పేర్కొనబడింది. దుర్గానికి చుట్టూ అంటే వెలుపలి భాగంలో మూడు అగడ్తలు త్రవ్వించాలి. వాటి అడుగుభాగాన రాళ్ళను పరచి రెండు ప్రక్కలా రాళ్ళతో కాని, ఇటుకలతో కాని కట్టాలి. అగడ్తల అడుగుభాగం నీటితో నింపాలి. ఎప్పుడూ పద్మములు, మొసళ్ళు వుండే ఏర్పాటు చేయాలి. ప్రాకారానికి పైభాగాన ఇటుకలతో గోడ కట్టాలి. ఈ గోడమీదుగా రథాలు నడపటానికి వీలయినంత రహదారి వుండాలి. కలపలతో నిర్మాణం అసలు చేయరాదు. ఎందుకంటే కలపలో అగ్ని నిక్షిప్తమై వుంటుంది. ప్రాకారాలమీద క్రిందికి దిగటానికి వీలయేటట్లుగా గోపురాలను నిర్మించాలి. రెండేసి గోపురాల మధ్య గోపుల గృహాన్ని నిర్మించాలి. గోపురానికి, గోపుర గృహానికి మధ్య బయటకు కనబడకుండా బాణాలు వేసేవారు ఉండేందుకు వీలుండాలి. ఈ ఏర్పాటు మూలంగా యిక్కడ వుండేవారు, బయట వారిమీద బాణాలు వేయవచ్చు. కప్పివేసే ఏర్పాట్లున్నందున బయటనుండి శత్రువులు వేసే బాణాలు వీరిని బాధించవు. దుర్గానికి బయట శత్రువులు లోపలికి చొచ్చుకుని రాకుండా వుండేందుకు అనేక ఏర్పాట్లు వుండాలి. మోకాళ్ళు విరగగొట్టే సాధనాలు, బల్లేలలాగా గ్రుచ్చుకునేవి, బావులు, దాచబడిన వలలు, ఇనప ముండ్లతీగెలు, ఇనుపకమ్ములు, పెనాలు, నీటి గుంటలు మొదలయినవన్నీ పరచాలి. వీటిమీదుగా కనపడకుండా రహస్య మార్గాన్ని నిర్మించాలి. దీనితో శత్రువు దుర్గాన్ని చేరటం కష్టం అవుతుంది. అవసరమైనపుడు రహస్య మార్గం గుండా బయటపడటానికి వీలవుతుంది.

సాధారణముగా దుర్గము ఉన్నటువంటి రాజధాని నగరాన్ని రక్షించటానికి రథ గజ తురగ పదాతి దళాలతో కూడిన సైన్యం వుంటుంది. ఈ సైన్యం కూడా ఒకే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ముఖ్యుని ఆధీనంలో కాకుండా అనేకమంది ముఖ్యుల చేతులలో వుంటుంది. ఎందుకంటే ఒకరికంటె ఎక్కువమంది చేతులలో ఉండటాన పరస్పర భయం వుండి శత్రువుల కుతంత్రాలకు లోనుకాకుండా వుంటారు. సైన్యం అంతా ఒకే అధికారి చేతిక్రింద వుండాల్సిన అవసరం కూడా ఆ రోజుల్లో అంతగా కనిపించదు. అవసరమైనప్పుడు రాజే అంతిమ నిర్ణయాలు తీసుకోవటం, సైన్యాన్ని నడిపించటం చేస్తాడు. పైగా మొత్తం సైన్యం రాజు ఆధీనంలో వుండటాన సైనికాధికారుల మధ్య వుండే విభేదాల మూలంగా రాజ్యానికి నష్టం వాటిల్లకుండా చూసుకోగలుగుతాడు. కష్టాలలోపడి రాజు ఎక్కువ కాలం శత్రు సైన్యాలను ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు దుర్గంలో తనకు కావలసిన ఆహార పదార్థాలు, వస్తు సామగ్రులను నింపుకొని వుండాలి. సమాన బలం కలిగిన దుర్గాలయినప్పటికి దేనిలో వస్తు సామాగ్రి, రక్షణ సౌకర్యం ఎక్కువగా వుంటుదో అదే బలమైన దుర్గమని కౌటిల్యుని అభిప్రాయం. అవసరమైతే దుర్గం నుండి రహస్యంగా తప్పించుకునే వీలుకూడా వుండాలి.

కౌటిల్యుని పూర్వీకులు తక్కువ వర్ణాలవారి కంటే అగ్రవర్ణాల నుండి ఎంపిక చేసిన సైన్యమే ఉత్తమమైనదని చెప్పారు. కాని కౌటిల్యుడు వీరి అభిప్రాయాన్ని ఖండిస్తూ క్షత్రియులు, వైశ్యులు, శూద్ర సైన్యమైనా సరే సుశిక్షితులయినప్పుడు మంచిదేనని చెప్పాడు. నమస్కారాల ద్వారా శత్రువు బ్రాహ్మణ సైన్యాన్ని వశపరచుకోగలడని కౌటిల్యుని అభిప్రాయం. అందువల్ల శిక్షణ పొందిన క్షత్రియ, వైశ్య, శూద్ర సైన్యమైనా శ్రేయస్కరమైనదే నంటాడు. అంతేకాకుండా, శత్రుసైన్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి సైన్యం వున్నదో గమనించి దానికి ధీటైన సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి. మనదేశంలో చాలా ప్రాచీనకాలం నుండి రథగజతురగ పదాతి దళాలున్నట్లు అర్థమవుతుంది. ఈ దళాలన్నీ ఒక్కొక్క అధ్యక్షుని ఆధీనంలో వుంటుంది. ఈ అధ్యక్షులంతా తమతమ డివిజన్లలో సైన్యాన్ని రిక్రూట్ చేసుకోవటం, శిక్షణ ఇవ్వటం, పరికరాలను సమకూర్చటం మొదలైనవి చూస్తారు. పత్త్యధ్యక్షుడు, రథాధ్యక్షుడు, అశ్వాధ్యక్షుడు, హస్తధ్యక్షుడు, మొదలైనవారి కార్యకలాపాల గురించి వివరంగా పేర్కొన్నాడు.

ఇంకో పద్ధతిలో సైన్యబలాన్ని ఆరు రకాలుగా విభజించటం జరిగింది. అని మౌలబలము, భృతక బలము, శ్రేణీబలము, మిత్రబలము, అమిత్ర బలము, ఆటవిక బలము. వీటి గురించిన వర్ణన మనకంత వివరంగా లభ్యం కావటంలేదు. మౌలబలము అంటే శాశ్వత సైన్యమని చెప్పవచ్చు. వంశ పారంపర్యంగా సైన్యంలో పనిచేసే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కుటుంబాల నుండి, రాజంటే విధేయుడిగా వుండే కుటుంబాల నుండి వీరిని తీసుకుంటారు. రాజుకుండే భావాలే మౌలబలానికుంటాయని, అందువల్ల రాజు కూడా మౌలబలాన్ని గౌరవిస్తాడని తెలుస్తుంది. పైగా మౌలబలంలోని వారు స్వదేశస్థులు కనుక వారికి దేశాభిమానం కూడా మెండుగా వుంటుంది. భృతకబలం కూడా స్వదేశీయుల నుండే సమకూర్చబడుతుంది. కాకపోతే వీరు ఎల్లప్పుడూ సైన్యంలో పనిచేసేవారు కాదు. వీరిని ప్రత్యేక అవసరాలను బట్టి రిక్రూట్ చేసుకోవటం జరుగుతుంది. అవసరాన్ని బట్టి వీరిని అత్యవసరంగా రిక్రూట్ చేసుకొంటారు. పైగా విశ్వాసపాత్రులు కూడా. అయితే మౌలబలం కంటే తక్కువస్థాయివారని మాత్రం చెప్పక తప్పదు. శ్రేణి బలం కూడా ఇటువంటిదే. శాంతి సమయాలలో వీరు తమ వృత్తులను కొనసాగించుకుంటూ వుంటారు. అవసరమైనప్పుడు ఆయుధాలను చేపడతారు. వీరు కూడా జనపదులే కనుక రాజువలే స్వదేశాభిమానం కలవారని చెప్పవచ్చు. యుద్ధ సమయాలందు శ్రేణి సంఘాలవారు తమ సైన్యాన్ని రాజుకి సహాయంగా పంపుతారు. మంత్రులు పంపిన సైన్యాన్ని మిత్రబలం అంటారు. ఏదైనా దండయాత్ర సందర్భంలోకాని, రక్షణకు అవసరమైనప్పుడు కాని ఇవి రాజుకి సహాయపడతాయి. ఇక అమిత్రబలం అంటే రాజు ఏదైనా ప్రాంతాన్ని జయించినప్పుడు ఆ శత్రువు పంపిన సైన్యం అన్నమాట. శత్రువు పంపినవి కాని, శత్రువు నుండి కొన్నవికాని, అద్దెకు తీసుకున్నవి కాని అమిత్రబలం క్రింద వస్తాయి. కాబట్టి వీటిని సరయిన వ్యక్తుల పర్యవేక్షణలో అతి జాగ్రత్తగా వుపయోగించాలి.

ఇక పుళింధులు, శబరులు, మొదలైన ఆటవిక జాతులలో వున్నది ఆటవిక బలము. వీటికి వారి నాయకులే నాయకత్వం వహిస్తారు. ఆటవిక బలానికి, అమిత్ర బలానికి సాధారణ జీతాలు చెల్లించేవారు కాదు. దోపిడి చేయటమనేది ఈ రెండు బలాల ఉద్దేశము కనుక వారి దోపిడీ సొమ్ముతోనే జీవించాలని ఉద్దేశం కాబోలు! దోపిడీలు లభించినట్లయితే వీరు చాలా ప్రమాదకరమయిన వ్యక్తులుగా మారే ప్రమాదముంది. భూమి మీద వుండి యుద్ధం చేసేవారిని నీళ్ళలో వుండి యుద్ధంచేసి వారినుండి విడదీసి పేర్కొనబడినప్పటికీ నౌకాబలం, యుద్ధానికి నావలు వుపయోగించటం మొదలైనవి వున్న దాఖలాలు కనిపించవు. గ్రంథంలో పేర్కొన్న నావాధ్యక్షుడు నదులమీద ప్రయాణాలను అదుపు చేయటం, రేవులను, రేవు పట్టణాల వద్ద పడవలను అదుపు చేయటం, శుల్కాన్ని వసూలు చేసుకోవటం, ప్రభుత్వ పడవలను అద్దెకివ్వటం మొదలైన కార్యకలపాలను నిర్వహించేవాడు కాని, సైనికపరమైన విధులేమీ నిర్వర్తించేవాడు కాడు. అయితే శత్రు రాజ్యాల నుండి అక్రమంగా రేవులలో జొరబడే



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

నావలను, నావలకు నష్టం కలిగించే శత్రు నావలను నాశనం చేసే బాధ్యత తనే వహించాలి.

సైన్యంలో అధికారుల హోదా గురించి పరిశీలిద్దాం. పది అంగాలకు (యూనిట్లకు) కలిపి ఒక పతికుడు, పది పతికులకు ఒక సేనాపతి, పదిమంది సేనాపతులకు ఒక నాయకుడుంటాడు. అయితే మనం ముందు తెలిసికొన్నట్లుగా సేనాపతి అంటే మంత్రి, పురోహితుల స్థాయి కలిగినవాడు. యువరాజుతో సమానమైనవాడు. మరి అటువంటి సేనాపతి మీద నాయకుడుండటం అనేది విడ్డూరంగానే కన్పిస్తున్నది. అయితే ఈ నాయకుడు చేసే పనులు సైన్యం యొక్క క్యాంపు ఏర్పాటు (స్కంధావారం) అని చెప్పబడింది. స్కంధావార ప్రయాణంలో ముందు నాయకుడు, వెనుక సేనాపతీ నడవాలని పేర్కొన్నాడు. బహుశా ఇక్కడ పేర్కొన్న సేనాపతి కాకుండా వేరే వ్యక్తి ఎవరైనా అయివుండాలి. సైనికులు ఎల్లప్పుడూ అప్రమత్తులై వుండేందుకుగాను శలవు రోజుల్లో తప్పించి మిగతా రోజుల్లో కవాతు చేయాల్సి వుంటుంది. అన్ని యూనిట్ల కవాతులను పరిశీలిస్తూ తరచుగా రాజుగారి నైపుణ్యాన్ని పరీక్షిస్తూ వుండాలి. సైనికులు రాజుపట్ల విధేయులుగా వున్నారా ? లేదా అనేది ముఖ్యమైన విషయం. అందుకోసం గూఢచారులు, వేశ్యలు, కారువులు (చేతిపనివారు), కుశీలవులు (పాటలు పాడేవారు) మొదలైనవారు వారిని ఎల్లప్పుడూ కనిపెట్టుకొని పరీక్షిస్తూ వుండాలి. సీనియర్ సైనికాధికారులు కూడా ఎప్పుడూ వారిని ఒక కంటి కనిపెడుతూ వుండాలి.

ఆయుధాల విషయంలో స్వయంపోషకులుగా వుండాలని, నేటివలె ఇతర దేశాలమీద ఆధారపడకూడదని వారి అభిప్రాయం. ఆయుధాగారాధ్యక్షుడు ఆయుధాలు తయారుచేసే పనులన్నీ చూసుకొంటాడు. నైపుణ్యంతో ఆయుధాలు చేసే వారెవరో తెలుసుకొని వారికి జీతనిర్ణయం చేసి పని అప్పగిస్తాడు. ఆయుధాలను జాగ్రత్తగా దాచిపెట్టటం అతని విధి. ఎండా, గాలి తగలకుండా వాటిని ఒక చోటు నుండి మరొక చోటుకి మారుస్తూ వుండాలి. ఆయుధాల జాతిని, రూపాన్ని, లక్షణాలను, ప్రమాణాన్ని, ఉత్పత్తి స్థానాన్ని, వెలను, దాచిన ప్రదేశం మొదలయిన వివరాలన్నీ క్షుణ్ణంగా ఎరిగి వుండాలి. అన్ని రకాల ఆయుధాల రికార్డు భద్రపరచాలి. చెడిపోయినవి, నష్టమైనవి వాటి వివరాలను వ్రాసి వుంచాలి. నష్టం జరిగినప్పుడు రెండింతలు పరిహారాన్నివ్వాలి. ఆయుధాగారంలోకి చేరే శస్త్రాలు, కవచాలు, ఆయుధాలు మొదలైన వాటన్నింటికి రాజముద్రలు వేయాలి. ముద్రలు లేనివి ఆయుధాగారంలో చేర్చగూడదు. ముద్రలు వేయబడిన ఆయుధాలతో అనుమతి పత్రాలు వున్నవారు మాత్రమే అనుమతించ బడతారు. ఆజ్ఞాపత్రాలు లేకుండా ఎవరూ ఆయుధాలతో నడవకూడదు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

యుద్ధం చేయటానికి (సాంగ్రామికం) దుర్గ రక్షణకు శత్రువుల దుర్గాలను పగలగొట్టటానికి ఆయుధాలను వుపయోగించేవారు. ఈ రకమైన యుద్ధ పరికరాలు నాలుగు రకాలుగా పేర్కొన్నారు. యంత్ర, ఆయుధాలు, ఆవరణములు, ఉపకరణాలని నాలుగు. యంత్రాలలో స్థిర యంత్రాలు, చర యంత్రాలు అంటూ వివరించబడ్డాయి. వివిధ రూపాలైన కార్యకలాపాలకు వుపయోగించే వివిధ రకాల యంత్రాల వర్ణన యివ్వబడింది. యంత్రాలతోపాటు ఆయుధాలు, ఉపకరణాలు, ఇంద్రజాలం మొదలయిన వాటి గురించి ఆయుధాగారాధ్యక్షుడు అనే ప్రకరణములో వివరించబడ్డాయి.

యుద్ధకాలంలో మానసికమైన కారణాలు బాగా పనిచేస్తాయని కౌటిల్యుని అభిప్రాయం. అందువల్ల సైన్యాన్ని ఉత్సాహపరచి ప్రోత్సహించాల్సిన విషయం గురించి నొక్కి చెప్పాడు. యుద్ధ ప్రారంభానికి ముందు రాజు దైవపరమైన పూజలు, ప్రార్ధనలు ముగించుకుని సైనికులందరినీ సమావేశపరచి యుద్ధం జరగబోయే ప్రదేశము, సమయం ప్రకటించాలి. తర్వాత తాను కూడా వారివలె వేతనాన్ని పుచ్చుకొని పనిచేసే వాణ్ణేనని, ఈ రాజ్యమనేది మీ అందరితో కలసి అనుభవించదగినది. అందువలన మీరు నా ప్రార్థనను మన్నించి శత్రువును దెబ్బతీయాలి అని ప్రకటించాలి. మంత్రి, పురోహితులు వ్యూమ సంపదను ప్రశంసిస్తూ సైనికుల నుత్సాహపరచాలి. జ్యోతిష్కులు ప్రభువుయొక్క సర్వజ్ఞతను, దైవ సంపదను కీర్తించి తమ సైనికులను ఉత్సాహపరచాలి. గూఢచారులు, యుద్ధానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలి. శతృపక్షాలను భయపెట్టాలి. ధర్మయుద్ధంలో ప్రాణత్యాగం చేసేవారు స్వర్గాన్ని పొందుతారని, రాజు కోసం, దేశం కోసం పోరాడనివారు నరకానికి పోతారని ప్రకటించాలి. తర్వాత సేనాపి-శత్రురాజుని, అతని అధికారులను చంపిన వారికిచ్చే బహుమానాలను ప్రకటించాలి. యుద్ధములో గాయపడిన వారికి చికిత్స చేసేందుకు వైద్యులు సిద్ధంగా వుండాలి. పురుషులకు ఉత్సాహం కలిగిస్తూ, అన్న పానీయాలతో స్త్రీలు వెనుక భాగంలో వుండాలి. దక్షిణ ముఖం కాకుండా తగినటువంటి ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని, సూర్యుడు వెనుక వైపు వుండేలా, గాలి అనుకూలంగా వుండేలా సైన్యవ్యూహాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

ఏ దేశరక్షణ అయినా ఆ దేశం అనుసరించే వైదేశిక నీతిమీద ఆధారపడి వుంటుంది. ప్రాచీనకాలపు ఆచార్యులందరూ వీలయినంతవరకు యుద్ధాలను నివారించాలని, శాంతినే కోరుకోవాలని రాజులకు సలహా లిచ్చారు. అయితే యుద్ధాన్ని పూర్తిగా నివారించలేమని వారికి తెలుసు. అందుకే వివిధ రాజ్యాల మధ్య సమతౌల్యం



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పాటించటానికి ప్రయత్నించారు. కౌటిల్యుడు సూచించిన అంతర్జాతీయ సంబంధాలను మూడు వర్గాలుగా విభజించవచ్చు. దీనిలో మొదటిది మండల సిద్ధాంతం. రెండోది షాడ్గుణ్యం. మూడోది రాజనీతి పద్ధతులు.

ప్రాచీనుల రచనల్లో చాలా వాటిలో మండల సిద్ధాంతము చెప్పబడింది. కాని ఈ సిద్ధాంతాన్ని శాస్త్రీయం చేసి సవివరంగా తెలియచేసిన ఘనత కౌటిల్యునికి చెందుతుంది. ఈ రాజమండల సిద్ధాంతం వివరించేటప్పుడు ఆత్మగుణ సంపన్నుడు, ప్రకృతి గుణసంపన్నుడైన రాజు నయము నధిష్టించి విజిగీషువని చెప్పపడ్డాడు. విజిగీషువు నలువైపులా వుండి పొరుగు రాజ్యాన్ని పాలించేవాడు అరి (శత్రువు). అదే విధంగా దాని తర్వాత రాజ్యాన్ని పాలించేవాడు మిత్రుడు. అతనికి ఆవల ఎదుటి భాగాన వారి వారి రాష్ట్రాల సమీపాన్నిబట్టి మిత్రుడు, అరిమిత్రుడు, మిత్రమిత్రుడు, అరిమిత్ర మిత్రుడు వుంటారు. వెనుకభాగంలో పార్ష్ణిగ్రాహుడు ఆక్రందుడు, పార్ష్ణిగ్రాహాసారుడు, ఆక్రందాసారుడు వుంటారు. పార్ష్ణిగ్రాహుడు అంటే వెనుకనుండి మీద పడేవాడు. విజిగీషు ఆపదలో వుండి సహాయం కోరినపుడు సమాయపడేవాడు. ఆక్రందుడు, పార్ష్ణిగ్రాహాసారుడు అంటే పరుగెత్తేవాని సహాయార్ధం వచ్చేవాడు, వీడు శత్రువు. మళ్ళీ వీడి ప్రక్కనే ఆక్రందాసారుడు వుంటాడు (మిత్రుడు).

ఇక మధ్యముడు అంటే అరి విజిగీషుల రాజ్యాలకు పొరుగున వుండి వారిద్దరు కలిసినా, వేరుపడినా వారికి సహాయపడే సామర్థ్యం కలవాడు. వారు వేరుపడినపుడు వారిని అణిచే సామర్థ్యం కలవాడు. అరి విజిగీషు మధ్యములకు దూరంగా వుండి వారి ముగ్గురికంటె బలవంతుడై వారు ముగ్గురు కలుసుకొన్నపుడుగాని, వేరు పడినపుడు గాని వారికి సహాయం చేసే సామర్థ్యము కలవాడు లేదా వారు వేరు చేయబడినప్పుడు అణచే సామర్థ్యం కలవాడు ఉదాసీనుడు. మండలములో మధ్యముడు. ఉదాసీనుడు, బలవంతులైన రాజులు కాని మధ్యముడి కంటె ఉదాసీనుడు తప్పించి మిగిలిన వారంతా యించుమించుగా ఒకే రకమయిన శక్తిమంతులు అని చెప్పవచ్చు.

రాజమండలంలో విజిగీషుని స్థానాన్ని క్రింది పట్టికలో గమనించండి.

అరి-మిత్ర-అరి మిత్ర-విజిగీషువు-పార్ష్ణిగ్రాహుడు-మిత్ర-మిత్ర మిత్ర.

మిత్ర.

ఆక్రందుడు - పార్ష్ణిగ్రాహాసారుడు - ఆక్రందా సారుడు - మధ్యముడు ఉదాసీనుడు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కాబట్టి ప్రకృతులు (రాజమండలములోని అంగాలు) 12 అని పేర్కొనవచ్చు. ప్రకృతులలో రాజులు పన్నెండుమంది ద్రవ్య ప్రకృతులు అరవై కలుపుకుని మొత్తం డెబ్బై రెండు. రాజమండలం పరస్పర ద్వేషంతో కూడిన రెండు గ్రూపులుండేవని, ఒక దానిని ఆక్రమించటానికి మరొకటి ప్రయత్నించేదని తెలుస్తుంది. అయితే చిన్న రాజ్యాలకు సంబంధించిన విషయాలుగా యివి కనబడినప్పటికీ విజిగీషు అల్పవిస్తీర్ణాన్ని పాలించేవాడయినప్పటికీ ప్రకృతి సంపదలతో కూడి రాజనీతి విధుడై భూమినంతా జయించగలదని పేర్కొనబడింది.

విజయం ద్వారానే విశ్వాన్ని జయించవచ్చుని, దాని ద్వారానే ప్రపంచ సారభౌమత్వాన్ని విజిగీషు పొందవచ్చని కౌటిల్యుని అభిప్రాయం. రాజ్యం ఎంత చిన్నది అయినప్పటికీ తెలివైన రాజు రాజనీతిలోని మెళుకువలన్నీ ప్రయోగించి భూమినంతా జయించి సార్వభౌమత్వాన్ని పొందవచ్చు. విజిగీషుకుండే క్రమశిక్షణ అన్నింటికంటె ముఖ్యమైనదని, వారి ద్వారానే తన కార్యక్రమాలను విజయవంతం చేసుకోగలుగుతాడు. తన తెలివితేటలతో, రాజనీతితో, శక్తియుక్తులతో, శాంతి, స్నేహ సంబంధాలతో తక్కిన రాజ్యాలను తన అదుపులో పెట్టుకోగలుగుతాడు. తను సాధించదలచుకున్న దానిని విజయవంతంగా పూర్తి చేసుకునే సామర్థ్యముంటుంది. తన వార్తాహరుల ద్వారా, గూఢచారుల ద్వారా, ఇరుగు పొరుగు రాజ్యాలకు సంబంధించిన సమాచారాలను రాబట్టాలి. తన సలహాదారులను రహస్య విషయాలకు దూరంగా వుంచాలి. ఎందుకంటే తన ప్రయత్నాలు యింకొకరికి చేరునపుడు బట్టబయలయి శత్రువులకు చేరే ప్రమాదమున్నది. శత్రువుని తన వద్దకు చేరుకునేలా చేయాలి. సహాయపడేవారిని సన్యాసిస్తూ గౌరవించాలి. విజిగీషువు భూగోళాన్ని జయించటానికి నాలుగు మార్గాలు పేర్కొన్నాడు. ముందుగా శత్రురాజ్యాన్ని వశపరచుకోవాలి. శత్రుభూమిని వశపరచుకొన్న తర్వాత మధ్యముని వశపరచుకోవాలి. భూగోళాన్ని జయించుటకు ఇది మొదటి మార్గం. మధ్యముడు, ఉదాసీనుడు లేనప్పుడు గుణాతిశయముచే మొదట శత్రు ప్రకృతులను, తర్వాత మిగిలిన ప్రకృతులను వశపరచుకోవాలి. దీనిని రెండో మార్గం అంటారు. మండలము లేనపుడు ఉభయ పార్శ్వాల నుండి మిత్రుని శత్రువు ద్వారా, శత్రువుని మిత్రుని ద్వారా ఓడించి జయించాలి. యిది మూడో మార్గం. మొదట బలహీనుణ్ని గాని, సామంతులలో ఒకణ్నిగాని ఓడించాలి. దానితో రెండింతల బలము గలవాడయి రెండో సామంతుని అటు తర్వాత మూడింతల బలముతో మూడవ సామంతుని జయించాలి. ఇది నాలుగో మార్గము. దుర్గాన్ని స్వాధీనం చేసుకోవటాన్ని దుర్గ లంభోపాయము అనే అధికరణములో వివరించబడింది. దుర్గాన్ని



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

స్వాధీన పరచుకోవటానికి అయిదే మార్గాలు పేర్కొన్నాడు. అందులో మొదటిది ఉపజాపము. అంటే రాజద్రోహాన్ని ప్రోత్సహించటం, శత్రుదుర్గాలను వశపరచుకోవా లనుకున్న విజిగీషువు తన సర్వజ్ఞత్వాన్ని తనకు వున్న దైవ సంపత్తిని ప్రచారం చేయించి స్వపక్షంలో ఉత్సాహాన్ని, పరాయి పక్షంలో భయాన్ని పుట్టించాలి. తన సర్వజ్ఞతను దైవసంపత్తిని ప్రదర్శించటానికి అనేక మార్గాలు సూచించబడ్డాయి. గూఢచారులు శత్రురాజ్యంలో ప్రవేశించి అక్కడ వుండే ముఖ్యులను, పౌరులను, జానపదులను వారి రాజునుండి విడదీసి అతని మీద కోపం కలిగించేలా చేయాలి. దీనికోసం అనేక ఉపాయాలు పేర్కొనబడ్డాయి. ఏదో రకంగా కుట్రలు చేసి పరాయి పక్షంలో విషబీజాలు నాటటం ఈ ఉపజాపం యొక్క లక్ష్యం.

రెండోది యోగ వామనము. దుర్గంలో వుండే రాజు శత్రురాజును బయటకు రప్పించటానికి ఉపయోగించే ఉపాయాలన్నీ దీనిలో వివరించబడ్డాయి. యివన్నీ మోసంతో కూడినవే. మూడోది అపసర్పము. అంటే గూఢ పురుషుల వినియోగం. దీనిలో శత్రురాజులను మోసం చేయటానికి ఉపయోగపడే గూఢచారుల వివరణ ఇవ్వబడింది. నాలుగోది దుర్గాన్ని ముట్టడించటం, తనకు అన్ని రకాలుగా అనుకూలంగా వున్నదనుకొన్నపుడు మాత్రమే విజిగీషువు దుర్గాన్ని ముట్టడించాలి. దానికి ముందే శత్రువుని బలహీనపరచాలి. తాను జయించదలచిన శత్రురాజ్యంలోని ప్రజలకు నష్టం కలిగించకూడదంటాడు కౌటిల్యుడు. తర్వాతది అసమర్ధము. అంటే నాలుగువైపుల నుండి దుర్గాన్ని ఒకే పర్యాయం దండెత్తడం. శత్రువు అన్ని రకాలుగా అనుకూల పరిస్థితులలో ఉన్నాడని తెలిసినపుడు దుర్గాన్ని ముట్టడించాలి. శత్రువులకు వెళ్ళే సప్లయిలు అందకుండా చేయటం, అతని యొక్క పంటలను నాశనం చేయటం, గిడ్డంగులను దోచుకోవడం, ప్రజలను తరిమివేయటం, కోశాన్ని స్వాధీనం చేసుకోవటం మొదలైనవి శత్రువుని నష్టపరచడానికి, శత్రువుని జయించటానికి చూపబడిన మార్గాలు.

శక్తి, సంతోషం అనేవి పరస్పరం ఒకదానిమీద ఒకటి ఆధారపడినట్టివి. ఈ రెండు కలిగినటువంటి రాజు మిగిలిన వారికంటే శక్తివంతుడని చెప్పవచ్చు. కాబట్టి ప్రతిరోజు తన శక్తిని పెంచుకొని సంతోషాన్ని అధికం చేసుకోవాలి. దీనిలో శక్తి అనేది మూడు విధాలుగా వుంటుంది. 1) జ్ఞాన సాధనం వల్ల కలిగే మంత్రశక్తి, 2) కోశదండముల సాధనాన కలిగే ప్రభుశక్తి, 3) విక్రమ సాధనాన కలుగు బలము ఉత్సాహశక్తి. తన గురువులు చెప్పిన దానికి భిన్నంగా శక్తికి అత్యధిక ప్రాధాన్యత నిస్తాడు కౌటిల్యుడు. ప్రతిభావంతుడైన రాజు తన ప్రభుశక్తితో ఉత్సాహ మందు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

తనకంటే అధికుడయిన వానిని ఆహ్వానించుట వలన, ప్రవీర పురుషులను క్రయమిచ్చిగాని, జీతమిచ్చిగాని సమకూర్చుకొని ఉత్సాహవంతుడయిన రాజును ఓడించగలడు శక్తివంతులైనవారు ఉత్సాహవంతులను వశపరచుకొని, డబ్బు ఇచ్చికొని ప్రతిభావంతులు తుదకు స్త్రీలు, బాలురు, కుంటివారు, గ్రుడ్డివారు కూడా ప్రపంచాన్ని అంతా జయించారని కౌటిల్యుడు పేర్కొన్నాడు. శక్తి ఎలాగ మూడు విధాలో, సిద్ధి కూడా మూడు విధాలు. 1) మంత్రశక్తిచే సాధించదగినది. మంత్రసిద్ధి. 2) ప్రభుశక్తిచే సాధించే ప్రభుసిద్ధి. 3) ఉత్సాహ శక్తిచే సాధించే ఉత్సాహసిద్ధి. ఈ శక్తులను అధికంగా కలిగినవాడు అధికుడు (శత్రువు కంటే), తక్కువ వున్నవాడు హీనుడు అవుతున్నాడు. సమానంగా వున్నవాడు సముడవుతున్నాడు. కాబట్టి రాజనేవాడు తన శక్తిని, సుఖాన్ని పెంచుకోవటానికి ఎల్లవేళలా ప్రయత్నించాలి.

ఏడో అధికరణంలో ప్రకృతి మండలానికి మూలమైన షాడ్గుణ్యం గురించి వివరించబడింది. సంధి, విగ్రహము, ఆసనము, యానము, సంశ్రయము, ద్వైదీభావము అనేవి షాడ్గుణ్యానికి గల ఆరు అంగాలు. సంధి అంటే షరతులతో ఒప్పందం చేసుకోవటం. విగ్రహమంటే విరోధము. ఆసనము అంటే ఉపేక్షణము. యాన మంటే శక్తులను వృద్ధి చేసుకోవటం, సంశ్రయ మంటే యింకొకరికి వశమవటం. ద్వైదీభావమంటే ఒకడితో సంధి, ఇంకొకడితో యుద్ధము. ఇవి ఆరు వేదేశిక నీతికిగల ఆరు అంగాలుగా చెప్పబడ్డాయి. శత్రువుకంటే బలహీనుడైనప్పుడు సంధి చేసుకోవాలి. శత్రువుకంటే శక్తివంతుడైనప్పుడు విరోధం వహించాలి. శత్రువుకు నామీద పడే శక్తిలేదు, నాకు శత్రువు మీదపడే శక్తిలేదనుకున్నప్పుడు ఆసనము, గుణాతిశయం కలిగినపుడు యానము. శక్తిహీనుడైనప్పుడు ఆశ్రయము. పని సహాయ సాధ్యమైనపుడు ద్వైదీభావాన్ని వహించాలని, ఏ సందర్భంలో, ఏ గుణాన్ని ఆశ్రయించాలనేదిగా సంక్షిప్తంగా వివరించటం జరిగింది. ఇప్పుడు వీటిని గురించి కొంచెం వివరంగా తెలుసుకుందాం.

సంధి అనేది ప్రాచీన భారతదేశంలో ఎంతో కాలం నుండి అమలులో వున్నట్లు తెలుస్తుంది. ఋగ్వేదంలోను, రామాయణంలోను, భారతంలోను దీనికి సంబంధించిన వివరాలు వున్నాయి. శమము, సంధి, సమాధి, మూడూ ఒకే అర్థం కల మాటలని కౌటిల్యుడు పేర్కొన్నాడు. యుద్ధం వల్ల నష్టం, ఖర్చు, దూరప్రాంతాల్లో నివాసం, ఇతరత్రా యిబ్బందులనేకం కలుగుతాయి. అందువలన వీలైనంత వరకు శాంతియుతంగా బ్రతకటమే మంచిదని కౌటిల్యుని అభిప్రాయం. సంధి, విగ్రహాలవల్ల సమానమైన వృద్ధి కలుగుతున్నదనుకున్నపుడు సంధి చేసుకోవటమే మేలంటాడు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

తనతో సమానమైన వాడితో, తనకంటే అధికుడితో సంధి చేసుకోవాలి. తనకంటే అధికుడు సంధికి యిష్టబడనట్లయితే దండోపనత వృత్తి అంటే సైన్యాన్ని యిచ్చి సంధి చేసుకోవాలి. సమానమైనవాడు సంధికి యిష్టపడనట్లయితే అతడు ఎంత అపకారం చేస్తాడో అంతే అపకారం అతనికి చేయాలి. హీనుడయినవాడు అన్ని విధాల లోబడినపుడు వాడితో సంధి చేసుకోవాలి. యుద్ధం ప్రారంభమైన తర్వాత యుద్ధానికి భయపడి శత్రు ప్రజలలోని లుబ్ధులు దరిద్రులు తిరుగుబాటు చేసేవారు నన్ను చేరుకున్నారు, అని భావించే పక్షంలో అధికుడైనా సంధి చేసుకోవాలి. ఏకకాలంలో ఇద్దరికీ ఆపదలు సంభవించినపుడు తాను ఎక్కువ ఆపదలో వున్నట్లు, శత్రువు తక్కువ ఆపదలో వున్నట్లు భావించుకొన్నపుడు అధికుడు సంధి చేసుకోవాలి. నిర్ణయింపబడిన సంఖ్యగల సైన్యంతోగాని, తన సైనిక విభజనకు తగినటువంటి సైన్యముతో స్వయంగా శత్రు కొలువులో హాజరయ్యేటట్లు చేసుకొనని సంధికి "ఆత్మామిష సంధి" అని పేరు. సేనాపతిగాని, కుమారుడుగాని కొలువులోకి వెళ్ళేటట్లు చేసుకొన్న సంధికి "పురుషాంతర సంధి" అని పేరు. ఆత్మరక్షణకు ఇది అవకాశం కల్పిస్తున్నది. అదే విధంగా తానుగాని, తన సైన్యముగాని ఒంటరిగా ప్రదేశాంతరానికి వెళ్ళేటట్లు చేసుకొన్న సంధిని "అదృష్ట పురుష సంధి" అని అంటారు. దీనిలో కూడా సేనాధిపతికి, రాజుకి రక్షణ కలుగుతున్నది. మొదటి రెండు సంధుల ద్వారా ముఖ్యులమధ్య వివాహ సంబంధాలు ఏర్పాటు చేయాలి. ఆఖరు సంధి ఫలితంగా శత్రువుని రహస్యంగా చంపివేయాలి. ఇవి అన్నీ దండోపనత సంధులు.

ఇక కోశోపనత సంధులు. అంటే కోశాన్నిచ్చి చేసుకునే సంధుల గురించి తెలుసుకొందాం. ఇవి తిరిగి నాలుగు రకాలు. కోశాన్నిచ్చి తక్కినటువంటి ప్రకృతులకు విడుదల చేసుకునే సంధికి "పరిక్రయ" సంధి అని పేరు. కోశాన్ని మొత్తం ఒకేసారి గాకుండా దఫాలవారిగా వాయిదాలలో చెల్లించాన్ని ఉపగ్రహమంటారు. చెల్లించాల్సిన మొత్తాన్ని సుఖంగా భవిష్యత్తులో చెల్లింపదగినవి అవటంచేత పైగా దానితో వివాహ సంబంధం కూడా కలిసి వుండటంచేత "సువర్ణసంధి" అని అంటారు. ఇరువురి మీద వుండే నమ్మకంకొద్దీ ఇది ఐక్యతను ప్రబోధిస్తుంది. ఇక తర్వాతది "కపాలసంధి" అంటే దీనిలో దాదాపు మొత్తం కోశాన్ని చెల్లించాల్సి ఉంటుంది. మొదటి రెండింటితో పోల్చినపుడు మూడవ దానిలో మొత్తం అంతా చెల్లించాల్సి వుంటుంది. తన పనులు ఆగిపోతున్నాయనే మిషతో నాలుగవ దానియందు చెల్లించటాన్ని ఆలస్యము గావించాలి. ఇవన్నీ కలిపి కోశోపనత సంధులు అని పిలవబడతాయి.

దేశోపనత సంధులు అంటే దేశము నిచ్చే షరతులైన చేసుకున్న సంధులు. ఇవి కూడా నాలుగు రకాలు. భూమిలో కొంత భాగాన్ని వదలుకొని యితర ప్రకృతులను



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రక్షించుకొనే సంధికి "ఆదిష్టసంధి" అని పేరు. శత్రువులను గూఢచారులు, చోరుల మూలంగా హాని కలిగించాలనుకున్నవారు ఇటువంటి సంధిని చేసుకోవాలి. సారద్రవ్యాల నన్నిటినీ తీసివేసి, మూలాన్ని మినహాయించి, మిగిలిన భూమిని యిచ్చివేసే సంధిని 'ఉచ్ఛిన్న సంధి' అంటారు. ఫలితాలనిచ్చే భూములను రక్షించుకునే 'అవక్రయసంధి' అని పేరు. ఫలితాలతో భూములను ఇచ్చుకునే సంధిని "పరిదూషణ సంధి" అంటారు. ఇక తర్వాత హీన సంధులు. అంటే హీనుడు చేసుకునే సంధులు. ఇవి దేశ కాలానుసారంగా తన పనులకనుగునంగా బలహీనుడు చేసుకునే దండోపతనములు. కోశోపతనములు, దేశోపతనములు. ఈ మూడింటిని హీనసంధులు అంటారు. తెలివైన రాజు రాజనీతి నుపయోగించి ఈ రకమైన సంధులద్వారా మిత్రులను, సంపదను, భూములను సంపాదించుకుంటాడు. సత్యముమీద, శపథం మీద ఆధారపడిన సంధికి ఇహపర లోకాలలో స్థిరత్వం వుంటుందని, జామీను ఆధారపడిన సంధికి బలమే ఆధారం కాబట్టి అది యిహ లోకంలోనే స్థిరత్వాన్ని కలిగి వుంటుందని కౌటిల్యుని అభిప్రాయం.

విగ్రహము అంటే విరోధము వహించటం. ఇది రెండు రకాలూ అంటే యిటు రక్షణకు అటు యుద్ధానికి రెండింటికి ఉపయోగపడవచ్చు. శత్రురాజు దాడిని ఖచ్చితంగా త్రిప్పికొట్టగలననే నమ్మకం వున్న రాజు శాంతిని వాంఛించక యుద్ధాన్ని కోరుకోవటమే మంచిది. అదే విధంగా శత్రువు ఎప్పుడయితే యిబ్బందుల్లోపడి కష్టాల్లో వున్నాడో, అప్పుడు నిగ్రహము పాటించాలి. సంధి నిగ్రహము వలన సమానమైన ఫలితమే ఉన్నపుడు సంధి చేసుకోవటమే మంచిదంటాడు కౌటిల్యుడు. యుద్ధం వలన బోలెడన్ని నష్టాలున్నాయి. కనుక ఇటువంటి సందర్భాలలో సంధి మంచిదంటాడు. యుద్ధంలో ప్రధాన పాత్రను నిర్వహించేవారు సైన్యం మరియు గూఢచారులు. ఎప్పుడు యుద్ధం ప్రకటించబడితే అప్పుడు సైన్యం యుద్ధం చేస్తుంది. గూఢచారులు వెనుక వుండి రహస్యంగా తమ కార్యకలాపాలను నిర్వర్తించేవారు. విజిగీషు ముఖ్య ఉద్దేశ్యం భూమండలాన్నంతా జయించటం. అందువల్ల సుశిక్షితులైన, అత్యంత శక్తిమంతులైన సైన్యం మరియు, ఆరితేరిన గూడచారులు బాగా అవసరం. వీటి తోడుగా కోశము, ఉత్సాహం, శక్తి, నైపుణ్యం, రాజనీతి మొదలయినవి బాగా అవసరం. ఇవన్నీ వున్నప్పుడే యుద్ధంలో విజయం సాధించటానికి వీలవుతుంది. యుద్ధానికి త్రోవతీసే కారణాలు అనేకం వున్నాయి. తమ భూభాగాన్ని రక్షించుకోవటం, తమ మీద దండయాత్రకు ప్రతీకారం తీర్చుకోవటం, సామ్రాజ్యాన్ని కంతా సార్వభౌమత్వాన్ని ఆశించటం, క్రొత్త



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ప్రదేశాలను జయించటం, సామంతులను కలిగి వుండటం, రాజ్యాల మధ్య సమతూకంలో శక్తి వుండేలా చూడటం, అణగారిన ప్రజలను రక్షించటం మొదలైన ఏ కారణాల వలనయినా యుద్ధానికి బయలుదేరే అవకాశం వున్నది.

కౌటిల్యుడు యుద్ధాన్ని మూడు రకాలుగా విభజించాడు. 1) ప్రకాశ యుద్ధము, 2) కూట యుద్ధం, 3) మూక యుద్ధం అని మూడు రకాలు. ప్రకాశయుద్ధం అంటే ప్రత్యేకమైన ప్రాంతంలో పట్టపగలు జరిగే యుద్ధం. అంటే నిర్దిష్టమైన దేశకాలాలలో జరిగే యుద్ధం. అకస్మాత్తుగా పైన పడటం, ప్రమాదం కాని, ఆపద కాని సంభవించి నపుడు పైబడి కొట్టటం, ఒకచోట మానేసినట్లు కనిపించి మరియొకచోట సైన్యముతో ఎదుర్కొనటము మొదలయినవి కూటయుద్ధ పద్ధతులు. సైన్యానికి లంచం ఎరజూపటం, యింకోవైపు సైన్యాన్ని నాశనం చేయటం మొదలయినవి కూడా కూట యుద్ధంలోనివే. శత్రు రాజుని ఎప్పుడయినా ఆహ్వానించి, బంధించవచ్చు. అతని మిత్రుల నుండి అతనిని వేరు చేయాలి. అతనికి సంబంధించిన ఆహార పదార్థాలు, నీళ్ళు మొదలైన వాటిల్లో విషం కలపాలి. అనేక రకాలైన ఉపాయాలతో శత్రువును మోసగించటము చెప్పబడింది. తన సైన్యాన్ని ప్రదర్శించి భయపెట్టటం, రహస్య పద్ధతులను, గూఢచారులను ఉపయోగించటం, మంత్ర, తంత్ర విద్యలు, తనకుగల దైవాంశాలు, ద్రోహులను దగ్గర చేర్చటం, శత్రువుల శిబిరాల్లో నిప్పు పెట్టించటం, వారిలో విభేదాలు సృష్టించటం, అతనికి కోట తగలబడిందని చెప్పటం, లేదంటే అతని కోటలో యెవరో తిరుగుబాటు చేసినట్లుగా ప్రచారం చేయటము మొదలైనవన్నీ ఎన్నో చెప్పబడ్డాయి. ఇవన్నీ ఎప్పుడంటే, పరిస్థితులు విజిగీషువుకి అనుకూలంగా లేనపుడు, శత్రువు శక్తివంతుడైనపుడు మాత్రమే ఉపయోగించాలని చెప్పబడ్డాయి. రహస్య క్రియలు, గూఢపురుషులను పురికొల్పటం ద్వారా నిర్వర్తించేవి మూక యుద్ధం అంటారు. ఇది పూర్తిగా గూఢచారులే నిర్వహిస్తారు. నేటి ప్రమాణాలతో పోలిస్తే అసలు ఇది యుద్ధం అనిపించుకోదు. ఎందుకంటే ఆనాటికి, ఈనాటికి శత్రు దేశాలలో, శత్రు శిబిరాలలో విభేదాలను సృష్టించటానికి, విషబీజాలను ప్రవేశపెట్టటానికి, పుకార్లను వ్యాపింప చేయటానికి గూఢచారులను వినియోగిస్తూనే వున్నారు. బలహీనుడైన రాజు బలవంతుడైన రాజును ఎదుర్కోవాల్సి వచ్చినపుడు కూట యుద్ధాన్ని, మూక యుద్ధాన్ని ఆశ్రయించాలి.

రాజు ఎటువంటి పరిస్థితులలో యుద్ధాన్ని ప్రకటించాలో వివరించబడింది. 1) తన దేశంలో సుశిక్షితులైన, సాహసవంతులైన యోధులు, సైనికులు వున్నపుడు,



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

2) తన దేశానికి ఒకే ఒక త్రోవ వుండి సరిహద్దులకు సహజమైన నదీనదాలు, పర్వతాలు, దుర్గాలు అడ్డంగా వున్నప్పుడు, 3) తన కోటలో వుండి శత్రువుని భయపెట్టగలిగినపుడు, 4) శత్రువు అంతరంగిక సమస్యలతో కష్టాలపాలయి శక్తిహీనుడైనపుడు, 5) శత్రు దేశంలోని జనాభాను తన దేశంలోకి తరలించుకొని రాగలిగినపుడు యుద్ధాన్ని ప్రకటించవచ్చు. విజిగీషువు దండయాత్రకు బయలుదేరే ముందు తనయొక్క, తన శత్రువుల యొక్క శక్తులు, దేశం, కాలం, యాత్రకు తగిన ఋతువు, సైన్యాన్ని సమకూర్చుకోవటానికి తగిన కాలం, వెనక నుండి వుండే తిరుగుబాటు, నష్టము, ఖర్చు, లాభము, ఆపదలు మొదలయిన వాటికి సంబంధించిన బలాబలాలను తెలుసుకొని తనకున్న బలం అధికం అని భావించినపుడే దండయాత్రకు బయలుదేరాలి. శిబిరాన్ని ఎలా ఏర్పాటు చేయాలి ? వ్యూహాన్ని ఎలా పన్నాలి ? ఆయుధాలు ఎలా వాడాలి ? మొదలైన విషయాలన్నీ కూలంకషంగా వివరించబడ్డాయి. యుద్ధానికి బయలుదేరి వెళ్ళేటప్పుడు కొన్నాళ్ళకు కావలసిన వస్తుసామాగ్రి, ఆహార పదార్థాలను, వైద్యులను తప్పకుండా వెంటతీసుకొని వెళ్ళాలి.

తప్పనిసరి పరిస్థితులలో యుద్ధం అనివార్యం అయినప్పుడు యుద్ధభూమిలో అనుసరించాల్సిన నీతికి సంబంధించి కొన్ని భేదాభిప్రాయాలు కనబడుతున్నాయి. ప్రాచీన ఆచార్యులందరు అత్యున్నతమైన నైతిక ప్రవర్తనతో యుద్ధం చేయాలని పేర్కొనగా, కౌటిల్యుడు మాత్రం అన్ని రకాల పద్ధతులను ప్రయోగించవచ్చంటాడు. అంటే యిక్కడ అవసరమైనపుడు నీతి సూత్రాలను కూడా ఉల్లంఘించవచ్చని అభిప్రాయం. అయితే క్రింద పడిపోయిన వారితో, లొంగిపోయిన వారితో, ఆయుధాలు అప్పగించిన వానితో, యుద్ధంలో పాల్గొనని వారితో యుద్ధం చేయకూడదనే కనీస ధర్మాలను కౌటిల్యుడు కూడా పేర్కొన్నాడు. కొత్త దేశాన్ని సంపాదించుకున్న తర్వాత శత్రువులోని దోషాలను, తనలోని సుగుణాలతో కప్పివేయాలి. తన సుగుణాలను కూడా మరింత వృద్ధి చేసుకోవాలి. నిర్దిష్టమైన ధర్మాన్ని నిర్వహిస్తూ, ప్రజలకు ప్రీతిపాత్రమైన పనులుచేస్తూ, పరిహారముల నిచ్చి, దానాలు చేసి, గౌరవాలు కల్పించి ప్రజలకు మేలు చేయాలి. శత్రువు వైపునుండి తన పక్షానికి చేరిన వారికి తాను చేసిన వాగ్దానాలమేర వారికి లాభాన్ని సమకూర్చాలి. కష్టపడి పనిచేసే వారికి మరింత లాభాన్ని కూర్చాలి. వాగ్దానాలు చెల్లించనట్లయితే ప్రజలలో చులకనయ్యే ప్రమాదం వున్నది. అంతేకాదు, తాను జయించిన ప్రజల ఆచార వ్యవహారములలోకాని, వేషభాషలలోను ఎటువంటి మార్పు చేయకూడదు. కౌటిల్యుని అభిప్రాయం ప్రకారం తాను కూడా వాటిని అనుసరించి ఆ ప్రజలకు ప్రీతిపాత్రుడు కావాలి. ఎప్పుడయితే యుద్ధం



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

విజయంతో అంతమవుతుందో అప్పుడు ఓడిపోయిన శత్రువు యొక్క శక్తిననుసరించి తన ప్రవర్తనను నిర్ణయించుకోవాలి. అదే భూభాగాన్ని స్వాధీనము చేసుకొన్నప్పుడు అక్కడ వున్న ప్రజలలో తన పట్ల నమ్మకం కుదిరేలా చేసుకోవాలి. కాని వారిని భయపెట్టకూడదు. యుద్ధంలో పట్టుబడినటువంటి ఖైదీలకు కూడా సరయిన గౌరవాన్ని యివ్వాలి. ఒకవేళ అలా కాకుండా గెలుపొందిన రాజు యధేచ్ఛగా ప్రవర్తిస్తూ అందరికీ ఇబ్బందులు కలిగిస్తుంటే మిగిలినటువంటి రాజులు విజిగీషు మీద దండెత్తే ప్రమాదముంది. లేదంటే అతని మంత్రులయినా ఎదురు తిరగవచ్చు.

కౌటిల్యుడు అభియానము చేసేటటువంటి రాజులు ధర్మవిజయి, లోభవిజయి, అసుర విజయి అని మూడు రకాలుగా పేర్కొన్నాడు. ధర్మవిజయి వినయ విధేయతల చేత తృప్తి పొందుతాడు. కాబట్టి అపాయాల నుండి తప్పించుకోవటానికి అతనికి లోబడి వుండటమే మంచిది. బలహీనుడైన రాజు ఇతనిని ఆశ్రయించటం అన్నివేళలా శ్రేయస్కరం. లోభి అయినవాడు, ఎంతసేపు దురాశాపరుడుగా వుంటాడు. అతనికి భూమి, డబ్బు కావాలి. అందువల్ల అతనికి ధనాన్నివ్వటమే మంచిది. ఈ రెండింటికంటే ప్రమాదకరమైనది అసురవిజయి. ఇతను ఓడించిన వారి భూమిని, ద్రవ్యాన్ని, భార్యాపుత్రులనే కాకుండా ఓడిపోయినవాడి ప్రాణాలు కూడా కోరతాడు. అందువల్ల బలహీనుడైన రాజు వీలయినంతవరకు ఇటువంటి వారికి భూమిని, ధనాన్ని యిచ్చి దూరంగా వుంచటం శ్రేయస్కరం. కాబట్టి విజయాలన్నింటిలో ధర్మవిజయి ఉత్తమమైనదని విజిగీషువు ఎల్లప్పుడూ ధర్మ విజయాన్నే కాంక్షించాలి.

యుద్ధానికి బయలుదేరేముందు ఏర్పాట్లు గురించి కూడా కౌటిల్యుడు వివరంగా తెలియజేశాడు. శత్రువు కార్యకలాపాలను, తన సేనలను యుద్ధానికి తరలించటం ద్వారా ఆపివేయగలము అనుకున్నపుడు ఎక్కువ సైన్యంతో తరలి వెళ్ళాలి. ఒకరికంటే యింకొకరు అధికులుగా వుండాలని కోరుకొను శత్రువులు విజిగీషువులు. ఒకరి నింకొకరు నష్టపరిచే శక్తి కలిగి లేనప్పుడు నిగృహ్యాసనాన్నిగాని, సంధాయానవాన్ని గాని అనుసరించాలి. ఏడో అధికరణములో నాలుగో అధ్యాయంలో యివి వివరించ బడ్డాయి. విగృహ్యాసనము (యుద్ధం తర్వాత ఆసనము) సంధాయాసనము (సంధి తర్వాత ఆసనము) విగృహ్యాయానము (యుద్ధం తర్వాత యానం) సంధాయ యానం (సంధి తర్వాత యానం) సంభూయ ప్రయాణం (అనేకులు కలిసి యానం) చేయాలి అని చెప్పబడింది. అదే విధంగా ఏయే రాజుల మీదకు దండెత్తాలనే విషయాలను కూడా వివరించాడు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కౌటిల్యుడు రాజనీతికి అందించిన సూత్రాలలో ఆసనం అనేది అతి ముఖ్యమైనది. తనకు శత్రువు మీదకు వెళ్ళే శక్తిగాని, శత్రువునకు తన మీద దండెత్తే శక్తి కాని లేనపుడు ఆసనము మంచిదంటాడు. పరిస్థితులను బట్టి ఈ ఆసనమనేది వుంటుంది. నిర్ణయాలు తీసుకోలేకపోటం మూలాన కాని లేదా బయట వారి వత్తిడి, లేదంటే తన బలహీనత మూలంగానైనా దీనిని అనుసరించవచ్చు. ఈ రకమైన తటస్థల తిరిగి మూడు రకాలుగా వుంటుంది. ఏ గుణాలను అనుసరించటం వలన తన పనులకు వృద్ధిగాని, క్షయంగాని సంభవించదో అటువంటి దాన్ని స్థానమంటారు. నా స్థానము తక్కువ కాలం కలది. దాని మూలంగా ఎక్కువ వృద్ధి లభిస్తుంది. శత్రువు విషయంలో స్థానము దేనికి విరుద్ధము అని భావించినపుడు అతని స్థానం గురించి ఉపేక్షించాలి. స్థానం యిద్ద విషయంలో సమంగా వున్నప్పుడు సంధి చేసుకోవాలి. సాధారణంగా మండలంలో మధ్యముడు ఉదాసీనుడు ఆసనాన్ని వహిస్తాడు. కాబట్టి విజిగీషువు మధ్యముడు ఉదాసీనుడితో మైత్రిని కోరాలి.

సంశ్రయము అంటే యింకొకని వశం అవటం. అంటే మిత్రుల వద్దకాని ఇతరుల వద్దకాని రక్షణ కోరటం లాంటిది. తాను ఎప్పుడైతే శత్రువుల పనులను ఎదుర్కోలేకుండా వున్నాడో, ఎప్పుడైతే శత్రువులు ఎదుర్కొంటున్నప్పుడు ఆపలేకుండా పోతున్నాడో అటువంటి స్థితిలో బలవంతుణ్ని ఆశ్రయించి, తన కార్యములను చక్కబెట్టుకోవాలి. అంటే బలవంతునితో ఒప్పంద, మైత్రి మొదలైన వాటి మూలంగా తన సమస్యలను పరిష్కరించుకోవాలి. శక్తిహీనుడైన రాజు ఈ విధంగా తన పనులను చక్కబెట్టుకొని అవకాశం లభించగానే శత్రువుని మట్టుపెట్టాలి. ద్వైదీభావం అంటే ఒకతనితో స్నేహం, మరొకనితో యుద్ధం చేయటం. అయితే కౌటిల్యుడు ఇది ఏ అర్థంతో చెప్పాడనే విషయం గురించి కొన్ని వాదోపవాదాలున్నాయి. ద్వైదీభావ సంశ్రయాలను పోల్చి చూసినపుడు ద్వైదీభావాన్నే ఆశ్రయించాలి. ఎందుకంటే దీనిని అనుసరించేవాడు తన పనులకే ప్రాధాన్యము కల్పిస్తూ తనకే ఉపకారం చేసుకుంటున్నాడు. సంశ్రయుడయితే తనకి ఉపకారం చేసుకొనడానికి బదులు ఇతరులకు ఎక్కువ ఉపకారం చేస్తున్నాడు. ద్వైదీభావాన్ని వేరే మార్గం లేనపుడు ఆశ్రయించాలి. అయితే కౌటిల్యుని అభిప్రాయం ప్రకారం ఏ సమయంలో ఎటువంటి విధానాన్ని అనుసరించినప్పటికీ రాజ్యం యొక్క శ్రేయస్సు ప్రధానం. కాబట్టి తన రాజ్యానికేది ఉపయోగపడుతుందో ఆ విధానాన్నే అనుసరించాలి.

దూతలు ఎలా వుండాలి ? వారు అనుసరించాల్సిన విధులేమిటి అనేవి చాలా సూక్ష్మంగా పరిశీలించాడు. అంతర్జాతీయ సంబంధాలలో దౌత్యం ప్రముఖపాత్ర



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

వహిస్తున్నప్పటికీ ప్రాచీనకాలంలో యిప్పటివలె రాయబార కార్యాలయాలు, శాశ్వత రాయబారులు వున్న దాఖలాలు కనిపించవు. అయితే ప్రాచీన గ్రంథాల్లో కనిపించే దూత ఏవైనా పనులు పురమాయించినపుడు పరాయి రాజ్యానికి వెళ్ళివచ్చేటట్లుగా తెలుస్తుంది. కౌటిల్యుని అభిప్రాయం ప్రకారం దూత అనేవాడు పరాయి దేశములో తనకు అప్పగించిన పనిని పూర్తిచేయగలననే నమ్మకం వున్నంతవరకు మాత్రమే వుండాలి. అలా సాధ్యంకాని పక్షంలో తిరిగి వచ్చేయాలి. దూతకు, చారులకు మధ్య గల విభజన అంత స్పష్టంగా లేదు. దూత అనేవాడు సార్వభౌముని ప్రతినిధి. అమాత్యునికి వుండవలసిన అర్హతలు కలవాడు. కాని చారుడు అనేవాడు తన ఉనికి బయటపడకుండా రహస్య కార్యకలాపాలను నిర్వర్తించేవాడు మాత్రమే. దూత అనేవాడు బయట దేశంలో రాజు అప్పటించిన కార్యాన్ని చాలా సమర్థవంతంగా నిర్వహించాలి. ఈ దూతలను కూడా మూడు రకాలుగా వర్గీకరించాడు. అమాత్యులకుండే అర్హతలన్నీ కలిగినవాడు సర్వాధికార దూత. అంటే స్వంతత్రించి రాయబారులను నడుపుతాడు. ఈ అర్హతలలో నాలుగో వంతు లేనివాడు పరిమితాధికారము కలవాడు. అంటే ప్రత్యేక పని కోసం మాత్రమే నియోగించబడినవాడు. అర్ధభాగం కూడా లేనివాడు రాజాజ్ఞను అందించటానికి మాత్రమే పనికి వస్తాడు.

దూత అయినవాడు ప్రయాణానికి అన్ని ఏర్పాట్లను చేసుకొని బయలుదేరాలి. తన ప్రయాణంలో సయితం రాజశాసనమిది, అతను చెప్పు జవాబు ఇది, దానికి తగిన సమాధానమిది అంటూ తనలో తానే ఆలోచించుకుంటూ ఎత్తులు, పై ఎత్తులు ఆలోచించుకుంటూ ముందుకు సాగాలి. త్రోవలో వున్న అధికారులందరితో సంప్రదిస్తూ సాగుతూ వెళ్ళాలి. తన త్రోవలో సైన్యాలు నిలవటానికి అనువైన ప్రదేశాలు, యుద్ధం చేయటానికి, పారిపోవటానికి అనువైన ప్రదేశాలను ఎంపిక చేసుకుంటూ పోవాలి. శత్రురాజుల దుర్గాలు, అందులోని బలాబలాలు, ప్రజల వృత్తులు, రక్షణ సాధనాలు మొదలైనవన్నీ తెలుసుకోవాలి. శత్రువు ఆజ్ఞ పొందిన పిమ్మట అతని స్థానంలో ప్రవేశించాలి. తనకు ప్రాణాపాయ సూచన కనపడినా, దానిని బయటపడ నీయకుండా రాజ సందేశాలన్నీ అందించాలి.

తను వచ్చిన పనిని పేర్కొని రాజసందేశాన్ని అందించి పిమ్మట చాలా మెళకువగా ప్రవర్తించాలి. తనకు గౌరవము ఇవ్వకపోయినా పట్టించుకోకూడదు. మద్యాన్ని, మగువని దూరంగా వుంచాలి. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా కళ్ళు తెరచుకొని, చెవులు రిక్కించి అక్కడ ప్రజలతో సంభాషిస్తూ వారినుండి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

సమాచారాన్ని రాబట్టాలి. భిక్షువులు, మత్తెక్కినవారు, ఉన్మాదులు, నిద్రలో వున్నవారు మొదలైనవారి సంభాషణల ద్వారా, ప్రలాపాల ద్వారా రహస్య సమాచారాన్ని తెలుసుకోవాలి. దేవాలయంలోని చిత్రలేఖనము, వ్రాతలు, సంజ్ఞలు మొదలైన వాటి ద్వారా రహస్య సమాచారాలను తెలుసుకోవాలి. దూత ఎప్పుడూ ఒంటరిగా నిద్రించాలి. ఎందుకంటే నిద్రలోను, మత్తులోను ప్రలాపాల ద్వారా తన భావాలు వెల్లడయ్యే ప్రమాదమున్నది. శత్రురాజు తమ రాజుకి సంబంధించిన వివరాలడిగినపుడు సర్వం మీకు తెలిసినదే అని తెలివిగా తప్పించుకోవాలి.

శత్రురాజు మాటలలో, మొహంలో, కండ్లలో సౌమ్యత, తన మాటలపట్ల గౌరవం, తన ఇష్టాయిష్టాల గురించి కుశల ప్రశ్నలు, తన రాజు గుణగణాలను వినగోరటం, తనకు సింహాసనానికి సమీపంగా ఆసనాన్ని యివ్వటం, సత్కరించటం, ఇష్టాగోష్టులతో సయితం తన ప్రసక్తి తేవటం, తనపట్ల విశ్వాసం ప్రదర్శించటం మొదలగునవి చేసినపుడు తన కార్యము సఫలము అయినట్లు భావించాలి. దీనికి వ్యతిరేకంగా జరిగినపుడు తన దౌత్యం విఫలమైనపట్లు గ్రహించాలి. శత్రురాజుకి ఇష్టంలేని సందేశాన్ని తెలియచేసిన తర్వాత తనకు నిర్బంధమో, మరణమో సంభవిస్తుందేమోనన్న భయమున్నపుడు అనుమతి వున్నా, లేకపోయినా అక్కడనుంచి వెళ్ళిపోవచ్చు. వెళ్ళనట్లయితే నిర్బంధానికి గురయ్యే ప్రమాదం వున్నది.

దూతలనుసరించాల్సిన విధులు ఈ విధంగా పేర్కొనబడ్డాయి. తన ప్రభువుకు వార్తలు పంపించటం, సంధి షరతులను పాటించటం, తన ప్రభువుకు మిత్రులను సంపాదించటం, ప్రభువు ప్రతాపాన్ని ప్రశంసించటం, శత్రువుయొక్క మిత్రులలో భేదములు కల్పించటం, గూఢచారులను, సైనికులను శత్రురాజ్యంలో ప్రవేశపెట్టటం, శత్రువుల బంధువులను, రత్నాలను అపహరించటం, రహస్య సమాచారాలను సేకరించటం, హామీగా ఉంచినటువంటి వారిని తప్పించుకునేలా చేయుటం, శత్రురాజుల అధికార్లను లోబరచుకోవటం మొదలయినవన్నీ దూతలు చేయాల్సిన పనులు. శిక్షింపదగినటువంటి వాడైనప్పటికీ దూతగా వచ్చిన వానిని చంపకూడ దంటాడు కౌటిల్యుడు. దూతలకు కొన్ని ప్రత్యేకమైన సదుపాయాలు కూడా కల్పించబడ్డాయి. దేశంలో యధేచ్ఛగా సంచరించటానికి అవకాశం వున్నది. వారికి రేవుల వద్ద శుల్కం చెల్లించాల్సిన అవసరం లేదు. కస్టమ్స్ పన్నులు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.

సామ దాన దండ భేదోపాయాలు రాజనీతి ఆయుధాలుగా పేర్కొనబడ్డాయి. అయితే ఈ నాలుగు ఉపాయాలను ఆరు గుణాలకు మధ్య కొంత గందరగోళం



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

కనిపిస్తుంది. వీటిలో కొన్ని ఒకేలా వున్నాయి. ఉదాహరణక సామ-సంధి మధ్య తేడా వున్నట్లు కన్పించదు. అయితే రెండూ స్వతంత్ర భావాలుగానే కన్పిస్తున్నాయి. ఆరు గుణాలు (షాడ్గుణ్యము) అనేది వైదేశిక నీతికి సంబంధించి చెప్పబడ్డాయి. కాని ఉపాయాల యొక్క పరిధి చాలా విస్తృతంగా వుంది. ఇది దుర్మార్గుడైన కొడుకుని అదుపు చేసేదాన్ని మొదలుకొని ఎదురుతిరిగే పౌరుణ్ని అణచివేసేందుకు కూడా ఉపయోగించుకోవచ్చు.

పరిస్థితులను బట్టి రాజు నాలుగు ఉపాయాలను అనుసరించాలని చెప్పాడు. ఆపదల నెదుర్కొనే సాధనాల గురించి వివరిస్తూ పుత్రుడు. సోదరుడు, బంధువు మొదలైనవారి మూలంగా కలిగే ఆపదలను సామదానముల ద్వారా ఎదుర్కోవాలన్నాడు. పౌరుల నాయకులు, జానపదుల నాయకులు, దండ నాయకులు మొదలయిన వారి విషయంలో దాన భేదములు, సామంతులు, ఆటవికులు మొదలయిన వారి విషయంలో భేదదండాలు అనుసరించదగినవి. మిత్రుల విషయంలోను, శత్రువుల విషయంలోను ఉపాయాలను కలిపి ప్రయోగించాలి. ఆపదల స్వభావం, కాలం మొదలయిన విషయులను బట్టి సమయాన్ని, సందర్భాన్ని బట్టి ఉపాయాలను ప్రయోగించాలి. శత్రురాజ్యాలలోని దురాశపరులైన వారిని గూఢచారుల ద్వారా లొంగదీసుకోవాలి. పరాయి దేశపు రాజుయొక్క మిత్రులను బహుమానాలు, కానుకలు, మంతనాల ద్వారా లొంగదీసుకోవాలి. శత్రువులను లొంగదీసుకునేందుకు గుర్రాలను, ఏనుగులను, అందమయిన స్త్రీలను, జోతిష్కులను ఉపయోగించుకోవచ్చన్నాడు. అవకాశాన్ని చూచుకొని శత్రురాజుకి విషం యివ్వవచ్చు. లేదంటే అతన్ని ప్రమాదానికి గురిచెయ్యవచ్చు. లేదంటే అతని దుర్గానికి నిప్పుపెట్టవచ్చు. శత్రువుల యొక్క మంత్రులను, అధికార్లను, సైన్యాధికార్లను, లేదా వారి పుత్రులను, ఆటవికులను ప్రలోభాల ద్వారా లొంగదీసుకోవాలి. శత్రువుయొక్క బలహీనతలను బాగా బహిర్గతం చేసి దాని ద్వారా ప్రయోజనాన్ని పొందాలి. శత్రువులలో భయాన్ని సృష్టించేందుకు మంత్రతంత్రాలను కూడా ప్రయోగించవచ్చని పేర్కొన్నాడు. ఇంకా శత్రువులను భయంకరమైన వ్యాధులకు గురిచేయవచ్చు. ఇటువంటి పద్ధతులన్నీ ఉపయోగించి రాజు తను పోగొట్టుకున్న శక్తిని కూడదీసుకోవచ్చు. బలహీనుడయిన రాజు శక్తివంతుడు కావచ్చు. రాజనీతి ద్వారా సాధించే ఈ మార్గాలలో రాజుకి రాజనీతి విశారదులు, దూతలు, గూఢచారులు యెంతగానో ఉపయోగపడతారు.

కౌటిల్యుని మండల సిద్ధాంతం, షాడ్గుణ్యం, దూతల విభజన గూఢచారుల కార్యకలాపాలు మొదలైనవన్నీ రాజ్యాన్ని పటిష్టం చేయటమే కాకుండా ఇరుగు పొరుగు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

రాజ్యాలనుండి ఎదురయ్యే ఎటువంటి ప్రమాదాలనైనా ఎదుర్కొనే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అంతేకాదు, ఆనాటి రాజనీతిలోని వ్యూహాలకు అద్దం పడుతుంది. అయితే ప్రమాదాలు నివారించేదుకు కౌటిల్యుడు సూచించిన కొన్ని మార్గాలు నీతిబాహ్యమైనవని చాలామంది విమర్శించకపోలేదు. అయితే ఇటువంటి పద్ధతులు తప్పనిసరి పరిస్థితులలోనే పేర్కొన్నాడనే విషయాన్ని మనం విస్మరించకూడదు. దేశశ్రేయస్సు, రక్షణ దృష్ట్యా అవి తప్పనిసరి అయినప్పుడే ప్రయోగించాలన్నాడు. రాజ్యం యొక్క ఉనికికే ప్రమాదం సంభవిస్తున్నప్పుడు నీతి గురించి ఆలోచించనవసరం లేదన్నాడు. దేశ భద్రతకు, స్వతంత్రతకు భంగం వాటిల్లుతున్నప్పుడు తీసుకునే నిర్ణయాల విషయంలో నీతి, నీతి బాహ్యం అని ఆలోచించనవసరం లేదు. నైతికంగా తప్పు అనేటటువంటి చర్యలకు పాల్పడటం అనేది అనాదిగా అన్ని దేశాలలో అత్యవసర సందర్భాలలో ఉపయోగిస్తున్న విద్యే. రెండువేల సంవత్సరాలకు ముందే ఈ విషయాలు వ్రాసినప్పటికీ ఈనాటి రాజనీతిలో ఆచరణలోలేని విషయాలను కౌటిల్యుడు పేర్కొనక పోవడం విశేషం. కాబట్టి నీతి బాహ్యమైన పద్ధతులను ప్రేరేపించాడనే వాదనలో పసలేదని చెప్పవచ్చు. అన్నిటికంటే ప్రధానం రాజ్యం యొక్క శ్రేయస్సు కదా!

## సమకాలీన సమాజానికి అర్థశాస్త్రం అన్వయిస్తుందా ?

అర్థశాస్త్రం రాజనీతిని వివరించే మహత్తరమైన గ్రంథం. ప్రాచీన భారతదేశపు రాజనీతి సారాన్ని మనం దీనిలో గ్రహించవచ్చు. ఆంతరంగిక పరిపాలన, వైదేశిక నీతికి సంబంధించిన విషయాలలో రాజునకు సలహాలు ఇవ్వటానికి ఉద్దేశింపబడి నప్పటికీ, ప్రత్యేకించి ఏ ఒక్కరాజు కోసం కాకుండా, అందరికీ ఉపయోగపడేలా చెప్పబడింది. దీనిలో పేర్కొన్న పరిపాలన చంద్రగుప్త మౌర్యునికిగాని, అంతకు ముందున్న వారికి గాని సంబంధించినదని చెప్పటానికి వీల్లేదు. సమర్థవంతమైన పరిపాలన కోరే వారెవరయినా ఈ సూత్రాల ననుసరించవచ్చు. రాజనీతి, పరిపాలనకు సంబంధించిన ప్రధాన సూత్రాలను శాస్త్రీయమైన పద్ధతిలో విశ్లేషించటంతో పాటు సాంఘిక, రాజకీయ జీవితానికి సంబంధించిన అత్యుత్తమ సూత్రాలను సయితం పేర్కొన్నది. రాజకీయ శాస్త్రాన్ని మతం నుంచి వేరు పరచి రాజనీతి శాస్త్రాన్ని స్వతంత్ర ప్రతిపత్తి గల శాస్త్రమని కౌటిల్యుడు పేర్కొన్నాడు.

కౌటిల్యుని రాజ్యం ప్రజా శ్రేయస్సును ప్రధాన లక్ష్యంగా పేర్కొనటముతోపాటు ప్రజానీకానికి పౌర, ఆర్థిక, న్యాయపరమైన హక్కులను సయితం కల్పించింది. పనికి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

తగిన వేతనం, హెచ్చు వేతనాలు, శలవు దినాలలో పని చేసినందున ప్రత్యేక వేతనం అనేది హక్కులుగా ప్రకటించి తానున్న కాలం కంటే ఎంతో దూర దృష్టిని ప్రదర్శించాడు. ఆంతరంగిక పరిపాలనను ఎంతో జాగ్రత్తగా, కడు నేర్పుగా సమకూర్చటమే గాకుండా అవినీతిని నిర్మూలించటానికి అనేక మార్గాలను సూచించాడు. ముఖ్యంగా అధికారుల అవినీతి కార్యకలాపాల వివరణ, వారిని శిక్షించే పద్ధతులను చాలవరకు సమగ్రంగా పేర్కొన్నాడు. అంటే ఆనాడే అవినీతి అంత పెరిగిపోయి వుందని, దాన్ని నిర్మూలించటానికి కౌటిల్యుడు అన్ని పద్ధతులను పేర్కొనటాన్నిబట్టి ఈ రుగ్మతను అప్పుడే సమూలంగా నిర్మూలించటానికి కంకణం కట్టుకొన్నట్లు తెలుస్తున్నది.

రాజ్యాల మధ్య సంబంధాల గురించి వివరించేటప్పుడు ఉపేక్షణ విధానాన్ని (ఆసనం) పేర్కొన్నాడు. రాజనీతికి కౌటిల్యుడు అందించిన మహోత్కృష్టమైన ఉపకారం యిది. విజిగీషువు ప్రపంచాన్ని జయించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలి. కనుక యిది సామ్రాజ్య విస్తరణను తెలియజేస్తుంది. ఏ యే సందర్భాలలో, ఏయే పద్ధతులను అనుసరించాలో తెలియచేస్తుంది. శత్రురాజ్యాల నుండి, అనుకోని అవాంతరాల నుండి రాజ్యాన్ని రక్షించుకునేందుకు వివిధ మార్గాలు సూచించబడ్డాయి. విజిగీషు ధర్మ విజయాన్నే కాంక్షించాలని అంతర్జాతీయ న్యాయానికి మరో ఆణిముత్యంలాంటి సూత్రాన్ని సూచించాడు. అరిస్టాటిల్‌లాగే కౌటిల్యుడికంటూ ప్రత్యేకించి అనుచర వర్గమేదీ లేనప్పటికీ ఆయన తర్వాత వారు కొందరు కౌటిల్యుని పద్ధతులను అనుసరించినట్లు తెలుస్తుంది. కామందకుడు పూర్తిగా కౌటిల్యుడ్ని ఆదర్శంగా తీసుకొన్నాడు. వాత్స్యాయనుడు తన శైలిని పూర్తిగా కౌటిల్యుని పంథాలోనే నడిపిస్తాడు. బౌద్ధ, జైన మతాలవారు మాత్రం కౌటిల్యుని రాజనీతిని విమర్శించారు. రాజ్య స్థాపనకు ఆయన చూపిన మార్గాలు వారికి నచ్చలేదు. అశ్వఘోషుడు అర్థశాస్త్ర పద్ధతులను నిర్వహించినప్పటికీ, బౌద్ధుల లంకావతార సూత్రాలు కౌటిల్యుణ్ని ఒక ఋషిగా పరిగణించాయి. జైన రచయిత సోమదేవసూరి మీద కౌటిల్యుని ప్రభావం ఎక్కువగా వున్నట్లు బోధపడుతుంది. కాళిదాసు బాణుడు, దండి మొదలైనవారు అర్థశాస్త్ర సూత్రాలను బాగా ఆకళింపు చేసుకోవటమే కాకుండా వాటిని తమ రచనల్లో ఉటంకించారు.

ఎప్పుడో 2300 సంవత్సరాల నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చెప్పిన అంశాలు ఈనాటి ప్రపంచానికి అన్వయిస్తాయా ? అనేది చాలా మంది సందేహం. ఆఖరుకు కౌటిల్యుని గొప్పతనాన్ని, అర్థశాస్త్ర విలువ, ప్రాముఖ్యతను గుర్తించి



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

ప్రశంసించేవారు సయితం ఈ విషయంలో సందేహాలు వెలిబుచ్చకపోలేదు. ఆనాటి రాజరికపు వ్యవస్థలు ఈనాడు కనిపించవు. ఆనాడు పేర్కొన్న పరిపాలనా విభాగాలు కూడా నేడు కనిపించవు. వాటి స్థానంలో అనేకమైన క్రొత్తశాఖలు వెలుగులోకి వచ్చాయి. కాలంతోపాటు పరిస్థితులు, అవసరాలు అనేకం మారిపోయాయి. మరి మారిన ఈ నేపథ్యంలో కౌటిల్యుని సూత్రాలు ఎంతవరకు ఉపకరిస్తాయి ? దేశీయ పద్ధతులు, విదేశీ విధానాలు ఏవైనా నేటి పరిస్థితులకు అన్వయిస్తాయా ? అన్వయించకపోవచ్చు. కాని మొత్తంగా మాత్రం కాదు. కాలం మారటం సహజం. కాలంతోపాటు పరిస్థితులు మారటం అంతే సహజం. అవసరాల కనుగుణంగా మార్పులు, చేర్పులు జరుగుతూనే వుంటాయి. అయినప్పటికీ కౌటిల్యుని అర్థశాస్త్రం వున్నది వున్నట్లు ఈనాడు ఉపయోగ పడకపోయినా సమకాలీన ప్రపంచాని కసలే అన్వయించలేదని చెప్పటానికి మాత్రం వీల్లేదు.

రాజ్యానికి ఉండాల్సిన ఏడు అంగాలలో కౌటిల్యుడు కోశాగారానికి అత్యంత ప్రాధాన్యత నిచ్చాడు. కోశాగారం ఎప్పుడూ నిండుగా వుండాలనేది ఆయన అభిప్రాయం. ఈ విషయాన్ని నేడయినా మనం కాదనగలమా ? బొక్కసం ఖాళీగా వుంటే ఇంక ఆ ప్రభుత్వం గతేమిటి ? అయితే ఈ సందర్భంలో కోశం ఖాళీ అయి, ఇబ్బంది లేర్పడినప్పుడు దానిని నింపటానికి కౌటిల్యుడు సూచించిన మార్గాలు అపసవ్యంగా వున్నాయనేది కాదనలేము. కాని యిక్కడ ప్రధాన ఉద్దేశ్యం. ఖజానాను నింపటము. కేవలం అత్యవసరమై తప్పనిసరయిన పరిస్థితులలో మాత్రమే అటువంటి మార్గాలకు పాల్పడాలని చెప్పాడు. ఈనాడు అనేక దేశాలు యితర దేశాలనుండి అప్పులు తెచ్చుకుంటున్నాయి. ప్రపంచ బ్యాంకు మొదలైన సంస్థల నుండి విపరీతంగా అప్పులు తీసుకుంటున్నాయి. అనేక రకాలైన పన్నులు విధిస్తున్నాయి. అయితే ఎల్లప్పుడు ఇతరుల మీద ఆధారపడి ఏ ప్రభుత్వం నిలవగలదు ? ఎంతకాలం నిలవగలదు ? కాబట్టి ప్రభుత్వం అనేది ఆనాడయినా, ఈనాడయినా కోశంలో డబ్బు లేకుండా ఎందుకూ పనికిమాలినది అవటమే కాదు, కుప్పకూలిపోతుంది. ఆర్థికాంశాలమీద ప్రభుత్వపు అదుపు వుండాలని ఎంతో దూరదృష్టితో చెప్పాడు. నేడు శ్రేయోరాజ్యాలుగా ఆధునిక ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యకలాపాలవలె కౌటిల్యుడు రాజ్యానికి ఎన్నో పాలనాంశాలు సూచించాడు. గనులు, గనుల త్రవ్వకం, పరిశ్రమలు నడపటం మొదలైన వన్నీ ప్రభుత్వపరంగా వుండాలనేది నేటి ప్రభుత్వరంగ విధానానికి పునాది వేశాడు.

నేడు మనం చూస్తున్న సాంఘిక భద్రతా పథకాలు వేల సంవత్సరాలనాడు కౌటిల్యుడు సూచించాడు. పెన్షన్, గ్రాట్యుటీ, తదితర భద్రతా సౌకర్యాలను కౌటిల్యుడు



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

పేర్కొన్నాడు. పారిశ్రామిక విప్లవం తర్వాత వీటి ప్రాధాన్యత గురించి వేరే వివరించ నవసరం లేదు. నేడు ప్రపంచ దేశాలలో ప్రముఖ దేశాలన్నీ ఈ కార్యక్రమాలను అమలుచేస్తూనే వున్నాయి. ఇంక మున్ముందు కూడా చేయబడతాయి. ఈ రోజున పౌరులకు కల్పించబడిన హక్కులకు ప్రాతిపదిక మనకు అర్థశాస్త్రంలో కన్పిస్తుంది. పౌరులకు తమ తెగవారినుండి, రాజ్యం నుండి ఎటువంటి యిబ్బంది వుండకూడదని వారికి కొన్ని పౌరహక్కులను కల్పించాడు. ఈనాటి ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి కూడా మానవహక్కుల గురించి పదేపదే చెబుతున్నప్పటికీ ప్రపంచములో ప్రతిచోటా ఏదో మూలలో మానవహక్కుల మంట కలిసిపోతున్నాయనేది మనం వార్తాపత్రికలలో గమనిస్తూనే వున్నాము.

మంత్రులుగా వుండాల్సిన వారికి, జడ్జీలుగా వుండాల్సినవారికి కౌటిల్యుడు సూచించిన అర్హతలు నాటికీ, నేటికీ ఎప్పటికీ వర్తిస్తాయి. అటువంటి వారిని మంత్రులుగా, న్యాయమూర్తులుగా నియమించినప్పుడు శుద్ధమైన పాలన అందించ బడుతుందనటంలో అతిశయోక్తి లేదేమో! కాని నేడు జరుగుతున్న నియామకాలు చూస్తుంటే మనం ఎంత అధోగతిలో వున్నామోననిపిస్తుంది. అంతేకాదు, ఉద్యోగాలలో నియామకాలకు కూడా ప్రతిభనే ప్రాతిపదిక చేశాడు. పరిపాలనలో నిష్పక్షపాతంతో వ్యవహరించేందుకు, సమర్థవంతంగా పనులు చేసేందుకు ప్రతిభనాధారంగా ఉద్యోగుల ఎంపిక వుండాలన్నాడు. మరి నేడు జరుగుతున్న నియామకాలు పరిపాలన మీద వాటి ప్రభావము వేరే వివరించ నవసరం లేదు. అంతేకాదు, ఆనాడు ఎంత గొప్ప అధికారి అయినాసరే, తప్పుచేస్తే తీవ్రమైన దండనకు గురయ్యేవాడు. మరి ఈనాడు అంత పకడ్బందీగా పరిపాలన జరుగుతున్నదా ? అధికారులు భయపడుతున్నారా ?

న్యాయపరిపాలన విషయానికొస్తే ధర్మస్థీయము, కంటక శోధనం అంటూ సివిల్, క్రిమినల్ నేరాలమధ్య చేయబడిన విభజన కౌటిల్యుడు న్యాయశాస్త్రానికి చేసిన మరో మహోపకారం క్రింద పేర్కొనవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో ధర్మస్థీయంలోని అంశాలు కంటక శోధనంలోకి, కంటక శోధనంలోనివి, ధర్మస్థీయములో కన్పించి నప్పటికీ కౌటిల్యుడు అందించిన విభజన, తర్వాత న్యాయసూత్రాలను రూపొందిం చేందుకు ఎంతగానో ఉపయోగపడింది. రాజశాసనం అంతిమమైనది. తిరుగులేనిది అని ప్రకటించి అంతిమ న్యాయాన్ని స్పష్టం చేశాడు. న్యాయ పరిపాలనలో తన ముందు వారివలె వర్ణాన్నిబట్టి శిక్షలు విధించినా, తన ముందువారితో పోల్చినప్పుడు క్రింది వర్ణాల వారిని గౌరవంతో చూశాడని చెప్పక తప్పదు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

విదేశీ సంబంధాల విషయంలో తన మండల సిద్ధాంతములలో రాజు ఎప్పుడూ ప్రక్క రాజుని శత్రువుగా పరిగణించాలని పేర్కొన్నాడు. ఈ రోజుకీ ప్రక్కదేశాలను అదే విధంగా చూడటం గమనించదగిన విషయం. రెండు ప్రపంచ యుద్ధాలను పరిశీలిస్తే ఈ రకమైన పరస్పర శత్రుత్వమే వీటికి కారణమని తెలుస్తుంది. ప్రక్కనున్న పాకిస్తాన్‌తో మనకు సఖ్యం లేకపోవటమే పెద్ద ఉదాహరణగా పేర్కొనవచ్చు. రాజ్యాల మధ్య సమతౌల్యం అనే విషయం ఈనాడు అంత ప్రాముఖ్యమన్న విషయము కానప్పటికీ రెండు దేశాల మధ్య సంబంధాలను నిర్ణయించటంలో కీలకపాత్రను నిర్వహిస్తుందనటంలో సందేహం లేదు. అందుకే కౌటిల్యుడు తన మండల సిద్ధాంతంలో విజిగీషుని కేంద్ర బిందువులో వుండి, పరాయి రాజ్యాలతో సమతౌల్యం పాటించ మన్నాడు. ప్రక్కనున్న రాజ్యాలు మరీ బలపడకుండా, మరీ శక్తిహీనం కాకుండా చూసుకోవాలి. వారు శక్తివంతులైనా, బలహీనులయినా సమతౌల్యంలో తేడా వచ్చి తనకే ముప్పు వాటిల్లవచ్చు. కౌటిల్యుడు సూచించిన దూత, అతను అనుసరించే విధులు యించుమించుగా నేటి రాయబారులవలె వున్నది. అదే విధంగా ఈనాడు మనం చూస్తున్న శక్తివంతమైన గూఢచార వ్యవస్థకు ఆనాడే ప్రాతిపదిక వుందని చెప్పవచ్చు. కొద్దో గొప్పో మార్పులున్నా ఆ వ్యవస్థ చాలా వరకు కొనసాగుతూనే వుంది కదా! సామ దాన దండ భేదోపాయాలతోపాటు, ఇంద్రజాలం, మాయ, ఉపేక్ష మొదలైన సాధనాలన్నీ నేటి రాజకీయ వ్యవస్థలలో అతిగా వాడుకోవటం చూస్తున్నాము. కౌటిల్యుడు ఏయే సందర్భాలలో ఏయే ఉపాయాల ననుసరించాలనేది చెప్పాడు. కాని నేటి వ్యవస్థలో సమయము, సందర్భం, మంచి, చెడు విచక్షణలతో సంబంధం లేకుండా వీటిని యధేచ్ఛగా వాడుతున్నారు. కాబట్టి కౌటిల్యుడు చెప్పిన విషయాలు కొన్ని నాటికి, నేటికీ మాత్రమే కాకుండా రానున్న తరాలకు కూడా ఉపయోగపడతా యనటంలో సందేహం లేదు.



For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.

For Daily What's App Broadcasting Updates Text your NAME & STATE to 95811 48758.